
# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి

# The Psychology of Richness





**డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ** M.Sc., Ph.D.

# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి

ఎడిటర్: పి. సీతారాముడు

శ్రీ తారణ నామ సంవత్సరం,
కార్తీక శుక్ల తదియ, సోమవారం.
15.11.04.

వెల: రూ. 150.00

ప్రతులకు:
పి. సీతారాముడు,
సమర్థ సద్గురు స్పర్శ ధ్యానకేంద్రము,
19-3-13, యర్రగోపువారి వీధి,
సుంకర పద్దయ్యగారి రోడ్,
భీమవరం - 534 201
ఫోన్ నెం. : 08816 - 234615

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.

అభయం సత్త్వసంశుద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితిః
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్.

అహింసా సత్యమక్రోధస్త్యాగశ్శాన్తిరపైశునమ్
దయా భూతేష్వలోలత్వం మార్దవం హ్రీరచాపలమ్.

తేజః క్షమా ధృతిశ్శౌచమద్రోహో నాతిమానితా
భవన్తి సమ్పదం దైవీమభిజాతస్య భారత.

(భ.గీ. 16 - 1,2,3)

ఓ అర్జునా!

1) భయము లేకుండుట, 2) అంతఃకరణ శుద్ధి, 3) జ్ఞానయోగమునందు ఉండుట, 4) దానము, 5) బాహ్యేంద్రియ నిగ్రహము, 6) (జ్ఞాన) యజ్ఞము, 7) స్వాధ్యాయము, 8) తపస్సు, 9) ఋజుత్వము (కపటము లేకుండుట) 10) ఏ ప్రాణికిన్ని బాధగలుగజేయకుండుట (అహింస), 11) సద్వస్తువగు పరమాత్మ నాశ్రయించుట, లేక, నిజముపలుకుట (సత్యము), 12) కోపము లేకుండుట, 13) త్యాగబుద్ధిగలిగియుండుట, 14) శాంత స్వభావము, 15) కొండెములు చెప్పకుండుట, 16) ప్రాణులందు దయగలిగియుండుట, 17) విషయలోలత్వము లేకుండుట, అనగా విషయములందాసక్తి లేకుండుట, వానిచే చలింపకుండుటయు, 18) మృదుత్వము (క్రౌర్యము లేకుండుట), 19) (ధర్మ విరుద్ధకార్యములందు) సిగ్గు, 20) చంచల స్వభావము లెకుండుట, 21) ప్రతిభ (లేక, బ్రహ్మ తేజస్సు), 22) ఓర్పు (కష్టసహిష్ణుత), 23) ధైర్యము, 24) బాహ్యాభ్యంతర శుచిత్వము, 25) ఎవనికిని ద్రోహము చేయకుండుట, ద్రోహచింతనము లేకుండుట, 26) స్వాతిశయము లేకుండుట (తాను పూజింపదగినవాడనను అభిమానము, గర్వము లేకుండుట)

అను ఈ సుగుణములు దైవ సంపత్తి యందు పుట్టిన వానికి కలుగుచున్నవి. (అనగా దైవ సంపత్తిని పొందదగి పుట్టిన వానికి కలుగుచున్నవని భావము).

# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి
# The Psychology of Richness

గుంటూరులో 1999 మే 11 నుండి 17 వరకు
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసములు

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఎంచుకోవలసిన లక్ష్యము | 4 |
| 2. | తెచ్చుకోవలసిన మానసికస్థితి | 27 |
| 3. | ఎక్కవలసిన ఐదు మెట్లు | 40 |
| 4. | దారి చూపించే ఆదర్శము | 60 |
| 5. | చూపించవలసిన కృతజ్ఞత | 77 |
| 6. | సరిచేసుకోవాల్సిన డిఫాల్ట్ | 98 |
| 7. | చేయవలసిన సహాయము | 115 |
| 8. | పొందవలసిన అపురూప కానుక | 124 |

# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - 1

## ఎంచుకోవలసిన లక్ష్యము




- పరిస్థితులు ఎటు తీసుకెళ్తున్నాయో తెలియక పోవటం వల్ల నిరాశ వస్తుంది
- ఇంకొక రూపంలో ఆ బాధలు వస్తాయి
- అశాశ్వతమైన దానిని శాశ్వతంగా ఆనందించాలి అనుకునే మూర్ఖత్వం
- బంధాలు వద్దంటే అది ఇంకా ప్రమాదం
- కష్టకాలమే చాలా తక్కువ ఉంటుంది
- మిమ్మల్ని టాటా, బిర్లాగా కచ్చితంగా చేయగలను
- శ్రమ, సమయాన్ని పరిపూర్ణంగా ఇవ్వగలరా?
- సమాజాన్ని మీరు మార్చలేరు
- యోగసాధన ఇంకా కష్టం
- జీవితంలో అన్నీ పొందిన వ్యక్తి యోగసాధనలోకి దిగాలి

---

***ఈనాడు చాలా మందికి వస్తోన్న ఆలోచనలు ఏమిటంటే,***

మాకు జీవించాలని లేదు!

మేమెందుకు జీవించాలి?

పరిస్థితులు మాకు అనుకూలంగా లేవు!

చిన్నవాళ్ళకి, పెద్దవాళ్ళకి ఇవే ఆలోచనలు వస్తు న్నాయి. తేడా ఏమిటంటే, చిన్నవాళ్ళు చెప్పుకుంటారు, పెద్దవాళ్ళు చెప్పుకోరు అంతే.

***దానికి ఒకే ఒక కారణం ఏమిటంటే,***

జీవితానికి దిశ ఏమిటి?

అసలు మనం ఎందుకు పుట్టాం?

ఏ లక్ష్యంతో పుట్టాం?

దేని కొరకు మనం జీవిస్తున్నాం?

దేన్ని మనం సాధించాలి?

ఇది తెలియదు. దీని గురించి చాలా స్పష్టమైన అవగాహన మనకి ఉంటే తప్ప ఈ గందరగోళం నుంచి బయటపడలేం.

కానీ ఈనాడు, ముఖ్యంగా కాలేజీ స్టూడెంట్ వయస్సులో ఉన్న వాళ్ళని డైరెక్ట్‌గా ఏదైనా ఒక ప్రశ్న అడిగితే,

***ఎందుకు ఇదంతా చేస్తున్నారు?***

"జాబ్ కోసం చేస్తున్నాం."

***జాబ్ వచ్చిన తరవాత?***

"తింటాం, మంచి బట్టలు కట్టుకుంటాం."

**తరవాత?**

"సినిమాలకెళ్తాం."

**తరవాత?**

.......

**తరవాత?**

.......

**తరవాత ఏం చేస్తాం అని?**

అక్కడ క్వశ్చన్ మార్కు పడుతోంది.

మీ దగ్గర ఆన్సర్ ఉందా? ఉంటే చెప్పండి. మీరు సీరియస్ ఏం అయిపోవక్కర్లేదు.

✧ ఆ ప్రశ్నకి కనుక జవాబు ఉంటే, మనిషికి ఎప్పుడూ నిరాశ రాదు.
నిరాశ అసంభవం అసలు, ఎప్పుడూ రాదు నిరాశ.

-- నిరాశ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల రాదు. పరిస్థితులు నిన్ను ఎటు వైపు తీసుకెళ్తున్నాయో తెలియకపోవడం వల్ల వస్తుంది. అదెప్పుడూ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

✧ చిన్నప్పుడు నుంచి మనకి ఇవి చెప్పివుంటే మన జీవితాలు వేరే రకంగా వుండేవి.

-- ఇప్పుడు దాన్ని మళ్ళీ మనం మొదట్నుంచి నేర్చు కోవాల్సి వస్తోంది. మనం తప్పటడుగులు వేస్తున్నప్పుడు నేర్చుకోవలసినటువంటి విషయం ఇది.

కాని అప్పుడు నేర్పలేదు కనుక నేర్చుకోం అంటే ఎవడేం చేస్తాడు? ఎప్పుడైనా నేర్చుకోవచ్చు.

**మనం నేర్చుకోబోతున్న విషయం ఏమిటంటే, జీవితానికి దిశ ఏమిటి?**

అదీ మన సబ్జెక్ట్.

✧ మన సబ్జెక్టేకాదది, ప్రాణికోటి అందరికీ ఉన్నటువంటి డైరెక్షన్ అదే.

ఒక విత్తనాన్ని భూమిలో నాటాం!

అంతకు ముందు ఆ విత్తనం పాపం హాయిగా గాలికి ఎగురుతూ, ఆడుతూ పాడుతోంది.

**దాన్ని తీసుకెళ్ళి ఏం చేశాం మనం?**

చీకట్లో, భూమిలో బంధించి పారేశాం.

**బంధించిపారేసి ఊరుకున్నామా,**

దాని నెత్తి మీద ఇన్ని నీళ్ళుపోశాం. ఉక్కిరి బిక్కిరి అయిందది. అంతేకదా!

**దాంతో ఊరుకున్నారా?**

ఇంకా నైట్రోజన్, అమ్మోనియా, ఫాస్ఫేటు వేశాం. మీరు ఎప్పుడైనా వాటిని రుచిచూస్తే, చేదుగా, ఒగరుగా, అసహ్యంగా ఉంటాయి. వాటిని విత్తనం నెత్తి మీద పోశాం.

**దాని తరవాత ఏం చేశాం?**

ఎండకి ఎండమన్నాం.

"అయ్యో పాపం ఇది విత్తనం, రేపు ఇది నాకు మంచి ఫలాలు ఇస్తుంది, దాన్ని గది లోపల ఏ.సీ. రూమ్‌లో పెడదాం!" అని ఎవడైనా అనుకుంటున్నాడా?

మామిడి చెట్టు ఉంది. అది మనకి ఆవకాయకి కాయలు, తినటానికి పళ్ళూ ఇస్తోందని ఆ విత్తనాన్ని మనం బయట, బాహ్య ప్రపంచంలో భూమిలో నాటకుండా, ఏసీ రూమ్‌లో నాటాం అనుకోండి, ఏమొస్తుంది?

కొన్నాళ్ళు తరవాత కుళ్ళు వాసనేస్తుంది. కదా!

**ఎంచేత?**

బాహ్య ప్రపంచంలో ఉన్నటువంటి పరిస్థితులకి దానిని ఎక్స్‌పోజ్ చేయలేదు.

✧ మనందరి జీవితాలలో జరుగుతోన్నదదే.

-- కుటుంబ వ్యవస్థ అనే పేరుతో బాహ్యాజగత్తులో ఉన్న టువంటి పరిస్థితులకి మనం ఎక్స్‌పోజ్ కావటం లేదు.

అంటే ఎండలో తిరిగేయమని, వర్షంలో తడవమని నేను చెప్పటం లేదు.

**బాహ్యజగత్తుతో ఎక్స్‌పోజర్ లేనందు వల్ల ఏమవుతోంది అంటే,**

మీరు చదువుకొని డిగ్రీలు అవీ పూర్తిచేసి బయట కొచ్చాక ఏం చేయాలి? ఉద్యోగం చేయాలి.

మళ్ళా ఏం చేస్తారు? మీరొక పరివారంలో బంధిం పబడిపోతారు. మగవాళ్ళు, ఆడవాళ్ళు అనేం లేదక్కడ.

ఎవరు ఏ పరివారంలో ఉంటే, ఆ పరివారం యొక్క గంతలు మీరు కట్టేసుకొని,

అసలు మీ ప్రక్కన ఏం జరుగుతోంది?
సమాజంలో ఏం జరుగుతోంది?
సృష్టిలో ఏం జరుగుతోంది?

అనే ప్రశ్నలకి మనం ఆలోచించాల్సిన బాధ్యత కూడా మనకి ఉంది అనేటటువంటిది మర్చిపోయాం.

ఈ పాయింట్ అర్థమవుతోందా మీకు?

మొట్టమొదట ఎక్కడ తప్పు జరిగిందో తెలిస్తే, ఆ తప్పుని సవరించుకోవడం చాలా సులభం.

**తప్పు ఎక్కడ జరిగింది అంటే,**

ప్రపంచంలో మనం ఉద్భవించాం.

**ప్రపంచం ఎంత విశాలమైనది?**

**అణోరణీయాం మహతో మహీయాన్.**

అతి సూక్ష్మమైనటువంటి పరమాణువు నుంచి అతి విశాలమైనటువంటి గెలాక్సీస్ వరకూ మన సృష్టే. ఇదంతా మనం అవగాహన చేసుకోవాలి.

దానిలో మనము కూడా ఒక భాగము.

**అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్**
**తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః**

✧ అంచేత ఈ సృష్టి మొత్తం నువు లేకపోతే ఆగిపోతుంది.

-- అది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మనిషి యొక్క ఉనికే కాదు, ప్రతీ ప్రాణిది. ఆఖరికి ఒకే ఒక్క హైడ్రోజన్ పరమాణువును మీరు సృష్టిలోంచి తీసేయండి, సృష్టి ఉండదు.

-- సృష్టిలోంచి ఒక హైడ్రోజన్ పరమాణువును కూడా నువ్వు తీసివేయలేవు.

నేనంత కచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నాను?
సైన్స్‌లో ఆ నియమం ఏమిటి?

Matter can neither be created, nor destroyed (పదార్థాన్ని సృష్టించలేము, నశింప చేయలేము). ఫండమెంటల్‌గా ఇది జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

✧ అంచేత ఎవడో ఆత్మ ఒక్కటే అజరము, అవ్యయము, అవినాశి అని మన బుర్రల్లోకి ఎక్కించేశాడు, ఆత్మ ఒక్కటే అని ఎవడు చెప్పాడు?

-- హైడ్రోజన్ కూడా అవ్యయం, అవినాశి, అజామరమే.

**ఏమవుతుంది?**

దాని రూపం మారుతుంది.

❃ అంచేత నువ్వు నేను చచ్చిపోతాను, ఈ పుట్టుక, ఈ పరిస్థితులు నాకు అక్కర్లేదు అంటే,
ఇంకొక రూపంలో ఆ బాధలు వస్తాయి.

బాధల్నుంచి నువ్వేం తప్పించుకోలేవు.

❃ విత్తనం ఈ పొలంలో నేను ఉండకూడదు, నేను ప్రక్క వాడి పొలంలోకి వెళ్తానని అనుకుంటుంది అనుకో, ప్రక్కవాడి పొలంలో కూడా అదే పరిస్థితి ఉంటుంది.

☝ చెప్పిన్న ఉదాహరణ దేనికి చెప్తున్నానో అర్థమయిందా?

-- పరిస్థితుల నుంచి పారిపోవడం అనే లక్షణాన్ని మనం మానుకోవాలి.

❃ ఎక్కడున్నామో, అక్కడ మనం ఏం చేయాలో మనకి ప్రస్తుతం తెలియదు. అంచేత గందరగోళం.

సూత్రాలులాగ చెప్పినటువంటి ఈ పాయింట్స్‌ని మీరు తరవాత డిస్కస్ చేసుకోవాలి.

☝ ఇది పిల్లలకే కాదు, అందరికీ అవసరమే.
ఏ వయసులో ఉన్నవాళ్ళయినా, ఇంకొక క్షణంలో చచ్చిపోతాననుకున్నవాడికి కూడా ఇది అవసరం.

❃ **ఎంచేతంటే,**
ఆ క్షణంలో వాడు చేయవలసింది చేసేస్తే, ఆ తరవాత అది కంటిన్యూ అయిపోతుంది.

కంప్యూటరు అందుకు ఉపయోగపడుతుంది. క్లోజ్ డౌన్ చేస్తున్నప్పుడు నువు లాస్ట్ కమాండ్ ఏం ఇస్తావో, తరవాత ఓపెన్ చేసినప్పుడు ఆ లాస్ట్ కమాండే వస్తుంది.

❃ అంత వరకూ నువ్వు జీవితంలో ఏం చేసినా చేసివుండొచ్చు, జీవితాన్ని పరమ చెత్తగా జీవించి ఉండొచ్చు. కాని లాస్ట్ కమాండ్ ఏమిస్తావో, తరవాత ఇంక అది కంటిన్యూ అయిపోతుంది.

కంప్యూటర్‌లో నానా గందరగోళం చేసేస్తాం. చివర్లో కంప్యూటర్ Should I save it, దీన్ని దాచమంటావా అని అడుగుతుంది. అంతేగా. సేవ్ చేస్తే ఏం అవుతుంది? ఆ చెత్తంతా మనతో పాటు వస్తుంది.

❀ సేవ్ చెయ్యకపోతే మళ్ళా క్లీన్ స్టేట్ స్టార్టవుతుంది.

అంచేత, మూడు విషయాలు మనం ముందు జ్ఞప్తికి తెచ్చుకోవాలి.

రకరకాల దేశ, కాల, పరిస్థితుల్లో మనం ఉంటాం. ఈ రోజు ఇక్కడున్నాం. ఇంకొక గంటలో ఇంకొక చోట ఉంటాం. తరవాత ఇంకొక చోట ఉంటాం. అలాగ రక రకాల పరిస్థితులు మనకి మారుతూ వుంటాయి.

① ఆ మారిన పరిస్థితులకి మీరు యాక్టివ్ అవ్వాలి.

**మనం చేసేటటువంటి చాలా పెద్ద తప్పు ఏమిటంటే,**

ఈ రోజు ఇంజనీరింగ్ కాలేజీలో మీరు జాయిన్ అవుతారు. ఒక సంవత్సరం తరవాత ఫస్ట్ ఇయర్ ఇంజనీరింగ్ పరీక్ష వ్రాస్తారు. ఈ మార్పు క్రమక్రమంగా వచ్చింది, ఒక్క జంప్‌లో రాలేదు. మొదటి రోజు చదివారు, రెండో రోజు చదివారు, మూడో రోజు చదివారు, నాలుగో రోజు చదివారు, ఐదో రోజు చదివారు, 365 డేస్ చదివారు. సెలవలున్నాయి కదా! సెలవల్లో కూడా మీరు స్టూడెంటేగా. చదువుకొనే వాళ్ళు సెలవల్లో కూడా చదువుకుంటారు. సెలవలిచ్చినప్పుడు చదవకపోతే పరీక్షలప్పుడు ఏం అనిపిస్తుంది? డ్రాప్ అయిపోదాం అనిపిస్తుంది.

**ఎంచేత?**

చదవలేదు కనుక.

② అలాగే జీవితాన్ని మనం చదవడం నేర్చుకోలేదు.

నేను చెప్పేవి పాయింట్‌వైజ్‌గా వ్రాసుకోండి. ఇది రెండొవది, మనం జీవితాన్ని చదవడం నేర్చుకోలేదు.

చాలా బాగా ఉంది ఒక సినిమా, అరవంలో ఉంది. మీకు అరవం వచ్చునేమో నాకు తెలీదు, నాకు మాత్రం అరవం రాదు. చాలా మంచి సినిమా, చూశాను. ఏం అర్థమవుతుంది?

అలాగే మనకి జీవితాన్ని చదవటం రాదు.

**అంచేత ఏం నేర్చుకోవాలి మనం?**

జీవితాన్ని చదవటం నేర్చుకోవాలి.

**ఎలా చదువుతారు జీవితాన్ని?**

జీవితాన్ని ఎలా చదువుతాం అనేది మనం ఇప్పుడు నేర్చుకోవాలి. కానీ జీవితాన్ని చదవటం నేర్చుకోవటానికి మనం చేయవలసినటువంటి పరిస్థితులేమిటి, జీవితాన్ని చదివేటటువంటి భాష మనకి ఎక్కడ్నుంచి వస్తుంది? చెప్పగలరా మీరు? How can you read life?

ఒకడు ఒకసారి నిప్పులో చేయి పెట్టాడు. కరెక్టే. అందరూ చేసేదే. కాలుతుందా, కాలదా? కాలుతుంది.

❀ రెండవరోజు కూడా వాడు నిప్పులో చేయి పెట్టాడను కోండి, ఏమంటాం వాడ్ని?
మూడవరోజు పెడితే?
ఐదో రోజు పెడితే?
జీవితమంతా అదే తప్పు చేస్తే ఏం అనాలి వాడ్ని?

-- పరమ పరమ పరమ ... ... ... అనే అనాలికదా! మేథమెటిక్స్‌లో భాషలో పరమ టూ ది ఇన్‌ఫినిటీ.

❀ మనం చేస్తున్న చిన్న చిన్న తప్పులు చూద్దాం, పరమ మూర్ఖులమో, తెలివైనవాళ్ళమో అర్థమవుతుంది.

**ఏమిటి మనం చేసేటటువంటి మూర్ఖత్వం?**

మొట్టమొదట చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఒకే క్లాసులో వినేసి నిర్ణయాలకి వచ్చేయకండి. ఒకే క్లాసులో నేను మీకు మొత్తం చెప్పేయగలిగితే బాగానే ఉంటుంది కాని, పార్ట్ బై పార్టే కదా వెళుతుంది.

❀ అంచేత, మానవజాతి చేస్తున్నటువంటి పరమ మూర్ఖత్వం ఏమిటంటే,

-- ఏది శాశ్వతము కాదో, దానిని శాశ్వతంగా నేను ఆనందించాలి అనుకోవటం.

మానవుడు చేస్తున్న పరమ మూర్ఖత్వం అది.

ఎక్కడ ఆ తప్పు చేస్తున్నాం మనం?
ఎక్కడెక్కడ ఆ తప్పు చేస్తున్నాం మనం?

ఒకసారి నేను ఇటార్సీ స్టేషన్‌లో దిగాను. ఇటార్సీ స్టేషను మధ్యప్రదేశ్‌లో ఉంటుంది. ఆంధ్రా నుంచి కాశీకి

వెళ్తున్నప్పుడు అక్కడ ట్రైన్ హాల్ట్ అవుతుంది, ట్రైన్ కనెక్షన్ దొరక్క ఒక్కొక్కసారి ఒక్కొక్క రోజు ఉండిపోవాల్సి వస్తుంది. ఇప్పుడైతే దొరుకుతున్నాయి, 1960 - 70 సంగతి నేను చెప్తున్నాను. స్టేషన్‌లో దిగాం, రైల్వే స్ట్రయిక్ అన్నారు.

వాళ్ళ లీడరు,ఫెర్నాండేజ్ ఏదో నాకు ఇప్పుడు గుర్తు లేదు. 18రోజులో, ఎన్ని రోజులో చేశారు వాళ్ళు. సరే వాళ్ళు రైల్వే స్ట్రయిక్ చేస్తున్నారు, నేను ఇటార్సి స్టేషన్‌లో దిగాను, నేను ఒక్కణ్ణే ఉన్నానక్కడ. బయట హొటల్‌కెళ్ళాను, తిన్నాను. 18 రోజులు పాటు స్ట్రయిక్ జరుగుతుంది అనుకోం కదా! ఆ ఏదో ఒక రోజో, రెండు రోజులో, మూడు రోజులో జరుగుతుందనుకొన్నాం. వాళ్ళు కూడా ఇదిగో వస్తుందండి, ఇంకొక గంటలో వస్తుందండి, ఇంకొక 5 గంటల్లో వస్తుం దండి, ఇంకొక పన్నెండు గంటల్లో వస్తుందండి అని వాళ్ళు చెప్తున్నారు, సరే కాలం గడుస్తోంది.

ఈ లోపల ఒకతను అక్కడొక మంచి సైటు బేరానికి పెట్టాడు. చాలా అందంగా ఉంది, నాకు ఇప్పటికీ గుర్తుందది. నేను అక్కడ రెండు మూడు రోజులు నుంచి తిరుగుతున్నాను కదా, అతను ఆ సైట్‌ని కొనటానికి వచ్చా నేమో అనుకొన్నాడు.

"ఇది కొంటారా?" అన్నాడు.
"ఎంత?" అన్నాను.

ఊరుకోవచ్చుగా? "ఎంత?" అన్నాను. సరే ఏదో చెప్పాడు, నాకు గుర్తులేదిప్పుడు. అప్పుడు రెండు వేలో, మూడు వేలో ఆ సైటు. చాలా పెద్ద సైటు. అప్పుడు అక్కడ రేట్లు అలా ఉండేవి. లేకపోతే ఇప్పుడూ అక్కడ అలా ఉన్నాయో. మరి చూసుకోండి మీరు ఆ ఛాన్సు.

అంతే, ఐదారు వేలు కూడా కాదది, కరెక్ట్‌గా గుర్తు లేదుకాని చాలా తక్కువే.

నేను తోచక "సగం రేటుకి ఇస్తావా?" అన్నాను.
"సరే, తీసుకోండి" అన్నాడు వాడు.

ఇప్పుడు నేను ఏం చేయాలి?
ఏం చేయమంటారు నన్ను?
కొనేసేయ్‌మంటారా నన్ను?

కొనకూడదు కదా!

❋ మరి ఈ జీవితంలో మనం చేసే పిచ్చి పనులు అలాంటివి ఎన్నున్నాయి?

-- అలాంటి పిచ్చి పనులేగా మనమందరం చేసేది?

-- ఇటార్సీ స్టేషన్‌లో దిగాను, మంచి హోటల్‌లో దిగొచ్చు. ఏసీ రూమ్‌లో దిగొచ్చు. కాని ఆ ఏసీ రూము, ఆ హొటలూ నాది అనుకొంటే?

-- మరి ఆ మూర్ఖత్వం మనం చేస్తున్నామా, లేదా? మరి అలాంటి మూర్ఖత్వాలు లైఫ్‌లో ఎన్ని చేస్తున్నాం?

**అంచేత మనకి ఏం ఇరుదు ఇవ్వాలి?**

...... ...... ..... .... (పరమ) ...... కదా!

ముందు మనకి అది అర్థం అవ్వాలి.
అది అర్థం అయితే చాలు.

అది కరెక్ట్‌గా మనం అర్థం చేసుకొంటే ఎక్కడ ప్రమాదం వస్తుందో అని సమాజం మనకి చాలా అడ్డు తగుల్తుంది. కదా! చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

❋ దీని వల్ల మీ సామాజిక జీవితం ఏమీ నాశనమైపోదు. మీరు ఇంకా ఎక్కువ ఆనందంగా జీవించగలరు.

✧ మనం బయటపడాల్సిన ఆ మూర్ఖత్వం ఏమిటి, మొట్టమొదట జీవితంలో మనం నేర్చుకొనేది ఏమిటి అంటే, జీవితంలో ఏదీ శాశ్వతం కాదు.

***మరి ఏది శాశ్వతం?***

మీరు నేర్చుకొనేటటువంటి జ్ఞానం శాశ్వతం.

ఒక ఇంజనీరింగో, ఒక కామర్సో, సైన్సో, సివిక్సో, మీరు రకరకాలైన చదువులు చదివారు. అది మాత్రం మీదే. దాన్నెవడూ మీ దగ్గర్నుంచి లాక్కోవాలన్నా లాక్కోలేడు. బై ఛాన్స్ ఇంకొకడికి ఇచ్చేస్తే ఏం అవుతుందది? ఇంకా పెరుగుతుంది. తగ్గదు.

***అంచేత ఏది శాశ్వతం?***

జ్ఞానం శాశ్వతం.
జ్ఞానాన్ని ఇచ్చే వస్తువులు శాశ్వతం కాదు.

ఏ స్కూల్లో నువ్వు చదువుతున్నావో, ఆ స్కూల్లో డెస్క్ మీద నీ పేరు వ్రాసుకుంటావ్. చాలా మంది వ్రాసు కుంటారు. నీట్‌గా చెక్కుతారు కూడా.

* చెక్కటంలో ఏమీ తప్పులేదు. కాని పరీక్షలు అయిపోయాక ఆ డెస్క్‌ని ఇంటికి తీసుకెళిపోతాననటం తప్పు.

-- చెక్కుకో! నువ్వు ఉన్నంత వరకూ అది నీదే. కాదనేం అంటంలేదు.

ప్లస్, ఒక లాంగ్ టెర్మ్ ప్రోగ్రామ్ ఏదైనా ఉందనుకోండి, ఓ పెద్ద ఇల్లు కట్టడంలాంటిది. ముఖ్యంగా ఈ మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్ కట్టాల్సి వచ్చినప్పుడు, లేకపోతే ఈ నాగార్జున సాగర్ డామ్ అదీ కట్టినప్పుడు ఇంజనీర్స్‌కి వాళ్ళకి అసలు క్వార్టర్సే కట్టేశారు.

**ఎంచేతంటే,**

అది చీఫరు. ఆ డామ్ కట్టడానికి పట్టే టైములో గవర్నమెంటు వాళ్ళని ఒక హోటల్‌లోనో ఎక్కడో పెట్టి మీరు తిండి తినండి అనటం బదులు, వాళ్ళకి ఇల్లు కట్టించేసి ఇచ్చేసి, ఇదయ్యా మీ క్వార్టర్సు అనడమే బెటరు.

* అలాగ మీరు ఇల్లు కట్టుకోవచ్చు.

-- ఒక 60 యేళ్ళో, 70 యేళ్ళో మనం ఈ జీవితం ఇక్కడ జీవిస్తాం కనుక ఇల్లు కట్టుకోండి.

-- కానీ ఆ ఇల్లు మీది కాదు.

నాగార్జున సాగర్ ప్రొజెక్ట్ అయిపోగానే అక్కడున్న ఇంజనీర్సు వాళ్ళు ఆ క్వార్టర్సుని ఏం చేశారు? గ్యారంటీగా వదిలేసి ఉంటారు. అది నాది అనలేదు.

కానీ అక్కడ ఉన్నంత వరకూ అవి? ........

మొదట ఆ తేడా గుర్తించండి.

* మీ జీవితాలలో మొట్టమొదట మీరు నేర్చుకోవల్సింది ఏమిటంటే,

ఏది శాశ్వతము, ఏది అశాశ్వతము?
ఏ బంధాలు శాశ్వతమైనటువంటివి?
ఏ బంధాలు అశాశ్వతమైనటువంటివి?

* **కాని ఇప్పుడిప్పుడే మనం మనకి డిగ్రీ ఏం ఇచ్చుకున్నాం?**

పరమ టూ ది పవర్ ఇన్ఫినిటీ, పర పర పర పర పర మూర్ఖులం కనుక, మళ్ళీ ఒక పిచ్చి పని చేస్తాం. ఎప్పుడైతే ఇది చెప్పామో, అయితే బంధాలే వద్దంటాం.

**అది ఇంకా ప్రమాదం.**

* అప్పుడు వీడు మూర్ఖుడే కాదు,
వీడు మూర్ఖ స్క్వేర్ పర పర పర అనాలి.

బంధాలు అవసరమే.
ప్రతీ చోటా బంధాలు అవసరం.

కానీ, బంధాలు యొక్క తీవ్రత, బంధాలు యొక్క క్షణ భంగురత్వము మనకి రైల్వే ప్రయాణంలో బాగా తెలుస్తాయి. ముఖ్యంగా మూడు రోజులు ప్రయాణం చేసేటప్పుడు వీటి తీవ్రత, క్షణభంగురత్వం భలే తెలుస్తాయి.

"మీరేం వెళ్ళకండి, దిగకండి, మేం తీసుకొచ్చేస్తాం" అంటాం పెద్దవాళ్ళని. ఇంట్లో పెద్దవాళ్ళని మాత్రం ఓల్డ్ ఏజ్ హోమ్‌కి పంపించేస్తాం, అది వేరే విషయం. పంపించాల్సిందేమో కూడా. కారణాలు నాకు తెలియవు.

కానీ, రైల్వే ప్లాట్‌ఫారమ్ మీద ముక్కూ మొహం తెలియని వాళ్ళ మీద భలే ఆప్యాయతలు పుట్టుకొస్తాయి.

"మీరు కూర్చోండి తాతగారు, మీరు కూర్చోండి!" ఆ తాతగారికి కోపం వస్తుంది. "హాట్, నన్నప్పుడే తాతగారు అంటావా? జుట్టేదో నెరిసిపోయిందిగాని ఇంకా చిన్నవాణ్ని నేను, ......" సరే, వాళ్ళ బాధలు వాళ్ళవి, మనకెందుకుగాని, ఆప్యాయతలు పెరుగుతాయి, నడుస్తున్న ట్రైన్‌లోంచి వాళ్ళ కోసం సర్కస్ ఫీట్లు చేస్తాం, అన్నీ తీసుకొస్తాం. కదా!

సరే, సర్దుకుంటాం. మీరు పడుకోండి అంటే మీరు పడుకోండి అంటాం. ఎలాగో అలాగ సర్దుకుని చివరికి అందరూ పడుకొంటారు, అది వేరే విషయం. దిగబోతారు. దిగబోతున్నప్పుడు అడ్రసులు ఇచ్చిపుచ్చుకుంటారు. నేనూ చేశాను, అంచేత అంత స్పష్టంగా చెప్పగలుగుతున్నాను.

కాని ఆ అడ్రసులకి ఇంత వరకూ ఉత్తరం వ్రాయలేదు. నాకూ వాళ్ళెవరూ ఇంత వరకూ ఉత్తరాలు వ్రాయలేదు. చాలా ప్రయాణాలు నేను చేశాను.

* కానీ, ఆ ఆప్యాయత, ఆత్మీయత లేకపోతే రైల్వే ప్రయాణం మీకు ఎలా ఉండుండేది?

ఎవ్వడూ మాట్లాడడు, ప్రక్కవాణ్ణి చూశావనుకో, కోపంగా చూశాడనుకో, ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉన్నాడనుకో ఎలా ఉంటుంది?

* అంచేత బంధాలు ఉంచుకోవచ్చు. కాని ఆ బంధాలు ప్రయాణంలో ఉన్నంత వరకే. శాశ్వతమైనవి కాదు.
-- కానీ ఆ బంధాల యొక్క మాధుర్యాన్ని చవి చూడకూడదు అని ఎవడన్నాడు? ఇది రెండవ పరమ పరమ మూర్ఖత్వం మనం చేస్తాం.
* భారతీయ ఆధ్యాత్మికతలో, భారతీయ జీవన స్రవంతిలో ఈ రెండు మూర్ఖత్వాలు జరిగాయి.

**ఒకటేమిటి?**

ఇదే శాశ్వతం అనుకొని నువ్వు ఎప్పుడైతే చేస్తావో, అది గ్యారంటీగా శాశ్వతం కాదది. కచ్చితంగా ఎప్పుడో అప్పుడు అది నాశనం అవుతుంది. ఒకటి కొన్ని క్షణాల్లో నాశనం కావచ్చు, ఇంకొకటి కొన్ని రోజుల్లో నాశనం కావచ్చు, కొన్ని సంవత్సరాల తరబడి నాశనం కావచ్చు. కాని నాశనం గ్యారంటీగా అవుతుందది. అది ఒక తప్పు అయితే,

**రెండవ తప్పు ఏమిటి?**

ఎలాగు నాశనమౌతుంది కనుక వదిలేద్దాం.

* ఈ రెండు తప్పులు మీరు చేయకండి. మొట్టమొదట మనం ప్రకృతిలో నేర్చుకోవలసింది ఇది.

దీనికి మీరు ఫిలాసఫీ అనే పేరు పెట్టుకోవక్కర్లేదు. సింపుల్ కామన్‌సెన్స్. దీన్ని పెద్ద ఫిలాసఫీ అనే పేరుతో చదివితే మీరు చాలా గందరగోళం పడతారు.

ఫిలాసఫీ ఏం కాదిది, సింపుల్ కామన్‌సెన్స్.

అంచేత ఈ ప్రకృతిని చదవటానికి, జీవితంలో మీరు ఉన్నటువంటి పరిస్థితుల్ని చదవటానికి మీరు రెండు విషయాలు నేర్చుకోవాలి.

ఒకటి, ఏదీ శాశ్వతం కాదు.

**అంటే ఏమిటి?**

సుఖమూ శాశ్వతము కాదు,
దుఃఖమూ శాశ్వతము కాదు.

అంచేత ఇప్పుడు నువ్వు దుఃఖంలో ఉన్నావ్, అంచేత గ్యారంటీగా సుఖాలొస్తాయి.

* ఎంత ఎక్కువ దుఃఖం ఉంటే,
కచ్చితంగా అంత ఎక్కువ సుఖం వస్తుంది.

నేను మా స్నేహితుడు ముల్లా నసీరుద్దీన్ ఇరుకు జోడు కథ చెప్తూవుంటాను కదా! మా స్నేహితుడి పేరు ముల్లా నసిరుద్దీన్ కాదు, ఇంకొక పేరు. కాని ముల్లా నసిరుద్దీన్ కథల్లో ఈ కథ కూడా ఉంది. ఈ కథ అతనికి బాగా సూటవుతుంది.

హరిద్వార్‌కి, గురువుగారి దగ్గరకి వెళ్తూ ఉన్నప్పుడు నేను ఢిల్లీలో దిగి సాధారణంగా వాళ్ళింటికి వెళ్ళేవాడిని. సరే ఒకసారి వెళ్ళినప్పుడు, "చాలా ఇలా కష్టంగా ఉన్నాను రామకృష్ణా, అలా కష్టంగా ఉన్నాను, ఇలా బాధల్లో ఉన్నాను, అలా బాధల్లో ఉన్నాను.... ఛా! అసలు నాకు నిష్కృతి లేదు, ఎప్పుడూ అలాగే ఉంటోంది నా జీవితం" అన్నాడు.

సరే ఆఫీసుకెళ్ళిపోయాడు. నేను పడుకున్నాను. అప్పుడు నాకు అద్భుతమైన బిరుదుండేది,

ఆంధ్ర కుంభకర్ణ.

అంచేత ఎలా పడుకున్నానో మీరు తెలుసుకోవచ్చు కదా. అందుకు చెప్తున్నాను. ఇప్పుడు ఆ బిరుదుకి నేను అర్హుడ్ని కాను అనుకోండి, అప్పుడు.

పడుకున్నాను, సాయంత్రం వచ్చాడు. వచ్చాక, బట్టలవీ తీసి కూర్చున్నాడు. సరే జోళ్ళు విప్పుకున్నాడు.

"చూశావా రామకృష్ణా! కాళ్ళు ఎలా అయిపోయాయో!"

ఇరుకుజోడు, ఆ ఇరుకుజోడులో కాలు మొత్తం ముద్దలాగ అయిపోయి తెల్లబడిపోయింది. అందులో అక్కడ ఎండలు చాలా ఎక్కువ. నేను ఎండాకాలంలోనే వెళ్ళేవాడ్ని. వాడు మేజోడు వేసేవాడు. ఇంతలావు మిలట్రీ మేజోడు, ఎవడో ఇచ్చుంటాడు వాడికి. కాన్వాస్ కలర్‌లో ఉండేది చూశారా, అది వేశాడు. ఇంక ఆ ఇరుకుజోడులో కాలు ఎలా ఉంటుందో మీరు ఊహించుకోండి.

కాలు బయటపెట్టి, "హమ్మయ్య!" అన్నాడు.

ఎంత ఆనందం ఫీలయ్యాడో!

నేను ఆ ఆనందాన్ని గమనించలేదు. పద అని అక్కడ కన్నాట్ సెంటర్‌కి వెళ్ళాం. జోళ్ళషాపుకి వెళ్తూవుంటే,

"ఏమిటి రామకృష్ణా! ఇప్పుడు జోడు కొనుక్కోవడం ఎందుకు? నీ జోడు బాగానే ఉంది కదా" అన్నాడు.

"నాకు కాదయ్యా, నీకు! అంత ఇరుకైనటువంటి జోడులో ఎలా బ్రతుకుతున్నావ్?" అన్నాను.

వాడికి ఆ రోజు కోపం వచ్చింది, అసలు ఆ రోజు వాడు నన్ను ఎందుకు చంపేయలేదు అన్పించింది, వాడికి అంత వళ్ళు మండింది.

"ఈ సుఖం కూడా నాకు ఉండనివ్వవా?"

వాడు అన్న ప్రశ్న అది. నాకేం అర్థం కాలేదు. కానీ వాడికి కోపం వచ్చింది అని అర్థమైపోయింది, ఇంటికి వచ్చేశాం. అప్పుడు చెప్పాడు,

"చూడు, నాకు అన్నీ కష్టాలే బాబూ! ఇదొక్కటే సుఖం! ప్రొద్దున్న ఆఫీసుకి ఇరుకుజోడులో కాళ్ళు పెట్టుకుని వెళతాను. సాయంత్రం నేను జోడు విప్పినప్పుడు వస్తుందే, అది బ్రహ్మానందం! ఆ ఆనందం లేకుండా చేస్తావా?"

ఇది ఇంకొక మూర్ఖత్వం మనది.

- ఏది ఆనందం కాదో, అది ఆనందం ఇస్తుంది అని భ్రమపడతాం. చాలా జాగ్రత్తగా చూసుకోండి.

అందుకే ఎప్పుడూ కూడా పెళ్ళి అయిపోయాక శుభం అని ఆపేస్తాడు డైరెక్టరు.

**ఎందుకు?**

అసలు కష్టాలు అప్పుడు స్టార్టవుతాయి.

మీరు చూశారో లేదో సినిమాల్లో, లాస్ట్ సీన్, గ్రూప్ సీన్. గ్రూప్ సీన్ వచ్చిందంటే సినిమా అయిపోయిందనే. ఇప్పుడు ఎందుకో రావటం లేదది. ఎందుకు అప్పుడే గ్రూప్? ఆ తరవాత ఇంక గ్రూప్పు ఉండవ్.

తరవాత కలసి ఉండటం అనే ప్రశ్నేరాదు.

- అంటే, ఇప్పుడు నేను మీకు చెప్తోన్నటువంటి ఇంకొక పాయింట్ ఏమిటి?
- మీకు కష్టాలు కాని, సుఖాలు కాని, ఏవైనా ఉంటే,
- కచ్చితంగా ఆ సుఖం మీకు ఏదో ఒక దుఃఖానికి దారి తీస్తుంది.
- అలాగే, కచ్చితంగా ఆ దుఃఖం ఏదో ఒక సుఖానికి దారితీస్తుంది.

వాడు ఇరుకు జోడులోంచి కాలుతీశాడు. ఏమైంది?

- క్రొత్త సుఖం ఏమీ రాకపోయినా, కష్టాలు పోవడమే పెద్ద సుఖం మీకు. ఇది ఫస్ట్ పాయింట్.
- కానీ ప్రకృతిలో ప్రతీ దానికీ, దానికి కావలసినటువంటి రెమ్యూనరేషన్ ఉంటుంది.
- మనిషి ఒక్కడే బేరం చేస్తాడు. ప్రకృతి బేరం చేయదు.

ప్రకృతిలో నువ్వు ఏమి నాటావో,
కచ్చితంగా నీకు అదే వస్తుంది.

నువ్వు మామిడిచెట్టు నాటితే కచ్చితంగా మామిడి పళ్ళే వస్తాయి. వేపచెట్టు ఏదో నాటావు, కాస్త పెరిగి పెద్దదయ్యాక "ఒద్దులే బాబూ, మాకు చేదులు అక్కర్లేదు, మాకు మామిడిపళ్ళే కావాలి" అని బేరం మొదలెడతావ్. ఆ వేప చెట్టుని మీరు ఎంత బ్రతిమాలుకున్నా మామిడిపళ్ళు రావు.

**ఏం చేయాలప్పుడు మళ్ళా?**

ఆ వేపచెట్టు తీసేయాలి. లేకపోతే వేపచెట్టు ప్రక్కనే మీకు కావలసినటువంటి మామిడిచెట్టు నాటుకోవాలి.

**నాటాక ఎన్ని రోజుల్లో వస్తాయి మళ్ళా పళ్ళు?**

మళ్ళా ఆ కామన్‌సెన్స్ ఉండాలి.
మీరు నాటిన వృక్షము ఏ కోవకు చెందినది?
తక్షణమే ఫలం ఇచ్చే హైబ్రీడు వెరైటీయా?
లాంగ్ టెర్మా లేక షార్ట్ టెర్మా?

ఇప్పుడు ఎంట్రన్స్‌లు ఉన్నాయికదా, లాంగ్ టెర్మ్ కోచింగ్‌లో జాయినయి నాకు వారం రోజుల్లో నేర్పేయ్ అంటే వాడు నేర్పడు. షార్ట్ టెర్మ్‌లో జేరేవనుకో, వాడు వారం రోజుల్లో నేర్పేస్తాడు. మీకెంత అర్థమయిందని అడక్కండి మళ్ళా. వాడి పని వాడు చేసేసుకుంటాడు. లాంగ్ టెర్మ్, షార్ట్ టెర్మ్, మిడ్ టెర్మ్, రకరకాల టెర్మ్‌లు ఉన్నాయి కదా! అంచేత తరవాత పాయింటు నేర్చుకోండి. కానీ పాయింట్సు నేర్చుకొంటున్నప్పుడు ఏమేమి చెప్పానో గుర్తుంచుకోండి.

- మీ లైఫ్ పర్పజ్ డిసైడ్ చేసుకోవడానికి ముందు, మీరు డిసైడ్ చేసుకొనేటటువంటి పర్పజ్ అశాశ్వతమైనది అనేది గుర్తించండి.

కాని ఏ ఇండస్ట్రియలిస్టో, ఏ బిజినెస్‌మేనో ఉన్నాడనుకోండి, ఓ టాటా! ఎంపైర్ అది, అదొక కింగ్‌డమ్ అది. తరతరాలుగా అది కంటిన్యూ అవుతుంది.

❋ అదీ అశాశ్వతమే కావచ్చుగాని,
ఈ జాబ్స్ కంటే శాశ్వతం కదా!

✧ అంచేత మీ దృష్టి ఎటు వెళ్ళాలి?
తెలివైన వాళ్ళయితే మీ దృష్టి ఎటు వెళ్ళాలి?
జాబ్స్ వైపు వెళ్ళాలా?
టాటా, బిర్లా ఎంపైర్ వైపు వెళ్ళాలా?

మీరు ఆలోచించుకొని చర్చించుకోండి.

నేను చెప్పింది మీరు ఒప్పేసుకోవక్కర్లేదు. అసలు మీరు నన్ను మార్చేయగలిగితే చాలా ఆనందిస్తాను. నాకు ఇదంతా అసలు బోర్ కొడుతోంది.

నేను మిమ్మల్ని మార్చేయగలిగితే? చూద్దాం!

✧ అంచేత, అశాశ్వతమైనటువంటివి మనకు వద్దు.

✧ అశాశ్వతమైన వాటిల్లో ఉన్నప్పటికీ కూడా, సంబంధ బాంధవ్యాల యొక్క స్వీటు మనం పోగొట్టుకోవద్దు.

✧ తరవాత, మనం ఉన్న పరిస్థితులు, ఎక్కడున్నామో, అవి సుఖమైనా, దుఃఖమైనా మారుతూ వుంటాయి.

-- నిరంతరం మీరు సుఖంలో ఉండలేరు.
నిరంతరం మీరు దుఃఖంలో ఉండలేరు.

-- కచ్చితంగా వాటికి ఎండ్ ఉంటుంది.

"ఎప్పుడు ఎండ్ మాస్తారు?"

❋ మీరు కనుక కాస్త జాగ్రత్తగా చూసుకొంటే సుఖము, దుఃఖము సమ పాళ్ళల్లో వస్తాయి.

-- సుఖంగా ఉన్నప్పుడు మనం కాలాన్ని గమనించం.

-- దుఃఖంగా ఉన్న ప్రతీ క్షణమూ కూడా మనకి తెలుస్తూ వుంటుంది. అంచేత అది మనకి చాలా ఎక్కువగా ఉన్నట్టనిపిస్తుంది గాని,

❋ నిత్యజీవితంలో కనుక మీరు పుట్టిన దగ్గర్నుంచి చనిపోయేంత వరకూ చూస్తే,
కష్టకాలమే చాలా తక్కువ ఉంటుంది. మీరు సుఖపడినటువంటి కాలమే చాలా ఎక్కువ ఉంటుంది.

అంటే, ఇరుకుజోళ్ళో కాలు పెట్టిన కాలం తక్కువ. జోడు బయట పెట్టినటువంటి కాలము చాలా ఎక్కువ.

❋ ఇది మనకి అర్థమైన తరవాత, నెక్స్‌ట్ పాయింట్ ఏం చెప్పాను? మీరు నిర్ణయించుకోవలసిన లక్ష్యాలు, వీటిని మనసులో పెట్టుకొని నిర్ణయించుకోండి.

ఇప్పుడు అర్థమైందికదా? అంచేత ఇప్పుడు మీరు మీ ఉద్దేశ్యాలు ఏమిటో డిస్కస్ చేసుకోవాలి.

❋ ***ఎంచేతంటే,***
స్పష్టమైనటువంటి ఉద్దేశ్యం లేనటువంటి వాళ్ళకి ఎవ్వడూ గైడెన్స్ ఇవ్వలేడు.

❋ ***మీకు గైడెన్స్ ఎప్పుడు ఇవ్వగలమంటే,***
***మీరు ఏం సాధించాలని కోరుకుంటున్నారు?***
అది తెలియాలి.

"ఉద్యోగం!"
అది నా చేతిలో లేదు.

❋ ఉద్యోగం నా చేతిలో లేదు.

-- కానీ మీరు టాటాలు, బిర్లాలు అయిపోతాను అంటే, నేను కచ్చితంగా చేయగలను. గ్యారంటీగా చేయగలను. కానీ దానికి పడాల్సిన కష్టాలు పడాలి.

కానీ, ఉద్యోగం కోసం మీరు హైదరాబాద్ చుట్టూ తిరగగలరు. ఎంపీల చుట్టూ, ఎమ్మెల్యేల చుట్టూ తిరగగలరు. దానికి లంచాలు ఇవ్వగలరు. కానీ ఈ టాటా, బిర్లాలు అవటానికి కావలసిన పెట్టుబడి మీరు పెట్టలేరు.

***ఏం పెట్టుబడి పెట్టాలి?***

మీ కాలము,
మీ శ్రమ.

ధనం ఏమీ అక్కర్లేదు.
ధనం ఉంటే పెట్టుకోవచ్చు.
లేకపోతే పెట్టుకోవక్కర్లేదు.

❋ శ్రమ, సమయాన్ని ఉపయోగించి మనిషి ఎన్ని మ్యాజిక్కులు అయినా చేయగలడు.

***కానీ మీ లక్ష్యాలు ఏమిటని?***

మిమ్మల్ని మీ లక్ష్యాలు ఏమిటని అడిగేది అందుకే.

మీరు చెప్పున్న లక్ష్యాలకి నా దగ్గర ఆన్సర్ లేదు.

నువ్వు బి.యిడీ. అవుతానంటావ్. అయ్యాక నీకు జాబ్ గ్యారంటీయా? నేనివ్వలేను. ఇంజనీరింగ్ చదివిన తరవాత నీకు జాబ్ గ్యారంటీయా? గ్యారంటీ లేదు.

- కానీ నేను చెప్పిన విధానాలు మీరు అనుసరిస్తే, ఒక వారం రోజుల్లో మీరు మీ ఆలోచనా విధానాన్ని కనుక మార్చేసుకోగలిగితే,
- -- ఒక అద్భుతమైనటువంటి ఎంపైర్‌కి, మీ యొక్క ఎంపైర్‌కి, ఎంపైర్ ఎలాంటిదో నేను చెప్పానుకదా, అశాశ్వతమైనది అయినా, మీ యొక్క పేరు స్థిర స్థాయిగా ఉండేటటువంటి ఒక అద్భుతమైన ప్రొజెక్ట్‌కి మీరు ఈ వారం రోజుల్లోనే బీజారోపణ చేసుకోవచ్చు.
- -- కానీ ఈ వారం రోజుల్లో మీరు చాలా కష్టపడాలి.

ఇప్పుడు చెప్పిన విషయాలను మీరు ఒక అరగంట డిస్కస్ చేసుకోండి. డిస్కస్ చేసుకొన్న తరవాత మళ్ళీ వస్తాను. మీరేం డిస్కస్ చేసుకొన్నా, దాంట్లో పీకి పీకి పెడతాన్నేను. అలా కాకుండా, మీ డిస్కషన్ చాలా మంచిది అని నేను పీకలేని పరిస్థితి తీసుకురావాలి మీరు.

**ఏమిటి నేర్చుకోమని చెప్తున్నాను?**

మీ యొక్క శ్రమ, సమయము, నేను తెలివితేటలు కూడా అడగటం లేదు. రెండే అడుగుతున్నాను.

**మీరేం చేయాలంటే,**

మీ యొక్క శ్రమ, మీ యొక్క సమయాన్ని
పరిపూర్ణంగా ఇవ్వగలరా?

ఇవ్వగలిగినప్పుడు వాటిని ఎలా ఉపయోగించుకో దల్చుకున్నారు?

నేను ఇంజనీర్‌ని అయిపోదామనుకొంటున్నాను,
నేను ఫలానా చోట జాబ్ చేయాలనుకొంటున్నాను,
నాకు ఇది కావాలనుకొంటున్నాను, అది కావాలను కొంటున్నాను అంటే నా దగ్గర ఆన్సర్ లేదు.

కాని పరిస్థితుల్ని ఎదిరించి, శాశ్వతమైన, ఎగ్జాంపుల్ కూడా చెప్పాను కదా, ఓ టాటా, ఓ బిర్లా .. ఇంకా అలాంటి పేర్లేవైనా ఉన్నాయా? ఇండియాలో మనకు దొరకటంలేదు.

అంచేత మనకి కావలసినంత ఫీల్డ్ ఉంది, నేను అందుకు ఇది చెప్పేది. ప్రపంచంలో అలా ఆలోచించే వాళ్ళే లేరు. ప్రస్తుతం లేరు. అంచేత ఎవరు మొదలెడితే వాడికి అదృష్టం ఇప్పుడు.

- కానీ నాలాంటి వాడు ఇంకొకడు ఎవడో బయలు దేరతాడు. ఇంక వాడు ఈ విషాన్ని అందరికి బుర్రకి ఎక్కిస్తాడు. అప్పుడు మీకు పోటీ.

***అప్పుడు ఏమవుతుంది?***

జాబ్‌లు వద్దంటారు.

జాబ్‌లు వద్దని ఇంక వాళ్ళు పెట్టుకోవడం మొదలె డతారు. అప్పుడు మరి మీకు పోటీలు వస్తాయి.

ప్రస్తుతం మాత్రం రెండే పేర్లు నాకు తెలుస్తు న్నాయి. ఆంధ్రాలో టాటా, బిర్లా టైప్‌లో అసలు అలాంటి పేరు ఏదైనా ఉందేమో నాకు తెలీదు. ఉందా? రామోజీ రావు. ఇంకా? అతను ఇంటర్నేషనల్‌గా కూడా వెళ్తున్నాడు కదా? మీరూ ఎదగొచ్చు. చాలా ఓపెన్ ఫీల్డ్ ఉంది. ఒక వ్యక్తి ఎంత మందికి కేటర్ చేయగలడు? చేయలేడు.

ఇది అర్థమయింది కదా! ఇదేమిటి? భౌతికంగా మీరు సాధించదల్చుకున్నది. ముందు అది ప్లాన్ చేసు కోండి. రైట్.

- కానీ, మీరు చేసే ప్రతీ పనీ చాలా నీట్‌గా ఉండాలి.
- -- మీరు చేసే ప్రతీ పనీ ఆర్గనైజ్డ్‌గా ఉండాలి.
- -- ముందు అది అలవాటు చేసుకోండి. ఆర్గనైజేషన్!

ఇప్పుడు డిస్కషన్ ఎవరు స్టార్ట్ చేస్తారు? .......

(డిస్కషన్ మధ్యలో ఒక పార్టిసిపెంట్‌తో)

అది నీ మనసులో ఉందా? వాళ్ళకుంది కనుక అదేదో కరక్టనుకోకు. నేను వాళ్ళను తరవాత తిట్టొచ్చు. నువ్వే కరెక్టేమో! అంచేత నీ ఉద్దేశ్యం ఏమిటో చెప్పు.

.............

- టెక్నికల్‌గా ఆలోచనా సరళుల్లో తప్పు ఎక్కడ జరుగు తోంది అంటే,

"సమాజానికి ఉపయోగపడాలి!"

❀ ఏ విధంగా సమాజానికి మీరు ఉపయోగపడగలరు?
ఎవరైనా సరే. ఇంత మంది ఋషులొచ్చారు,

-- నేను ఇచ్చే ప్రశ్నల్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

-- ఋషుల యొక్క సామర్థ్యం మీద కనీసం మనకు డౌటులేదుకదా! మిగతా వాళ్ళకి డౌటుంటే ఉండొచ్చు, మనకు లేదు.

-- విదేశాల్లో అక్కడా కూడా అనేక మంది మహనీయులు సమాజాన్ని మార్చటానికి ప్రయత్నం చేశారు.

-- చివరికి వాళ్ళకి వచ్చిన ఫలితం ఏమిటి?

గుండు దెబ్బలు,
శిలువలు వేయటాలు.
అంతేగా!

చివరికి ఇప్పుడు ఆ ఋషుల యొక్క పేర్లు కూడా మర్చిపోయాం. విశ్వామిత్రుడు ఏం చేశాడని ఆధ్యాత్మికత మీద ఇంట్రస్ట్ ఉన్నవాళ్ళని అడిగామనుకో,

"ఏమయ్యా! విశ్వామిత్రుడు ఏం చేశాడు?"
"గాయత్రీ మంత్రద్రష్ట" అంటాం.

విశ్వామిత్రుడు ఒక్కడేనా గాయత్రీ మంత్రద్రష్ట? కచ్చితంగా విశ్వామిత్రుడుకి ముందు వశిష్టుడు ఉన్నాడు. అంతకు ముందు ఇంకా చాలా మంది ఉన్నారు.

ఎక్కడ మన ఆలోచనలు తప్పుదోవపడ్డాయో మీరు ఆలోచించుకోండి.

శ్రీ మీరు సమాజాన్ని మార్చలేరు.
సమాజాన్ని ఎవరూ మార్చలేరు.

ఎందుకల్ల?
ప్రశ్న అది వేసుకోవాలి.

మరి సమాజాన్ని మనం మార్చలేము అని అంటే, మరి ఈ గందరగోళం అంతా ఎందుకు?

మీరు ఇక్కడున్న ఈ రెండు రోజులో, మూడు రోజులో, నాకు తెలీదు మీరు ఎన్ని రోజులు ఉండటానికి వచ్చారో? కానీ, ఉండటానికి వచ్చినప్పుడల్లా మీరు కొన్ని చాలా పటిష్టమైనటువంటి, సమాజంలో లేనటువంటి ఆలోచనలని మీతో పాటు తీసుకొనివెళ్ళాలి.

**ప్రస్తుతం నేను మీకు మొదట చెప్పిన ఆలోచనలు ఏమిటి?**

❀ సమాజంలో మీరు ఎంత ఉచ్ఛస్థితిలో ఉన్నా, ఎంత నీచ స్థితిలో ఉన్నా, మీరు ముందు బాధపడకండి.

**ఎందుకల్ల?**

ఇది అశాశ్వతము.

ఉదాహరణ చెప్పానుకదా! నేను, మా నాన్నగారు ఒకసారి కెమిస్ట్రీ లెక్చరర్ ఇంటర్వ్యూకి వైజాగ్‌కి వెళ్ళాం. మా నాన్నగారి క్లాస్‌మేట్ అక్కడ ఉన్నారు అని తెలుసు. స్టేషన్‌లో దిగి ఫోన్ చేశాం. రాత్రి ఎనిమిదిన్నర, తొమ్మిది అయింది. వైజాగ్ ప్లాట్‌ఫ్లారమ్ మీద దిగి ఫోన్ చేస్తే ఎవరూ ఎత్తలేదు. సరే ఇంకొక నంబరుకు ఫోన్ చేశాం. "వాళ్ళు ఏదో ఊరు వెళ్ళారండి, ఇల్లు లాక్ చేసివుంది" అన్నారు. "సరే, మేం ఇలా వచ్చాం!"

అంటే మా ఉద్దేశ్యం ఏమిటి? వాళ్ళేదయినా వాళ్ళింటికి రమ్మంటారేమో, రమ్మంటే రాత్రికి పడుకోవచ్చు, నెక్స్‌ట్ డే ఇంటర్వ్యూకి వెళ్ళిపోవచ్చని. కుదరలేదు. ఏదో రెండు హోటల్స్ ఏవో చెప్పారు, డాస్ ప్రకాష్, ఏదో ఉన్నాయి, నాకు ఇప్పుడు గుర్తులేదు, ఎప్పుడో 84లోనే 86లోనో. ఇంటర్వ్యూకి వెళ్ళినప్పుడు. ఫోన్ చేస్తే నో రిజల్ట్. జాగా లేదు, మీరు ఏం అనుకున్నారో ఏంటో, అలాగ ఆషామాషీగా వచ్చేస్తామంటే ఇస్తామా ఏంటి మీకు, ఇవ్వమన్నారు.

సరే, నేను, నాన్నగారు స్టేషన్‌లోనే నేల మీద పడుకొన్నాం. అంతకంటే చేసేదేముంది? ఆయన ఫ్రెండ్ ఉన్నారుకదా అని ప్రక్కబట్టలవీ కూడా ఏం తీసుకెళ్ళలేదు.

❀ ఇంతకీ అది విచారించాల్సిన విషయమా?
దుఃఖపడాల్సిన విషయమా?

విచారమూ లేదు, దుఃఖమూ లేదు.

**ఎంచేత దుఃఖం లేదు?**

ఎలాగు రేపు ఆ ప్లాట్‌ఫారమ్ మీద ఉండం.

❀ ఇక్కడ కూడా ఉండమమ్మా! మహా అయితే ఓ పదేళ్ళు ఉంటాం, ఇరవై ఏళ్ళుంటాం, డబ్బై ఏళ్ళుంటాం.

-- ముందు ఆ మానసిక స్థితి మీరు తెచ్చుకోలేకపోతే, నేను చెప్పేదేదీ మీ బుర్రకెక్కదు.
అది సత్యమైనటువంటి మానసికస్థితి.

❀ ప్రకృతిలో ఏదీ శాశ్వతంకాదు.

-- ఆఖరికి మీ శరీరమే శాశ్వతంకాదు.

-- చిన్నప్పుడు ఒకలాగ ఉండేది. ఇప్పుడు ఇలా ఉంది. ఇంకొన్నాళ్ళు పోయాక ఇంకొకలాగ ఉంటుంది.

-- ఇది ఫిలాసఫీ కాదు. వేదాంతం అంతకంటే కాదు. ఫ్యాక్ట్స్.

***సంబంధ బాంధవ్యాల గురించి కూడా నేను చెప్తానుకదా,***

బ్రైన్‌లో మనకి రకరకాల పరిస్థితులు వస్తాయి. ఎవడికో మన కాలు తగిలితే మనల్ని తిడతాడు. ఇంక వాడ్ని అసహ్యించుకొంటాం మనం. వాడి దగ్గరగా కూర్చోం.

***ఆ ద్వేషం ఎంత సేపు ఉంటుంది?***

ఆ జర్నీ అంతా ఉంటుంది. అంతేగా? తరవాత? గుర్తు కూడా ఉండదు మనకి.

అంచేత ముందు ఈ మానసిక స్థితిని అర్థం చేసుకోండి. జీవితంలో మీకు ఉన్నటువంటి కష్టాలుగాని, మీకు ఉన్నటువంటి దుఃఖాలుకాని, మీకు ఉన్న సుఖాలుకాని, ఏవీ శాశ్వతము కాదు.

❀ <u>ప్రస్తుతం మీకు ఉన్న వనరులు ఉపయోగించుకోండి.</u>

-- కానీ, చెప్పాను కదా, చాలా వనరులు ఉన్నా ఒకొక్కసారి రోడ్డు మీద పడుకోవాల్సి వస్తుంది.

మా మణికుమార్ చెప్పాడొకసారి, మోటర్ సైకిలు రోడ్డు మధ్య ఫెయిలయింది. పేవ్‌మెంట్ మీద పడుకున్నాడు. పడుకోవటానికి ఏం బాధపడలేదు. లేకపోతే మోటర్ సైకిలు ఎవడో తీసుకుపోతాడు.

✧ ఇంతకీ పేవ్‌మెంట్ మీద పడుకోవడం రైటా, తప్పా?

ముందు ఈ మానసిక స్థితి మీరు ఇమ్మీడియేట్‌గా తెచ్చేసుకోవచ్చు. దీనికి మీరేం కష్టపడక్కర్లేదు.

① ముందు మీరు నేర్చుకోవలసింది ఏమిటంటే,

-- మీ జీవితాలలో మీరు ఉన్నటువంటి పరిస్థితులు అంతే అవి. <u>వాటిని మీరు ప్రస్తుతం మార్చుకోలేరు.</u> అవి ఎలా ఉన్నాయో, అలా ఉంటాయి.

② రెండవది, <u>సమాజాన్ని ఉద్ధరిస్తాము అనేటటువంటి మాట మీరు మర్చిపోండి.</u> పూర్తిగా మర్చిపోండి.

☝ <u>సమాజాన్ని మీరు ఉద్ధరించలేరు.</u>

ఒక విశ్వామిత్రుడు ఉద్ధరించలేకపోయాడు.
శ్రీరామశర్మ ఉద్ధరించలేకపోయాడు.
ఒక క్రైస్ట్ ఉద్ధరించలేకపోయాడు.

***సత్యసాయి బాబా ఏం ఉద్ధరించాడు?***

ఇప్పుడున్నాడుగా మన మధ్యనే!

(ఒక కార్యకర్తతో) చెప్తా, చెప్తా, చెప్తా. మీక్కాదమ్మా చెప్పేది. వీళ్ళు తప్పుదారిన పడకుండా యూత్‌కి చెప్తున్నాను.

☝ అంచేత సమాజసేవ మీరు లక్ష్యంగా పెట్టుకోకండి.

***మరి సమాజసేవ చేయకూడదు అని అన్నానా నేను?***

***నేను చెప్పింది ఏమిటి?***

సమాజసేవ మీరు లక్ష్యంగా పెట్టుకోకండి.
అది చాలా తప్పు లక్ష్యం.

✧ ఇంతమంది మహనీయులు వచ్చినా ఎందువల్ల సమాజాన్ని మార్చలేకపోయారు?
కొంచెం మనం ఆలోచిద్దాం.

-- సత్యయుగం చాలా మంచిది.

-- సత్యయుగం తరవాత త్రేతాయుగం. ఇది సత్యయుగం కంటే కొంచెం చెడ్డది.

-- ద్వాపరయుగం త్రేతాయుగం కంటే ఇంకా చెడ్డది.

-- కలియుగం? పరమ చెడ్డది. కదా!

❀ కానీ, సత్యయుగంలో అసలు రాక్షసులు లేరు! ఉన్నారా?

-- హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు వీళ్ళందరూ సత్యయుగపు రాక్షసులేగా!

భూమినే చుట్టబెట్టేశాడువాడు. ఇంకా నయం ఇప్పుడు అలాంటి వాళ్ళు లేరు, చుట్టబెడదాం అనుకుంటున్నారుకాని, చేతకాదు. అప్పుడు వాడు చుట్టబెట్టేశాడు. అంచేత సత్యయుగంలో కూడా మరి రాక్షసులు ఉన్నారు.

***మరి ఎందుకన్నా ఆ సత్యయుగం మనకి?***

***త్రేతాయుగం!***

అద్భుతమైన వ్యక్తి ఉన్నాడు, రావణాసురుడు.

ఇంకా చాలామంది ఉన్నారు. పాపం ఆయన పేరు ఫేమస్ అయిపోయింది, అమాయకుడు.

ఇంకా? ద్వాపరయుగం .........?

❀ అంచేత రాక్షసత్వం ఎప్పుడూ ఉంటుందమ్మా!

-- రాక్షసత్వం లేనటువంటి యుగం ఎక్కడా లేదు. మీరు చాలా జాగ్రత్తగా అర్థంచేసుకోండి.

❀ మరి ఈ సమాజాన్ని మార్చడమనే గందరగోళం ఎక్కడ నుంచి వస్తోంది?

-- ఎందుకు దాన్ని ఆదర్శంగా పెట్టుకోమంటున్నారు?

-- ఎందుకీ గందరగోళం అంతా?

అది మీరు ఆలోచించండి.

-- అది మీరు ఆలోచించగలిగితే, ఆ ఋషులు కంటే మీరు చాలా ముందుకి వెళ్ళిపోగలరు.

ఇప్పుడు, ఈ యుగంలో, ఈ రాబోయేటటువంటి ఈ ఒకటిన్నర సంవత్సరాలలో మీరు చాలా ఎత్తుకి ఎదగ గలరు. మాకా అవకాశం లేదు.

**ఎంచేతంటే,**

మేము డౌన్ ద హిల్.
మీరు అప్ ద హిల్.

కాని ఈ అవగాహన లేదనుకోండి, అన్‌పార్చునేట్ ఏమిటంటే, ఈ అవగాహన చెప్పేటటువంటి పరిస్థితులు కల్పించబడటం లేదు. అందుకు ఈ క్లాసులు తీసుకొనేది.

❀ మనకు ఎలాగ అయితే కాలేజెస్ ఉన్నాయో,

-- సమాజము అనేటటువంటిది పృథ్వి మీద అలాంటి ఒక స్కూలు.

చిన్నప్పుడు ఎలిమెంటరీ స్కూల్లో చదువుకున్నావ్. ఆ స్కూల్‌ని నువ్వు యూనివర్సిటీగా మార్చేస్తాను అంటావు. మార్చేస్తే ఆ ఎలిమెంటరీ స్కూలు ఎక్కడికి వెళ్తుంది?

❀ స్కూలు యూనివర్సిటీగా మారిపోతుంది. కానీ, ఎలిమెంటరీ స్కూల్ యొక్క ఆవశ్యకత ఉన్నదా, లేదా? కచ్చితంగా నిరంతరం ఉంటుంది.

-- అంచేత పృథ్వి ఉన్నంత వరకూ సమాజం ఇలాగే ఉంటుంది.

**ఎంచేత?**

సమాజము పృథ్వి మీద ఉన్న ఒక స్కూలు.

ఆ స్కూలుని నువ్వు మార్చేశావనుకో, స్కూలు నుంచి యూనివర్సిటీ చేసేశావు, అప్పుడు ఆ స్కూలు ఇంకో పేరుతో ఉంటుంది. అక్కడుండదు. ఇంకొక పృథ్వీగ్రహం ఉంటుంది, ఆ పృథ్వీగ్రహం మీద ఆ స్కూలు ఉంటుంది.

అంచేత స్కూలుని కాదు మార్చాల్సింది, మీరు మారాలి.

-- మీరు మారిపోతే, మీరు స్కూల్లో ఉండక్కర్లేదు.

-- ముందు ఆ అవగాహన తెచ్చుకోండి.
స్కూలు మారదు.
ఇది ఇలాగే ఉంటుంది.

**మీరు కావాలంటే చూడండి,**

మీరు మాత్రమే ఎందుకు వినాలి?

మిగతా వాళ్ళందరూ వినొచ్చుగదా?

ఈ కాలనీలో ఇంతమంది ఉన్నారు కదా, మీరేంటి పిచ్చివాళ్ళలాగా ఒంగోలు నుంచి వచ్చారు?

మారాలి అనుకొంటున్నారు కనుక.

"మేం మారము!"

ప్రపంచంలో ఎవ్వడూ మార్చలేడు!

❀ అంచేత మారాలి అనుకొన్న తరవాత, మీరు దయచేసి ప్రపంచాన్ని మార్చటానికి ట్రై చేయకండి.

-- మీరు మారటానికి ప్రయత్నించండి.

❀ కాని మనం మారటానికి ప్రయత్నించినప్పుడు,

-- మనం ఉన్న చోట కాస్త శుచిగా, పవిత్రంగా ఉంచు కుంటే చాలు.

స్టూడెంటుగా ఉన్నావు, నీ గదిలో మౌనంగా ఉంటే చాలు. ఊరంతా మౌనం అయిపోవాలంటే?

అసంభవం అది, నువు చేయలేవది.

**ఆ కండిషను ఎప్పుడొస్తుంది?**

ఊళ్ళో ఉన్నవాళ్ళందరూ స్టూడెంట్సు అయిపోయా రనుకోండి, అప్పుడు వస్తుంది.

కానీ ఊళ్ళో ఉన్నవాళ్ళందరూ ఎందుకు స్టూడెంట్స్ అవుతారు? అవరు కదా? చెప్పింది అర్థమయింది కదా!

- అంచేత సమాజసేవ అనే లక్ష్యాన్ని విరమించుకోండి. చెప్పినవి చాలా జాగ్రత్తగా బుర్రకెక్కించుకోండి.

- మరయితే ఇతరులకి మనం చెప్పాలా, చెప్పక్కర్లేదా?

-- కంబైండ్ స్టడీలాగా ఇతరులకి చెప్పండి. అది వాళ్ళ కోసం కాదు, మన కోసం చెప్పుకుంటున్నాం అన్నది గుర్తుంచుకోండి.

కానీ ఒక్కొక్కసారి నాకు చాలా అనుభవం, మా యింటికి ఒకతను మేథమెటిక్స్ నేర్చుకోవడానికి వచ్చేవాడు. నేను అతనికి అవి చెప్పేవాణ్ని. అతనికి మేథమెటిక్స్‌లో 90 మార్కులు వచ్చేవి. నాకు అద్భుతమైన మార్కులు వచ్చేవని నేను చెప్పాను కదా, గ్రేస్ మార్కుతో పాసయ్యేవాణ్ని.

ఒకొక్కసారి అదీ జరగొచ్చు. మీరు చెప్పినటువంటి మాటలు విని, ఒకడు ముందుకు వెళ్ళిపోవచ్చు. ఓ.కె. తప్పేం లేదు కదా! చెప్పటంలో తప్పేంలేదు. కాని ఇది చాలా జాగ్రత్తగా మీరు అవగాహన చేసుకోండి.

**నేను మీతో కోరుకునేది ఏమిటో చెప్తున్నాను కదా,**

- మీ జీవితంలో మీ మొదటి లక్ష్యం ఏమవ్వాలి అంటే,

-- మీరు ఇతరుల మీద ఆధారపడకుండా,

-- గవర్నమెంటు మీద ఆధారపడకుండా,

-- కుటుంబ సభ్యుల మీద ఆధారపడకుండా,

-- మీరు కొన్ని వందల మందికి ఆధారమివ్వగలిగేటటువంటి స్థితికి ఎదగాలి.

అది మొట్టమొదట మీరు పెట్టుకోవలసిన లక్ష్యము. దానికి పేరు ఏదైనా పెట్టుకోండి, ఏమీ అభ్యంతరం లేదు.

**తప్పు ఎక్కడ చేస్తున్నారు?**

మీరు ఉద్యోగం చేస్తే మంచిదనుకొంటున్నారు.

పరీక్ష పాసయ్యారు, "గవర్నమెంటు ఉద్యోగం ఇవ్వటం లేదు, ఛా! వెధవ గవర్నమెంటు!"

మీరివ్వండి చూస్తాను ఉద్యోగం?

గవర్నమెంటు మీకు ఉద్యోగం ఇవ్వలేదు.

**మీ ఆలోచనా విధానంలో తప్పు ఎక్కడుంది,**

నేనక్కడ మాట్లాడుతూ వుంటే నా చెవుల్లో పడిన ముక్కలు అవే. కానీ నేను సందర్భం తెలీకుండా విన్నాను కనుక అది ఎంత కరెక్టో నాకు తెలియదు.

"ఉద్యోగం ఉంటే కుటుంబ సభ్యుల మీద ఆధారపడకుండా మనం ఇక్కడకు వచ్చేయొచ్చు కదా?"

ఉద్యోగం ఉంటే గ్యారంటీగా మీరు ఇక్కడకు వచ్చుండేవారు కాదు. నేను చెప్పింది రైటో, మీరు చెప్పింది రైటో ఆలోచించుకోండి. మీరు వచ్చి వుండేవారు కాదు.

**ఎంచేత?**

"ఉద్యోగం ఉందిగా, ఇంకెందుకు?"

అంచేత రారు.

**అందుకని యూత్‌కి నేను ఎప్పుడూ ఎడ్వైజ్ ఇస్తాను,**

- అసలు మీరు ఉద్యోగ ప్రయత్నాలు చేయకండి! చాలా కచ్చితంగా కుండబద్దలు కొట్టినట్టు చెప్తున్నాను,

**మీరు ఉద్యోగ ప్రయత్నాలు చేయకండి!**

- ఆ ధైర్యం ఉంటే మీరు చదువుమానేస్తే మానేయండి, నాకేమీ అభ్యంతరంలేదు.

ఈ గుంటూరులోనే 5 కోట్ల రూపాయల ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టేవారు నాకు తెలుసు. అతని దగ్గర ఎమ్.బి.ఏ., ఎమ్.టెక్‌లు పాసయిన వాళ్ళు ఉద్యోగాలు చేస్తున్నారు.

ఆరేళ్ళ క్రిందట ఒక విచిత్రమైన సందర్భంలో అతను నా దగ్గరకి వచ్చాడు. టి.టి.డి. కళ్యాణమండపంలో నేను మెడిటేషన్ క్లాసెస్ ఇలాగే కండక్ట్ చేస్తుండేవాణ్ని. అప్పుడు హిందూ ధర్మరక్షణ సంస్థ అని తిరుపతి దేవస్థానం వాళ్ళ దగ్గర నేను చెప్తూవుండే వాడిని వాళ్ళకి.

అతను వచ్చి ప్రక్కన ఎక్కడో నించొని వింటున్నాడు. ఈ రంగు దీనికి ఉపయోగపడుతుంది, ఈ రంగు దానికి ఉపయోగపడుతుంది అని ఈ రంగులు గురించి చెప్తున్నాను. నించొన్నతను కూర్చున్నాడు. అతనెవరో నేను చూడలేదు. నించొన్నతను కూర్చున్నాడు. అంతా అయిపోయేంత వరకూ శాంతంగా కూర్చున్నాడు. ఒకసారి నాతో పాటు వస్తారా అన్నాడు. తీసుకెళ్ళాడు.

చిన్న గది ఉంది. ఆ గదిలో అతడు చేస్తున్న బిజినెస్ కార్యక్రమాలేవో ఉన్నాయి. చిన్న గది అంతే.

ఇప్పుడా వ్యక్తి ఏదో మాటల సందర్భంలో "రెండు కోట్ల రూపాయలు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టడం ఎందుకని నా అల్లుడు చేత ఇంకో ఇండస్ట్రీ పెట్టించాను" అని చెప్పాడు.

❀ రంగుల ఉపయోగాన్ని ఉపయోగించుకొని అంతగా ఎదిగాడు. అతడు చదివిన చదువు ఐదో క్లాసు.

***అతని దగ్గర పనిచేస్తున్న వాళ్ళు ఎవరు?***

ఎమ్.బి.ఏ., బి.టెక్. వాళ్ళు.

- ఈ ఎమ్.బి.ఏ.లు అదీ చదివి మీరు ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు అంటే, యూత్‌కి అసలు మీ మానసిక భ్రష్టత అర్థమవ్వాలి.

  మీరు అర్థంచేసుకోవాల్సింది అది.

-- మాటలు కొంచెం కటువుగా ఉన్నా, అది మీకు అర్థమయితే మీరు ఎదిగిపోతారు.

బిజినెస్ మేనేజిమెంట్!

హౌ టూ డూ బిజినెస్! హౌ టూ ఆర్గనైజ్!

కానీ, మీ జీవితాల్ని మీరు ఆర్గనైజ్ చేసుకోలేకపోతున్నారు.

ఎందుకల్లా?

ఇక్కడ తల్లిదండ్రుల తప్పు బాగా ఉంది.

***ఎంచేతంటే,***

తల్లితండ్రులు కనుక వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళని నించోనిస్తే, వాళ్ళు కచ్చితంగా నించొని ఉండేవారు.

***వాళ్ళు చేసిన తప్పు ఎక్కడ అంటే,***

మీరు ఉద్యోగం చేస్తేనే మంచిది అని బుర్రకి ఎక్కిస్తారు. ఎప్పుడైతే ఆ విషం మీ బుర్రకెక్కుతుందో, ఇంకొకడు ఇలాంటివి చెప్పాడనుకోండి,

"మాకు సహాయం ఎవరు చేస్తారు మాస్టారు?"

మా నాన్నగారు ఢిల్లీలో పనిచేస్తున్నప్పుడు, ఈ నిర్మా కంపెనీ వాషింగ్ పౌడరు వాడు, బకెట్లో పెట్టుకొని, సి. 138 మా ఫ్లాట్, అక్కడికి వచ్చేవాడు. గావంచా కట్టేసుకోవడం, మా వాషింగ్ పౌడరు ఎంత బాగుందో తెలుసా అనటం, బట్టలుతికేసేయడం, వెళ్ళిపోవడం. అతనే. ఇప్పుడు?

"ఇప్పుడు వాషింగ్ పౌడర్‌కి మార్కెట్ లేదు మాస్టారు!"

ఎవడు చెప్పాడు నీకు వాషింగ్ పౌడర్‌కి మార్కెట్ లేదని? ఇంకో 80 వేల వాషింగ్ పౌడర్లు వచ్చినా మార్కెట్ ఉంది. ఒక ఉదాహరణ చెప్తున్నాను నేను.

***కానీ అలా మీరు వెళ్ళి చేయగలరా?***

"ఆహా, నేను ఒక ఆఫీసు, ఏసీ పెట్టుకుంటాను మాస్టారు! ఫోన్లు ఉండాలి, మేం ఫోన్ల మీద చెప్తాం!"

రావు.

కష్టపడాలి.

***తమాషా ఏమిటంటే,***

ఇప్పుడు రెండు కోట్ల రూపాయలు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టినతను ఏ వ్యాపారం అయితే చేస్తున్నాడో, నేను పని చేస్తున్న మా కెమిస్ట్రీ డిపార్ట్‌మెంటు హెడ్ అప్పుడు అదే వ్యాపారం మొదలెట్టాడు.

అతను, ఈయన ఒకేసారి వ్యాపారం మొదలెట్టారు.

అతను సైకిల్ మీద తిరిగి ఆ వస్తువు అమ్మేవాడు. సైకిల్ మీద ఒక్కడే. అతని భార్య రాత్రల్లా మేలుకొని ఆ పదార్థాన్ని తయారు చేసేది. ఈయన పగలల్లా తిరిగే వాడు. అసలిద్దరికీ మాటలుండేవి కాదు. ఆవిడకి రాత్రంతా అదే పని, ప్యాకింగ్ చేయటమో, ఏదో చేయటం. ఈయన పగలంతా తిరుగుతూ ఉండేవాడు.

అదే బిజినెస్ మా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ కూడా పెట్టాడు. ఈయన ఉద్యోగస్తుడు. అందులో హెడ్‌గారు.

***ఇప్పుడే మవుతోంది?***

పెన్షన్ డబ్బులు వస్తాయా రావా అని విల విల లాడుతున్నాడు. అతను రెండు కోట్ల రూపాయలు ఇన్‌కమ్ ట్యాక్స్ కడుతున్నాడు.

- ఆ దమ్ముంటే మీరు ఇక్కడకి రండి.

-- ఇంకొక మార్గం మాత్రం లేదు.

- నేను మీకు షార్ట్‌కట్‌లేం చెప్పలేను.

-- షార్ట్‌కట్‌లు లేవమ్మా జీవితంలో.

నో షార్ట్‌కట్స్

ముందు చాలా కష్టపడాలి మీరు.

కానీ ఈ విధంగా కష్టపడదల్చుకున్న వాళ్ళని నేను రెండే అడిగాను కదా,

శ్రమ, సమయము.

ఇంకేమీ అక్కర్లేదు.

మీ డబ్బులేం పెట్టుబడి పెట్టక్కర్లేదు.

**ఎంచేతంటే,**

- భారతదేశంలో లేజీ బగ్గర్సు కావలసినంత మంది ఉన్నారు. వాళ్ళ లేజీనెస్‌కి ఇంకాస్త ఆహుతి మీరు వేస్తే, చాలు! అదే పెట్టుబడి.

అర్థమయిందికదా! అంచేత ఇప్పుడు నేను చెప్పిన పాయింట్స్‌ని పాయింటువైజ్‌గా అర్థం చేసుకోండి.

**మొట్టమొదట ఏం చెప్తాను నేను?**

ఈ జీవితము అశాశ్వతము.

- ఆ మానసికస్థితి లేకపోతే మిమ్మల్నెవరూ రక్షించలేరు.
- -- ఈ జీవితం నుంచి మీరు పారిపోవాలనుకుంటే, పెనం మీద నుంచి నిప్పులో పడ్డ వాళ్ళవుతారు.
- ఎవరు, ఎక్కడ ఏ పరిస్థితుల్లో ఉన్నారో, ఆ పరిస్థితులు లోంచి పారిపోకండి. దానికి కావలసినటువంటి ఆధ్యాత్మిక లాజిక్ నేను తరవాత చెప్తాను.

ప్రిన్స్‌పుల్స్ మాత్రం చూడండి.

- -- ఒకసారి పరిస్థితుల్ని ఎదిరించి పారిపోయినవాడు, ప్రతీ చోటా కష్టాలొస్తే పారిపోతాడు. సింపుల్ లాజిక్ అది.

ఒకసారి పారిపోవటానికి అలవాటు పడ్డవాడు, రెండోసారి పారిపోతాడు, మూడోసారి పారిపోతాడు.

- దాని తరవాత చాలా కష్టం!

ఏ గురువూ వాడికి హెల్ప్ చేయలేడు. పారిపోకండి.

"నాకు శరీర ఆరోగ్యం బాగోలేదు, నన్ను నా తలిదండ్రులు కష్టపెడుతున్నారు. లేకపోతే నాకు అసలు ఇంట్లో సుఖం లేదు!"

- ఏమి లేకపోయినా, అదే కరెక్ట్ ఇప్పుడు.
- -- ఎందుకు అదే కరెక్టయిందో తరవాత తరవాత మీకు చెప్తాను. అది మనకి తరవాత అర్థమవుతుంది.

"ఎందుకు అదే కరెక్ట్ మాస్టారు!" అని ప్రస్తుతం అదొక్క పాయింటే డిస్కస్ చేయకండి.

ఇది మాత్రం ఇంక డిస్కస్ చేసుకోండి.

- ఒకవేళ ఏదైనా కష్టం వస్తే, ఆ కష్టాన్ని మీరు ఎదుర్కోకుండా పారిపోతే, ఇంక మీరు ఎదగలేరు.

చాలా మంది, చాలా చోట్ల, చాలా కామన్‌గా నేను వినేదేమిటంటే, "ఇంతకంటే చచ్చిపోవటం మేలు!"

- కాదు, మీకు ఇంతకంటే భయంకరమైనటువంటి పరిస్థితులు వస్తాయి.

అది చాలా జాగ్రత్తగా బుర్రకెక్కించుకోండి. ఫస్ట్ టైమ్ పరీక్షకు ఎప్పీరయినప్పుడు, నువు అటెంప్ట్ చేయలేక పోతే, కచ్చితంగా సెకండ్ టైమ్ అంత ఈజీగా అటెంప్ట్ చేయలేవు. థర్డ్ టైమ్ ఇంక పరీక్ష అటెంప్ట్ చేయలేవు.

"మరి బెటర్‌మెంట్ వ్రాసేవాళ్ళో?"

- వాళ్ళు మొదటి అటెంప్ట్ సాధించి, అంతకంటే ఎక్కువ తేవటానికి చేసే బెటర్‌మెంటది.
- -- అది వేరు. అసలు అక్కడ ఉద్దేశ్యమే వేరు. అక్కడ ఉన్నటువంటి పరిస్థితులే వేరు.

అంచేత ఇది అర్థమయింది కదా! మొట్టమొదట నేను చెప్పినదేంటి, సుఖమైనా, దుఃఖమైనా అశాశ్వతమే.

సుఖంగా ఉన్నారంటే కచ్చితంగా దుఃఖం వస్తుంది. దుఃఖం ఉందంటే, గ్యారంటీగా సుఖం వస్తుంది. అంచేత ఇప్పుడు మీరు దుఃఖంలో ఉంటే ఆనందించాలి.

**ఎంచేతంటే,**

సుఖం వస్తుంది కనుక. సుఖం వచ్చిన దగ్గర్నుంచి మీకు టెన్షన్. ఎంచేత? .....

అంచేత ఇంక దాన్ని వదిలేద్దాం మనం. అంటే అవి ఒకదాని తరవాత ఒకటి అలా వస్తూనేవుంటాయి, మనం చేయగలిగేదేం లేదక్కడ.

**ఏం చేయగలం?**

మనకి చేతనయినంత వరకు దాన్ని బేలన్స్ చేసుకుందాం. చేతనయినంత వరకు. చేతకానిది భరించడమే. ఇంక దాన్ని మర్చిపోదాం.

**రెండోది ఏం చెప్తాను నేను మీకు,**

సమాజాన్ని ఉద్ధరించడానికి ప్రయత్నించకండి. మిమ్మల్ని మీరు ఉద్ధరించుకోవడానికి ప్రయత్నం చేయండి.

ఈ ఉద్ధరించుకోవడానికి ప్రయత్నం చేయడంలో మీ కాళ్ళ మీద మీరు నిలబడటానికి మీరు ఏ విధమైన పనులు చేయగలరో దాన్ని మీరు నిర్ణయించుకోండి. ఇది ఇంక మీ నెక్స్ట్ డిస్కషన్ టాపిక్.

**చెప్పిన విషయాలు అర్థమయ్యాయి కదా!**

① నేను చాలా బాధాకరమైన పరిస్థితుల్లో ఉన్నాను అన్నది మర్చిపోండి. అది కామన్ ఫ్యాక్టర్. దాన్ని మనం ప్రస్తుతం ఏం చేయలేం.

② మీరు సమాజానికి ఉపయోగపడలేరు.

③ వ్యక్తిగతంగా మీరు గొప్పగా ఎదిగే లక్ష్యం.

(కనీస అవసరాలు చూసుకుంటూ, యోగిగా అవ్వాలనే లక్ష్యం గురించి ఒక పార్టిసిపెంట్ అడిగిన ప్రశ్నకు వివరణ ఇస్తూ......)

యోగి అవ్వాలనే లక్ష్యం చాలా మంచిది!
చాలా మంచిది!!

ఎదగాల్సిన అవసరం లేదు, నాకిదేమీ అక్కర్లేదు, నా నీడ్స్‌కి సరిపోతే చాలు అనుకుంటే, ఆగిపో అక్కడ.

**తరవాత ఏం చేస్తావని?**

❋ **నీ నీడ్స్‌కి ఎంత కావాలి?**

-- టెక్నికల్‌గా రోజుకి రెండు రొట్టెముక్కలు ఉంటే చాలు. ఆ రెండు ముక్కలూ అడుక్కుంటే వచ్చేస్తుంది.

ఎందుకులే ఇదంతా ఎలాగూ పోతుంది కదా అని భారతీయ యోగులు చేసేది అదే. ఋషులూ, శిరిడీ సాయి వాళ్ళు అంతేగా చేశారు.

❋ మీకు కావలసిన గుడ్డ, ఈ రోడ్ల మీద పడిన నాలుగు పీలికలు కుట్టేసుకుంటే వచ్చేస్తుంది.

-- ఆహారము, నాలుగు ఇళ్ళల్లో అడుక్కుంటే ఎవడో ఒకడు ఇస్తాడు.
ఒకడు ఛీ, ఫో అంటాడు. ఇంకొకడు ఇస్తాడు.

తరవాత టైమంతా ఆయన సాధనకు ఉపయోగించుకున్నాడు. కానీ, ఆయన సాధన ఎవడికీ ఉపయోగపడలేదు. ఆయన చాలా సార్లు, చనిపోయేటప్పుడు కూడా ఏం చెప్పాడు అంటే, "నేను ఏది ఇద్దామనుకుంటున్నానో, అది ఎవడూ అడగటం లేదు!"

**ఏం అడుగుతాడు?**

రేపు పగిలిపోయేది అడుగుతాడు.

ఈ అశాశ్వతమైనటువంటి వాటిని అడుగుతాడు.

ఇందాక చెప్పానుకదా, ఇటార్సీలో నేను భూమి కొన్నట్టే ఉంటుంది. చవగ్గా దొరుకుతోంది కదా అని భూమి కొనేయటమే. ఇటార్సీలో భూమి కొంటే నాకేం లాభం?

❋ అంచేత యోగి అవ్వాల్సిన నిర్ణయం అయితే, అసలు చాలా కరెక్ట్ నిర్ణయం అది.

-- ఈ చివటం అమ్మ, అవధూతలూ వాళ్ళూ ఉన్నారు కదా, అలా మారిపోవచ్చు.

-- దానికి కూడా నేను ఓటు వేస్తాను.

❋ నీకు కావలసిన ఫుడ్ గ్యారంటీగా నీకు వచ్చేస్తుంది. ఫుడ్ మాత్రమే వస్తుంది. నీకు షెల్టర్ వస్తుందా? పాలరాతి మందిరాలు వస్తాయా? వస్తే అవీ రావచ్చు. నువ్వు ఓ పెద్ద అమ్మవయిపోవచ్చు.

-- అదీ లక్ష్యంగా పెట్టుకోవచ్చు. నేను దాన్నీ కాదనను.

❋ కానీ అంత తీవ్రమైనటువంటి లక్ష్యం పెట్టుకోలేకపోతే, నువ్వు ఎదగకపోతే, నిన్ను వాళ్ళు నొక్కేస్తారు.

శ్రీ రెండే విధాలు ఉన్నాయి ప్రకృతిలో.

**నువ్వు యావరేజ్‌గా జీవించలేవమ్మా!**

క్రిందకైనా వెళ్ళిపో,
పైకయినా వెళ్ళిపో.

మధ్య తరగతిగా నువ్వు ఎక్కువ కాలం జీవించలేవు. ఎవడో ఒకడు నిన్ను ఎక్స్‌ప్లాయిడ్ చేస్తాడు.

ఇంకా...? తెలియకపోతే డిస్కస్ చెయ్యండి. నన్ను వదిలెయ్యొద్దు. నేను చెప్పానుకదా, మీరు సాధ్యమైనంత వరకూ ఇదీ మేం చెయబోతున్నాం అని ఒక అతి స్పష్టమైన అవగాహన తీసుకుని వెళ్ళండి. ఇంక దాన్ని పట్టుకోండి.

**ఇప్పుడు నేను చెప్పానుకదా,**

ఈ లక్ష్యం - యోగినవ్వాలి! ఇంక ఆ లక్ష్యాన్ని మించినటువంటి లక్ష్యం లేదసలు. సుప్రీం అది.

**ఇంక అప్పుడు ఏం చెయ్యాలి?**

ఇంక ఇది అంతా వదిలెయ్యటమే. ధ్రువుడు, ప్రహ్లాదుడు, రమణ మహర్షి, రామకృష్ణ పరమహంస వాళ్ళు ఏం చేశారో, అది చేస్తాం.

- కానీ, అది నేను ఎడ్వయిజ్ ఇవ్వను.
-- ఎంచేత అది నేను ఎడ్వయిజ్ ఇవ్వను అంటే, ఆ విధమైనటువంటి మానసికస్థితే ఉండి ఉంటే, మనం ఇప్పుడు ఇలా ఉండివుండం.
-- అంచేత అలాంటి స్థితి ఇప్పుడున్న పరిస్థితులు బట్టి ఎస్కేపిజం అవుతుంది అంతే.

"ఎలాగూ ఇది చెయలేం, ఎలాగూ చదవలేం, ఎలాగూ పైకి ఎదగలేం, వదిలేద్దాం!"

అప్పుడు నువ్వు ఆ యోగసాధన కూడా వదిలేస్తావు.

- జీవితంలో నువ్వు ఒక స్థితికి ఎదగలేనప్పుడు,

యోగసాధనలో అసలు ఎదగలేవు.

**ఎందుకు ఎదగలేవు అంటే,**

యోగసాధన ఇంతా కష్టమైంది.

సుపర్లేటివ్ కష్టం అది.

అంత సులభం ఏం కాదు.
సులభం అనేసారు అందరూ.
అంత సులభం ఏం కాదది.

ఇంకా....? డిస్కస్ చెయ్యండి అంటున్నాను. నేను చెప్పేక మీరు రైట్ అని ఒప్పేసుకుంటే లాభం ఏమిటి? నేను ఒక విషయమే డిస్కస్ చెయ్యొద్దన్నాను. ఇప్పుడు మీరు ఉన్న పరిస్థితికంటే బెటర్ పరిస్థితి మీకు రాదు. అది తరవాత తరవాత ప్రూవ్ చేస్తాను నేను. ప్రస్తుతానికి అది ఒప్పేసుకోండి. మిగతాదంతా డిస్కస్ చెయ్యొచ్చు మీరు.

ముందు లక్ష్యం - "నువ్వు ఇండివిడ్యువల్‌గా చాలా గొప్పగా ఎదిగిపోవాలి." ఎదిగాక అప్పుడు తరవాత ఆలోచిద్దాం.

**ఎంచేతంటే,**

మా తాతగారి దగ్గర ఒక పనివాడు ఉండేవాడు. మా తాతగారు సబ్‌ఇనస్పెక్టర్‌గా పనిచేస్తూ ఉండేవారు. అప్పుడు సబ్ ఇన్‌స్పెక్టరు అంటే ఇప్పుడు డి.ఎస్.పి కంటే చాలా పవర్‌ఫుల్. మా బామ్మగారు ఆ పనివాడికి సంచి ఇచ్చి, "ఒరేయ్ బజారుకెళ్ళి కూరలు తీసుకురా" అనేది. ఏదో మా బామ్మ చెప్పేది, వంకాయిలు తీసుకురారా అని.

"వంకాయిలు లేకపోతే?"
"బంగాళా దుంపలు తీసుకురా!"
"బంగాళా దుంపలు లేకపోతే?"
"ఏదో బీరకాయలు తీసుకురా!"
"అవీ లేకపోతే అమ్మగారు?"
"అయితే వచ్చేయ్‌రా!"
"అంతకాడికి వెళ్ళటం ఎందుకు?"

**మన ఆలోచనా విధానంలో ఉండే లోపం ఏమిటో తెలుసా?**

"ఎదిగిన తరవాత ఏం చెయ్యాలి?"

ఎదిగాక చూద్దాం.

ఇప్పుడు ప్రస్తుతం నిర్ణయించుకోవలసింది ఏమిటీ అంటే, ఎదగాలా, ఎదగక్కర్లేదా? అంతే.

ఈ ఆధ్యాత్మిక సాధనలన్నీ ఫెయిల్ అవటానికి కారణం ఏమిటంటే, జపం చెయ్యండి అంటే,

"జపం తరవాత?" అని అడుగుతాడు.

ధ్యానం చెయ్యండి.

"ధ్యానం తరవాత?"

సమాధి. సమాధిలో 27 రకాలు. అంతా మనకు అర్థం అయిపోయింది.

**ఇంతకీ వీడు ఎక్కడున్నాడు?**

వీడు జపం కూడా స్థిరంగా చెయ్యలేడు.

- అందుకని భ్రష్టుపట్టింది ఆధ్యాత్మికత. లేకపోతే అసలు అది అద్భుతమైనటువంటి రాయల్ రోడ్.
- ఆధ్యాత్మికతను జీవితం యొక్క చరమ పురుషార్థము అంటాం. అంటే, ద ఫైనల్ అన్‌స్లాట్.

❀ జీవితంలో అన్నీ సాధించి, సిద్ధి పొందినటువంటి వ్యక్తి, దాని యొక్క రసాన్ని, ఆ వ్యక్తిత్వము యొక్క పరిపూర్ణత్వాన్ని గేదర్ చేసుకుని,

అప్పుడు యోగసాధనలోకి దిగాలి.

❀ ముందు యోగసాధనలోకి దిగితే ఏమవుతుంది?

-- అసలు ఎందుకు యోగసాధన చేస్తున్నామో కూడా తెలీదు. అంచేత కచ్చితంగా ముందు జీవితంలో మనం ఎదగాలి.

కానీ అసలు ఎదగాల్సిన అవసరమేముంది అనే టటువంటి ప్రశ్న ఎందుకు వస్తోంది? Rationary అర్థం చేసుకోండి, ఎందుకు ఆ ప్రశ్న వస్తుంది మనుష్యులకి అని?

"ఏం, ఎదక్కపోతే ఏం? ఉన్నది సరిపోదా?"

***దానికి ఒక చిన్న ఉదాహరణ ఏమిటంటే,***

అందని ద్రాక్ష పళ్ళు పుల్లన.

ఎలాగూ మనం ఎదగలేం. ఆ కష్టం ఎలాగూ పడ లేం. ఎలాగూ అది రాదు మనకి. అంచేత ఏం అంటాం,

"ఏం ఉందిలే! తరవాత కూడా కష్టాలేగా! ఎదిగిన వాళ్ళకు మాత్రం కష్టాలు లేవా? సంపాదించుకున్న వాళ్ళకు మాత్రం కష్టాలు లేవా ఏమిటి? అంచేత మనం కష్టపడొద్దు."

❀ కానీ కష్టపడకుండా డబ్బు వస్తే మనకేం అభ్యంతరం ఉండదు.

కానీ నిజంగా మీకు అక్కర్లేదు అనుకుంటే కష్టపడ కుండా డబ్బు వస్తే దాన్ని వదిలెయ్యాలి సమాజానికి. మాకు ఆ డబ్బు ఎందుకు అనండి.

కాశీలో నాకు తెలిసిన ఇద్దరు యోగులు ఉన్నారు. వాళ్ళిద్దరికీ లాటరీలో ఫస్ట్ టికెట్లు వచ్చాయి. వాళ్ళ భక్తులే "మీ పేరు మీద కొంటాం మహరాజ్!" అన్నారు.

"కొనేయ్!" అన్నాడు. వచ్చింది.

"ఏం చేయమంటారు మాస్టారు!" అన్నాడు.

"నేనేం కొన్నానా?" అన్నాడాయన. "నేనేం కొన్లేదు కదా, అది నా డబ్బు ఎందుకు అవుతుంది?"

"అయితే ఈ డబ్బు ఏం చేయమంటారు?" అన్నారు.

"ఇలా తే లాటరీ టికెట్" అన్నాడు. "నువ్వు కచ్చితంగా నాకు ఇచ్చేశావా ఈ లాటరీ టికెట్?" అన్నాడు.

"ఇచ్చేశాను" అన్నాడు.

చింపేసి గంగానదిలో పడేశాడు. ఇద్దరు తెలుసు నాకు అలాంటి వాళ్ళు.

గురువు పేరు మీద కొంటే అదృష్టం బావుంటుంది కదా అని శిష్యులు కొనేశారు. లాటరీ వచ్చేసింది. వచ్చేశాక గురువు "నిజంగా నాకు ఇచ్చేశావా ఇది?" అని అప్పటికీ శిష్యుణ్ణి అడిగాడు.

☺ గురువులు ఏం వుందిలే, ఎప్పుడూ మాకే కదా తిరిగి ఇచ్చేస్తున్నారు, ఈ లాటరీ టికెట్టు కూడా ఇచ్చేస్తాడేమో అనుకున్నారు. తోక తెగ్గోశాడు.

నాకు ఇద్దరు తెలుసు అలా చేసిన వాళ్ళు.

ఆ మానసిక స్థితి వేరు. ఆ మానసిక స్థితి మనకు వచ్చాక అసలు ఈ డిస్కషన్సే ఉండవు మనకి. అంచేత ఆ మానసికస్థితిని కూడా మర్చిపోదాం మనం.

❀ ఎలాగయితే సమాజాన్ని మర్చిపోమన్నానో నేను, ఆ మానసిక స్థితిని కూడా మర్చిపోదాం మనం.

"మరి మానవసేవే మాధవసేవ అంటారు కదా!"

ఎవరన్నారు? ఎవరన్నారు ఆ లోకోక్తి?

ఆ అన్నవాళ్ళెవరైనా మానవసేవ చేయటం చూశావా?

లోకోక్తే అది. చేసే వాళ్ళను ఎక్కడైనా చూశావా?

నాకు ఒక్కళ్ళను చూపించు?

(మదర్ థెరిస్సా అన్నప్పుడు) నిజమేనమ్మా, తను చేసిందమ్మా. మదర్ థెరిసా ఒకటి చూపించావు. ఇంకా? ఇంకొక ఉదాహరణ చెప్పమ్మా. నువ్వు ఒకటే చెప్పావు.

☙ ఎక్సెప్షన్స్ నేను ఒప్పుకోను.

మనం ఎక్సెప్షన్స్మి కాము.

వుయ్ ఆర్ వెరీ నార్మల్ హ్యూమన్ ప్యూపుల్.

-- కాలేం. వద్దు, అలాంటి ఆశలు మనం పెట్టుకోవద్దు.

-- గవాస్కర్ లాగా బ్యాటింగ్ చెయ్యగలిగేవాడు, అదొక టేలెంట్‌తో పుడతాడు తప్పు నువ్వు గవాస్కర్ అవలేవు.

టెండ్యూల్కర్‌లాగా నేనూ బ్యాట్ ఊపేస్తాను అని **అతని** ఫ్రెండ్, కాంబ్లియో ఎవరో అన్నాడు. ఊపగలిగాడా? **తనతో** పాటు నేను బియెస్సీ అదీ చదువుతోన్నప్పుడు నేనూ రంజీ ట్రోపీలో సెంచరీ కొట్టాను అని అక్కడా ఊపాడు. ఏం అయింది? ఎక్కడకు పోయాడో కూడా కనిపించడు.

- ఎప్పుడూ మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఎక్సెప్షన్స్‌ని మీరు ఆదర్శాలుగా తీసుకోకండి.
- ఒకడు చాలా బాగా పాడగలడు! అంచేత నేనూ పాడేస్తాను అన్నావు అనుకో, ప్రయత్నించటంలో తప్పులేదు కాని, పాడలేవు. ఎందుకా ప్రయత్నం?

మానవసేవే మాధవసేవ కరెక్టే. కానీ మానవసేవ చేసినటువంటి రెండవ పేరు నువ్వు చెప్పలేకుండాఉన్నావు. **అసలు** మొట్టమొదట అది అన్నది ఎవరు అని?

- ఆ పాయింట్ ఎందుకు చెప్తున్నానో అర్థమవుతోందా? దానిని ఆచరించే వాళ్ళు మనకు ఎవడైనా కనిపించకపోతే, స్టెప్స్ ఎలా తీసుకోవాలో తెలీదు మనకి.

ఇప్పుడు నేను చెప్తోన్న పాయింట్స్ ఉన్నాయి కదా, శ్రమ, సమయము ఉపయోగించుకుని మీరు ఇలా పైకి ఎదగొచ్చు అని. కోట్లాదిమంది ఎగ్జాంపుల్స్ నేను గుంటూరులోనే చూపిస్తాను. ఒకటి ఇప్పుడే చెప్పానుగా. అలాంటి వాళ్ళు చాలామంది ఉన్నారు. కానీ వాళ్ళ పర్మిషను లేకుండా చెప్పటం ఇష్టంలేక నేను వాళ్ళ పేర్లు చెప్పటంలేదు.

మొదట్లో చాలా హీనస్థితిలో నీళ్ళకావిడీ మోసి, నీళ్ళిస్తూ బ్రతికినవాళ్ళు ఇప్పుడు ఫైవ్‌స్టార్స్ హోటల్స్ నడుపుతున్నారు. ఇది వరకు గుంటూరులో నీళ్ళు ఉండేవి కావట. భుజం మీద కావిడ వేసుకున్నారు, వెళ్ళారు.

- వాళ్ళను మనం ఆదర్శంగా తీసుకోవచ్చు.

**ఎంచేతంటే,**

ఆ పని మనం చేయగలం.

మానవసేవ మాధవసేవ మనం చేయలేం.

**ఎంచేతంటే,**

మనకు మాధవుడు ఎక్కడా కనిపించడు.
మనిషి కనిపిస్తాడు అంతే.

మానవసేవ చేసేవాళ్ళని ఎక్స్‌ప్లాయిడ్ చేస్తారు. మదర్ థెరిస్సాను ఎక్స్‌ప్లాయిడ్ చేస్తారు. చెయ్యనివ్వండి అది వేరే విషయం. కానీ మనకు ఆ మానసిక సామర్థ్యం లేదు. ఉంటే అసలు అందులో దిగిపోతాం మనం. ఇంక అసలు ఇలాంటి పరిస్థితి రాదు మనకి.

- యోగసాధనకి, దానికీ కారణజన్ములుంటారు.
- -- ఇప్పుడు ధ్రువుడు, ప్రహ్లాదుడు వాళ్ళకి ఈ క్లాస్ తీసుకున్నామా ఏమిటి? అంతే, వాళ్ళు వెళ్ళిపోయారు.
- కానీ అది మీకు ఎడ్వైజ్ ఇవ్వను నేను.

**ఎంచేతంటే,**

ఆ మానసికస్థితి చాలా రేర్.

- ఒకవేళ ఆ మానసికస్థితి నీలో ఉందనుకో, ఒకవేళ! అది ఆటోమాటిగ్గా మిమ్మల్ని లాగేస్తుంది.
- -- ఎవ్వడూ ఆపలేడు మిమ్మల్ని. సో నో ప్రాబ్లమ్.
- -- అసలు తప్పు స్టెప్ వేసే పరిస్థితే రాదు.

కానీ డిస్కస్ చెయ్యండి. నేను చెప్పానని మీరు ఒప్పేసుకోకండి. ఆ ఉదాహరణలు అవీ ఎందుకు చెప్తున్నాను అంటే, స్టార్‌న్యూస్‌లోనో ఎందులోనో చూశాను, ప్రతీ వారము ఈ అతి నీచస్థితి నుండి పైకి వచ్చిన వాళ్ళను పిలిచి ఇంటర్వ్యూ చేసి From roads to riches అని ఇస్తూవుంటాడు. రెండు, మూడేళ్ళ క్రిందట వాళ్ళు రోడ్డు మీద అడుక్కుంటోన్న వాళ్ళే. ఈనాడు వాళ్ళు కోటీశ్వరులు.

- కానీ ఇదంతా చెప్తూ, ఎందుకు కోటీశ్వరులు అవ్వమని నేను మీకు ఇదంతా హితబోధ చేస్తున్నానంటే,
- -- సమాజము మీకు నీడ ఇవ్వలేదు.
  ఉద్యోగం ఇవ్వలేదు.
  గవర్నమెంట్ మీకు ఉద్యోగాలు ఇవ్వలేదు.

ఇందాక చెప్పాను కదా, నేను 1975 - 76లో మా నాన్నగారితోపాటు వైజాగ్‌కి వెళ్ళానని. వెళ్ళినప్పుడు, కెమిస్ట్రీ లెక్చరర్ పోస్ట్‌కి నేను యూనివర్సిటీకి వెళ్ళాను. ఒకే ఒక పోస్ట్. మేము ఎమ్మెస్సీ పాసయి, పిహెచ్.డి. చేసిన వాళ్ళం 84 మంది. ఎప్పుడది? 75 - 76లో.

- ఇప్పుడు ఆ రేషియో ఏమయ్యుంటుంది? పెరిగుంటుందా, తగ్గుంటుందా?

మీకు ఉద్యోగాలు ఎవడిస్తాడు? ఆ దారి మీకు క్లోజ్ అయిపోయింది. అది వెతుక్కోకండి మీరు. అనవసరం అది. వచ్చినా ఇదే రేషియోలో ఉంటుంది మీకు.

**అంచేత కామన్‌సెన్స్ ఏమిటంటే,**

మీరు ఉద్యోగాల ప్రయత్నం మానుకోండి. ఇది అందుకు చెప్తోన్నది. అంతే తప్ప అదేదో మనం కోటీశ్వరులు అయిపోవాలనే కోరికతో కాదు.

కానీ ఎప్పుడయితే మీకు ఉద్యోగాలు దొరకవో, ఇంక మీ దగ్గర రెండు పనులు ఉన్నాయి.

✧ మిమ్మల్ని మీరు చాలా లో గ్రేడ్‌కి తీసుకెళ్ళిపోయి ఏ పనిమనిషిలాగో బ్రతకాలి.

అంతే కదా, అలాంటి ఉద్యోగాలే మిగుల్తాయి. ఎంచేత? లేజీనెస్ పెరిగిపోయింది కనుక. అమెరికాలో అయితే మీకు పనిమనుషులు దొరకరు. ఇండియాలో లేజీనెస్ పెరిగిపోయింది కనుక పనిమనుషుల పోస్టులు మాత్రం గ్యారంటీగా దొరుకుతాయి.

అంటే ఇంకా ఇలాగే ఉంటుందని మనం చెప్ప లేం. ఇంకా మోడర్నైజ్ అయిపోతే, పనిమనుష్యుల పోస్టులు కూడా దొరక్కపోవచ్చు. ఇప్పుడున్న పరిస్థితి అది.

**నెక్స్‌ట్ ఏమిటి?**

ఎలాగూ మీరు కష్టపడాల్సిందే,
మీ కాళ్ళ మీద మీరు నిలబడాల్సిందే.

✧ నిలబడాల్సి వచ్చినప్పుడు కోటీశ్వరులుగా ఎందుకు నిలబడకూడదు?

-- ఇంకొకళ్ళ దగ్గర ఏదో బిక్షమెత్తుకుంటూ, ఏదో చేసు కుంటూ మామూలుగా ఎందుకు నిలబడాలి?

నేను చాలా సార్లు చెప్పాను, బి.ఇడీ. అదీ చదువు తోన్న వాళ్ళకి రెసిడెన్షియల్ కాలేజ్‌లోనే ఉద్యోగాలు దొరుకు తాయి. గవర్నమెంట్ జాబ్‌లు దొరకవు కదా!

**ఆ రెసిడెన్షియల్ కాలేజీ మీరెందుకు పెట్టుకోలేరు?**

ఇంకొకళ్ళకు ఇవ్వచ్చుగా ఉద్యోగాలు మీరు?

**ఎందుకు పెట్టుకోలేం?**

బాధ్యత ఉండదు.

ఎందుకు మీరు పెట్టుకోరో, మీ మానసిక సిటుయేషన్‌ని మీరు ఎనలైజ్ చేసుకోండి.

టెన్ టు ఫోర్ వెళ్తాం. తరవాత వాడు ఒక అరగంట మీకు వదిలేస్తాడు. దాని తరవాత "మళ్ళా చెయ్, రాత్రి వరకూ స్టడీ అవర్స్ కాపలాకాయి" అంటాడు. వాడు హాయిగా నిద్రపోతాడు అక్కడ. మధ్యన ఒకసారి వచ్చి నువ్వు కాపలా కాయటం లేదా అని తిడతాడు. "సారీ సర్!"

ఇంతా చేస్తే వాడు కచ్చితంగా మీకంటే తక్కువ చదివుంటాడు. లేకపోతేవాడు రెసిడెన్షియల్ కాలేజ్ పెట్టుండే వాడు కాదు. వాడెక్కడో ఏ రెసిడెన్షియల్ కాలేజీలోనో ఉద్యోగం చేస్తుండేవాడు.

అర్థమవుతోందా అక్కడ, ఎక్కడ మీ ఆలోచనా విధానంలో తప్పు అవుతోందో? ముందు మొత్తము మీరు మీ ఆలోచనా విధానాన్ని మార్చుకోవటానికి చెప్తున్నాను.

❀ ఎక్కడా కూడా మీరు ఇతరుల మీద ఆధారపడక్కర్లేదు.

-- సమాజం ఎదుగుతోన్న కొద్దీ సంపాదించేటటువంటి టెక్నిక్స్ చాలా పెరుగుతాయి.

-- ఎన్నో రకాలుగా సంపాదించుకోవచ్చు.

-- కానీ ఎన్ని రకాలుగా సంపాదించుకోవచ్చు అనేది నేను చెప్తే లాభం లేదది.

**ఎంచేత?**

నేను చెప్తే నా దగ్గర ఉద్యోగస్తులవుతారు మీరు. ఇప్పుడు జరుగుతోన్న ప్రమాదం అదే.

నేను కొన్ని ప్రొడక్ట్స్ కొంతమంది చేత స్టార్ట్ చేయిం చాను. స్టార్ట్ చేయించాక నాకు అర్థమయ్యింది ఏమిటంటే, అది నాదే. అది వాళ్ళది కాదు. నేను చెప్తే జరుగుతుంది, నేను చెప్పకపోతే జరగదు.

"ఏమయ్యా ఎంతవరకూ వచ్చింది?"

అంటే అక్కడ బాస్ ఎవరు?

నేను నిద్రపోయాననుకో, వాళ్ళూ నిద్రపోతారు. ఆ తప్పు రానివ్వకుండా ఉండడానికి నేను సలహాలు ఇవ్వడం మానుకున్నాను ఈ మధ్య. లేకపోతే ఏముందమ్మా, ఇది నువ్వు చేసుకో, ఇది నువ్వు చేసుకో, ఇది నువ్వు చేసుకో

అని చెప్పెయ్యొచ్చు. కొంతమందికి చెప్పానది. మరి వాళ్ళు ఎందుకో క్లిక్ చేయించుకోలేకపోయారు.

"ఎవరూ రాలేదు మాస్టారూ!"

కానీ అదే ఊళ్ళల్లో నేను చెప్పిన ఆ ప్రోగ్రామ్స్ ఇరవై, ముప్పైమంది స్టార్ట్ చేశారు. అన్నీ క్లిక్ అయ్యాయి.

- ఎందుకు క్లిక్ అవటంలేదో కూడా కారణం చెప్తున్నాను కదా, మీకు రెండు రోగాలున్నాయి అక్కడ.

"అంతా గురువుగారు చూసుకుంటారు!"

- తమాషా! ఒక్కటే గురువుగారు చూసుకోరు.
-- మీ ఆహారం ఆయన తినరు. మీ ఆహారం మాత్రం మీరే తింటారు. అది కూడా గురువుగారు చూసుకుంటారు అంటే నేను ఎంత ఆనందించి ఉండేవాడినో.
-- ఆ రోగం వదులుకోండి. గురువుగారు చూసుకోరు. నమ్మకండి ఆ మాటలు.
-- కచ్చితంగా గురువు చూసుకోడు.
- అది నమ్మే నేను గంగలో దిగాను. 1971, జూన్ 18 న ఈ మాట నమ్మి నేను మోసపోయాను.
-- అంతా నేను చూసుకుంటాను అని మా గురువుగారు చెప్పారు. ఆయనేమీ చూసుకోవటంలేదు. అన్నీ చూసుకోలేక నేను ఛస్తున్నాను.
-- కావాలంటే, ఇలా చేసుకో, అలా చేసుకో అని ఆయన ప్రిన్సిపుల్స్ చెప్తున్నాడు అంతే.
- ఇది బావుందని అదే నేనూ మొదలెట్టాను ఇప్పుడు. ప్రిన్సిపుల్సే. నేనేం చూసుకోను.

ఆ పాయింట్స్ అర్థం చేసుకోండి.

- మీరు కొంచెం మనసు మార్చుకుని ఇక్కడుండే రెండు మూడు రోజుల్లో సవ్యమైనటువంటి నిర్ణయాలు తీసుకుని వెళ్ళిపోతే, మిమ్మల్ని కోటీశ్వరులుగా మార్చేటట్టు ఏర్పడే పరిస్థితుల్ని ఎవ్వరూ ఆపలేరు.
-- మీరు కచ్చితంగా కోటీశ్వరులు అవుతారు.

### ఒక్కరోజులోనా?

- కచ్చితంగా అవ్వరు ఒక్క రోజులో.
-- అయిదారేళ్ళు మీరు కష్టపడాలి. చాలా కష్టపడాలి.

### ఆ కష్టపడటానికి నేను ఏం ఫార్ములా ఇచ్చాను?

"ప్రపంచం ఎదిరించినా, ఇంట్లోవాళ్ళు ఎదిరించినా, ఎవరు ఎదిరించినా నేను ఉద్యోగం చెయ్యను!"

మీరు చదువు మానేయదల్చుకుంటే, దమ్ముంటే చదువు మానెయ్యండి! ఏమీ పర్వాలేదు.

- కాని మానేశాక ఇప్పుడు తీసుకున్నటువంటి నిర్ణయం మీరు అమలు చెయ్యకపోతే రెండిటికీ చెడిపోతారు.
- ప్లస్, చదువుకుంటూ కూడా ఇది చెయ్యొచ్చు.

నేను అనేక పన్లు చేస్తూ ఇది చేస్తున్నానుకదా! నేనే ఉద్యోగం మానేశాను, నేనేం మిగతా పన్లు మానేశాను? అయినా ఇది చేస్తున్నానుకదా! నిజంగా అంత బిజీ అయిపోయినప్పుడు ఏం అవుతుందో అప్పుడు ఆలోచిద్దాం. ముందు అంత బిజీకండి.

- అంచేత ఈ మొదటిక్లాస్‌లో ఇప్పుడు మీకు చెప్పింది అర్థమయింది కదా,
-- మీరు కోటీశ్వరులు అవ్వాలి! అది లక్ష్యం.
-- సమాజసేవ - దయచేసి మర్చిపోండి.
-- గురువులు అవటం - దయచేసి మర్చిపోండి.
-- మంత్ర జపం - దయచేసి మర్చిపోండి.

అర్థమయింది కదా! ఇప్పుడు ఇవేం వద్దు.

### ఏమవ్వాలి మీరు?

కోటీశ్వరులు అవ్వాలి. కోటీశ్వరులు అవటానికి మీరు ఏం చెయ్యగలరు అన్నది చర్చించుకోండి.

ఆ చర్చించుకున్న తరవాత, మీరు కచ్చితంగా కోటీశ్వరులు అవుతారు కదా,

వన్ పర్సెంట్ నాది.

ఇప్పుడే చెప్తున్నాను మళ్ళా, ఇంతమంది సాక్షుల ముందు. మీరు నాకు ఇవ్వకపోతే ఒప్పుకోను. సరేనా! లేకపోతే తరవాత బాండ్ పేపర్ మీద వ్రాసుకుందాం. సరేనా!

అంచేత అవగాహన అయ్యింది కదా! అలా ఆలోచించండమ్మా, డోంట్ వేస్ట్ టైమ్. ఇక్కడకు వచ్చారు మీరు, ఈ పూజలు, ఉపాసనలు వీటిలో పాల్గోవక్కర్లేదు కాని, ఇక్కడ జరిగే హారతులకు మాత్రం మీరు రండి.

**ఎంచేత?**

❀ ఇక్కడి దేవాలయంలో జరిగేటటువంటి హారతి వల్ల ఇందాక నేను చెప్పినట్టు గురువే చూసుకుంటాడు అన్నది జరగదు కాని, మీరు కనెక్షన్ ఇచ్చుకోవచ్చు.

ఎలక్ట్రికల్ సప్లయి ఎలాగయితే మనం తీసుకుంటామో, కరెంట్ సప్లయి ఎలాగయితే మనం తెచ్చుకుంటామో, అలా మీరు కరెంట్ సప్లయి తెచ్చుకోవచ్చు.

దానిని ఎలా ఉపయోగించుకోవాలి అన్నది మీకు ప్రస్తుతం అర్థం కాకపోయినా, It knows best. ఫ్యాన్లూ అవీ ఎలా త్రిప్పాలో, ఫ్రిజ్ ఎలా పని చెయ్యాలో కరెంటుకి తెలుసు కదా!

అలాగే ప్రకృతిలో ఉన్న ఆ విధమైనటువంటి నేచురల్ ఫోర్సెస్‌ని మన జీవితానికి ఎలాగ ఉపయోగించుకోవాలనే కనెక్షన్ అక్కడ ఇస్తాం కనుక, ఇక్కడ ఉన్న రోజుల్లో మాత్రం కచ్చితంగా ఆ కనెక్షన్ మీరు ఏర్పరచుకోండి.

❀ ఈ దేవాలయాలకి, మిగతా దేవాలయాల కండిషన్‌కి ఉన్న తేడా అది. ఇక్కడ మీకు కనెక్షన్ వస్తుంది, మిగతా దేవాలయాల్లో ఆ కనెక్షన్ రాదు. ఎందుకు రాదో మీరు పాల్గొంటే తెలుస్తుంది.

కానీ అవంతా కూడా మెకానికల్ ప్రోసెస్‌లు.

కరెంట్ కనెక్షన్ ఇచ్చే ముందు వాడిది తవ్వుతాడు, ఈ వైర్ ఇక్కడ పెడతాడు, ఇక్కడొక మేకు కొట్టేస్తాడు, అక్కడొక మేకు కొట్టేస్తాడు. అలాగే మీరు ఒక గంట ఇక్కడ వాయిస్తారు, ఇంకోటేదో చేస్తారు, అలాగ ఇక్కడేదో జరుగుతుంది, అదంతా ఫాలోకండి. ఫాలో అయిన తర్వాత మీరేం చెయ్యక్కర్లేదు, దాని గురించి డిస్కస్ చేసుకోవక్కర్లేదు.

**మీరు దేని గురించి డిస్కస్ చేసుకుంటారు,**

మీరు కోటీశ్వరులు అవటం ఎలా?

❀ కోటీశ్వరులు అవగానే మొట్టమొదట మీరు చెయ్యాల్సింది ఏమిటి?

నా వన్ పర్సెంట్ డబ్బు ఎగ్గొట్టటం!
అప్పుడేగా కోటీశ్వరులు!

అది వద్దు.

❀ అది జరక్కుండా, మీరు ఎగ్గొట్టకుండా ఎలాగో నేను చూసుకుంటాను, అది నా బాధ.

-- మీరు ముందు కోటీశ్వరులు అయిపొండి.

ఇక్కడ్నుంచి వెళ్ళేముందు మీరు కచ్చితంగా లైన్లో పడిపోతారు. కాని పడిపోవాలంటే నేను చెప్పింది విని ఊరుకోవటం కాదు, ముందు మీరు కొన్ని బూజులు వదిలించుకోండి.

**ఏం వదిలించుకోమని చెప్తాను నేను ఇప్పుడు,**

| | |
|---|---|
| మానవసేవే మాధవసేవ | గుడ్‌బై! |
| విశ్వ కళ్యాణం | గుడ్‌బై! |
| సమాజసేవ | గుడ్‌బై! |
| తల్లితండ్రులు చెప్పినట్టు వింటాము | గుడ్‌బై! |
| పెద్దవాళ్ళు చెప్పినట్టు వింటాము | గుడ్‌బై! |
| ఉద్యోగ ప్రయత్నాలు | గుడ్‌బై! |

**మరి ఏం ప్రయత్నాలు?**

కోటీశ్వరులం అవటం ఎలా? అంతే!

చూద్దాం ఎందుకు కామో!

స్వస్తి.



# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - 2

## తెచ్చుకోవలసిన మానసికస్థితి



- ఆర్గనైజేషన్ - మానసికస్థితి
- మీ జీవితాన్ని, కాలాన్ని ఆర్గనైజ్ చేసుకోండి
- ఒక పని పూర్తయ్యాకే ఇంకొక పనికి వెళ్లండి
- మీరు బాధ్యత తీసుకోగలుగుతున్నారా?
- శ్రమ, సమయమే పెట్టుబడి
- మల్టీ మిలియనీర్ క్లబ్
- రాత్రి, పగలూ ఎందుకు నేర్చుకోలేను అనే మానసిక స్థితి ఉంటే మీరు గ్యారంటీగా ఎదుగుతారు
- మనలో ఉన్న కృతజ్ఞతా రాహిత్యం
- సంబంధ బాంధవ్యాలలోని ఇచ్చి పుచ్చుకోవటం అనే దాన్ని స్పష్టంగా గుర్తుంచుకోండి
- ఎప్పుడూ జాలిని భరించకండి

---

(పార్టిసిపెంట్స్‌కి సూచనలు) ఇక్కడున్న టీ కప్పుని ముందు సరిచేయండి. చెప్పినా లైన్లలో కూర్చోవటం లేదుగా! కావాలంటే ఒక యాంగిల్లో కూర్చోవచ్చు, ఇరుకులో ఎందుకు కూర్చోవటం? ఇంత జాగా ఉందిగా? అలా తగులుకోవద్దని చెప్పమ్మా. ఇరుక్కోవద్దు.

- జీవితంలో ఎదగటానికి మొదట నేర్చుకోవలసినది, ఆర్గనైజేషను.

-- అడ్డదిడ్డంగా కూర్చోవడం అనేది మీ యొక్క మానసిక స్థితిని తెలుపుతుంది.

-- అంచేత, ఆర్గనైజ్డ్ వే లో కూర్చుంటే మీ యొక్క మానసిక స్థితి కరెక్టవుతుంది.

మిలట్రీ వాళ్ళకి మనకి తేడా ఉండడానికి కారణం అదొక్కటే. మిలట్రీ చాలా డిసిప్లిన్డ్ అని ఒప్పుకుంటామా మనం, ఒప్పుకోమా? ఏమిటి తేడా?

ఇంట్లో కూడా మీరు మంచినీళ్ళ గ్లాస్ పెట్టారనుకోండి, తీసిన చోటే గ్లాసు పెడితే వ్యవస్థలో ఉన్నట్టు. త్రాగిన చోటే పెట్టేస్తే, డిసిప్లిన్ లేదని అర్థం. "మా అమ్మాయి ఇంజనీరింగ్ చదువుతోంది, మా అబ్బాయి ఇంజనీరింగు చదువుతున్నాడు, అబ్బో చాలా కష్టపడిపోతున్నారు వాళ్ళు" అని మీ అమ్మో, నాన్నో తీశారనుకోండి, మీరు ఎదగలేరు.

- తీసిన వస్తువుల్ని ఎక్కడ పడితే అక్కడ పెట్టేస్తే, మీరు ఎదగలేరు.

అంచేత ఆ మానసికస్థితిని ఇక్కడ తెచ్చుకోండి. ఈ ఏడురోజుల్లో నేను మీకు మొత్తం ఆ మానసికస్థితి గురించి చెప్తాను. దాన్ని రెండోసారి చెప్పించుకోకూడదు.

- ఒకసారి చెప్పాం అనుకోండి, ఇంక ఎట్టి పరిస్థితుల లోనూ దానిని రిపీట్ చేయకండి.
- -- <u>కనీసం యూత్ అయినా దీనిని పాటించండి.</u>

**హారతి ఇస్తోన్నప్పుడు నేను చూస్తాను,**

ఎప్పుడూ లైన్ కరెక్ట్‌గా వుండదు.

- కాని వాళ్ళ దగ్గర నుంచి ఇంకా ఏదో ఆశించాలని లేదు నాకు. <u>మీ నుంచి చాలా ఆశలు ఉన్నాయి నాకు.</u>
- -- అంచేత మీకు కాస్త గట్టిగా చెప్పేది.

పిల్లల్ని మాట్లాడుకోనివ్వండి. మనం వాళ్ళని లైన్లో పెట్టక్కర్లేదు. వాళ్ళ అల్లరి ఏమిటంటే, మనకి మధ్యలో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అన్నమాట.

**The way of life**, ఆ రిచ్‌నెస్ ఎలాగ పనిచేస్తుంది అని చెప్పటానికి చిన్న ఎగ్జాంపులు ఏమిటంటే, హెల్త్ బాగా లేదు కనుక నేను పడుకున్నాను. పది పదిహేను రోజులు బట్టీ చాలా సీరియస్‌గా ఉంది, పడుకున్నాను. లేచి, "నేను లేటయిపోయానే, అసలు వాళ్ళకి లేటుగా వెళ్ళకండి చెప్తూ వుంటాను" అని అనుకుంటున్నాను.

ఇంతలో ఒకాయన క్రొత్త బండి తీసుకొచ్చి పెట్టి, "మీరు బండి మీద పదండి మాస్టారు!" అన్నాడు. బండిని నేనేం అడగలేదు. బండి నేను కొనుక్కోలేదు. బండి ఆ క్షణంలో ఉంటుందని నా మనసులో లేదు.

- రిచ్‌నెస్ ఎందుకు ఉంటుంది అంటే, ఆ మానసిక స్థితిలో ఉంటుంది.
- -- ఆ మానసిక స్థితి వస్తే, మీ దగ్గరకి అవి వస్తాయి.

ఎలా వస్తాయో చెప్పటానికి ఉదాహరణ ఇచ్చాను అంతే. అది నా గొప్పేం కాదు, నా మానసికస్థితి గొప్ప.

**దాన్నే ఏం అంటాం,**

కొంతమంది మట్టిముట్టుకుంటే బంగారం అయి పోతుంది. కొంతమంది బంగారాన్ని ముట్టుకున్నా మట్టి అయిపోతుంది. మన జీవితంలో చూస్తూ ఉంటాం కదా! కాని దానికి కారణం మానసికస్థితే. వాళ్ళ చేతుల్లో ఏం లేదు. ఆ మానసికస్థితిలో ఉంది.

- భగవంతుడు మనకి 24 గంటలు ఇచ్చాడు.
- -- కోటీశ్వరుడు అయిన వాళ్ళకి 29 గంటలు ఇచ్చాడు.
- -- సైంటిస్ట్‌లకి 42 గంటలు ఇచ్చాడు. అంచేత వాళ్ళు ఎక్కువ పని చెయ్యగలుగుతున్నారు.

**ఒప్పుకుంటారా ఇది?**

మీకు ఎంత టైమ్ ఇచ్చాడో, యూనివర్శిటీ ఫస్ట్, క్లాస్ ఫస్ట్ వచ్చే వాళ్ళకి కూడా 24 గంటలే టైమ్ ఉంది. ఫెయిల్ అయ్యే వాడికీ 24 గంటలే టైమ్ ఉంది.

**యూనివర్శిటీ ఫస్ట్ వచ్చిన వాడికీ, వీడికీ ఏమిటి తేడా?**

వాడు కాలాన్ని వినియోగించాడు.

"వాడు ఎక్కువ తెలివైనవాడు మాస్టారు!"

సైకాలజిస్ట్‌లు దాన్ని ఒప్పుకోవటం లేదు.

ఐన్‌స్టీన్ బ్రెయిన్‌ని ఎందుకయినా మంచిదని తీసి పెట్టారు. భూతద్దం పెట్టి చూశారు వాళ్ళు. ఇంకా చూస్తోనే ఉన్నారు. దాని రిజల్ట్ వాళ్ళకు ఏం వచ్చాయి అంటే, ఐన్‌స్టీన్ కూడా అతని బ్రెయిన్‌లోని సెవెన్ పర్సెంట్ మాత్రమే ఉప యోగించుకున్నాడని. అంటే, ఐన్‌స్టీన్ కూడా తన బ్రెయిన్ యొక్క సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోలేదు. ఎంత వినియోగించుకున్నాడు? 7%.

అంటే మనం ఎంత వినియోగించుకుంటూ ఉండుంటాం? అదీ కారణం. మీరు నేర్చుకోవలసింది అది.

అంచేత షార్ట్‌కట్ ఏదీ నేను మీకు చెప్పలేను అని చెప్పాను గదా, నో షార్ట్‌కట్స్! అవస్థపడాల్సిందే మీరు.

- ఆ కష్టపడటంలో మొట్టమొదట ఇప్పుడు నేను మీకు నేర్పింది ఏమిటి?

<u>వ్యవస్థ.</u>

- -- కూర్చుంటే ఆ కూర్చునేటప్పుడు మీ ముద్ర ఉండాలి.

గురువుల యొక్క జీవితచరిత్రలు, సైంటిస్ట్‌ల యొక్క జీవితచరిత్రలు చదివినప్పుడు అందులో మొట్ట మొదట మనం నేర్చుకునేది అదే.

వెంకయ్యస్వామి గురించి చదువుతాం. ఆయన చిన్నప్పుడు భూమి దున్నేవాడట. అప్పుడు ఆయనని చాలా అందంగా, అద్భుతంగా పిచ్చి వెంకయ్య అని పిలిచేవారు.

**ఎందుకంటే,**

అయన చేసే పనులన్నీ పిచ్చి పిచ్చిగా ఉండేవి. ఎంచేతంటే, అందరూ మూల పడేసిన వస్తువుల్ని లైన్లో పెట్టటం లాంటివి చేసేవాడు.

- ఆయన నాగలి పట్టి ఎకరాలు ఎకరాలు దున్నితే, ఆ నాగలి గీత లైన్లో ఉండేదిట, ఒకే ఒక లైన్లో.

మా గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య యోగవిద్య నేర్చుకోవటానికి గాంధీగారి సబర్మతీ ఆశ్రమానికి వెళ్ళారు.

***అప్పుడు ఆయనకి నేర్పినటువంటి యోగవిద్య ఏమిటంటే,***

పళ్ళు తోముకోవటం ఎలా?
లెట్రిన్‌లు కడగటం ఎలా?

అదీ ఆయనకు నేర్పినటువంటి యోగవిద్య.

ఆయన జీవితాన్ని చదవండి. ఆ రెండూ మనం కరెక్ట్‌గా చెయ్యం. అదీ మనం చేస్తోన్నటువంటి తప్పు.

వ్యవస్థ, ఆర్గనైజేషన్!

***ఏం ఆర్గనైజ్ చేసుకోవాలి?***

మీ జీవితాన్ని ఆర్గనైజ్ చేసుకోండి,
మీ కాలాన్ని ఆర్గనైజ్ చేసుకోండి.

ఇక్కడ అది ఎలా ఆర్గనైజ్ చేసుకోవాలో నేర్చుకోండి మీరు. అంత కంటే ఇంకేం లేదు. సంఘటనలు ఎలా జరుగుతూ ఉంటాయో అనే మొత్తం మేజిక్ చెప్పాను కదా! ఆ ఆర్గనైజ్ చేసుకోవడం ఇక్కడ నేర్చుకోండి.

నా దగ్గరకు వచ్చిన వాళ్ళకు ఏదైనా సాధన ఒకటి చెప్తే చాలామంది ఏమంటారు అంటే, "మా ఇంట్లో చేసుకుంటామండి సాధనలు!"

మా ఇంట్లో చదువుకుంటామండి, మా ఇంట్లో ఉద్యోగం చేసుకుంటామండి అని ఎందుకు అనరో నాకు ఇంత వరకూ అర్థంకాలేదు. "ఉద్యోగం మా ఇంట్లో చేసుకుంటామండి! ఎందుకు మీరు ఉద్యోగం ఇచ్చేశారు కదా! మేం ఆఫీసుకి రావటం ఎందుకు?"

ఇంకా తమాషా ఏమిటి, అసలు ఇండియాలో చెయ్యం, అమెరికాలో ఉద్యోగం చేస్తాం అంటాం. అదేంటో మరి, ఇంట్లో చేస్తాం అనరు వాళ్ళు.

కానీ సాధనలు ఇవంతా చెయ్యాల్సి వచ్చేసరికల్లా ఎక్కడ చేస్తారు? వంటింట్లోనో, పని చేస్తోనో.

"వంటపని చేస్తూ చేసుకోవచ్చా?"
"మొహం కడుక్కుంటూ చేసుకోవచ్చా?"

ఈ పరమ మూర్ఖత్వం వల్ల నాశనం అయ్యాం మనం.

మీరు ఏదైనా ఒక విషయాన్ని అడుగుతోన్నప్పుడు, ఒక విషయాన్ని చేస్తోన్నప్పుడు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండండి. ఇప్పుడు ఇంజనీరింగ్‌లో సీట్ కావాలి అన్నారు. మీ ఇంటి ప్రక్కన ఇంజినీరింగ్ సీట్ రాలేదు, ఎక్కడో సీట్ వచ్చింది.

ఏం చేస్తారు? జాయిన్ అవుతారా, అవరా?
ఏం ఎందుకు? ఇంటి ప్రక్కన రాలేదుగా!

అంటే అక్కడ ఏది ఇంపార్టెంటు?
ఇంజనీరింగా, ఇంట్లో ఉండటమా?

- కానీ మిగతా వాటిలో మన ప్రవర్తన ఎలా ఉంటోంది?

-- ఏది మీకు ఇంపార్టెంట్ అనిపిస్తోందో ఆ ఫలితాలే వస్తాయి. చాలా జాగ్రత్తగా మీ మానసికస్థితిని వెనక్కి మళ్ళించుకోవాలి. ఈ తప్పు చాలాసార్లు చేస్తాం మనం.

***ఎప్పుడూ కూడా మీరు గుర్తుంచుకోవలసింది ఏమిటంటే,***

లక్ష్యసాధన.

- మనం అనుకున్నది జరగాలి కాని, మనం అనుకున్నది ఏమిటి, అది ఎంత గొప్పది అనేది ఇంపార్టెంట్ కాదు.
- నువ్వు ఏదో ఒకటి అనుకున్నావు, అది జరగాల్సిందే, అది పూర్తవ్వాల్సిందే.

-- అది పూర్తవ్వకుండా ఇంకొక పని చెయ్యము.

చిన్న చిన్న విషయాలు, టీవీలో ఏదో ప్రోగ్రామ్ వస్తోంది. మంచి నీళ్ళు త్రాగుతున్నాం, మంచినీళ్ళు త్రాగుతూ టి.వి దగ్గరకు వెళ్ళిపోతాం. వద్దు, మంచినీళ్ళు త్రాగి, గ్లాస్ పెట్టి వెళ్ళండి. దానివల్ల మీరు నేర్చుకునేటటువంటిది, మనసుకి ఏం చెప్తున్నారు? నోర్మ్స్!

- ✤ చేస్తోన్నటువంటి పనిని పూర్తిచేసి, అప్పుడు రెండో పనికి వెళ్ళండి. అదొక మానసికస్థితి.
- -- ఆ మానసికస్థితికి ఎవరు దగ్గర ఉంటారో, వాళ్ళు ఆటోమాటిగ్గా కోటీశ్వరులు అయిపోతారు.

**మానసికస్థితితో కోటీశ్వరులు అవడం సంభవమేనా?**

భారతదేశ స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశ విభజన జరిగింది. తెలుసుకదా!

- ✤ దేశ విభజన జరిగినప్పుడు ఇటువైపు, అటువైపు కూడా చాలామంది కోటీశ్వరులు కట్టుబట్టలతో ఈ దేశంలో ఉన్నటువంటి కోటీశ్వరులు అటు వెళ్ళిపోయారు. అక్కడ ఉన్నటువంటి కోటీశ్వరులు ఇటు వచ్చేశారు.

మళ్ళా వాళ్ళు ఇక్కడ కోటీశ్వరులు అయిపోయారు.

- ✤ కానీ, గవర్నమెంట్, పాపం చాలా బీదవాళ్ళు, వీళ్ళకు సైట్స్ ఇచ్చేయండి అని శాంక్షన్ చేస్తుంది.

వాళ్ళు ఇంకాస్త బీదవాళ్ళు అయిపోతారు.

**ఆ సైట్ ఎవరికి పోతుంది?**

.........

- ✤ కొన్ని కొన్ని విలక్షణమైన సిద్ధాంతాలు ఉన్నాయి.

ఒక ఫ్యాక్టరీ ఉంటుంది. ఆ ఫ్యాక్టరీ చుట్టూ కొన్ని పెద్ద పెద్ద భవనాలు ఉంటాయి. ఆ భవనాల చుట్టూ ఆ భవనాలలో పనిచేస్తోన్న కార్మికుల గుడిసెలు ఉంటాయి.

***నినాదం ఏమిటి?***

కార్మికులు గుడిసెల్లో ఉండకూడదు.

***అంచేత ఏం చెయ్యాలి?***

ఆ కోటీశ్వరుణ్ణి నువ్వు మామూలు వ్యక్తిగా దింపి పారెయ్. వాడికి కావలసినటువంటి ఫ్రీడమ్ కానీ, వాడికి కావలసినటువంటి వనరులు కానీ నువ్వు ఇవ్వకు.

వాడు ఫ్యాక్టరీ మూసేస్తాడు!

**మూసేస్తే ఏమవుతుంది?**
**ఏమవుతుందో మీరు ఊహించి చెప్పండి.**

ఒక ఉదాహరణగా గవర్నమెంట్ ఒక ఆర్డరిచ్చి వర్కర్స్‌ని "మీరు పనిచేసుకోండి, వచ్చే లాభాలు మీరు తీసుకోండి" అని అంటే,

**ఫ్యాక్టరీ రన్ అవుతుందనా మీ ఉద్దేశ్యం?**

- ✤ గవర్నమెంట్ ఫ్యాక్టరీస్ అన్నీ లాసెస్‌లోనే ఉంటాయి అని తెలుసుకదా మీకు. తెలీదా?
- -- వాటినే ప్రైవేట్ ఇండస్ట్రీస్ రన్ చేసుకుంటాయను కోండి, అవే ప్రాఫిట్‌లోకి వచ్చేస్తాయి.

***కారణం ఏమిటి?***

ఒక వ్యక్తి దాన్ని బాధ్యతగా తీసుకుంటాడు.

- ✤ అంచేత మీరు కోటీశ్వరులు అవ్వాలి అంటే, మీరు మొట్టమొదట నేర్చుకోవాల్సిన లక్షణం ఏమిటి?

బాధ్యత.

**మీరు బాధ్యత తీసుకోగలుగుతున్నారా?**

- ✤ మనం ఉద్యోగ ప్రయత్నమే చేస్తున్నాం అంటే, అసలు బాధ్యత వద్దనేగా?
- -- మీ మానసిక లక్షణం ఉద్యోగాల మీద ఉందనుకోండి, అర్థం ఏమిటి? మాకు బాధ్యత వద్దు, ఇంకొకడు ఎవడో చేసుకుంటూ ఉంటాడు అనేగా!

"10 గంటలకు ఎవడు స్కూలు తెరుస్తాడో, వాచ్ మెన్ ఉంటాడో ఉండడో, బల్లలు, ఫ్యానులు ఉంటాయో ఉండవో మాకెందుకు? పదిగంటలకు రమ్మంటే పదిన్నరకి వస్తాం." కారణం ఏం చెప్తాం, "గేటు పడిపోయింది" అని. లేకపోతే, "అప్పుడే బంధువులు ఎవరో వచ్చారు, వాళ్ళతో కబుర్లు చెప్పుకుంటూ ఉన్నాం. అంచేత లేట్‌గా వచ్చాం!"

***ఓనరనేవాడు ఏం చేస్తాడు?***

అసలు వాడు ఇంటికి వెళ్ళడు.

ఎప్పుడూ అక్కడే ఉంటాడు. ఉండి, ఇంట్లో వాళ్ళె వరితోనూ "అబ్బా! నేను ఎంత అలసిపోయానో" అని చెప్పడు. ఇంకా పని పూర్తవలేదు గబుక్కున అన్నం పెట్టే సేయ్, మళ్ళా వెళ్ళిపోయి పని చేసుకుంటాను అంటాడు.

***ఉద్యోగస్తుడు ఏం చేస్తాడు?***

"ఖర్మ!"

స్టూడెంట్స్ జాయినయ్యారా లేదా, స్టూడెంట్స్

వచ్చారా లేదా, వచ్చిన స్టూడెంట్స్‌కి టీచర్సు పాఠం చెప్తున్నారా లేదా, ఇవంతా పట్టించుకోడు.

***ఎవడు పట్టించుకుంటాడు?***

పెట్టినవాడు పట్టించుకుంటాడు.

***అంచేత లాభాలు వస్తే ఎవరికి వస్తాయి?***

......

***ఎంచేతన్నమాట?***

బాధ్యత తీసుకున్నాడు కనుక లాభాలు కూడా వాడికే వస్తాయి.

- అంచేత ఫస్ట్ పాయింట్ మీరు నేర్చుకోవలసింది - వ్యవస్థ, బాధ్యత. అవి మీ మెంటల్ మేకప్‌లోకి వెళ్ళాలి. ఏ పని చేసినా ఇవి రెండూ ఉండాలి.
- బాధ్యత తెలుసుకుంటే సరిపోదు. ఆ బాధ్యతకు కావలసినటువంటి వ్యవస్థ కూడా తెలుసుకోవాలి.
- ఈ రెండు లక్షణాలూ మామూలు వ్యక్తులకంటే మీలో చాలా ఎక్కువగా ఉండాలి.

లేవు!

నేర్చుకోవచ్చు.

ప్రకృతిలో ప్రతీది నేర్చుకోవచ్చు!

పరమ కిరాతకులు అయినటువంటి వ్యక్తులు మహర్షులుగా మారారు. అనేక ఉదాహరణలు ఉన్నాయి కదా! మామూలు వ్యక్తులు పరిస్థితుల యొక్క ప్రభావం వల్ల కిరాతకులుగా మారారు.

- ఎలాగైనా మారిపోవచ్చు. ఎలా మారదల్చుకున్నారు అన్నది మీరు నిర్ణయించుకోవాలి.

అంచేత మొట్టమొదట మీరు నేర్చుకోవలసింది ఏమిటంటే, వ్యవస్థ.

నేను ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుతోన్నప్పుడు కోటేశ్వర రావు అని ఒక ఎమ్మెస్సీ స్టూడెంట్ మేథమెటిక్స్ చదువుతూ ఉండేవాడు. అతని గురించి ఒక సంఘటన మీతో చాలా సార్లు చెప్పాను. కానీ వ్యవస్థకు సంబంధించిన సంఘటన నేను చెప్పలేదేమో!

ఒకరోజు మా క్లాసులు తొందరగా అయిపోయాయి. ఆ హాస్టల్‌లో ఒకే రూమ్‌లో ఇద్దరుంటారు. రెండు ద్వారాలు ఉంటాయి. ఒకవైపు నుంచి వస్తే ఒక పార్ట్ వస్తుంది, రెండోవైపు నుంచి వస్తే ఇంకొక పార్ట్ వస్తుంది. కాని గది ఒకటే. బెనారస్ హిందూయూనివర్శిటీలో ఆ సంవత్సరం కెమిస్ట్రీ, మేథమెటిక్స్ వాళ్ళిద్దరికీ కలిపి ఒక గది ఇవ్వటం ఒక ఆనవాయితీ.

సరే, నేను కెమిస్ట్రీ స్టూడెంట్‌ని, అతను మేథమెటిక్స్ స్టూడెంట్. ఒకరోజు క్లాసులయ్యాక రూమ్‌కి వెళ్ళేసరికి ముసుగుపెట్టుకుని ఉన్నాడు కోటేశ్వరరావు. ఏమయ్యా నిద్రపోతున్నావా అని అడిగాను నేను. "ఆ!" అన్నాడు వాడు. నాకు ఎంతో నవ్వొచ్చింది.

***కారణం ఏమిటి?***

నిద్రపోతున్నవాడు ఆ అంటే వాడు ఎలా నిద్ర పోయినట్టు? ఏ సందర్భంలో ఆ కథ చెప్తానంటే నేను, ధ్యానం చేస్తున్నారా? అంటే మీరు "ఊ" అన్నారనుకోండి, నాకు అంత నవ్వు వస్తుంది.

***ఎంచేతంటే,***

ధ్యానం చేస్తున్నవాడికి బాహ్య ప్రపంచం ఏం తెలీదు. ఊ, అన్నారనుకోండి, "అబ్బో ఎంత గొడవగా ఉందో మాస్టారు!" అంటే అసలు మీరు ధ్యానం చెయటంలేదు. ఆ విషయంలో చెప్పాను.

- కానీ మీకు సంబంధించిన విషయంలో అతని యొక్క తమాషా ఏమిటంటే, విరిగిపోయిన పెన్సిల్ ముక్కతో సహా కచ్చితంగా ఆర్డర్‌లో ఉండేది.

***అతన్ని ఏదైనా ఒకటి అడిగాం అనుకోండి,***

"అదుగో ఫలానా అల్మారలో ...."

- ఉంటాయి కదా రెండు మూడు అల్మారలు -

"..... ఫలానా అల్మారలో, ఆ అయిదో అరలో, పదిహేనో పుస్తకం వెనకాతల, మీకు ఆ విరిగిపోయిన పెన్సిలు ముక్క కనిపిస్తుంది."

అది కచ్చితంగా అక్కడే ఉంటుంది.

వ్యవస్థ! ఆ వ్యవస్థ ఉండాలి.

**మన వ్యవస్థ ఎలా ఉంటుంది,**

రోజూ చెప్పేటటువంటి పురుషసూక్తం కాని, మంత్రపుష్పం కాని మళ్ళా ఆ క్షణానికి వెతుక్కోవలసిందే.

- ❖ అంచేత అది ఏ దేవాలయం అయినా మీకు ఫలితాలు ఇవ్వదు. ఎంచేతంటే, వ్యవస్థ లేదు కనుక.

**కాని రోజూ చేస్తూ ఉంటే ఏమవుతుంది అది,**

ఎంత అవ్యవస్థితంగా ఉన్న వ్యక్తి అయినా రోజూ అది చేస్తున్నాడనుకో, కచ్చితంగా అది వ్యవస్థలో పడుతుంది. అందుకు రోజూ చేయమనేది. అర్థమయిందికదా! అంచేత వ్యవస్థీకృతమైనటువంటి జీవితం ఉండాలి.

ఇంతకీ దేనిని వ్యవస్థలో పెట్టుకోవాలి మీరు, ఎలా?
జీవితాన్ని వ్యవస్థలో పెట్టుకోవటానికి మార్గం ఏమిటని?
మీ దగ్గర ఉన్నటువంటి వనరులు ఏమిటి?
దేనితో మొదలెట్టాలి మీరు?

చాలా చిన్న లక్ష్యమే ఉంది మనకి. కోటీశ్వరులమే అవుదాం అనుకుంటున్నాం. మల్టీ మిలియనీర్స్‌మి అవుదామని మనకు ఆశ లేదు. పెద్ద కోరికలు వద్దు మనకి.

**చాలా చిన్న కోరిక ఏమిటంటే,**

కోటీశ్వరులు అవుదామని.

మరి అవ్వాలంటే పెట్టుబడి పెట్టాలికదా! మరి లోన్‌కి ఎవరి దగ్గరికి అప్లయి చేద్దాం? ఎవర్ని అడుదాం లోన్, పెట్టుబడి? పెట్టుబడి ఏమిటని?

- ❖ <u>మనం సమయము, శ్రమ తప్ప ఇంకే పెట్టుబడీ పెట్టక్కర్లేదు.</u> మీరు అది ఎప్పుడూ గుర్తుంచుకోండి.
- -- <u>బయట వాళ్ళ దగ్గర్నుంచి నువ్వు డబ్బు తెచ్చుకున్నావు అంటేనే ఫినిష్ నువ్వు!</u>

అంచేత మీరు వ్యవస్థీకృతం చేసుకోవలసింది ఏమిటీ అంటే, మీ కాలాన్ని.

ఒంటిగంటకి హారతి పూర్తయింది. నాలుగు గంటలకి మాస్టారు వస్తానన్నారు. యాజ్ యూజువల్ రారు. పొలిటికల్ లీడర్సు, గురువులు టైమ్‌కి రారుగా!

మరి మీరేం చేశారు?

ఆ తపన, ఆ ఆవేదన!

ఒంటిగంటకి వెళ్ళి భోజనం చేశాం. నాలుగు గంటలకి మాస్టారు చెప్తాం అన్నారు. అంటే మీకు టైమ్ ఎంత మిగిలింది? త్రీ అవర్స్.

ఏం చేశారు ఆ త్రీ అవర్స్?

డిస్కస్ చేసుకున్నారు, వెరీగుడ్! ఆ డిస్కషన్ రిజల్ట్ ఏమిటి? అది ఒక యాస్‌పెక్ట్.

ఇంకొక యాస్‌పెక్ట్, ఎప్పుడూ మనం ఎక్కడ చాలా తప్పు చేస్తాం అంటే, <u>గ్రూప్ యాక్టివిటీ ఉండదు.</u>

**మీరు చూస్తూనేవుంటారు,**

బట్టల షాపులన్నీ ఒకచోట ఉంటాయి.
హోటల్స్ అన్నీ ఒకచోట ఉంటాయి,
మెడికల్ షాప్స్ అన్నీ ఒకచోట ఉంటాయి,
హాస్పిటల్స్ అన్నీ ఒకచోట ఉంటాయి.

అది అబ్జర్వ్ చేశారా?

ఇనుము యొక్క కణాలన్నీ కూడా ప్రకృతిలో ఒకచోట ఉంటాయి. రాగి యొక్క కణాలన్నీ ప్రకృతిలో ఒకచోట ఉంటాయి.

**ఇదంతా ఏం చెప్తోంది మీకు?**

వ్యవస్థ!

**ఇంకా ఏమైనా చెప్తోందా?**

వ్యవస్థ కరెక్టే! అది ప్రకృతి యొక్క వ్యవస్థ.

- ❖ ఒకేరకమైన వస్తువులు ఒకచోట జేరతాయి అంటే అర్థం ఏమిటి? ఒకేరకమైనటువంటి భావాలన్నీ కూడా ఒకేచోట జేరతాయి.

అంచేత మీరు ఎటువంటి వాళ్లతో జేరాలి?

అంచేత ముందు ఒక క్లబ్ మీరు పెట్టుకోవాలి. ఆ క్లబ్ పేరు ఏం చెప్తాం, "మల్టీ మిలియనీర్ క్లబ్" అని పెట్టుకోవాలి మీరు. అంతేగా!

క్లబ్ అయితే పెట్టేసుకుంటాం దానికేం ఉంది. ఆ క్లబ్‌కి మీరు ఏదైనా పేరు పెట్టుకోండి. పేర్లలో ఏం లేదు.

కానీ క్లబ్‌కి వెళ్ళాడు అంటే అర్థం ఏమిటి? ఆ క్లబ్‌లో ఏ సంఘటనలు జరుగుతాయో, వాటి మీద వీడికి ఇష్టం ఉంది అని. ఇంక వాడు ఆఫీసు నుంచి ఇంటికి

కూడా వెళ్ళడు, ఆ క్లబ్‌కి పరిగెడతాడు. క్లబ్ కెళ్ళాక ఇంక వాడు ఇంటికి రాడు కదా!

అనంతపూర్‌లో మేం ఉన్నప్పుడు ఏదైనా అవసరం వస్తే ఆఫీసర్స్ క్లబ్‌కి వెళ్ళేవాళ్ళం. ఆఫీసర్సు ఆఫీసులో ఉండే వారు కాదు, ఇంట్లోనూ ఉండేవారు కాదు. టేబుల్ టెన్నిస్ ఆడుతూనో, ఏదో చేస్తూ వాళ్ళు ఆ ఆఫీసర్సు క్లబ్‌లో ఉండే వారు. అంచేత వాళ్ళతో ఏదైనా పనుంటే ఎక్కడకి వెళ్ళి చేయించుకోవాలి?

అర్థమయిందికదా! అంటే క్లబ్ అనే పాయింట్‌లో నేను ఏ ఫీలింగ్ మీకు ఇవ్వదల్చుకున్నానో మీకు అర్థమవు తోందా? మీరు ఎక్కడున్నా ఆ స్థితిలో ఉండాలి.

- ఒక రిచ్‌మేన్, వాడి యొక్క బీదతనంలో కూడా వాడు రిచ్ అయిన బీదవాడుగా ఉంటాడు.
- ఆ రిచ్‌నెస్! క్లబ్ అంటే అదీ నా ఉద్దేశ్యం.
  మన ఆలోచనలన్నీ కూడా ఆ విషయంలో అలా రిచ్‌గా ఉండాలి. ఆ క్లబ్‌లో ఉన్నాం అన్నమాట.

**అంచేత మనం ఏం చేశాం,**

గురుసత్తా అని గురువులకో క్లబ్ పడేశాం.

అంతేకదా చేసింది మనం అక్కడ. భౌతికంగా మన కంటికి కనిపించే సింపుల్ నియమం గురువులకి కూడా వర్తిస్తుంది. అందరికీ వర్తిస్తుంది.

అంచేత మీరు ఒక రిచ్ క్లబ్‌లో జాయినయితే మీ మాటలు గాని, మీ చేతలు గాని ఏ లెవెల్‌లో ఉండాలి?

రెండు వందల రూపాయలు పెట్టి ఏదో చెయ్యాలి!

"అమ్మో రెండువందలా!"

ఇంక నువ్వేం రిచ్ అవుతావ్?

రెండు వందలేగా, ఎలాగో అలా వస్తాయి.

- "నా జేబులో ఒక నయాపైసా లేదు. కాని నేను చేసే పన్లన్నీ కూడా కోట్లతో ఉండేటటువంటి ప్రణాళికలే. వేయటమే కాకుండా దాన్ని నేను సాధిస్తాను."

ఎలాంటి ఆలోచన అది?

ఒక కోటీశ్వరుడికి ఉండేటటువంటి ఆలోచన.

ఇవి నిజంగా ఒక వ్యక్తి తన ఆత్మకథలో వ్రాసుకున్న వాక్యాలు. అలా కోట్ల కోట్ల కోట్ల రూపాయల ప్రణాళికలు అతను వేశాడు, చేస్తున్నాడు. ఆయన వెళ్ళిపోయిన తరవాత కూడా ఆ ప్రణాళికలు ఇప్పటికీ జరుగుతున్నాయి.

**ఎంచేత?**

ఆయన యొక్క ఆలోచనల యొక్క రిచ్‌నెస్ అది. అది అర్థం చేసుకోండి మీరు.

- ఆ రిచ్‌నెస్ అనే దాన్ని ఆపాదించలేం.
  కానీ వస్తుందది. తెచ్చుకోవచ్చు.
  దానిని మీ మీద సూపర్ ఇంపోజ్ చేయను.

ఎవడైనా నాకు ఇస్తే డబ్బు బావుండును అనుకునే వాడు అడుక్కునే వాడా, ధనవంతుడా?

"ఎవడైనా ఇస్తే బావుండును నాకు."

అడుక్కునేవాడేగా!

అంచేత ధనవంతత్వము అనేటటువంటి మాట, మరి నాకు తెలీదు దాన్ని ఏమంటామో, కానీ ఆ భావం అర్థమయ్యింది గదా!

- ఆ రిచ్‌నెస్ అనేది రావాలంటే మొట్టమొదట మీకేం అలవాటవ్వాలి?

ఇవ్వటం రావాలి.

ఇవ్వటమే గదా, మా అమ్మదో, మా నాన్నదో గోల్డ్ వాచీ ఉంది, అదేదో ఉంది. అది తీసుకుని ఇచ్చేస్తాను అంటే దాన్ని రిచ్‌నెస్ అనం. దాన్ని దొంగతనం అంటాం. "మా అమ్మదేగా ఇచ్చాను మాస్టారూ!" వద్దు.

మీది అనేది ఏమైనా ఉంటే అది ఇవ్వండి.

మీదంటూ ఏం ఉంది?

మీది అని చెప్పుకోవటానికి మీ దగ్గర ఏదైనా ఉందా?

శ్రమ, కాలము మీవే. అది పెట్టుబడిగా పెట్టుకోండి.

అది అర్థం చేసుకోండి.

**శ్రమ, సమయము - వీటిని మీరు నాటుకోండి.**

శ్రమ, సమయము - వీటిని మీరు నాటటం నేర్చు కుంటే, వీళ్ళకి ఎప్పుడూ చెప్తూ ఉంటాను కదా, కంప్యూటర్స్

ఉన్నాయి. రిపీటెడ్‌గా ఎందుకు చెప్పేది అంటే, ఎలా ఆ అకేషన్ మిస్సవుతామో అని.

నిరంతరం నేను కంప్యూటర్స్ ప్రాక్టీస్ చేసుకోండి అని చెప్తూనే ఉంటాను. అప్పుడు కరెక్ట్‌గా నేర్చుకోలేదు. ఇప్పుడు కంప్యూటర్ నేర్చుకుందాం అని మనుష్యులు వస్తున్నారు, కంప్యూటర్ సెంటర్ పెడదాం అంటే నేర్పేవాళ్ళు లేరు. ఇప్పటికి ఆరుగురు వచ్చి వెళ్ళారన్నారు నారాయణ రావుగారు. ఎందుకు అంటే, అక్కడ ఉన్నటువంటి వ్యక్తికి అవగాహన లేదు దాని గురించి.

మూడేళ్ళు వాళ్ళు అక్కడున్నారు. కంప్యూటర్‌లు ఎదురుగుండా ఉన్నాయి, వీళ్ళు ఎదురుగుండా ఉన్నారు.

చెక్క భజనలు చేస్తూ కూర్చున్నారు.

కోప్పట్టం లేదమ్మా, మీరు ఎలా తప్పు చేస్తున్నారో చెప్తున్నాను. ఎంచేతంటే, మీ తప్పులు మీకు ఎత్తి చూపించక పోతే, ఇంకొకళ్ళు ఎవరూ మీ తప్పులు చెప్పరు. అందరూ మీరు చాలా మంచివాళ్ళు అంటారు, ఏం లాభం? మీరు ఎదగరు. చేసిన తప్పులు అవి. మరి అక్కడ ఏం చేశారు?

శ్రమ, సమయము రెండూ ఉన్నాయి. ఇప్పుడు రెండువేలుకి దగ్గర పడ్డాం. ఇప్పుడెక్కడ నేర్చుకుంటాం?

నేర్చుకోండి ఇప్పుడైనా.

ఇప్పుడు రాత్రీ పగలూ నేర్చుకోండి. బయట ఎవడైనా ఒకడు ఆ ఇంగ్లీష్ డి.టి.పి. ఏదో ఒకటి నేర్చుకోండి. ఆ నేర్చుకుని వచ్చింది ఇక్కడి వాళ్ళు రాత్రీ పగలూ ఎందుకు నేర్చుకోలేరు?

- ఆ రాత్రీ పగలూ ఎందుకు నేర్చుకోలేను అనే మానసిక స్థితి మీకు రావాలి. అది నేను చెప్తే రాదది.
- -- అది వస్తే మిమ్మల్ని రిచ్ ప్యూపుల్‌గా మారడాన్ని ప్రపంచంలో ఎవ్వడూ ఆపలేడు.
- -- మీరు అది అర్థం చేసుకోండి.
- -- It is a psychological state.

"నేనేం చేయలేను!
నన్ను ఎవడూ లైక్ చేయటం లేదు!
నన్ను ఎవడూ ప్రేమించటం లేదు!"

**నువ్వు ఎందుకు అడుక్కోవటం ప్రేమని?**

నిన్ను ఎవడూ ప్రేమించటంలేదు!

- అడుక్కుంటే, నువ్వు నన్ను ప్రేమించు అంటే, అది జాలి చూపించినట్టు అవుతుంది.
ప్రేమించినట్టు అవదు.

చాలా మంది పిల్లలకి ఆ జాడ్యం ఉంది.

"మా అమ్మా, నాన్నా వాళ్ళు నన్ను ప్రేమించటం లేదు!"

- ప్రేమించకపోతే నువ్వు ఇంతవాడివి ఎలాగయ్యావు? అమెరికాలో అక్కడాలాగా రోడ్డు మీద పడేసుంటే?
ఆహా, ఇంకా ఏదో ప్రేమలు కావాలిట!
- ముందు ఆ నీచత్వం వదులుకోండి.
- -- తల్లి తండ్రులు మీకు చాలా పెట్టారు.
ఆలోచనా విధానంలోనే తేడా అది.
- కృతజ్ఞత చూపించటం అనేది రిచ్‌నెస్‌కి మొదటి మార్గం. మొట్టమొదట మార్గం అదే.
- -- ఎప్పుడయితే కృతజ్ఞత చూపించుకుంటావో, గురువుకి గురుదక్షిణ ఇస్తావో, నువ్వు ఎదుగుతావు.

మొత్తం మహాభారతంలో పాండవులు, కౌరవులు మధ్య గురుదక్షిణ ఇచ్చినవాడు ఎవడు? ఏకలవ్యుడు. ఇంక, ఇంకొకడు ఇచ్చాడు - అర్జునుడు. ఇంక ఎవడూ అసలు గురువుని గురుదక్షిణ కావాలా అని అసలు అడగలేదు. ఎక్కడైనా మహాభారతంలో ఉందేమో, నాకు తెలీదు మరి. మిగతావాళ్ళు ఎవరూ అడగలేదు.

***ఎందుకు అడగలేదు?***

"మేము ఫీజు ఇచ్చాంకదా, మా తాత భీష్ముడు ఉన్నాడుకదా, ద్రోణాచార్యుడికి, గతి లేకుండా తిరుగుతున్న వాడికి తిండి పెట్టాడు. ఆయుధాలు అవీ మాకు నేర్పకపోతే ఏం చేస్తాడు, ఛస్తాడా? మేం ఎప్పుడు వెళ్తామో, అప్పుడు చెప్పాలి కానీ, ఆయన టైమప్పుడు చెప్తానంటే ఎట్టా?" అనేటటువంటి మానసిక స్థితి.

***మరి అర్జునుడికి?***

"నాయనా నీ దగ్గర నేను నేర్చుకున్నాను.
నీకు తిరిగి నేను ఏమి ఇవ్వగలను?"

- తల్లితండ్రులు మనకి ఈ శరీరాన్ని ఇచ్చారు.
  మనల్ని వదిలేసినా ఫర్వాలేదు.
  శరీరం అంటూ ఉందికదా!

**ఈ శరీరమే లేకపోతే ఏం చేస్తారు?**

- తరవాత రోడ్డు మీద పడేశారనుకోండి,
  అయినా మీరు వాళ్ళకి కృతజ్ఞత చూపించాలి.
  లేకపోతే ఈ శరీరమే ఉండేది కాదు మీకు.

**శరీరం లేకపోతే మీరేం చెయ్యలేరు.**

"వెధవశరీరం లేకపోతే ఇంకా బావుండేది!"

- అంతకంటే పరమ దారిద్ర్యకరమైన ఆలోచన ఇంకేం ఉండదు.
  అంచేత భారతజాతి నాశనం అయిపోతోంది.

-- నైన్టీ పర్సెంట్ యూత్‌కి ఈ లక్షణాలున్నాయి.

"తల్లి తండ్రులు మమ్మల్ని ప్రేమించటంలేదు,
మాకింకా డబ్బులిచ్చేయటంలేదు,
ఇంకా ఇంకా డబ్బులిచ్చేయటం లేదు."

వాళ్ళు ఏ పరిస్థితుల్లో ఉన్నారో తెలిసి కూడా.

**ఎంచేతంటే,**

నాకు తెలిసున్నంత వరకూ భారతదేశంలో తల్లి తండ్రులు వాళ్ళకి ఉంటే, పిల్లలకు ఇవ్వకుండా ఉండరు. నాకు తెలిసున్నంత వరకూ.

- ఇవ్వటంలేని తల్లితండ్రులని నేను అసలు హర్షిస్తాను.

తోటకూరనాడే కథ తెలుసుకదా! అంచేత పుట్టిన ప్పుడే అసలు వాళ్ళ చదువుకి ఫీజు కట్టకుండా, బట్టలు తొడక్కుండా, పాలు పట్టకుండా, బిచ్చగాళ్ళకు పెట్టినట్టు పెడితే, ఎప్పుడు పెడతారా అని ఆశించే వాళ్ళేమో!

- మన ఆలోచనాస్థితిలో ఉన్నటువంటి కుచ్ఛితత్వము, కృతజ్ఞత లేనితనము ఎంత భయంకరంగా భారత జాతిలో ఉందో ఆలోచించుకోండి.
  ఇది మీరు పోగొట్టుకోవాలి.

తల్లితండ్రులు మాకు ఏమిచ్చారు అని కాదు,
"తల్లితండ్రులకి ఇంక మేం ఏమివ్వగలం?
వాళ్ళది మేం తిన్నది చాలు!"

- మీరు ఆలోచించండి,
  మీరు కదలలేని స్థితిలో ఉన్నప్పుడు, చిన్న పిల్లవాళ్ళగా ఉన్నప్పుడు నుంచీ మిమ్మల్ని పోషించారు.

"ఏం పోషించారు, మమ్మల్ని ఎందుకు కన్నారు?"

ఇవీ మన ప్రశ్నలన్నీ.

**ఈ ప్రశ్నించే రోగాలంతా ఎందుకు వస్తాయో తెలుసా,**

"పని చెయ్యకుండా,
ఏమీ చెయ్యకుండా,
మేం కూర్చుని తింటాము!" అనే రోగం వల్ల.

అయినా పాపం వాళ్ళు మీ మీద ఎందుకు వెంప ర్లాడుతున్నారంటే, ప్రేమ ఉంది కనుక.

- "పోతే పో!" అన్నాడనుకో ఒక్కసారి ఒక తండ్రి,
  I would have feel very happy.

-- అసలామాట అనండి అంటాను నేను తల్లితండ్రుల్ని.

- ఎవ్వడైనా ఇంట్లో మీ పిల్లలు ఆ మాట అన్నారా,
  గెంటి పారెయ్యండి వాళ్ళని.
  చూద్దాం వాడు ఎక్కడకి పోతాడో!

**ఎక్కడకు పోతాడు?**

ఫోజులంతా.

- కానీ ఆ ఫోజులున్నవాడు ఎదగడు.
  ఎక్కడికి పోయినా వాడు అడుక్కునే తింటాడు.

**ఎంచేత అడుక్కుతింటామే?**

"నన్ను ప్రేమించు!"

**ప్రేమించబడేటట్టు చేసుకో!**

- **ఎవర్ని ప్రేమిస్తాం మనం?**

-- ఎవడితో ఉపయోగం ఉంటుందో వాడ్ని ప్రేమిస్తాం.

-- ఉపయోగంలేని వాడ్ని ఎవ్వడూ ప్రేమించడు.

"గురువు మీద మాకు అఖండమైనటువంటి,
అచంచలమైనటువంటి భక్తి ఉంది."

- నా శ్రాద్ధం! గురువు మీదేంలేదు.

-- గురువు ఇచ్చేటటువంటి అనుగ్రహాల మీద మీకు భక్తి ఉంది.

గురువు దగ్గర మీకు చెప్పేటటువంటి విద్య లేక పోతే, గురువు మిమ్మల్ని ఉద్ధరించలేకపోతే, అసలు వాడి జోలికే వెళ్ళరు మీరు.

**ఉద్ధరించలేని గురువేం చేస్తాడు?**

అడుక్కుతింటాడు. అంతేకదా!

**ఆ అడుక్కుతినే గురువులేం చేస్తారు?**

శిష్యుల ప్రకారం నడుస్తూ ఉంటారు.
శిష్యులకి ఏది కావాలో అదే చెప్తారు.
శిష్యులు చేసేటటువంటి తప్పుని ఎత్తి చూపరు.

పరస్పరం భావయంతః ఒకళ్ళనొకళ్ళు భలేగ మోసం చేసుకుంటూ ఉంటారు.

సినిమాల్లో చూపిస్తారు చూసారా, వాళ్ళు కౌగలించు కుంటారు. మళ్ళా మనకు తెలీదేమో, నిజంగా కౌగలించు కొంటున్నారు అనుకుంటామేమో అని కౌగలించుకుంటూ వాళ్ళు ఏం చేస్తారు? వెధవ వాడేదో ప్రేమించాం అనుకుం టున్నాడు అని ప్రక్కనున్న వాడికెవరికో ఓసారి అలా కన్ను కొడతాడు. అంటే ఇదంతా నటనలే.

ఈ గురు, శిష్య సంబంధాలు అంతే.

**గురువు అలా చెప్పి ఏమనుకుంటాడు?**

వాణ్ణి మోసగిస్తున్నానని.

**శిష్యుడేమనుకుంటాడు?**

గురువు పేరు మీద నేనేదో చేసుకుంటున్నానని.

తేడా అర్థమవుతోంది కదా!

- ఈ మోసగించుకోవటం అనేది మీరు మానేయండి.
- సంబంధ బాంధవ్యాలలో ఉన్నటువంటి ఇచ్చి పుచ్చు కోవటం అనే దాన్ని స్పష్టంగా గుర్తుంచుకోండి.

ఏ సంబంధ బాంధవ్యమైనా అంతే.

"ఈ స్నేహితుడు నాకు చాలా మంచివాడు!"

**ఎందుకు ఆ స్నేహితుడు చాలా మంచివాడు?**

నువ్వు చెప్పిన దానికి తందానా అంటాడు. నువ్వేదో చెప్తే అది తప్పు అన్నాడనుకో, ఇంక వాడు స్నేహితుడేకాదు, "వాడు అలా అంటాడా? వాడు వెధవ." అర్థమైందా?

**అంచేత మొట్టమొదట నేను చెప్పింది,**

① బాధ్యత.

② వ్యవస్థ.

③ మానసికస్థితి.

- రిచ్‌నెస్ అనేటటువంటి మానసిక స్థితి మీలో రావాలి.

**ఆ మానసిక స్థితి దేనివల్ల వస్తుంది?**

కాలాన్ని, శ్రమను కరెక్ట్‌గా ఉపయోగించుకో గలగటం వల్ల వస్తుంది.

ఇవి ఇవాళ చెప్పినటువంటి పాయింట్స్.

మళ్ళీ దాన్ని చెప్తున్నాను గుర్తుంచుకోండి.

**మొట్టమొదట మీరు నేర్చుకోవాల్సిందేమిటంటే,**

వ్యవస్థ. ఫస్ట్ ఆర్గనైజేషన్.

కరెక్ట్‌గా లైన్లో కూర్చోవాలి,

లైన్లో నడవాలి. ఏమి చేసినా.

మిలట్రీకి మనకి అదే తేడా!

మిలట్రీ కచ్చితంగా సక్సెస్‌ఫుల్ అవుతుంది. ఏదైనా మనం చెయలేనప్పుడు, చేతకాక చేతులు ఎత్తేస్తే ఎవర్ని దింపుతాం మనం? మిలట్రీని దింపుతాం.

- మిలట్రీని దింపగానే మనకి తెలుసు, గ్యారంటీగా ఎంత పెద్ద గందరగోళం అయినా కంట్రోల్ అయిపో తుందని.

**ఏంటిట మిలట్రీకి మనకి తేడా?**

అర్థమవుతోంది కదా!
అంచేత ఇదీ మీరు నేర్చుకోవలసింది.

- అది నేర్చుకుని వెళితే మీరు ఎక్కడున్నా సక్సెస్ అవుతారు. నేను మీ వెనకాతల ఉండక్కర్లేదు.

**నేను ఎక్కడ మీ వెనకాతల ఉండాల్సి వస్తుంది అంటే,**

మీరు జారుతూ ఉంటే, తప్పు చేస్తున్నారు మీరు ఇక్కడ అని చెప్పాల్సి ఉంటుంది.

- **ఇంకోటి ఏం చెప్తాను,**

రిచ్‌గా ఉండేటటువంటివాడు ఏమీ అడుక్కోడు.

He never ask.

ఇస్తాడు.

అంచేత "ప్రేమ కావాలి!"

**ఏం చెయ్యాలి ప్రేమ కావాలి అన్నాడు?**

ప్రేమ లేదు! నువ్వు ముందు ప్రేమించు!

- నువ్వు ఏది ఇస్తావో,
  ప్రకృతి అదే నీకు ఇస్తుంది.

- అంచేత నువ్వు ప్రేమరాహిత్యం అయినటువంటి స్థితిలో జీవిస్తున్నావు అంటే అర్థం ఏంటన్నమాట,

-- నువ్వు కచ్చితంగా ప్రేమించటంలేదు.

-- నువ్వు హక్కుని కోరుతున్నావు.

ప్రేమ ఒక్కదాన్నే, You can't demand.

అందుకే పాపం బిజినెస్ ప్యూపుల్ ప్రతీ దానికీ ఉద్యోగస్తుణ్ణి పెట్టుకోగలరు. కానీ వాళ్ళ పెళ్ళాల్నీ, వాళ్ళ పిల్లల్నీ ప్రేమించడానికి వాళ్ళ బదులు ఇంకోకళ్ళని పెట్ట మను? ఏమో! ఆ రోజూ వస్తుందేమో నాకు తెలీదుకానీ, అసంభవం కదా అది. చెయ్యలేమది.

- ప్రేమ అనేది దానంతట అది రావలసిందే తప్ప,
  నువ్వు అడిగితే వచ్చేది దయ అవుతుంది,
  జాలి అవుతుంది.

- ఎప్పుడూ కూడా జాలిని కచ్చితంగా భరించకండి.

-- అది కూడా అలవాటు చేసుకోండి మీరు.
జాలి వద్దు మనకి.
మన మీద ఎవ్వరూ జాలిపడవద్దు.

అమితాబ్ బచ్చన్‌ది ఓ సినిమా చూశాను నేను. మగాడు అనుకుంటా తెలుగులో తీశాడు. బాంబే ఒడ్డున చిన్న కుర్రాడు బూట్ పాలిష్ చేస్తూవుంటాడు. వాడు బూట్ పాలిష్ చేస్తూ ఉంటే ఒకడు ఇలా డబ్బు విసురుతాడు. నిజంగా జరిగిన కథే అది. హాజీ మస్తాన్ కథే అది.

హాజీ మస్తాన్ ఎవడో తెలుసు కదా! ఎవడు హాజీ మస్తాను? వాడి ఫొటో ఎవడూ చూసి ఉండడు. కానీ వాడి పేరు అందరికీ తెలుసు. ఇందిరా గాంధీ కూడా పార్టీకి డబ్బు వస్తుందని వాడి పార్టీలకు వెళ్ళేదని చెప్తారు. అంటే ఇందిరా గాంధీ కూడా వాణ్ణే అడుక్కునేది, స్మగ్లర్‌నే. వాడి చరిత్ర ఏమిటంటే, బూట్ పాలిష్ చేసేవాడు చిన్నప్పుడు.

బూట్ పాలిష్ చేస్తూ ఉంటే ఓ ఇద్దరు వ్యక్తులు కారు దిగివచ్చారు. బూట్ పాలిష్ చేయించుకొని, వాణ్ణి చూసి జాలిపడి, ఎక్కువ డబ్బులు విసురుతాడు. తను తీసు కొనే డబ్బులు తప్ప మిగతావి వద్దంటాడు. ఆ ప్రక్కనున్న వాడు పెద్ద స్మగ్లరు. దీనిని అబ్జర్వ్ చేసి వాడు చెప్తాడు,

"వీడ్ని జాగ్రత్తగా గమనించు,
వీడు కచ్చితంగా చాలా గొప్ప వాడవుతాడు!"

ఆ కేరక్టరు!

- మీకు ఆ కేరక్టరు ఉందా?
  ఎవడైనా ఉత్తినే ఇచ్చేస్తే అడుక్కునేదా!

లాటరీ టికెట్ గురించి చెప్పానుకదా, లాటరీలు అభివృద్ధి చెందుతున్న దేశంలో అడుక్కునే వాళ్ళు ఎక్కువ ఉంటారు. ఎంచేత? వాడో రూపాయి, వాడో రూపాయి, వీడో రూపాయి, మీ రూపాయలేగా వాడు తీసిచ్చేది.

**అంటే అర్థమేమిటి?**

- నువు శ్రమపడకుండా, ఇంకొకళ్ళ శ్రమను నేను ఉప యోగించుకొంటాను అనే నీచత్వము ఉన్నంత వరకూ అడుక్కునే వాళ్ళ సంఖ్య పెరుగుతూనే ఉంటుంది.

- మనం ఆ నీచత్వం నుంచి బయటపడదాం.

-- యూత్‌కి కావలసినటువంటి,
నేర్చుకోవలసినటువంటి పాఠాలివి.

- మీకు చదువు వచ్చినా రాకపోయినా ఏం ఫర్వాలేదు.
  ఇవి ఉండాలి.

కానీ, "మాకు చాలా అభిమానం ఉంది మాష్టారు, అంచేత మేం అడుక్కుతినం, అది చెయ్యం, ఇది చెయ్యం, అంచేత ఆకలితో చచ్చిపోతాం!"

అంతకంటే పరమ మూర్ఖులు ఎవరూ ఉండరు.

**అవసరమైనప్పుడు అడుక్కో!**

నెపోలియన్ పేరు విన్నారుకదా! జీటీపీలో ఒక పొట్టి వాడు వస్తూవుంటాడు. వాడి పేరు నెపోలియన్. వాడా అని? ఎవడు నెపోలియను? నెపోలియన్ పేరు విన్నారా?

ఫ్రెంచిలో ఒక విప్లవాన్ని తీసుకొచ్చినటువంటి, చాలా పొట్టివాడు. పొట్టివాడే నెపోలియను కూడా. అతను చిన్నప్పుడు డబ్బుకి ఇబ్బందిపడుతూ, ఏదో అప్పు చేసి తింటూ ఉండేవాడు. తను ఎవరి దగ్గరయితే అప్పుచేశాడో, వాళ్ళకి 24 సెంట్లు ఎంతో బాకీ. తీర్చలేదు.

పెద్దయిపోయాడు, నెపోలియను అయిపోయాడు. రాజయిపోయాక చిన్నప్పుడు ఎక్కడయితే తను చదువు కొన్నాడో, ఆ దేశాన్ని కూడా గెలుచుకొని వెళ్ళాక, ఆవిడ దగ్గరకి వెళ్లాడు. "అప్పుడు నేను నీ దగ్గర అప్పు తీసుకున్నాను, అది తీసుకో."

అది గుర్తుంచుకోవడం గొప్ప ముందు.
తీర్చటం తరవాత సంగతి.

"ఇక్కడ ఆ దారమ్మట ఎందుకులే వెళ్ళటం మనం? మిగిలింది ఏదో మిగిలిందిలే" అనుకోలేదు.

ఆ మానసిక స్థితి!
అర్థమవుతోందా ఆ మానసికస్థితి?
అంచేతే నెపోలియన్ గొప్పవాడయ్యాడు.

ఎగ్గొట్టాలి అనుకోలేదు, అప్పుడు పాపం లేదు. అతని దగ్గర నిజంగానే లేదు. తిన్నాడు, అప్పు చేసే తిన్నాడు. ఆవిడ దయ మీదే బ్రతికాడు. అదీ తప్పులేదు.

బ్రతకాలి.

బ్రతకలేకపోతే నువ్వు గ్రో ఎలా అవుతావ్?

☝ కానీ గ్రో అయ్యాక నీ అభివృద్ధికి కారణమయిన వాళ్ళ గురించి మర్చిపోకు.

అంచేత కృతజ్ఞత.
ప్రతీ దానికీ కృతజ్ఞత.

ఇవి మీరు గుర్తుంచుకోండి.
వీటిని డిస్కస్ చేసుకోండి.

**అంచేత మీ పెట్టుబడి ఏమిటి?**

శ్రమ, సమయము.

**చేయవలసింది ఏమిటి?**

మొట్టమొదట - వ్యవస్థ
తరవాత - బాధ్యత
తరవాత - మానసిక స్థితి.
తరవాత - కృతజ్ఞత.

ఈ హెడ్డింగ్స్‌లో మీరు డిస్కస్ చేసుకొని వాటిని వ్రాయండి. ఇవాళ చెప్పిందంతా మీరు వ్రాశాక, ఒక పెర్సనల్ నోట్సులాగా తయారుచేయండి. తయారు చేసుకున్న తరవాత నాకు చూపించండి. ఎప్పుడు తయారు చేసుకొంటే అప్పుడు చూపించండి. సరేనా?

స్వస్తి.



# పంచోపచార పూజావిధానము

**పవిత్రీకరణ:**

మంత్రోచ్చారణతో పాటు నీటిని శిరస్సు మీద, శరీరం మీద చల్లుకోవాలి.

ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శుచిః
ఓం పునాతు పుండరీకాక్ష, పునాతు పుండరీకాక్ష పునాతుః

**ఆచమనం**

ప్రతి మంత్రంతో పాటు చెంచాతో నీటిని త్రాగాలి.

ఓం అమృతోపస్తరణమసి స్వాహా ।
ఓం అమృతాపిధానమసి స్వాహా ॥
ఓం సత్యం యశః శ్రీర్మయి శ్రీః శ్రయతాం స్వాహా ॥।

**శిఖాబంధనము**

కుడిచేతి ఐదు వేళ్ళు కలిపి శిఖ యొక్క స్థానాన్ని తాకాలి.

ఓం చిద్రూపిణీ మహామాయే దివ్యతేజః సమన్వితే ।
తిష్ఠ దేవీ శిఖామధ్యే తేజోవృద్ధిం కురుష్వమే ॥

**ప్రాణాయామము**

ప్రాణాయామాన్ని ఈ క్రింది మంత్రాలను ఉచ్చరించిన పిదప చేయాలి.

ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యమ్।
ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥
ఓం ఆపోజ్యోతి రసోమృతమ్ బ్రహ్మ భూర్భువః స్వః ఓం॥।

**న్యాసము**

ఎడమ అరచేతిలో నీరు తీసుకుని, కుడిచేతి అయిదు వేళ్ళను దానిలో తడిపి చెప్పబడిన చోట మంత్రోచ్చారణతో బాటు స్పృశించాలి.

| | |
|---|---|
| ఓం వాఙ్మే ఆస్యేస్తు | (నోరు) |
| ఓం నసోర్మే ప్రాణోస్తు | (రెండు ముక్కు రంధ్రాలు) |
| ఓం అక్షోర్మే చక్షురస్తు | (రెండు నేత్రాలు) |
| ఓం కర్ణయోర్మే శ్రోత్రమస్తు | (రెండు చెవులు) |
| ఓం బాహ్వోర్మే బలమస్తు | (రెండు భుజాలు) |
| ఓం ఊర్వోర్మే ఓజోస్తు | (రెండు తొడలు) |
| ఓం అరిష్టాని మేంగాని తనూస్తన్వామే సహసన్తు | (శరీరం అంతటా) |

# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - 3

## ఎక్కవలసిన ఐదు మెట్లు



- మనిషికి ఉన్న ఫండమెంటల్ వనరులు - 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు
- ఆహారంతో మనస్సు మారుతుంది
- సత్యమైన ఆలోచన తక్షణమే ఫలిస్తుంది
- ఫికిల్‌మైండెడ్‌నెస్, ఎడ్జస్ట్‌మెంట్ ఉండకూడదు
- దేవాలయాలలో ఉండే క్రియేటివిటీ
- పవిత్రీకరణ - లక్ష్యంపై ఏకాగ్రత
- ఆచమనం - మనస్సు, వాక్కు, కర్మల ఏకీకరణ
- శిఖాబంధనం - ఉన్నత ఆలోచనల్ని స్వీకరించటం
- ప్రాణాయామం - అదనపు సామర్థ్యాన్ని పొందటం
- న్యాసం - జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలను లక్ష్యం కొరకు ఉపయోగించటం

---

***దేని గురించి మాట్లాడుకుంటున్నామో అర్థమయిందికదా,***

We want to become rich.

***రిచ్ అంటే మన ఉద్దేశ్యం ఏమిటి?***

"డబ్బు ఉండటం!" అంతేనా?
"ఉన్నత స్థాయిలో ఉండటం!" ఉన్నత స్థాయి అంటే?
"ఆలోచనల్లో రిచ్‌నెస్ రావాలి!" ఇంకా?
"ఇంకొకళ్ళ దగ్గర అడుక్కోకూడదు!"
"సమయాన్ని, శ్రమను ఉపయోగించుకోవాలి."
"వ్యవస్థకి ప్రాముఖ్యత ఇవ్వాలి!"

మీరు నిన్న కూర్చున్న విధానానికి, ఇవాళ కూర్చున్న విధానానికి తేడా ఉందికదా! ఈజ్ ఇట్ నాట్ బెటర్? అది ప్రతీ చోటా కంటిన్యూ అవ్వాలి. ఎవ్విరిథింగ్ మస్ట్‌బీ ఆర్డర్లీ.

"అందరూ అవ్యవస్థితంగానే ఉన్నారు మాస్టారు!"

అందరూ అలా ఉండటం మనకి కావాలి. అందరూ బాగా చదువుకుంటే మనకి ఇబ్బందే. అంతేకదా! అంచేత మనం వ్యవస్థగా ఉందాం. మిగతా వాళ్ళని వ్యవస్థగా ఉండమని చెప్పొద్దు. వాళ్ళు కూడా వ్యవస్థగా అయిపోతే మనకి కాంపిటీషను. అంతేకదా!

☆ మనం చేసేటటువంటి ప్రతీ పని, ప్రతీ మాటా కూడా ఒక ఆర్గనైజ్డ్ వేలో ఉండాలి.

***ఆర్గనైజ్డ్ వేలో ఉండాలంటే ఏం చేసుకోవాలి మనం?***

చిన్న చిన్న పనులు, ఉదాహరణకు పుస్తకాలు నీట్‌గా సర్దుకోవటం, చెప్పులు లైన్‌లో విడవటం, లైన్‌గా కూర్చోవటం లాంటివి అలవాటు చేసుకోవాలి.

★ అసలు అదీ పూజావిధానం అంటే.

-- ఆ పూజా విధానాన్ని ఆర్గనైజేషన్ నేర్చుకోవటానికి ఉపయోగించుకోకపోవటం వల్ల అది గంగలో దిగి పోయింది. ఉపయోగించుకోకపోతే ఏదైనా అంతేకదా! ఎంత గొప్పది అయినా అంతే.

★ మీ దగ్గర ఉన్నటువంటి వనరుల్ని ఉపయోగించు కోవటమే పూజావిధానం.

మన దగ్గర ఒక కోటి రూపాయలు ఉన్నాయి. చాలా ఫేమస్ ఫైవ్ స్టార్ హోటలు కెళ్ళారు. గ్యాస్ట్రిక్ ట్రబుల్ ఉంది, ఏం తింటారక్కడ? తింటే? ఫినిష్‌గా వాడు. విల విల లాడిపోతాడు.

★ అంచేత డబ్బు కాదక్కడ ముఖ్యం.
దానిని ఉపయోగించుకునే వనరులు ముఖ్యం.

మీకు ఉన్నటువంటి వనరుల్ని ఉపయోగించు కొనేటటువంటి ఎబిలిటీ మీకు ఉందా?

★ మనకి ఒక మనిషిగా ఎన్ని వనరులు ఉన్నాయి?

-- కాలము, శ్రమ, ఇవి వనరులు అనుకోవచ్చా? వీటికి ముందు ఇంకా ఏవైనా ఫండమెంటల్ ఉందా?

టైఫాయిడ్ ఫీవర్‌లో ఉన్నాడు. టైమూ ఉంది, వాడు శ్రమా పడగలడు. ఏం చేస్తాడు? జ్వరాన్ని భరిస్తూ కూర్చుం టాడు అంతే.

★ మనకి ఉన్నటువంటి అద్భుతమైనటువంటి వనరులు ఫండమెంటల్‌గా ఐదు ఉన్నాయి. ఐదే, ఆరోది లేదు.

-- ఐదు జ్ఞానేంద్రియాలు ఉన్నాయి.

-- ఐదు కర్మేంద్రియాలు ఉన్నాయి.

**ఇవి దాటి మీరు వెళ్ళగలరా?**

ఎనీ నాలెడ్జి దట్ యూ గెట్ మస్ట్ బీ బేస్డ్ ఆన్ దీస్ ఫైవ్. అంతేగా! ఎనీ రియాక్షన్ యూ డు ఫర్ ఇట్, అది కూడా ఈ ఐదింటి మీదే ఆధారపడి ఉంటుంది.

★ పూజలో మనం వాటి ఫండమెంటల్‌కి వెళ్ళిపోతాం.

ఇప్పుడు ఆటమిక్ థీరీ చదువుకోవాలి అంటే, What is a proton, what is a neutron, what is an electron తెలియదనుకో, ఇంక నువ్వు కెమిస్ట్రీ ఏం చదువు తావ్? తూర్పు దిక్కుగా తిరగటమే, ఈ మూడూ తెలియక పోతే అంతే కదా!

అలాగే ఎలక్ట్రిసిటీ చదువుకోవాలి. అసలు What is electricity తెలియదనుకో, దానికి ఫండమెంటల్‌గా మూడు Laws ఉన్నాయి. ఓమ్స్ లా అని, ఫేరడేస్ లా అని, ఆ లాజెస్ తెలియదనుకో మీకు, అప్పుడు? నువ్వు ఎంత పెద్ద సైంటిస్ట్‌వి అయితే మాత్రం ఏం లాభం?

★ అంచేత ఒక మనిషి జీవిస్తోన్నప్పుడు ఫండమెంటల్‌గా వాడికి ఉన్నవి 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు.

-- వీటిని బాగా ఉపయోగించుకొన్నవాడు ఎదుగుతాడు.

-- వీటిని బాగా ఉపయోగించుకోనివాడు ఎదగలేడు.

★ అంచేత ఫండమెంటల్‌గా మనం వాటిని ఉపయోగిం చుకోవడం బట్టి ఎదుగుతాం.

-- దాన్నే మన వాళ్ళు పంచోపచార పూజ అని చెప్పారు.

కాని ఆ పూజ ఎందుకు చేస్తున్నామో తెలియక పోయేసరికల్లా ఏమైంది? ......... అంతేగా!

***అందుకని మీకు కండిషను ఏం చెప్తాను,***

ఇక్కడకొస్తే మాత్రం మీరు కచ్చితంగా టైమ్‌కి హారతికి వెళ్ళండి.

That is where you will learn.

అక్కడ కూర్చోపెట్టి ఏవో మీ చేత చెప్పిస్తున్నారు కదా! అవి మీకు మొదట్లో అర్థం కాకపోవచ్చు. ఇప్పుడు మూడు మూడ్లు తొమ్మిది, మూడేడ్లు ఇరవై ఒకటి అని చెప్పిస్తే ఎంత విసుగ్గా ఉంటుందో. కాని అది థరోగా లేదనుకో, ఇంక వాడు లెక్కలు చేయలేడు. ఇంపాజిబుల్ అది. కదా! అంచేత ఆ ఎక్కాలు బట్టీ పట్టాల్సిందే.

అంచేత ఆ పూజావిధానంలో ఉన్నటువంటి డెప్త్ మీకు అర్థమవ్వాలి. అప్పుడది పూజావిధానం అవదది.

That becomes a practical.

రోజూ ప్రొద్దున్న ఎక్సర్‌సైజెస్ చేయండి. రన్నింగ్ చేయండి అని చెప్పామనుకో, మీరు చేయకపోవచ్చు. అది వేరే విషయం. కానీ అది పనికిరాదు అనరు మీరు.

చేసిన వాడు, చేయని వాడికంటే కచ్చితంగా బెటరే.

★ అలాగే ఈ పంచ పూజావిధానము, ఈ షోడశోపచార విధానము చేసేవాళ్ళు కచ్చితంగా మిగతా వాళ్ళకంటే బాగుపడాలి.

-- కానీ అలా బాగుపడకపోవడమే కాదు, మనం లైఫ్‌లో చూస్తోన్నది ఏమిటంటే, వాళ్ళే మనకు ఎక్కువ చికాకుకు కారణం అవుతున్నారు.

**కారణం ఏమిటంటే,**

గుడికి వెళితే, పూజారి మంత్రాలు చదువుతూ ఉంటాడు, అతనేం చదువుతున్నాడో మనకు తెలియదు. అతను నెత్తి మీద ఇన్ని అక్షింతలు వేస్తాడు, ఏదో చేస్తాడు. కాని మనం ఏం చెయ్యాలో అది చెయ్యం. సాధారణంగా మనం కూర్చుని ఏదో డిస్కస్ చేసుకుంటూ ఉన్నాం.

సపోజ్, ఫిజిక్స్ ప్రొబ్లమ్ డిస్కస్ చేసుకొంటున్నాం. ఇంతలో ఒక ఫిజిక్స్ ప్రొఫెసరుగారు వచ్చారు. అప్పుడు మనం ఫిజిక్స్ ప్రొబ్లమ్ డిస్కస్ చేసుకుంటామా, ఆయనకి అప్పచెప్తామా? ........

**ఎందుకు?**

బికాజ్ హీ నోజ్ బెటర్ దేన్ అజ్. అంతే కదా!

దేవాలయాల్లో మనం చేసేదది.

ఎవర్నైతే మనం అక్కడ పెట్టామో వాళ్ళు ఈ పంచ తత్వాలను, ఈ పంచేంద్రియాలను మనకంటే బాగా ఉప యోగించుకోగలరు. అంచేత ఏం చేస్తాం? నోరు మూసుకొని వాళ్ళకి సరెండరు అయిపోతాం. కాని ఇప్పుడు అక్కడ ఎవరు ఉన్నారో తెలీదు మనకి.

ఇప్పుడు కాలేజీకి వెళ్ళావు నువ్వు, ఏదో ఫిజిక్స్ క్లాస్ అయితే ఫిజిక్స్ లెక్చరర్ వస్తాడు. కెమిస్ట్రీ క్లాసుకి కెమిస్ట్రీ లెక్చరరు వస్తాడు. ఇంగ్లీషు క్లాసుకి ఇంగ్లీషు లెక్చరరు వస్తాడు. కదా?

మనం దేవాలయాలకి వెళ్తాం!

ఏ దేవాలయాలకి వెళ్ళినా ఒకటే మనకి.

**ఎంచేత ఒకటే?**

అసలు దేవాలయాల్లో ఎవరు ఉన్నారో మనకు తెలియదు. ఎవరు ఉన్నారో మనకి తెలియనప్పుడు మనకి అంత శ్రద్ధా రాదు.

**ఎంచేత ఇదంతా గందరగోళం అయింది?**

ఈ ఐదు ఇంద్రియాలని ఎప్పుడైతే మనం ఉప యోగించుకోవడం మానేసి, అవి మనల్ని ఉపయోగించు కోవడం మొదలెట్టాయో ఈ గందరగోళం అయింది.

**ఇంద్రియాలు ఎలా ఉపయోగించుకోవడం మొదలెట్టాయి?**

ఆకలేస్తోంది, ఆహారం తీసుకోవాలి. కదా!

మీకు న్యూస్ పేపర్లో ఒక ఐటమ్ పడింది. మీకు గుర్తుందో లేదో! పీవీ నరశింహారావు ప్రైమ్ మినిష్టరుగా ఉన్నప్పుడు, ఆయన వంటవాడు ఆయనేం తింటాడో, ఆయనకేది ఇష్టమో వాడు పేపరుకు లీక్ చేశాడు. అతన్ని ఉద్యోగం నుంచి తీసేశారు.

**తెలుసా ఎందుకు ఉద్యోగం నుంచి తీసేశారో?**

ఆయన ఏం తింటున్నాడో తెలిస్తే ఏంటిట?

ఎందుకు తీసేయటం?

తీసేసారు కదా, కారణం తెలుసా ఏమిటో?

ఆయన ప్రొద్దున్నే కాకరకాయ రసం త్రాగుతాడు. ఇంకా అదే ఏదో వ్రాశాడు. ఏం తప్పు చేశాడు అందులో? ప్రైమ్ మినిష్టరు కాకరకాయ రసం త్రాగకూడదా? లేకపోతే ఆయనకు డయాబిటీస్ ఉంది, హార్ట్ ట్రబుల్ ఉంది అని తెలియదా మనుష్యులకి? అందరికీ తెలుసుగా. సరే ప్రైమ్ మినిష్టర్ వంటవాడు ఏదో పేపరు వాళ్ళకి లీక్ చేశాడు, అది మనకి అనవసరం. కానీ నేనడిగిన ప్రశ్న మీకు అర్థం అవుతోందికదా! కేవలం ఆ విషయం మీదే వాణ్ణి తీసేశారు అన్నది తెలుసుకదా మీకు. పేపర్లో కూడా పడింది.

**కారణం ఏమిటంటే,**

మీ ఫుడ్ హేబిట్స్ తెలిస్తే,

మీ మనస్సును మార్చెయ్యొచ్చు.

అది తెలీదు చాలా మందికి. అది తెలుసుకుంటే?

**మీకు చాలా మందికి తెలీదు,**

పెద్ద పెద్ద డెసిజన్లు మీద డెసిజన్స్

డిన్నర్‌లో వస్తాయి.

పెద్ద పెద్దవాళ్ళు ఈ పార్టీ డిస్కషన్స్ అవీ చేసి బేర సారాలు జరుగుతాయే, దేనికి పిలుస్తారు? లంచ్‌కో, డిన్నర్‌కో పిలుస్తారు.

★ ఏం, వాళ్ళు మీటింగ్ వేసుకుని మన లాగా మాట్లాడుకోవచ్చుకదా! ఎందుకు లంచ్, డిన్నరు?

-- ఆహారం వల్ల కచ్చితంగా మనస్సులు మార్చేయొచ్చు అని వెళ్ళే వాళ్ళకి తెలుసు, చెప్పేవాళ్లకి తెలుసు.

మరి ఆ సైన్సు మీకు తెలిసింది అనుకోండి, బావుంటుందా, బావుండదా?

★ అంచేత ఆ సైంటిఫిక్ యాస్పెక్ట్‌ని ఉపయోగించుకొని ఎవడైనా ప్రసాదం పేరుతో మీ మనస్సులకి కావలసిన ట్రైన్ ఇస్తే, ఆ ప్రసాదానికి ఎంత విలువ ఇవ్వాలి మీరు? . . . . . .

అందుకని నువ్వు ప్రసాదాన్ని కళ్ళ కద్దుకొని తింటావు.

★ ఈ సైన్సు మీకు అర్థమయితే ఎవరో తినమనక్కర్లేదు, నువ్వే కళ్ళకద్దుకొని తింటావ్.

క్రిందపడితే, ఏరుకొని మరీ తింటావ్!

రెండు మూడు మాత్రల డోసులో ఒక మాత్ర క్రింద పడిపోయింది, ఏం చేస్తాం? . . . . . .

**అంచేత ప్రసాదం క్రింద పడిపోతే ఏం చేస్తావ్?**

చచ్చినట్టు తీసుకుతింటావ్.

అది గౌరవం వల్ల ఏం కాదు.

**దేని వల్ల?**

ఆ విలువ తెలియటం వల్ల.

పూజావిధానంలో ఇదంతా పెట్టుకొన్నాం. కాని వాంట్లో ఉన్న వైరైటీ మనకు తెలియటంలేదు, డెప్త్ మనకు తెలియటంలేదు. డెప్త్ తెలియదు కదాని ఆ దేవాలయాలు అన్నిటినీ మూసేశారనుకోండి మీరు, ఏమవుతుంది?

★ మళ్ళీ అంత అద్భుతమైనటువంటి సిస్టమ్‌ని మీరు డెవలప్ చేసుకోలేరు.

☝ అంచేత మొట్టమొదట మీరు ఏం చేయాలి?

దేవాలయాలకి వెళ్ళాలి.

★ అందుకే ఆల్ రిచ్ ప్యూపుల్ గో టూ ఎ టెంపుల్. వాళ్ళకి తెలియకేం కాదు, తెలిసే వెళతారు వాళ్ళు.

**కానీ తెలుసునని ఎందుకు చెప్పరు?**

ఇది ఇంపార్టెంటు క్వశ్చను, పరీక్షల్లో గ్యారంటీగా వస్తుంది అని తెలిసిందనుకో, మీరేం చేస్తారో తెలీదుకాని, నేను మాత్రం ఇంకొకళ్ళకి చెప్పను. నాకు ముందే తెలుసని పరీక్ష అయిపోయాక చెప్తాను, అది వేరే విషయం. కదా! అంచేత తెలిసున్న వాళ్ళు దాని విలువని చెప్పటం మానేశారు. ఎంచేత? తెలిస్తే అందరూ గొప్పవాళ్లు అయిపోతారు.

అంచేత దాన్ని మిస్ కాకండి, అందుకు చెప్పేది.

మరి ఏం నేర్చుకోవాలి మీరు అనేదానికి మొట్ట మొదట ఇప్పుడేం చెప్పాను,

ఆహారం ద్వారా మనస్సుని మార్చవచ్చు.

కచ్చితంగా ఆహారం ద్వారా మనస్సుని మార్చవచ్చు.

★ అందువల్లే పూర్వకాలంలో బయట తినేవారు కాదు.

**ఎంచేతంటే,**

ఆహారము కచ్చితంగా మనస్సు మీద
పభావము చూపిస్తుంది.

"మరి మాకేం ప్రభావం చూపించటంలేదు మాస్టారు!"

**నిండా మునిగిన వాడికి చలేంటి?**

తెల్లటి బట్ట ఉంటే, ఏమో ఎక్కడ మచ్చపడుతుందో అని ఈ బట్టకి ఇక్కడ తగలకూడదు, అక్కడ తగలకూడదు అని వాడు సర్దుకొంటాడు.

**దానికి ఏం పేరుపెట్టాం మనం?**

"మడి" అని పేరు పెట్టాం.

★ ఇప్పుడు కూడా తెల్లటి బట్టలు వేసుకొన్నవాడు మడిగానే ఉంటాడు. మీరు కావాలంటే బస్సుల్లో అక్కడా చూడండి. ఎందుకు మడిగా ఉంటాడు?

-- వాడు మడిని దీక్షగా తీసుకోలేదుగా!

☝ మన ట్రెడిషన్స్‌లో ఉన్న ఆ సైంటిఫిక్ యాస్పెక్ట్స్‌ని ఉపయోగించుకోవడం మొదలుపెట్టాలి.

చదువుకుందామని ఎల్‌కేజీలో జాయినయ్యారు. మొదటి రోజు వెళ్ళి వచ్చారు. కొంచెం వస్తుందా, రాదా మీకు? రెండో రోజు ఇంకాస్త వస్తుంది. మూడో రోజు ఇంకాస్త వస్తుంది.

**మరి మీరు దేవాలయాలకు ఎలా వెళ్తున్నారు?**

అందుకనే ఋషులు దేవాలయాలకి వెళ్ళకుండా ఉండకండి, ప్రతీరోజు వెళ్ళి తిరిగి రమ్మని రూల్ పెట్టారు.

☆ విద్యాలయాలకు వెళ్ళకుండా ఉండకండి అంటే తప్పా? వెళ్ళకపోతే ఏం చేస్తున్నాం మనం పిల్లల్ని?

-- మరి దేవాలయాలకి వెళ్ళకపోతే ఏం చేసుకోవాలి మనం? చావగొట్టి చెవులు మూయాలి.

**కానీ ఎప్పుడు?**

అక్కడ చదువు ఉంటే.

☆ విద్యాలయాల్లో చదువు చెప్పకపోతే అప్పుడు ఎక్కడికి వెళుతున్నాం మనం? ట్యూషన్స్ పెట్టించుకొంటున్నాం, మనమే చదువుకొంటున్నాం.

-- అంచేత దేవాలయాల్లో మనకి చదువు చెప్పకపోతే ఏం చేయాలి? మనం ట్యూషన్స్ పెట్టించుకోవాలి. మన దేవాలయాలు మనమే నిర్మించుకోవాలి.

**అంతే తప్ప ఆ సిస్టమ్‌ని వదులుకుంటే ఎట్లా?**

శ్రీ అర్థమవుతోందా తప్పు ఎక్కడ జరుగుతోందో! అంచేత దేవాలయాలకి వెళ్ళటం హేబిట్‌గా మార్చుకోండి. కానీ గుడ్డిగా చేయకండి.

కానీ, మీరు పిల్లాడ్ని ఎల్‌కేజీలో జాయిన్ చేశారు. కోరిక ఏమిటి? వాడు డాక్టరవ్వాలి. ఇంట్లో ఎవరో పెద్దవాళ్ళు ఉన్నారనుకోండి, "ఆ, స్కూల్లో చేర్పించేశావు కదా, ఇంతకీ వాడు డాక్టరయిపోయాడా" అని అడుగుతారా? "ఓ సంవత్సరం అయిపోయింది, ఇంకా డాక్టర్ కాలేదా" అంటారా? ఇంతా జేస్తే వాడు ఎందులో జాయినయ్యాడు? ఎల్‌కేజీలో ఉన్నాడు. పోనీ, ఒక సంవత్సరం చదువుకున్నాడు. "ఇంకా డాక్టరు అవలేదా" అంటారా?

**ఎన్ని సంవత్సరాలు చదివితే డాక్టరు అవుతాడు?**

ఎల్‌కేజీ నుంచి లెక్కపెట్టుకొని ఓ 16, 17 యేళ్లు చదివితే. Taking that every thing is correct. కదా!

☆ మరి నువ్వు దేవాలయానికి వెళ్ళినరోజు నుంచి నాకేం లాభం అని అడిగావనుకో,

**ఏం అనుకోవాలి మిమ్మల్ని?**

అందుకే మనం మొట్టమొదటే డిసైడ్ చేసుకొన్నాం కదా, మన బిరుదు ఏంటది, పరమ పరమ పరమ పరమ టూ ది పవర్ ఇన్ఫినిటీ మూర్ఖులం మనం. ఎంచేతంటే, అదే తప్పు చేస్తాం రిపీటెడ్‌గా.

"ట్యూషన్ మాస్టారు, అబ్బో, ఆయన అద్భుతంగా ఫిజిక్స్ చెప్తాడు" అని వెళ్ళావు.

మొదటిరోజే నీకు ఫిజిక్స్ వచ్చేస్తుందా?

వెళ్ళగానే వచ్చేస్తుందా? నీకు పాత్రత లేదనుకో, అసలు ఫిజిక్సు అంటే ఏమిటో తెలియదు! ఏమీ తెలియకుండా వెళ్ళిపోయి రాలేదంటే?

ఫిజిక్సులో ఇంక అంత అద్భుతమైన టీచరు లేడు అని పేరు అతనికి. ఫండమెంటల్స్ లేకుండా నువ్వు ఫిజిక్సు నేర్చుకోవడానికి వెళ్ళావనుకో, నీకు ఏం చెప్తాడసలు? ఫండమెంటల్స్ చెప్పటానికి టైమ్ ఉండదు కదా!

అంచేత ఫండమెంటల్స్ నువ్వు నేర్చుకొని వెళ్ళాలి.

☆ మరి దేవాలయాలకి ఏం ఫండమెంటల్స్ మనం తీసుకెళ్తున్నాం?

-- కొబ్బరికాయలు! ఎందుకు తీసుకెళ్తామో తెలియదు.
పువ్వులు! ఎందుకు తీసుకెళ్తామో తెలియదు.
కర్పూరం! ఎందుకు తీసుకెళ్తామో తెలియదు.
ఊదొత్తులు! ఎందుకు తీసుకెళ్తామో తెలియదు.

కాని ఇవంతా తీసుకెళ్ళటం గ్యారంటీ కదా!

మన పూర్వీకులు rigid rules frame చేసేసి ఎంత అద్భుతమైనటువంటి సిస్టమ్‌ని అందించినా మీకు పంచ పూజ అంటే ఏమిటో తెలియదు, దేవాలయాల్లో దేవుడు ఏం చేస్తాడో తెలియదు, పూజారి ఏం చెప్తున్నాడో తెలియదు.

ఎలా ఉంటుందంటే, ప్రాక్టికల్ క్లాసుకి ఏప్రాను అవీ తీసుకొని, డిసెక్షను బాక్సు పెట్టేసుకొని, అంతా తీసుకెళ్ళి అక్కడ పెట్టేసుకొని బయట కెక్కడకో, ఏ సినిమాలకో వెళ్ళిపోతామన్నమాట. మనం చేస్తోన్నదదే.

అంచేత దేవాలయాల్లో మొట్టమొదటది అర్థమయిందికదా, ప్రసాదం. ప్రసాదం ఆయన ఎప్పుడు ఇస్తున్నాడు? పూజంతా అయిపోయిన తరవాత.

**అంటే ప్రసాదం అన్నది,**

It is the last step to change your mind.

**రిచ్‌నెస్ అంటే ఏమిటి?**

స్టేట్ ఆఫ్ మైండ్ అని చెప్పాను కదా!

అంచేత మీ మానసికస్థితిని మార్చుకోవటమే పూజా విధానం. ఈ పూజావిధానంలో 5 స్టెప్స్ ఉన్నాయనుకొంటే, మొట్టమొదట పవిత్రీకరణంతో స్టార్ట్ చేస్తున్నాం. (పంచోపచార పూజావిధానం 39వ పేజీలో ఇవ్వబడినది.)

**పవిత్రీకరణంతో స్టార్ట్ చెయ్యటం అంటే?**

క్లాసుకి వెళ్ళాలి! నిద్ర లేచాడు, కళ్ళకి పుసులు ఉన్నాయి, బట్టలు మార్చుకోలేదు, తల దువ్వుకోలేదు, క్లాసుకి వెళ్ళిపోయాడు. అలా మీ ఫ్రెండ్ ఎవడైనా వచ్చాడనుకోండి, ఒప్పుకుంటారా? "ఫర్వాలేదు, రేపట్నుంచి నేనూ అలాగే వస్తాను!" అంటారా? అనరుకదా మరి.

**అంచేత మొట్టమొదటి స్టెప్ ఏమిటి?**

పవిత్రీకరణ. You should be pure.

**ప్యూర్‌లో ఇంకొక మీనింగ్ కూడా ఉంది,**

ఉప్పు ఉంది, కిలో ఉప్పు ఇప్పుడు 5 రూపాయలో, ఏడు రూపాయలో ఎంతో ఉంది. నాకు 20 పైసలు గుర్తు. కాని మేం కెమిస్ట్రీలో ఉప్పు యూజ్ చేస్తాం, కిలో 785 రూపాయలు. అదే ఉప్పు. అంతకంటే పెద్ద ఇదేం కాదు.

**ఏమైంది, ఎందుకు అంతగా దాని కాస్ట్ పెరిగిపోయింది?**

బికాజ్ ఇటీస్ ప్యూర్.

అంచేత రిచ్‌నెస్ కావాలి అంటే,
ప్యూరిటీ ఉండాలి.

785 రూపాయలు పెట్టి ఉప్పుకొనటం ఏమిటి అని బయటవాడు అంటాడు. కెమిస్ట్రీ లేబ్ వాడు అనడు. ఎందుకు అనడు? వాడికి దాని ఉపయోగం ఉంది.

క్వాలిటీ కాదు, ఉపయోగం ముఖ్యం.

ఇంట్లో మళ్ళా ఆ ఉప్పు వేసుకోంగా!

అంచేత నీకు క్వాలిటీ కావాలి అంటే, నీ స్టాండర్డ్ పెరగాలి. కిలో 785 రూపాయలు ఉన్నటువంటి ఉప్పుని వాడే స్థాయికి నీ నాలెడ్జి పెరగాలికదా! బయటవాళ్ళకి అదేం ఉపయోగపడదు. మళ్ళా అందులో అల్ట్రా ప్యూర్‌లనీ, సూపర్‌ప్యూర్‌లని రకరకాల ప్యూర్‌లు. ఇప్పుడు కంప్యూటర్ ప్యూర్ అనీ వస్తుందేమో, ఇంకా రాలేదనుకోండి.

అంచేత నీ స్టాండర్డ్ పెరగాలి అంటే, నీ స్టాండర్డ్ దేని మీద ఆధారపడి ఉంటుంది?

నీ ప్యూరిటీ మీద ఆధారపడి ఉంటుంది.

అంచేత ఫస్ట్ స్టెప్ అది.

సరే, పూజలో ఆ ప్యూరిటీ కోసం ఏదో జనరల్‌గా అలా నీళ్ళు పోసుకొని ఏదో చేసేశాం. సరే, అది ప్రక్కన పెడదాం. ఇట్ ఈజ్ జస్ట్ సింబాలిక్ ట్రీట్‌మెంట్.

లెక్చరరు వస్తాడు. క్లాసులో మాట్లాడుకొంటున్న వాళ్ళందరూ సడన్‌గా సైలెంట్ అయిపోయి, మొట్టమొదట చేసే పని ఏమిటి? నోట్ బుక్ తెరుస్తారు. పెన్ను తీసి ప్రక్కన పెడతారు. అంటే ఏమిటి, They are ready to write.

అంత వరకు చిరంజీవి పిక్చరేదో వచ్చిందనో,.... అయినా ఈ మధ్య చిరంజీవి సినిమాలేం రావటంలేదే! ఇప్పుడు అసలు హీరో ఎవడు? నాగార్జునా? ఈ మధ్య సినిమాల గురించి మర్చిపోయాను. మరి I should be in tune with time కదా! అంచేత చిరంజీవి ఎగ్జాంపులు ఇవ్వకూడదు. అంచేత నాగార్జున పిక్చరు గురించో, దేని గురించో క్లాసు అయిపోయాక వెళ్ళాలని మాట్లాడుకుంటున్నారు.

క్లాస్ స్టార్ట్ అయ్యాక మీ మనసులో నాగార్జునుడే ఉన్నాడనుకోండి, అప్పుడు? .......

**అంచేత మీరు క్లాసు స్టార్టవగానే ఏం చేయాలి,**

అంత వరకు ఉన్నటువంటి ఆలోచనలన్నిటినీ కూడా ప్రక్కకు పెట్టాలి.

అదే పవిత్రీకరణం అంటే.

ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యః స్మరే త్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శుచిః

ఏ అవస్థలో ఉన్నా, నాగార్జున గురించి మాట్లాడుకొంటున్నామో, షేర్ మార్కెట్ గురించి మాట్లాడుకొంటున్నామో, రేపు ఎక్కడికి వెళ్ళాలనుకొంటున్నామో, అవంతా మానేసి, లెక్చర్ వినాలి.

మనం దేవాలయానికి ఎందుకు వస్తున్నామో ఇప్పుడు అర్థమయింది కదా,

We want to change our mind, our consciousness, to become rich.

Rich in all terms, rich in knowlege.

☆ రిచ్ అంటే ఉత్తినే డబ్బు అనే కాదు. ఈ డబ్బు అసలు రిచ్‌నెస్సే కాదు. అంచేత ఆ టోటాలిటీ ఆఫ్ రిచ్‌నెస్.

ఆ టోటాలిటీ ఆఫ్ రిచ్‌నెస్‌లో మళ్ళా వెరైటీలు చెప్పారు.

రిచ్‌నెస్‌లో 33 కోట్ల వెరైటీస్ ఉన్నాయి.

☆ ఒక వెరైటీ మనకు తెలుసు అంతే,
డబ్బు సంపాదించి ప్రక్కన పెట్టుకోవడం.

-- డబ్బు అయితే సంపాదించేస్తారుగాని,
ఉపయోగించుకోవడం చాలా మందికి రాదు.

అంచేత అపవిత్రః పవిత్రోవా అర్థమయిందికదా!

☝ ఆ స్టేట్ ఆఫ్ మైండ్ మీకు ప్రతీ చోటా రావాలి.

ఇప్పుడు మీరు డిస్కస్ చేసుకుంటున్నారు. డిస్కస్ చేసుకొంటూ డైవర్ట్ అయిపోతారు. నేను మా కాలేజీ స్టాఫ్‌లోనే చాలాచోట్ల చూస్తాను, ప్రిన్స్‌పాల్ మీటింగు పెడతాడు. అసలు సాధారణంగా ఒక నిముషం చాలు మీటింగు డిసైడ్ చేసుకోవడానికి. 5 గంటలు దెబ్బలాడుకుంటారు. ఏ డెసిషనూ రాదు, చివరికి వెళ్ళిపోతారు.

**ఎంచేత?**

ఒక టాపిక్‌లోంచి ఒక టాపిక్‌కి, ఒక టాపిక్‌లోంచి ఇంకొక టాపిక్‌కి డీవియేట్ అవుతాం. మీరు డిస్కస్ చేసుకొంటున్నపుడు కూడా ఈ పాయింట్ గుర్తుంచుకోండి.

**ఎవరైనా డైవర్ట్ అవుతూవుంటే ఏం చెప్పాలి,**

అపవిత్రః పవిత్రోవా

నువ్వు డైవర్ట్ కాక!

**చివరికి ఎలా డైవర్ట్ అవుతారు,**

అందరి ఇళ్ళల్లో సంగతి నాకు తెలీదు కాని, మా ఇంట్లో నేను చాలా సార్లు చూశాను. కమ్మగా వండుకున్నాం. హాయిగా తింటూవుంటారు. ప్రక్కింటి వాళ్ళింట్లో ఏదో జరిగింది, దాని గురించి వీళ్ళు మాట్లాడుకొంటున్నారు. మాట్లాడుకొంటూ ఇంతలో టెంపర్స్ రైజ్ అయిపోతాయి.

**ఇంతా చేస్తే డిస్కషన్ సబ్జెక్ట్ ఏమిటి?**

ప్రక్కింటి వాళ్ళది. పోనీ మీ ఇంట్లో సబ్జెక్ట్ మీద మీరు కొట్టుకొంటే నో ప్రాబ్లమ్, పోనీలే అని అనుకోవచ్చు.

**ఇంతకీ ఏమిటది,**

ప్రొద్దున మేడ మీద ఎక్కినపుడు వాడు ఏం చేశాడు, సిగరెట్టు కాలుస్తున్నాడా, కాల్చలేదా? వాళ్ళమ్మకి చెప్పాలా వద్దా? అనుకుందాం, ఇదీ డిస్కషను!

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శుచిః

వద్దవి. అంచేత ఈ కాన్సెప్ట్, మీ మనస్సుని అలా ఉంచుకోండి.

☝ ఏ టాపిక్ మీరు డిస్కస్ చేస్తున్నారో,
ఆ టాపిక్ మీదే మీ మనస్సు ఉండాలి.
టాపిక్ డైవర్ట్ కాకూడదు.

అసలు ఫండమెంటల్ ప్రిన్స్‌పుల్ అది.

☝ ఏది చదువుతున్నారో, ఏది నేర్చుకుంటున్నారో,
దాని వైపు నుంచి మీరు డైవర్ట్ కాకూడదు.

**కాని ప్రస్తుతం ఏమిటి,**

మేం అన్ని యాంగిల్సులోంచి చూస్తాం అని
డైవర్ట్ అయిపోతారు.

☆ చూడండి అన్ని యాంగిల్స్‌లోనూ.
చూసే విషయాన్ని గమనించుకోండి.

ఇది మంచి అడ్వైజే కదా! అది ఫస్ట్ స్టెప్.

**అది అయిపోగానే నెక్స్‌ట్ ఏంచేస్తాం?**

ఆచమనం.

☆ అంటే మూడు సార్లు లోపలికి నీళ్ళు తీసుకొని
మన మనస్సు, వాక్కు, కర్మల్ని కలుపుతాం.

మనో వాక్కాయ కర్మలు!

**దానినే మనం ఏమని చెప్తాం?**

త్రికరణశుద్ధి అంటాం.

**త్రికరణశుద్ధి అంటే?**

"నాకు ఇంజనీర్‌ని అవ్వాలని ఉంది."

అదేమిటి? మనస్సులో కోరిక.

ఎవడైనా వస్తే నోటితో ఏం చెప్తాను, వాడెవడో మన బంధువో, ఎవడో. వాడికి ఇంజనీరింగ్ అంటే ఇష్టం లేదను కుందాం. అంచేత వాడితో గొడవ రాకుండా ఉండటానికి "నాకు ఇంజనీరింగ్ అంటే ఇష్టం లేదు" అని చెప్తాం.

సరే, చేతలు - ఇంజనీరింగ్ చదవాలని ఉన్నవాడు దేని మీద కాన్‌సన్‌ట్రేట్ చేసుకోవాలి? కేవలం ఇంజనీరింగ్ యాస్పెక్ట్స్ మీదే కాన్‌సన్‌ట్రేట్ చేసుకోవాలి. కానీ దేని మీద మనం కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాం?

**నేను ఎప్పుడూ చూస్తాను,**

సబ్జెక్ట్ తప్ప మిగతావన్నీ ఇంట్రస్టింగ్‌గా ఉంటాయి.

భలే ఆశ్చర్యం! నాకు చాలా ఇంట్రస్టది, కాని ఆ క్లాసెస్ స్టార్టవగానే బోరుకొడుతుంది. అంచేత ఆ కర్మ చేయాలన్పించదు.

అంచేత ఈ మూడూ జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

"నాలుగు గంటలు పాటు నేను కూర్చుని చదువు తాను!" నోటితో చెప్పావు. అది అంటున్నప్పుడే "నేనేం కూర్చుంటాను నాలుగు గంటలు" అని మనసులో నీకు తెలుసు. ఆ ఫీలింగు రాదా మీకు? నాకొస్తుంది.

పరీక్షలు, నాలుగు గంటల పాటు కూర్చుని చదువు కుందాం అని అమ్మకి చెప్పు, లేకపోతే మీ ఫ్రండ్స్ ఎవరికో చెప్పు, "ఇంక ఇక్కడ్నుంచి అంతే, ఇంకేముందబ్బా, four hours, 8 to 12 దంచిపారేద్దాం!" అంటారు.

దంచి పారేద్దాం అంటున్నప్పుడే మీ మనస్సులో ఏం వచ్చింది, సండే అయితే, తొమ్మిది గంటలకి శ్రీకృష్ణా సీరియల్ ఉందికదా, అంచేత పోనీలే. అప్పుడు అనుకోగానే ఏం చేస్తున్నావన్నమాట? మనసులోనే నువ్వు నిర్ణయించు కొంటావ్, సరేలే 8 టూ 12 వద్దు. 9 టూ 10 బ్రేక్. ముందు చెప్పం, కాని గేప్ ఇచ్చుకుందాంలే అనుకుంటాం.

**ఏం జరిగింది అక్కడ?**

మీ వాక్కుకి, మనస్సుకి లింకు పోతోంది. అందువల్ల మీ అనేక కోరికలు తీరటం లేదు.

☆ స్పిరిట్యులిజమ్ ఇచ్చే గ్యారంటీ ఏమిటంటే, మీరు ఆలోచించినది సవ్యముగా ఉంటే, అది ఇన్‌స్టెంట్‌గా రిజల్ట్స్ ఇస్తుంది.

కంప్యూటర్ టెక్నాలజీలో ఇ-మెయిల్ అవీ చేస్తూ వుంటాం. పంపించగానే అక్కడ ఫ్లాష్ ఏం అవుతుంది? Your message has been instantly delivered. ఎంత దూరం ఉన్నా అది అప్పటికప్పుడు డెలివరీ అయిపోతుంది.

**మా సిస్టర్ నన్ను అడుగుతూ వుంటుంది,**

"నువ్వు ఇన్ని కబుర్లు చెప్తూవుంటావుకదా అన్నా! నాకు మారుతీ కారు కావాలి అనుకొంటే వచ్చేస్తుందా?"

"కచ్చితంగా వచ్చేస్తుంది" అన్నాను.

"అంబాసిడర్ అయితే బాగుంటుంది ఏమో అన్నా, మనం నలుగురం ఉన్నాం కదా, మారుతీలో పట్టం!"

**ఏం జరిగింది?**

బట్టలు కొనటానికి షాపుకి వెళ్తాం. తొందరగా కొనలేం. ఎందుకు కొనలేం? ఏమౌతోంది అక్కడ?

మీరు నిర్ణయించుకోలేకపోతున్నారు.

☆ ఈ ఫికిల్ మైండెడ్‌నెస్సే మన జీవితాలలో ప్రతీ అడు గునా వస్తోంది. దానిని సవరించుకోండి మీరు.

అదే ఆచమనం అంటే.

☆ ఆ ఫికిల్ మైండెడ్‌నెస్ ఉండకూడదు.
ఏదైనా ఒకటి నిర్ణయించుకున్నాం అనుకోండి,
కచ్చితంగా నిర్ణయించుకొండి.

నేను ఏం చెప్తాను, నాకు బ్లూకలర్‌లో ఫలానా రేటులోఉండే బట్ట కావాలంటాను, అది చూపిస్తాడు, కొంటాను, వచ్చేస్తాను. ఇంక ప్రక్కనేం ఉందో చూడను. చూస్తే అలాగే మారుతుంది. ఎందుకు మారవు?

రకరకాల వెరైటీస్ ఉంటాయి. బట్ట ఏదైనా ఒకటే కదా, చూడడానికి అందంగా ఉంటే చాలు. అన్ని రకాలు అందంగానే ఉంటాయి.

ఏదో ఒకటి త్వరగా నిర్ణయించుకోవచ్చుకదా!

ఈ అపవిత్రః పవిత్రోవా, ఆచమనం ఇది వరకు మీకు అలవాటులో లేవు. అంచేత ఇవి మీరు నేర్చుకోండి.

☆ దేవాలయాలకి వెళ్లటం ఎందుకు చాలా ఇంపార్టెంటో ఇప్పుడు అర్థమౌతోందా?

-- ప్రతీసారి వీటిని మీరు అక్కడ చెక్ చేసుకుంటారు.

కంప్యూటర్‌లో సేవ్ అని కొడుతూవుంటాం. ఎందుకు? లేకపోతే పోతుంది. ఈ ఐడియాస్ అంతా మనం నిత్యజీవితంలో కన్‌ఫ్యూజ్ అయిపోతాం. ఎంచేతంటే, అందరూ ఇలా జీవించలేరుగా!

"మాస్టారు అలా చెప్తూనే ఉంటారు లేవయ్యా, అది ఎలా కుదురుతుంది, అసంభవం!"

☝ కుదిరిన వాళ్ళు ఉన్నారు.
మీరు ఇది కుదుర్చుకోవాలి.

**అంచేత రెండోది ఏమిటి,**

మనోవాక్కాయ కర్మలలో,
చెప్పింది చెప్పినట్టు చేయటం.

**అంచేత ఇక్కడకి వచ్చినప్పుడు నేను ఏం చెప్తున్నాను,**

మీ టైమ్ వేస్ట్‌చేసుకోకండి, నేను చెప్పినవి డిస్కస్ చేసుకోండి. వ్రాసుకోండి దాన్ని, ఫైల్ చేయండి.

☆ వ్రాసిన తరవాత ఒక అద్భుతమైనటువంటి బుక్‌గా మారితే, అసలా పుస్తకం, హౌటూ బికమ్ రిచ్‌తోనే మీరు రిచ్ అయిపోవచ్చు.

-- ఆ బుక్ చాలు, టూ బికమ్ రిచ్.

కానీ ఆ కాన్సెప్ట్స్ క్లియర్‌గా ఉండాలికదా!

☝ పుస్తకంలో కాయితం మీద ఉంటే లాభం లేదు. మీ జీవితాలలో, మీ బుర్రల్లోకి ఈప్రిన్స్‌పుల్స్ వెళ్ళిపోవాలి.

మీరు కూర్చున్నప్పుడు ఆ కుర్చీ అక్కడ కరెక్ట్‌గా లేకపోతే దాన్ని భరించగలిగావనుకో, నువ్వు గ్రో అవలేవు. ఎంచేతంటే, అడ్జస్ట్‌మెంట్ మెంటాలిటీ వచ్చేసింది కదా!

☝ ఎడ్జస్ట్‌మెంట్ మెంటాలిటీ ఏ క్షణంలో అయితే వచ్చిందో, ఆ క్షణంలో యువర్ డౌన్ ఫాల్ స్టార్ట్స్.

ఎడ్జస్ట్‌మెంట్ ఉండకూడదు.

"అబ్బా, అలా ఉంటే నేను భరించలేను!" అని ఇంకొకళ్ల ఇంటికెళ్ళి సర్దుతానన్నావనుకో, మరి చాలా ప్రమాదాలొస్తాయి. మళ్ళా ఆ పూలిష్‌నెస్ వద్దు.

**అది ఎంత వరకూ వెళ్ళాలి?**

కేవలం మీ పెర్సనల్ వరకే.

☆ మళ్ళా మీ ఇంట్లో మీ అన్నదమ్ములు వాళ్ళకి మీరేం నేర్పక్కర్లేదు,

-- వాళ్ళ జీవితాలను వాళ్ళని జీవించనివ్వండి.

-- మీరు మీ జీవితాలను మార్చుకొనివుంటే, వాళ్ళే మీ దగ్గరకి వచ్చి నువ్వు ఎలా మారావు అని అడుగుతారు.

అది కావాలి కాని, "నేను చాలా విన్నాను, చాలా బాగా చెప్పారు, నువ్వు చెయ్యి." అనకండి. అర్థమవుతోంది కదా, మళ్ళా అది చాలా జాగ్రత్తగా చూసుకోండి.

☆ అంచేత ఆర్గనైజేషను అదీ మీ మీ వస్తువులకు సంబంధించి మాత్రమే. మీ ఇంట్లో మిగతా వాళ్ళని ఆర్గనైజ్ చేసేటటువంటి బాధ్యత మీది కాదు.

**వాళ్ళ బాధ్యత ఎవరిది?**

పేరెంట్స్‌ది, అది వాళ్ళు చూసుకుంటారు.
You are not responsible.

☝ ఆ గీతలు ఎప్పుడూ గీసుకోండి.

నీకు సంబంధించినటువంటి వస్తువులు,
నీకు సంబంధించినటువంటి పుస్తకాలు,
నీకు సంబంధించినటువంటి జ్ఞానము,
నీ యొక్క కాలాన్ని కరెక్ట్‌గా ఉపయోగించుకో.

కాని కరెక్ట్‌గా ఉపయోగించుకొంటాను అని 8 టూ 10 చదువుకుంటానని టైమ్ టేబుల్ వేసుకొన్నావు. ఇంట్లో ఏదో కారణాల వల్ల 9 గంటలకే భోంచేయాల్సి వచ్చింది.

**అప్పుడేం చేయాలి?**

నేను వ్రాసుకొన్నాను అని రిజిడ్‌గా ఉండక్కర్లేదు.

☝ అంటే, మీరు ఇంత తీవ్రంగా లైఫ్‌ని తీసుకొంటున్నారు అని ప్రక్కవాడికి తెలియకూడదు.
అస్సలు తెలియకూడదు.

**తమాషా ఏమిటంటే,**

మీరు చెప్తే తప్ప చాలా మందికి తెలియదు,
అది నా అనుభవం.

మీరు ఇలా మారిపోయారు, మీరు మీ జీవితాన్ని చాలా వ్యవస్థంగా జీవించటానికి ట్రై చేస్తున్నారు అని ప్రక్క వాళ్ళకి కనిపించదు. Because all are blind.

దీనికి పెద్ద ఉదాహరణ నేను ఎప్పుడూ చెప్తూవుంటాను, ఆశ్రమంలో టెంపులుకి స్థంభాలు ఉన్నాయికదా అక్కడ. ఎన్నున్నాయి? ఎందుకది చెప్తున్నాను అంటే, ఎవడైనా స్పెసిఫిక్‌గా ఎత్తి చూపిస్తే తప్ప, ఎదురుగుండా ఉన్నా కూడా ఇంకొకడు గురించి ఎవడూ పట్టించుకోడు. It is as simple as that.

అందుకే సైకాలజీలో వాళ్ళు ఎప్పుడూ ఏం చెప్తారంటే, "నువ్వు మెట్లెక్కి వచ్చావుకదా, అక్కడ ఎన్ని మెట్లు ఉన్నాయి?" ఎక్కావుగా!

☆ ఆ అబ్జర్వేషను తెచ్చుకోవాలి. అడుగుతారని కాదు. నిరంతరం ఆ అబ్జర్వేషన్ ఉండాలి.

కానీ, అబ్జర్వ్ చేస్తున్నానని ప్రతీసారి ఇంకొకళ్ళని గిచ్చుతూ కూర్చున్నావు అనుకో, ఇంక భరించలేరు మనల్ని.

-- మిగతా వాళ్ళకోసం కాదు ఆ అవేర్‌నెస్,
ఆ టోటల్ అవేర్‌నెస్ మన కోసం.

శ్రీ మిగతా వాళ్ళని కించపర్చద్దు.
మిగతా వాళ్ళకి నేర్పవద్దు.

**ఎప్పుడు నేర్పాలి?**

మీరు నేర్చుకొని ఒక స్థితికి ఎదిగిపోయాక వాళ్ళే వచ్చి నిన్ను ఎలా ఎదిగావు అని అడుగుతారు. అర్థమయిందికదా. మళ్ళా ఆ జాగ్రత్త తీసుకొండి.

ఇదంతా ఎడ్వర్టయిజ్ చేసుకోవటానికి కాదు.

**నేను చెప్పాను కదా,**

మంచి విషయాలు మీకు అర్థమైపోతే, రాజవిద్యా, రాజగుహ్యం అని భగవద్గీతలో చెప్తాడు, Keep it as secrete.

ఎందుకు అందరికీ చెప్పటం?

నువ్వు ఆలోచించు, చేయగలిగితే చెయ్యి.
చేయలేదు, గొడవలేదు.

నువ్వు చేయటం మొదలెట్టి చేయకపోతే నిన్ను వెక్కిరిస్తారు. అది ఇంకా చాల ప్రమాదం. కదా!

**అంచేత రెండో స్టెప్ ఎక్కడకొచ్చాం మనం,**

ఆలోచనలు, మాటలు, చేతలు, స్ట్రీమ్ లైన్ అవ్వాలి.

☆ ఈ స్ట్రీమ్ లైన్ అయినటువంటి వ్యక్తి జీవితంలో పైకి వస్తాడా, పైకి రాడా?

మరి దేవాలయాల్లో అది నేర్చుకోవాలి.

దేవాలయాల్లో అది నేర్పబడుతుంది.

కానీ అది చేస్తున్న పురోహితుడికీ తెలీదు అది నేర్చుకొంటున్నానని. వచ్చిన గొడవ అది. అతను నువ్వు దక్షిణ ఎంత వేస్తావు అని చూస్తాడు తప్ప ఇది పట్టించుకోడు.

☆ కాని అది తెలుసున్నటువంటి వాడి ముందు రాజులు కూడా బలాదూరే. రాజులు కూడా పురోహితులు దగ్గరికి అందుకు వచ్చేవారు.

**ఎంచేత?**

వాళ్ళకి ఈ స్ట్రీమ్ లైనింగ్ చేసేటటువంటి టెక్నిక్ తెలుసు.

☆ ఇప్పుడు అక్కడ విగ్రహాలు మాత్రమే ఉన్నాయి కాని, ఒకప్పుడు అక్కడ విగ్రహాలు మాత్రమే ఉండేవి కాదు.

-- ఆ విగ్రహాల వెనకాతల ఓ అద్భుతమైనటువంటి చైతన్యం పనిచేస్తూ ఉండేది.

ఎలా పనిచేస్తూవుంటుంది చైతన్యం?

కంప్యూటర్ ఎక్స్‌పర్ట్, కంప్యూటర్ నేర్చుకుంటున్న వాళ్ళు ఇద్దరున్నారు కంప్యూటర్ రూమ్‌లో.

ఎక్స్‌పర్ట్ చేతిలో కంప్యూటర్ ఎలా పనిచేస్తుందో,
నేర్చుకొనేవాడి చేతిలో ఎలా పనిచేస్తుందో, ఆ తేడా!

కంప్యూటర్ అదే, విగ్రహం అదే. విగ్రహంలో ఏ మార్పూ ఉండదు. కాని ఆ విగ్రహాన్ని ఉపయోగించుకోవటంలో చాలా తేడాలు వచ్చేస్తాయి.

☆ ఎక్స్‌పర్ట్‌గా ఉపయోగించుకోవడం అన్నది అసలు చాలా తక్కువ మందికి వచ్చు.

★ అసలు కంప్యూటరు గురించి, దాని పొటెన్సియాలిటీ గురించి ఎవడికీ ఏమీ తెలియటంలేదసలు.

-- ఏదో మన మెమరీ బదులు కంప్యూటర్ మెమరీని యూజ్ చేస్తున్నాంగాని, దాని యొక్క క్రియేటివిటీ మనకు తెలియటంలేదు.

★ అలాగే ఈ దేవాలయాలలో ఉండే క్రియేటివిటీ మనకి తెలియటంలేదు.

**కాని తెలిసున్నవాడు ఏం చేస్తాడు?**

వాడి దగ్గరున్నటువంటి ఎమౌంట్సు, అవంతా కూడా దేవాలయాలకి ఇచ్చేస్తాడు. అంచేత పూర్వకాలంలో దేవాలయాలకి అంతంత డబ్బులు ఇచ్చేవారు.

★ రాజులు వాళ్ళూ కూడా రత్నాలు, మాణిక్యాలు అవంతా దేవాలయాలకి ఇచ్చేయటానికి వాళ్ళేం పిచ్చి వాళ్ళేం కాదు.

ఒక మంచి ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ ఫ్లరిష్ అవుతూవుంటే, మంచి వాళ్ళందరూ ఏంచేస్తారు? ఊళ్ళో ఉన్నటువంటి మంచి మంచి డోనార్సు అందరూ దానికి డొనేట్ చేస్తారు. పిచ్చివాళ్ళా వాళ్ళు డొనేట్ చేయటానికి?

ఈ కాన్సెప్ట్ మీరు దేవాలయాలలో ఉంచుకోండి.

**మొట్టమొదట ఏమిటి?**

**అపవిత్రః పవిత్రోవా.** అంటే, ఏ సబ్జక్ట్ మనం నేర్చుకోబోతున్నామో, ఏ టాపిక్ మనం నేర్చుకోబోతున్నామో, అది డిస్కస్ చేసుకొంటున్నప్పుడు ఆ పీరియడ్‌లో, ఆ టైమ్‌లో, మీ ఇంట్లో కూడా టాపిక్ డైవర్ట్ కానివ్వకండి.

మీరు చాలాసార్లు మీ ఫ్రెండ్స్‌తో మాట్లాడుకొంటూ చూస్తారు, ఎక్కడో మొదలెడతాం, చివరికి ఎక్కడో తేలతాం.

అందుకే చాలా సార్లు నేను మాట్లాడుతున్నప్పుడు ఎగ్జాంపుల్స్ ఇస్తున్నప్పుడు మధ్యలో "ఇంతకీ ఇదంతా నేను దేనికి చెప్తున్నాను" అని అడుగుతాను. 90% of the puple ఇంతకీ ఏం చెప్తున్నారని మళ్ళా తడుముకుంటారు. నాకు అలవాటయిపోయిన వాళ్ళు పాపం ఒక రెండు మూడు ఎగ్జాంపుల్స్ రాగానే ఇంక కచ్చితంగా ఈయన అడగబోతున్నాడు అని జాగ్రత్తగా ఉంటారు.

పోనీ ఇప్పుడు మీరు చెప్పండి, ఈ ఎగ్జాంపుల్స్ అన్నీ నేను దేనికి, ఎందుకు ఇస్తున్నాను ఇదంతా?

ఆ, ప్యూరిటీ గురించి చెప్తూ వివరణ ఇస్తున్నాన్నేను. అది మిస్సవుతాం. అదెప్పుడూ అవేర్‌నెస్‌లో ఉండాలి మీరు.

★ ఏది మాట్లాడుతున్నా, ఏది డిస్కస్ చేస్తున్నా, బీ టూ ద పాయింట్.

-- టూ దీ పాయింట్ ఉండం మనం. ఎప్పుడూ రౌండ్ ద పాయింట్ ఉంటాం.

-- అంచేతే ఈ డిస్కషన్స్ రిజల్ట్సురావు. నిజంగా డిస్కస్ చేసుకొంటే ఐదారు మాటల్లో రిజల్ట్ వచ్చేస్తుంది.

టూ ది పాయింట్. ఆ టూ ది పాయింట్ అనేదాన్నే వాళ్ళు అపవిత్రః పవిత్రోవా అన్నారు.

**ఆచమనం ఏం చెప్తోంది?**

టూ ది పాయింటు ఉన్నప్పుడు నువ్వు ఏదైనా ఒక మాట చెప్తే, ఆ మాటకి, మీ యొక్క ఆలోచనల్లకి, మీ యొక్క చేతలకి మధ్య సంబంధం ఉందో లేదో చూస్కోండి.

మనం సింపుల్‌గా ప్రొద్దున్న స్నానం చేశాక ఏ డ్రస్సు వేసుకోవాలో తేల్చుకోవాలి అనుకొంటేనే చస్తాం! కదా! అందుకే నేను చాలా తిడతాను, "హోటల్‌కెళ్ళాక ఏ టిఫిన్ చేయాలో కూడా గందరగోళమెందుకమ్మా?" మీకు ఆకలేస్తోంది, నీకు ఏది ఇష్టమైతే అది తిను. హోటల్‌లో మళ్ళా ఎందుకు మొహమాటాలు?

☝ కేరక్టరు! ప్రతీ చోటా మీరు డెవలప్ అవ్వాలి.

-- లైఫ్ ఈజ్ ఏ కంటిన్యూస్ ప్రోసెస్. ఆ కంటిన్యూస్ ప్రోసెస్‌లో అడుగు అడుగునా మీరు ఈ ఐదూ గుర్తుంచుకోవాలి.

**అపవిత్రః పవిత్రోవా** - మాటలు దేని గురించి మాట్లాడుతున్నామో, ఆ విషయం పూర్తయిపోయాక నెక్స్ట్ టాపిక్‌కి వెళ్ళండి. డైవర్ట్ అవకండి.

★ దానివల్ల మొట్టమొదట ఏం అవుతుంది మీకు?

-- కాన్‌సన్‌ట్రేషన్ అర్థమవుతుంది. ఆ ఎబిలిటీ మీకు రేపు ప్రోబ్లమ్స్‌ని ఫేస్ చేస్తున్నపుడు చాలా హెల్ప్ చేస్తుంది. డెసిజన్ మేకింగ్‌లో చాలా హెల్ప్ చేస్తుంది.

"ప్రొబ్లమ్ వస్తే నేను ఆలోచిస్తాను!"

★ అప్పుడు నువ్వు ఆలోచించలేవు.
ఆలోచించే టెక్నిక్ నువ్వు ఇక్కడ నేర్చుకోవాలి.

పెన్నులు కొనుక్కోవడానికి వెళ్ళాలి! ఒకసారి మా అసోషియేషన్‌లో ఈ టాపిక్ వచ్చింది మాకు. గంటన్నర డిస్కషన్! నీ దగ్గర డబ్బెంతుంది? ముందు దాన్ని బట్టికదా డిస్కషను. అది ఎంతుందో ఎవడూ పట్టించుకోవటం లేదు. ఒక గంట, గంటన్నర అయిన తరవాత నేను ఎందుకో అటు వెళ్ళాను. సాధారణంగా నేను మీటింగ్సుకి వెళ్ళను. ఎందుకో వెళితే ఈ టాపిక్ వచ్చింది.

### ఫస్ట్ ఏం డిసైడ్ చేయాలి?

పెన్నులు కొనాలంటే నీ దగ్గర ఎమౌంట్ ఎంతుంది?
ప్లస్, ఎంతమందికి పెన్నులు ఇస్తున్నావు?

అందరికీ పెన్నులు ఇవ్వాలంటే? లేదు, ఒక్కడికే ఆ ప్రెసిడెంటుకో, ఆ సెక్రటరీకో ఇస్తావ్. అప్పుడు?

అర్థమౌతోంది కదా ఆలోచనా విధానం ఏమిటో.

★ అపవిత్రః పవిత్రోవా అంటే లెర్న్ టూ లివ్.
ఏ పాయింట్సు మనకి అక్కర్లేదు,
ఏ పాయింట్సు కావాలి!

☝ ఈ మానసిక స్థితి ఎప్పుడు మాట్లాడుతున్నా, ఎవరితో మాట్లాడుతూవున్నా మీ మనస్సులో మెదలాలి.

మన దగ్గర డబ్బుంటే టీవీ కొందామా, ఏ టీవీ కొందాము అనే చర్చ వచ్చిందనుకో, అప్పుడు మీరు ఎలా చర్చించుకోవాలి?

అసలు డబ్బు లేదు, ఉంటే అని మొదలెడుతున్నావ్. <u>ఆ చర్చ అనవసరం. కట్ ఇట్.</u>

★ ఉన్నప్పుడు సంగతి కదా అది. అప్పుడు ఆలోచిద్దాం.

-- కాని మన యొక్క 90 పెర్సంట్ ఆలోచన్లు ఎలా వెళ్తాయి? ఉంటే!...

-- ఉంటే.. వద్దు! ఉన్నది ఏమిటి?

అపవిత్రః పవిత్రోవా! అది పవిత్రంగా ఉండొచ్చు, అపవిత్రంగా ఉండొచ్చు, నీ దగ్గర ఎబిలిటీ ఉండొచ్చు, ఎబిలిటీ లేకపోవచ్చు. That is not important.

★ కృశ్చనేమిటంటే, ఇది నా దగ్గర ఉంది, దీన్ని బట్టి నేను ఎలా గ్రో అవ్వాలనేది ఆలోచించుకోవాలి తప్ప, లేనిది ఏదో ఇస్తే అని కాదు.

నా దగ్గరికి చాలామంది వస్తారు, "మాస్టారు! 25 లక్షలు పెట్టుబడి పెట్టేవాడ్ని ఎవడ్నైనా చూడండి!"

★ అంటే నా పేరు చెప్పుకొని వాడి నెత్తి మీద వీడు చెయ్యి పెట్టేస్తాడన్నమాట!

-- ఇమ్మీడియేట్‌గా కట్ చేసేస్తాను.
ఇంక దాని తరవాత నేను వాళ్ళతో మాట్లాడను.

### ఎంచేతంటే,

ఇంకొకడు నాకివ్వాలి అనుకొనేటటువంటి వాళ్ళకి
ఎప్పుడూ ఏమీ చేయలేడు.

★ మేము చేయగలము అని హోల్ హార్టెడ్‌గా మొదలెట్టేసి, మనో వాక్కాయ కర్మలుగా నువ్వు అటెంప్ట్ చెయ్, కచ్చితంగా రిజల్ట్సు వస్తాయి.

ఆ సైకలాజికల్ స్టేట్ ఎలా మారుతుందో చూశారా? ఇది ప్రతీ రోజు నువ్వు పూజావిధానంలో గుర్తు చేసుకుంటావన్నమాట.

### ఎంచేత గుర్తు చేసుకోవాలి?

ఇది గుర్తు చేసుకోకపోతే
చుట్టుప్రక్కల వాళ్ళు నిన్ను గంగలో దింపేస్తారు.

"సినిమాకెళ్దాం!" నాకు తెలిసి ఎన్నో సార్లు, నెలలు తరబడి డిస్కస్ చేసుకొన్న ఫ్రెండ్స్ నాకు తెలుసు. ఇంతకీ ఏమిటంటే, సినిమాకి వెళ్ళాలి.

నేనెప్పుడూ డిస్కస్ చేసుకోలేదు. మీరు దేనికి తీసి కెళితే దాని కొస్తాను, మీరు డిస్కస్ చేసుకోండి. ఎంచేతంటే, ఏ సినిమా అయినా ఒకటే. నిజంగా అద్భుతమైన సినిమా ఏదో వస్తే, అప్పుడు అసలు డిస్కషనే ఉండదుగా. దానికి వెళ్దామని ముందే వెంపర్లాడుతుంటారు.

అక్కడ నుంచి మీరు జాగ్రత్త పడాలి. అంతే తప్ప ఉత్తినే ఆచమనం చేసి కూర్చుంటే ఏం లాభం?

ఆచమనాలు మిగుల్తాయి అంతే. దాహం కూడా తీరదు. కదా! అంచేత అర్థమయిందా ఇప్పుడు?

అంచేత అపవిత్రః పవిత్రోవా,

తరవాత ఆచమనం.

**తరవాత ఏం చేస్తాం?**

శిఖాబంధనం.

అంటే శిరస్సు మీద శిఖ స్థానంలో చేతివేళ్ళు కలిపి పెట్టుకుంటాం. చేతి వేళ్ళు ఎలాగయినా పెట్టుకోవచ్చు, ఆర్డరు ఎలాగయితే ఏం? ముందు పెన్ తీస్తామా, పెన్సిలు తీస్తామా, రబ్బరు తీస్తామా అంటే, ఏదైనా చెయ్యొచ్చు.

శిఖాబంధనం అంటే, ఇంకొకడి నెత్తి మీద చెయ్యి పెట్టకుండా మా తల మీద చెయ్యి పెట్టకుంటాం అని కాదు. కానీ, అలా చూసుకున్నా మంచి అలవాటే కదా! ఆ పెట్టేదేదో మన నెత్తి మీదే పెట్టుకోవచ్చు.

**ఇక్కడ శిఖాబంధనం అంటే అర్థమేమిటంటే,**

☆ నువు ఏ టాపిక్ డిస్కస్ చేసుకొంటున్నావో, దాని గురించి ప్రపంచంలో ఏం ఐడియాస్ ఉన్నాయో, వాటిని పట్టుకోవడం.

ఏదైనా ఒక టాపిక్ రీసెర్చి చేయాలంటే మొదట లైబ్రరీకి వెళ్తాం. లైబ్రరీకి వెళ్ళిన తరవాత అసలు ఎవడైనా దాని గురించి ఏమైనా చూశాడా, చూస్తే ఏం చేశాడు అనే దాన్ని సర్వే చేస్తాం. అదీ శిఖాబంధనం అంటే.

ఉత్తినే చెయ్యిపెట్టేస్తాం, ఊహించుకోమంటాం!

ఏం ఊహించుకొంటున్నారు, ఏ కిరణం వస్తోంది? ఏమీ రావు. కాని ఇవి జరుగుతూవుండటం వల్ల కనీసం ఆ ఫ్యాక్ట్స్ ఉన్నాయి అని అయినా తెలుస్తోంది.

☆ ఆ రోజు మీకు ఏదో ప్రాబ్లమ్ ఉంటుంది!

-- మీరు అప్పుడు దేవాలయానికి వెళ్ళి ఈ కర్మకాండ చేస్తే, మీకు కచ్చితంగా దానికి సంబంధించిన ఇన్‌ట్యూషన్ డెవలప్ అవుతుంది.

మనం ఏదైనా డిస్కస్ చేస్తున్నప్పుడు ఇన్‌ట్యూషన్ రావడం ఏమిటి అని చాలా మంది నమ్మరు. మిగతా వాళ్ళకి అది వస్తుందో లేదో నేను చెప్పలేను కాని, ముఖ్యంగా టీచర్సుకి ఆ ఎక్స్‌పీరియన్స్ చాలా ఈజీగా వస్తుంది. వాళ్ళు నెక్స్‌ట్ క్లాస్‌కి ఇంట్లో చదువుకొంటూ వుంటారు, ఏదో టఫ్ పేరాగ్రాఫ్ వస్తుంది. అది పిల్లలకి ఎలా చెప్పాలని ఆలోచించుకొంటాడుకాని, వీడికి సేటిస్ఫేక్షన్ ఏం ఉండదు. క్లాసుకి టెన్షన్‌తోనే వెళతాడు. ఆ పాయింటు చెప్పాల్సి వస్తుంది.

రకమని దానికి అద్భుతంగా తనే వివరించుకొని చెప్పేస్తాడు. అసలు ఇంత బాగా నేను ఎలా చెప్పాను అని అతనికే ఆశ్చర్యం వేస్తుంది. <u>అదీ శిఖాబంధనం అంటే.</u>

☆ Something descends.

మనం ప్రిపేర్ అవనిది వస్తుంది.

మీకు అనుభవం ఉందమ్మా అది? అది మరి ఎక్కడ్నుంచి వచ్చిందది? వచ్చింది అన్నది ఫ్యాక్టే. ఆ యాంగిల్లో ఉన్నవాళ్ళ అందరి జీవితాల్లోనూ అది వస్తుంది.

☆ కావాలని ప్రాక్టీస్ చేసుకొన్నవాళ్ళకి ఆ టాలెంట్ ఇంకా ఎక్కువవుతుంది. కదా! అదీ శిఖాబంధనం.

**ఊర్ధ్వకేశీ మహాకాయే దివ్యతేజః సమన్వితే।**
**తిష్ఠ దేవి శిఖామధ్యే తేజోవృద్ధిం కురుష్వమే ॥**

ఉత్తినే చేయి పెట్టుకొని కూర్చుంటే ఏం లాభం?

**మొట్టమొదట మీరు ఏం చేసుకోవాలి?**

ఏ ప్రాబ్లమ్ మీరు డిస్కస్ చేస్తున్నారో, దానికి మీ దగ్గర ఉన్న మెటీరియల్‌తో వెతుక్కోండి. వెతుక్కున్న తరవాత సేటిస్ఫేక్టరీ ఆన్సర్ రాదు. అప్పుడు కనుక మీరు దాని గురించి డిస్కషన్ మొదలెడితే ఆన్సర్ వస్తుంది.

☆ డిస్కస్ చేసుకోపోతే రాదు, డిసెంట్ కాదు. కనీసం ఇద్దరయినా మాట్లాడుకోవాలి.

☆ ఈ ఐడియాతో ఉన్న గ్రూపుంటే ఆ డిసెంట్ వస్తుంది.

-- <u>ఈ ఐడియాతో కూర్చున్న గ్రూపు ఉండాలి.</u> లేకపోతే వాళ్ళు నాశనం చేసేస్తారు, చివరికి టాపిక్ డైవర్ట్ అయిపోతుంది, ఏదో చోటకి వెళ్ళిపోతుంది.

కానీ ఈ యాంగిల్తో ఒక దేవాలయంలో పది మంది కూర్చుని ఇది చేస్తే కచ్చితంగా డిసెంట్ వస్తుంది. అంటే ఏంటన్న మాట, ఇన్-ట్యూషన్. ఇన్నర్ ప్రొబిన్స్.

కాని ఆ ఇన్నర్ ప్రొబిన్స్ రావటానికి ముందు మీరు రెండు కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయాలి.

**ఏమిటా రెండు కండిషన్లు?**

① మొదటిది - డిస్కషన్ టాపిక్ తప్ప మిగతాదేదీ మీ మనసులోకి ఆ క్షణంలో రాకూడదు.

ఫిజిక్స్ చదువుతున్నప్పుడు ఫిజిక్స్ చదవండి.
కెమిస్ట్రీ చదువుతున్నప్పుడు కెమిస్ట్రీ చదవండి.
భోంచేస్తున్నప్పుడు భోంచేయండి.

అపవిత్రః పవిత్రోవా అంటే అర్థం అది. ఏది ఎప్పుడు మీరు చేస్తున్నారో దానిని జాగ్రత్తగా చేయండి.

**దానికే ఏం చెప్తారు,**

ఒకే సమయంలో ఒకే పని చేయండి.
రెండు పనులు చేయకండి.
ఆ పనిని బాగా చేయటానికి ప్రయత్నం చేయండి.

② రెండవది - మనస్సు, వాక్కు, ఆచరణ దానికి ట్యూన్ లో ఉండాలి.

-- అవి ట్యూన్‌లో ఉన్నప్పుడు కచ్చితంగా ఇన్‌ట్యూషన్ డౌన్ అవుతుంది.

మీరు డిస్కస్ చేసుకొంటున్నప్పుడు చూడండి, మీకు చాలా ఐడియాస్ వస్తాయి. ప్రతీ వాళ్ళకి వస్తాయి ఐడియాస్. రకరకాల ఎగ్జాంపుల్స్ నోట్లోంచి అలా ఫ్లో అవుతాయి. అంచేత గ్రూప్ డిస్కషను చాలా అవసరం.

కాని దేవాలయంలో వాళ్ళు చిద్రూపిణీ మహా మాయీ అని చెప్పుకొని అసలు డిస్కషను మానేసి నోరు మూసుకుని కూర్చుంటారు. ఇంక కూర్చుని ఏం లాభం?

**ఇప్పుడు ఇవి మూడు అయ్యాయి కదా,**

పవిత్రీకరణ, ఆచమనం, శిఖాబంధనం.

☆ ఈ మూడింట్లో కూడనిది కాని, పనికిరానిది కాని, మీ జీవితాలకి ఉపయోగపడనిది కాని ఏదైనా ఉందా, అన్నీ చాలా ఉపయోగపడేవేనా?

-- అందుకని పంచోపచార పూజని ప్రతీరోజు నిద్రలేవ గానే స్నానం చేశాక చేసుకోవాలి.

అంచేత ఆఫీసుకెళ్లే ముందు మీరు ఇది చేసు కోవాలి. ఆఫీసో, కాలేజీయో, స్కూలో, లేకపోతే ఇవాళ ఏం చేయబోతున్నారో దాని ముందు.

**శిఖాబంధనం తరవాత నాలుగవది -**

ప్రాణాయామం.

చాలా సార్లు మీ జీవితాలలో బరువు అదీ ఎత్తి ఉంటారు. ఒక్కొక్కసారి మనం ఎత్తగలిగే దానికంటే కొంచెం ఎక్కువ బరువు ఎత్తాల్సి వస్తుంది. మామూలుగా ఎత్తుతాం, కదలదు. అప్పుడు ఊపిరి బిగబెట్టి ఎత్తుతాం.

ఎప్పుడైనా చూశారా అది మీరు?
ఎందుకు ఊపిరి బిగబెట్టి ఎత్తుతారు?

అంచేత, ఐడియాస్ వచ్చాయి, ఆలోచనల్నన్నీ దిగి పోయాయి, ఇంక దానిని ఇంప్లిమెంట్ చేయడానికి మీ దగ్గర స్ట్రెంత్ లేదు.

☞ తనకున్న స్ట్రెంత్‌తో వాటిని ఇంప్లిమెంట్ చేసేవాడు రిచ్ అవడు. చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

☆ వాడికున్న ఎబిలిటీని ఎక్కువ చేసుకుంటే రిచ్ అవు తాడు తప్ప, తనకున్న ఎబిలిటీతో రిచ్ అవలేడు.

ఉదాహరణకి ఎక్సర్‌సైజే ఉంది, మిగతావాళ్ళ కంటే వాడు బోడీఎనర్జీలో రిచ్. ఏంచేత? మామూలు వ్యక్తులు ఎత్తగలిగిన దానికంటే వాడు ఎక్కువ ఎత్తగలుగుతున్నాడు.

**అంచేత మనం ఏం చేస్తున్నాం?**

-- మిగతా చెత్తంతా ఆలోచించటం మానేసి కూర్చున్నాం.

-- ఆలోచించే దాని మీద మనో వాక్కాయ కర్మల్ని ఏకాగ్రత చేశాం.

-- దాన్ని ఇలా చేద్దాం, ఇలా బిజినెస్ మొదలెడదాం అని ఏదో ఇన్‌ట్యూషన్ డౌన్ అయింది.

ఇలా మంచి ఆలోచనల్ని చేసుకుంటాడు. కానీ, చెయ్యడు. ఎందుకంటే, "మాస్టారూ, ఎండగా ఉంది!"

**అంచేత ఏం చేయాలి మీరు?**

ఎక్స్‌ట్రా ఎనర్జీ తెచ్చుకోవాలి.

**ఎక్స్‌ట్రా ఎనర్జీ ఎలా డెవలప్ అవుతుంది మనిషిలో?**

ప్రాణాయామము అదీ చేస్తే ఇంటిలిజెన్సీ డెవలప్ అవుతుంది అని చెప్తారుకదా! ప్రాణాయామము చేస్తే ఇంటిలిజెన్సీ ఎందుకు డెవలప్ అవుతుంది అనే దానికి

అనేక రకాలైనటువంటి ఎగ్జాంపుల్స్, లాజిక్కులు చెప్తారు మనకి. ఆ డీటైల్డ్ థీరీలోకి మనం వెళ్ళక్కర్లేదు కాని,

ప్రాణాయామం చేయాలి.

**ప్రాణాయామం అంటే ఏమిటి?**

గాలి లోపలికి వెళ్ళాలి,
గాలి బయటకి రావాలి.

ఇది మొదట్నుంచి ప్రాక్టీసు ఉంటే ఆ పని చేస్తున్నపుడు దానిని మీరు ఉపయోగించుకోగలరు. అంతే తప్ప బలం కావాలని చెప్పి ఆ రాయి ఎత్తమన్నప్పుడు వీడు ఎక్సర్‌సైజు చేయటం మొదలెట్టాడనుకోండి, ఏమవుతుంది?

☆ అంచేత, ఎక్స్‌ట్రా ఎనర్జీ లైఫ్ కావాలి అనుకున్న వాడికి కచ్చితంగా ప్రాణాయామం must become a part of your life.

"చెయ్యము!"

You can't become rich.

☝ There is no other way. మీకు రిచ్‌నెస్ కావాలి అనుకుంటే మీరు ప్రాణాయామం చెయ్యాల్సిందే.

**ఎందుకు ప్రాణాయామం చాలా ఇంపార్టెంట్?**

ఇంటిలిజెన్స్ డెవలప్ అవుతుంది.

ఆ ఇంటిలిజెన్స్‌తో పాటు ఇంకా చాలా లాభాలు ఉన్నాయి, దాని వెనకాతల చాలా లాజిక్కులు ఉన్నాయి. అవంతా నేనిప్పుడు చెప్పదల్చుకోలేదు. దాన్ని చెప్పదల్చుకుంటే, కొన్ని వందల పుస్తకాలు సరిపోవు. కాని అది చేయటం చాలా మంచిది అని తెలిస్తే చాలు కదా!

**అంచేత ఏం చేస్తారు మీరు?**

ఎడం ముక్కులోంచి గాలి పీల్చుకుంటాం,
కుడి ముక్కులోంచి గాలి వదుల్తాం.
కుడి ముక్కులోంచి గాలి పీల్చుకొంటాం,
ఎడంవైపు నుంచి గాలి వదుల్తాం.

**ఇలాగే ఎందుకు చేస్తాం?**

మన దగ్గర రెండు సెట్స్ ఆఫ్ ఆపరేటస్‌లు ఉన్నాయి. ఒకటి జ్ఞానేంద్రియాలు, ఇంకొకటి కర్మేంద్రియాలు. వీటినేగా మనం ఉపయోగించుకోవాలి.

పరీక్షలు ముందు పిల్లలు టెన్షన్‌తో వచ్చేసి మేం చదువుకొంటున్నాం, అయినా బుర్రకెక్కటం లేదంటారు.

**అప్పుడు ప్రాణాయామం చేస్తే బుర్రకెక్కుతుందా?**

సంవత్సరం బిగినింగ్ నుంచి మీరు ప్రాణాయామం చేస్తూవుంటే ఆ టైమప్పుడు, పరీక్షలు ముందు దాని ఉపయోగం కనిపిస్తుంది.

"రెండు రోజులు జేస్తాం, పది రోజులు మానేస్తాం. అందువల్ల మేం చేయటం లేదు మాస్టారు, లేకపోతేనా!"

పోనీ రెండు రోజులైనా చేయండి, పదిరోజులు మానేస్తే మానేశారు. ఇవాళ ఒక్కపూటే చేయండి పోనీ. చెప్పిన రోజే చేయండి.

కనీసం ఏదో ఒకటి జరుగుతుంది కదా!

**కాని అది రెగ్యులర్‌గా చేసుకుంటే?**

చాలా అద్భుతం!

**రెగ్యులర్‌గా చేస్తే ఎన్నిసార్లు చేయాలి?**

భోజనంచేయాలి. కదా! ఒక్క మెతుకు తినేసి. "చాలు! భోజనం అయిపోయింది" అని వెళ్ళిపోతావా? లావెక్కిపోతామని వెళ్ళిపోయేవాళ్ళూ ఉన్నారు. కాని తరవాత వాళ్ళు చాలా ప్రోబ్లమ్స్ ఫేస్‌చేస్తారు.

కానీ అప్పుడైనా ఒక మెతుకు కాదనుకుంటా. కనీసం ఎన్ని మెతుకులు తింటారమ్మా మినిమమ్?

ఐదు ముద్దలు మినిమమ్ కదా!

☝ మరి ఇంత ఎఫెక్ట్ ఇచ్చే ప్రాణాయామం రోజుకు ఎంత సేపు చెయ్యాలి?

-- అవర్స్ అండ్ అవర్స్, అవర్స్ అండ్ అవర్స్ చెయ్యాలి. ఏదైనా అంతేకదా!

"మరి అది నేను చేయలేను మాస్టారు!"

యూ కెనాట్ బికమ్ రిచ్.

**నేను చెప్పాను కదా,**

ఐ కెనాట్ గివ్ యూ ఏ షార్ట్‌కట్. నేను ఇంత మీకు చెప్పానుకదా! అయినా మీరు ప్రాణాయామం చేయలేదనుకోండి, దానికేముంది కబుర్లు మిగుల్తాయి.

కబుర్లు కాదుగా రిచ్ అవటానికి కావలసింది!

అంచేత ఇప్పుడు మీరు ఈ రోజు నుంచి, ఈ క్షణం నుంచి డీప్ బ్రీతింగ్ అలవాటు చేసుకోవాలి.

ఒకళ్ళ నొకళ్ళు మొట్టికాయ మొట్టుకొంటూ ఉండాలి. ఊపిరి పీల్చుకొంటున్నావా అంటే, వీళ్ళు సడన్‌గా ఊపిరి పీల్చటం ఏంటని ప్రక్కవాడు గాభరా పడిపోతాడు.

**ఊపిరిపీల్చటం అంటే మన ఉద్దేశ్యం ఏమిటి?**

మామూలు షాలో బ్రీతింగ్ చేయకండి.

☆ ఈ షాలో బ్రీతింగ్ వల్ల వచ్చే ప్రమాదాలు ఏమిటంటే, పిల్లలు టెక్స్‌ట్ బుక్స్ చదవటం మానేశారు.

బ్రీతింగ్ లేదు, డెప్త్ లేదు.

☆ బ్రీతింగ్‌లో డెప్త్ ఉంటే సబ్జెక్ట్‌లో కూడా డెప్త్ వస్తుంది.

-- డీప్ బ్రీతింగ్! ఎంత డీప్ బ్రీతింగ్ ఉంటుందో, అంత డీప్‌గా సబ్జెక్ట్‌లోకి నువ్వు వెళ్ళగలవు.

☆ అంచేత నువ్వు డీప్ బ్రీతింగ్ అలవాటు చేసేశావనుకో, నేచురల్‌గా నువ్వు ఏ సబ్జెక్ట్‌లోకి అయినా ఆటోమాటిక్‌గా డీప్‌గా వెళ్ళగలవు.

-- బలంఉన్నవాడు ఏ పని చేసినా బలంగానే చేస్తాడు.

-- తెలివి ఉన్నవాడు ఏ పనిచేసినా తెలివిగా చేస్తాడు.

అంచేత మీరు బ్రీత్రింగ్ మార్చుకోండి.

"బ్రీతింగ్ మార్చుకోవడం అంత ఈజీ కాదు మాస్టారు!"

☝ టూ బికమ్ రిచ్ ఈజ్ నాట్ ఈజీ.
రిచ్ అవటం కూడా అంత తేలికకాదు బాబూ!

అంచేత నిజంగా మీకు ఆ కోరికలు ఉంటే మీరు డీప్ బ్రీతింగ్ తక్షణమే, ఇప్పట్నుంచే మీరు లోతుగా పీల్చుకోవటం ప్రాక్టీసు చేయండి. చప్పుళ్ళేం చేయక్కర్లేదు మీరు. మాట్లాడుతూ కూడా డీప్ బ్రీతింగ్ చేసుకోవచ్చు.

☆ మామూలుగా గాలి పీలుస్తున్నారు కదా, ఆ పీల్చుకొనేదేదో ఇంకొంచెం ఎక్కువసేపు పీల్చుకోండి.

**కాని ప్రాణాయామం టెక్నిక్ ఏమిటి అనేది చెప్తాను కదా,**

ఎడమవైపు నుంచి పీల్చి కుడివైపు వదలటం.
కుడివైపు నుంచి పీల్చి ఎడమవైపు వదలటం.

ఇది గంటలు గంటలు చేయటం మంచిది.

కాని ఇవాళ గంటలు గంటలు చేసేస్తే, రేపు చెస్ట్‌లోనే, లంగ్‌లోనో పెయిన్ వస్తుంది. అంతేగా! ఎక్సరసైజ్ చేసేయ్ అన్నాడని చెప్పి ఇప్పుడు రెండు వందల సార్లు చేశాడనుకో తపామని పడతాడు.

బేలన్స్‌డ్‌గా, ప్రాక్టికల్‌గా చేయండి.

**కానీ, నా పెర్సనల్ అనుభవం ఏమిటి అంటే,**

టూ స్టార్ట్, రోజుకి, యూ కెన్ స్టార్ట్ విత్ 144.

☆ రోజుకి 144 ప్రాణాయామాలతో మొదలెట్టేయవచ్చు.

-- అందుకే యోగశాస్త్రాలలో దానిని అధమ ప్రాణాయామము అన్నారు.

**అధమం అంటే ఏంటన్న మాట,**

పరమ పరమ నీచ నికృష్ట అదేదో ఉందే, అదన్న మాట. అది మనకి చాలా ఎక్కువయిపోతోంది.

**మరి ఇక్కడ ఏడు సార్లే ఎందుకు చేయమంటున్నాను,**

ఇప్పటికే 2 అవర్స్ పూజావిధానం ప్రొసెస్ ఉంది. ప్రాణాయామం 144 సార్లు చేయమంటే మీరు అసలు రారు ఇక్కడికి. కానీ అది చేయటం చాలా ఇంపార్టెంట్.

☆ నేను చెప్పిన ఇదంతా మర్చిపోయి, కేవలం అది మాత్రమే మీరు చేయగలిగారనుకోండి, కచ్చితంగా మీ లైఫ్‌లు మారిపోతాయి.

ఆ డెప్త్ అందువల్ల వస్తుంది.

కావాలంటే మీరు ప్రాక్టీసు చేసుకొని చూడండి. ఒకరోజు రెండు రోజుల్లో డెప్తేం వచ్చేయదు. కనీసం ఒక ఆరు నెలలు ఏదైనా చేస్తే, రిజల్ట్సు తెలుస్తుంది.

దీని వల్ల మీరు నష్టపోయేదేం లేదుకదా? ఊపిరే కదా పీల్చుకొనేది. ఏ పని చేస్తున్నా చేసుకోవచ్చు, మీరు నడుస్తున్నా చేసుకోవచ్చు. కాని రోడ్డు మీద నడుస్తూ చేసుకున్నారనుకోండి, ఏమిటి వీళ్ళు ముక్కు ఇలా ఇలా అనుకుంటున్నారు అని చూసేవాళ్ళు అనుకున్నా పట్టించుకోవక్కర్లేదు. సిగరెట్టు త్రాగుతూ వెళ్ళటం కంటే బెటర్ కదా!

☆ ఆ వెధవ పని చేయటం కంటే ఈ మంచి పని చేసుకోవచ్చుకదా! ఆ సాహసం ఉండాలి ఎప్పుడైనా.

రిచ్ అవటానికి తెగింపు ఉండాలి.

మంచి పని చేయడానికి తెగింపు లేకపోతే ఎట్టా? చెడ్డపని చేయడానికి అసలు భయం ఉండదు. బార్‌లోకి వెళ్ళడానికి ఎవడికీ భయం వెయ్యదు. దేవాలయానికి వెళ్ళటానికి సిగ్గుపడే వాళ్ళు నాకు చాలామంది తెలుసు.

**ఎంచేత?**

రిచ్‌నెస్ లేదు, యోగ్యతలేదు,
ఆ యోగ్యత లేనప్పుడే అలా అన్పిస్తుంది.

అంచేత చాలా చాలా జాగ్రత్తగా ఉండండి మీరు. ఒక అవకాశం వచ్చింది, దాన్ని మీరు ఉపయోగించుకొంటే, నేను నెక్స్‌ట్ స్టెప్ చెప్పగలను.

**అంచేత ఇవాళ చెప్తున్నది అర్థమయిందికదా,**

| | |
|---|---|
| ఒకటి | అపవిత్రః పవిత్రోవా. |
| రెండు | ఆచమనం. |
| మూడు | శిఖాబంధనం. |

**ఏంటక్కడ ఆ శిఖాబంధనం సింబాలిజమ్ చెప్తేది?**

నువ్వు ఏ పని చేస్తున్నా, నీకంటే ఎక్కువ తెలుసున్న వాళ్ళ యొక్క ఐడియాలజీ పట్టుకో.

**ఎలా పట్టుకుంటావ్ ఐడియాంటే?**

You go to the library. నువ్వు ఏదైనా ఒక పని చేయదల్చుకుంటే లైబ్రరీకి వెళ్ళు, చూడు.

**కాని తమాషా ఏమిటంటే,**

నేను అనేక ఊళ్ళకి వెళ్లాను. అక్కడ ఒక మంచి లైబ్రరీ ఉందంటే వెళ్ళి చూస్తాను. ఏదైనా ఒక పుస్తకం అడిగితే కచ్చితంగా ఆ లైబ్రేరియన్‌కి ఆశ్చర్యం వేస్తుంది. ఈ పుస్తకం ఎవడూ ముట్టుకోలేదని దుమ్ము దులుపి ఇస్తాడు. అక్కడ ఆ పుస్తకాలన్నీ మొట్ట మొదటిసారి నేను చూసిన వాడినవుతాను. చాలా పుస్తకాలు.

లైబ్రరీ యూజ్ చేసుకోవటం ఈ కాలం యూత్‌కి రాలేదు. ఎంచేత?

**ఎందుకు ఈ కాలపు పిల్లలు లైబ్రరీకి వెళ్ళరు?**

ప్రాణాయామం చేయకపోవడం వల్ల.

డీప్ బ్రీతింగ్ చేస్తే కచ్చితంగా లైబ్రరీకి వెళ్తావ్.

నీ లైఫ్‌లో డెప్త్ వస్తుంది.

☘ జీవితంలో లోతులేని వాళ్ళకే ఈ జీవితం రోత పుడుతుంది. లోతున్నవాళ్ళకి రోత పుట్టదు.

-- వాడికి ఇంకా ఇంకా బావుంటుంది.

అంచేత ప్రాణాయామం, ఆ డెప్త్ కోసం.

☆ కానీ, ఇక్కడ ఉన్నప్పుడయినా రోజుకి కనీసం 288 సార్లు చేయండి.

ఇక్కడేం అనుకోరు. వీళ్ళందరూ క్రొత్తవాళ్ళు, వీళ్ళు ఏదో చేస్తూ వుంటారు అని కాలనీ వాళ్ళందరికీ తెలుసు. సో నో ప్రోబ్లెమ్! "ఏదో చెప్పుంటాడాయన. వీళ్ళందరూ ముక్కు పట్టుకున్నారు!" అని వాళ్ళకి అర్థమైపోయింది కదా, అంచేత ఎవరూ ఏమీ అనుకోరు.

కానీ, దానితో మీ జీవితాలు మారిపోవచ్చు.

అంచేత ఆలోచించుకోండది. ఈ ప్రాణాయామం చేసేటప్పుడు చప్పుడు అవకూడదు. కాని చప్పుడు ఎందుకవుతోంది అంటే, కొన్ని నేచురల్ ట్రబుల్స్. అసలెప్పుడూ చప్పుడు రాకూడదు. చేసి చూడండి.

మెల్లిగా, స్లోగా చేయటం మంచిది.
చాలా మెల్లిగా పీల్చుకొని, మెల్లిగా వదిలిపెట్టండి.
చూడండి ఏమవుతుందో.

లోతుగా పీల్చుకోండి,
మీ లంగ్స్ మొత్తం నిండిపోవాలి. ఆపద్దు గాలి.

ఎడంవైపు నుంచి గాలి పీల్చుకోగానే
కుడివైపు నుంచి వదిలేయండి. చప్పుడు లేకుండా.

అలాగే కుడివైపు నుంచి పీల్చండి,
ఎడమవైపు వదిలేయండి.

ఒకసారి అయిపోగానే ఆపేయండి.

**ఒకసారి చేసారు, ఎలా ఉంది?**

☆ You feel that intoxication?

పెగ్గులవీ ఏం కొట్టక్కర్లేదు.
ఆటోమాటిక్‌గా మీకు మత్తు వచ్చేస్తుంది.
పెగ్గులవీ కొడితే ఆర్టిఫిషియల్‌గా వస్తుంది.
ఈ మత్తు నేచురల్‌గా వస్తుంది.

**ఈ కుతు ఏం చేస్తోంది!**

పల్పేషన్, మీ బ్రెయిన్‌కి కావలసినటువంటి పరిపూర్ణమైనటువంటి ఆక్సిజన్ వెళ్లింది. బ్రెయిన్ సెల్స్‌కి ఆక్సిజన్ బాగా వెళుతుందికదా! అంచేత ఆ తృప్తి.

ఇప్పుడు మీరొకసారి పీల్చి వదిలారుకదా! ఎడంవైపు నుంచి పీల్చి కుడివైపు వదిలారు. కుడివైపు నుంచి పీల్చి ఎడంవైపు వదిలారు. రెండు ముక్కుల్తో ఇంతకు ముందే ఇంత సేపట్నుంచి గాలి పీలుస్తున్నారు. కానీ, ఇప్పుడు ఎంత తేడా వచ్చింది?

మొన్న ఐన్‌స్టీన్ గురించి చెప్పాను కదా, ఐన్‌స్టీన్‌కి ప్రాణాయామాలు అవీ తెలియవు. తెలుసునేమో నాకు తెలియదు. కాని ఇది చేశావనుకో నువ్వు, మరి నీ బ్రెయిన్ సెల్స్ అన్నీ యాక్టివేట్ అయితే అప్పుడేమవుతుంది?

"నాకు సబ్జెక్ట్ అర్థంకావటం లేదు మాస్టారు! నేనేం చేయాలి మాస్టారు" అన్న ప్రశ్నలేం రావు.

You will get solutions for yourself.

కానీ మినిమమ్ 288 టైమ్స్ చెయ్యాలి.

**మరి ఎలా చేస్తారు?**

నడుస్తూనో, కూర్చునో స్లోగా పీల్చి, స్లోగా వదలాలి.

**భోజనం చేశాక చెయ్యొచ్చా, చెయ్యకూడదా?**

ప్రశ్న అది. "ప్రాణాయామాలు భోజనం చేసిన తరవాత చెయ్యొచ్చా, చేయకూడదా?" నన్ను అడిగారొకరు.

చాలా ప్రమాదమయ్యా! అసలు భోజనం చేశాక ఊపిరి పీల్చుకోవడం మానేయ్ అన్నాను.

☆ భోజనం చేశాక ఊపిరి పీల్చుకోవడం మానేస్తున్నామా మనం? అంచేత భోజనం చేసి కాస్త లోతుగా గాలి పీల్చుకుంటే ఏంటిట కొంప మునిగిపోయేది?

ఏం అవదు. ఇంకాస్త బాగా అరుగుతుంది.

ఇవన్నీ ఎలాగ ఎగ్గొట్టాలి అని లేనిపోని వంకలు.

**మనకున్న రోగం ఏమిటంటే,**

నేను చేసేద్దును మాస్టారు! ..... ఏం చేయను? డాక్టరు దగ్గరకెళ్ళి భోజనం చేశాక నేను సిగరెట్టు మానుకోలేకుండా ఉన్నాను అన్నాడొకడు. సరేలే భోజనం అయ్యాక ఒకసారి కాల్చుకో చాలు అన్నాడాయన.

"చాలా చచ్చిపోతున్నాను మాస్టారు! నేను అన్నిసార్లు భోంచేయలేకపోతున్నాను" అన్నాడు.

అది, అలాంటి పనులు చేయకండి మీరు.

అర్థమైంది కదా! అంచేత ఆ డీప్ బ్రీతింగ్, ప్రాణాయామం అలవాటు చేసుకోండి.

ముక్కు పట్టుకోలేని పరిస్థితులు ఎప్పుడైనా ఉన్నాయనుకోండి, మామూలుగానే, మామూలు వాళ్ళకంటే లోతుగా, మెల్లిగా గాలి పీల్చి, మెల్లిగా గాలి వదలండి.

ఇంక మీ జీవితాలలో ఆ డీప్ బ్రీతింగు అలవాటు అయిపోవాలి. మామూలుగా ఊపిరి పీల్చుకోవడమంటే అంతే మీకు. అప్పుడు ఆటోమాటిక్‌గా డెప్త్ పెరుగుతుంది.

మామూలు నవల్సు చదువుతున్నప్పుడు, చాలా ఇంట్రస్టింగ్ సీన్ వచ్చినప్పుడు మీరు గబుక్కున మీ శ్వాసని అబ్జర్వ్ చేసుకోండి. మీరు ఊపిరి పీల్చుకోవడం మానేస్తారు. సినిమాల్లో చాలా సేపు మానేస్తాం మనం. తెలీదు మనకి.

**కండిషను ఏమిటంటే,**

అది మీకు చాలా ఇంట్రస్ట్ అయివుండాలి.

మీకది ఇంట్రస్టింగ్‌గా ఉండాలి. అంతే తప్ప నాకు కాదు. అర్థమయింది కదా!

**ఎందుకది చెప్తున్నాను,**

☆ డీప్ బ్రీతింగ్ నీకు ఎప్పుడైతే వచ్చిందో, ఆటోమాటిక్‌గా ఇంట్రస్ట్ పెరుగుతుంది.

ద రివర్స్ ఈజ్ ఆల్సో ట్రూ.

☆ అంచేత లైఫ్ మీద, మిగతా వాటి మీద ఇంట్రస్ట్ ఆటోమాటిక్‌గా వస్తుంది మీకు.

**ఎందుకు ఇంట్రస్ట్ వస్తుంది?**

Life becomes purposeful.

లైఫ్‌తో లక్ష్యము, ఒక గోల్ ఉంటాయి.

**ఇదంతా దేని మీద ఆధారపడి ఉంటుంది?**

కేవలము నీ శ్వాస మీద ఆధారపడి ఉంటుంది.

"మేం ఒప్పుకోం మాస్టారు!"

నిముషానికి 35 సార్లు శ్వాస పీల్చుకొనేటటువంటి జంతువులు 15 సంవత్సరాలు మాత్రమే బ్రతుకుతాయి అని జువాలజిస్టులు చెప్తున్నారు.

మనం నిముషానికి 15, 16 సార్లు శ్వాస పీల్చుకుంటాం, మనం వంద సంవత్సరాలు బ్రతకాలి.

ఎందుకు బ్రతకలేకపోతున్నాం?

బస్సు కోసం పరిగెడతాం, ఏదో టెన్షన్‌తో ఉంటాం. అప్పుడు ఎన్ని సార్లు పీల్చుకుంటామో చూసుకోండి. అదీ కారణం. తాబేలు, ఎలిఫెంట్ ఇవి నిమిషానికి 4 సార్లే గాలి పీల్చుకుంటాయి. ఇవి 500 సంవత్సరాలు బ్రతుకుతాయి.

అంటే They are interested in life.

"జీవితం మీద రోత పుడుతోంది!"

**ఎంచేత రోత పుడుతోంది అంటే,**

అసలు మీకు లోతుగా గాలి వెళితే కదా ఎక్కడయినా.

ఏదో అసలు అది ఖర్మకాలి గాలి దానంతట అది వెళుతోంది కాని, లేకపోతే మనం ఎప్పుడో ఆపేసి ఉండే వాళ్ళం. లక్కీ ఏమిటంటే,

అది మన కంట్రోల్‌లో లేదు.

లేకపోతే "ఛా, వెధవ గాలి, వెధవ ఊపిరి పీల్చుకోవటం, ప్రతిరోజూ ముక్కులోంచి గాలి వెళుతోంది, పుట్టిన దగ్గర్నుంచి ఈ ఖర్మేనా" అని మనకు విసుగొచ్చి పీల్చుకోవటం ఆపేసే వాళ్ళం. లక్కీగా అది మన కంట్రోల్‌లో లేదు.

అర్థమైంది కదా, అంచేత అలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలు, వాటన్నిటికీ కూడా అద్భుతమైనటువంటి మందు ఏమిటి? ప్రాణాయామము.

మరి అది తెలిసి కూడా మీరు చేయకపోతే నేనేం చేస్తాను? అంచేత ఇవాళ నుంచే మీరు ప్రాణాయామం స్టార్ట్ చేసేయ్యండి.

**ప్రాణాయామం తరవాత ఇంక ఐదవది, లాస్టది -**

న్యాసము.

**ఇప్పటి వరకు మనం ఏం చేశాం?**

ఒకే విషయం గురించి మాట్లాడటం,

మనోవాక్కాయ కర్మలు నేర్చుకున్నాం.

ఒక ఆలోచన డిసెంట్ చేసుకున్నాం.

ప్రాణాయామంతో ఎక్కువ స్ట్రెంత్ డెవలప్ చేసుకున్నాం.

**న్యాసంలో ఏం చేస్తాం,**

మన 5 ఇంద్రియాలను - కన్ను, చెవి, నోరు, చేతులు, కాళ్ళు - వీటిని ముట్టుకుంటాం.

**అంటే ఏమిటి,**

ఈ అయిదూ కూడా కరెక్ట్‌గా ఆ పనికి మాత్రమే యూజ్ చేసుకోవాలి.

**ఎంచేత?**

కొన్ని చేతులతో చేసేటటువంటి పనులుంటాయి, వ్రాయటం లాంటివి. కొన్ని కాళ్ళతో చేసే పనులుంటాయి, ఎక్కడికో, దేనికో వెళ్ళటం లాంటివి.

☆ అంచేత న్యాసము చేస్తున్నప్పుడు మీరు ఆ రోజు చేయాల్సిన పనులన్నిటినీ కూడ ఇంక స్ట్రీమ్ లైన్ చేసుకోవాలి.

**కళ్ళు దేనికి ఉపయోగిస్తాం?**

ఎడ్గర్‌కేసీ బుక్స్ ఏవో ప్రింటవుట్ తీశాం.

అంచేత ఇవాళ న్యాసం ఏమిటి, మన కళ్ళు దేని మీద ఉండాలి? ప్రింటవుట్స్ మీద ఉండాలి.

ఉదాహరణ అర్థమయింది కదా!

**చెవులు దేని మీద ఉండాలి?**

ఏ విషయం మీద మనం మాట్లాడుకుంటున్నామో దాని మీద ఉండాలి.

మీరు చెవులు కాస్త జాగ్రత్తగా ఓపెన్ చేసుకుంటే, మీరు రోడ్డు మీద నడుస్తున్నప్పుడు దానికి సంబంధించినటువంటి విషయాలు మీకు తెలుస్తాయి.

అలవాటయితే మీకు తెలుస్తుందది.

☆ దాన్నే Nature says అని, ప్రకృతి చెప్తూవుంటుందని చెప్తూవుంటాం.

ఇప్పుడు ఇక్కడకు వస్తున్నప్పుడు ఏం చెప్పాలో నేను ప్రిపేర్ అవలేదు. నిన్న లాస్టన చెప్పిన టాపిక్ ఎలా కంటిన్యూ చేయాలో, ఏం చేయాలో అని వచ్చాను. వచ్చాక కూడ నేను డిసైడ్ చేసుకోలేదు. నేచరే డిసైడ్ చేసింది ఏ టాపిక్ చెప్పాలో.

అలాగ ఆలోచించాలి. మీ కళ్ళు, చెవులు వాటిని అలా ఉపయోగించుకోవాలి.

నేను కళ్ళు మూసేసుకుని, ఆ గురురాజారావు నేను వచ్చాను, ఇంక నువు మాట్లాట్టం మానేయ్, ఇంక నేను చెప్తాను అంటే ఏం తడుతుంది?

నిన్న లాస్టన చెప్పిన టాపిక్ కృతజ్ఞత. కృతజ్ఞత మీద నాకు ఏం ఆలోచిస్తే బుర్ర వెళుతుంది? ఏం వెళ్ళటం లేదు. కాని ఈ పూజావిధానం టాపిక్ ఇంట్రస్టింగ్‌గా ఉండి మీకు పనికొచ్చేదేకదా!

☆ నేచర్ సేస్. న్యాసము కరెక్ట్‌గా ఉంటే ప్రకృతి అనుక్షణమూ మీకు అందిస్తూ వుంటుంది.

***న్యాసము అంటే,***

కళ్ళు ఉపయోగించుకోండి కరెక్ట్‌గా.
చెవులు ఉపయోగించుకోండి కరెక్ట్‌గా.
చేతులు ఉపయోగించుకోండి కరెక్ట్‌గా.

చాలామంది వ్రాతలు కరెక్ట్‌గా ఉండవు. అక్కడొకటి, ఇక్కడొకటి స్లిప్‌వర్డ్‌గా వ్రాస్తారు.

వ్యవస్థ రైటింగులో కూడా ఉండాలి. నోట్ మేకింగ్‌లో కూడా ఉండాలి. లేదు, తరవాత దాన్ని వ్యవస్థీకృతం చేసుకోండి. చేతులు, నడక, అన్నీ.

☆ ఈ అయిదు ఎవరైతే చేయగలరో,
వాళ్ళు రిచ్ అవుతార్గా అవరా?

-- అంత అద్భుతమైన విజ్ఞానాన్ని పెట్టుకొని దాన్ని మానేసిన వాళ్ళని ఏం అనాలి? త్యాగమూర్తులు అనాలి.

***అంచేతంటే,***

ఈ అవకాశాన్ని నువ్వు త్యాగం చేసుకొంటున్నావు.

☆ ఇది అర్థమైంది కదా! అంచేత మనం త్యాగమూర్తులు కావద్దు. అంతా మనమే నేర్చేసుకుందాం.

☆ Let us grow rich in all aspects of life.

ఇంక మీరు డిస్కస్ చేసుకోండి.

***డిస్కషన్ పాయింట్,***

నేను ఏం చెప్పానో కాదు.

మీ లైఫ్‌లో మీరు ఏ ఏ స్టేట్‌లో ఉన్నారో, వీటిని ఎలా ఉపయోగించుకోవాలో డిస్కస్ చేసుకోండి.

"యాజే స్టూడెంట్‌గా నువ్వు వీటిని ఎలా ఉపయోగించుకొంటావు?" అది డిస్కస్ చేసుకోండి. అంతే తప్ప టైమ్ వేస్ట్ చేసుకోకండి.

జనరలైజ్డ్ థియరీ ఇది.

***ఎంచేత?***

నేను ఒక పర్టిక్యులర్‌గా చెప్పలేదుగా!
ప్రిన్స్‌పుల్స్ మాత్రం అన్నీ కరెక్టే.

ఇవి డిస్కస్ చేసుకోండి.

ఇప్పుడు టైమెంతయింది?
10.45కి మీరు హారతికి దేవాలయానికి వెళ్ళాలి.

అది మానటానికి వీల్లేదు.
అసలు అదే ఎనర్జీ.


ఇప్పుడు ఈ దృష్టికోణంతో ఆ పూజావిధానాన్ని చూడండి, కాని అక్కడ 16 స్టెప్స్ చేయిస్తున్నాం. అయిదే కాదు. అంటే ఇంకా ఇన్ డెప్త్ స్టడీ అన్నమాట.

అక్కడ జరుగుతోన్నది షోడశోపచార పూజ. నేను ఇక్కడ పంచోపచార పూజేగా చెప్పాను.

సరే ఇంక డిస్కస్ చేసుకోండి.

You form your own groups.

స్వస్తి.



# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - 4

## దారి చూపించే ఆదర్శము

✧ అవకాశం వచ్చినప్పుడు మీరు రెడీగా ఉండరు
✧ నువ్వు బాగుపడు! అదే పెద్ద రెస్పాన్సిబులిటీ
✧ గురువుగార్ని కూడా అడుక్కోవద్దు
✧ నువ్వు ఎక్కడ ఉన్నావో, అక్కడ బెస్ట్‌గా ఉండు
✧ మీ ఊపిరి పీల్చే విధానం మారిపోతే మీ జీవితాలు మారిపోతాయి
✧ మీ ఆదర్శమూర్తి యొక్క టైమ్‌టేబుల్
✧ మీ లైఫ్ స్టయిల్ మీ ఆదర్శమూర్తిని అనుకరించాలి
✧ పనికిరాని వ్యక్తి ఉండడు. ఉపయోగించుకునే బడుద్దాయే దొరకడు
✧ ఈర్ష్యలు కాదు, ఎవరి తెలివితేటలు వారివి
✧ మీ చుట్టుప్రక్కల వాళ్ళని పూర్తిగా పిండేసుకోండి



మీరు ఆలోచించుకోవలసిన విషయము ఒకటి అబ్జర్వ్ చేసి వుంటారు, నేను టైమ్‌కి రావటంలేదు. కదా! మరి రానప్పుడు మీరేం చేశారు అన్నది నాకు కావాలి.

"డీప్ బ్రీతింగ్ చేశారు" నెక్స్ట్,

"డిస్కస్ చేసుకున్నారు."

"క్లీన్ చేయటం, సర్దటం వీటిలో సాయం చేశారు."

మీరు చదివిన మహాపురుషుల చరిత్రలలోగానీ, జీవితాలలోగాని మీరు చేసిన ఈ పనులకు సంబంధించి ఏమయినా ఎగ్జాంపుల్స్ ఉన్నాయా? కడగటం, తుడవటం ఇవన్నీ మీరు ప్రాక్టీస్ చేసారే, అది కరక్టే.

✡ That is how you should start your life.

"అవకాశం వస్తే మేం చేస్తాం!" అంటాం.

✡ ***తమాషా ఏమిటంటే,***

-- అవకాశం వచ్చినపుడు మీరు రెడిగా వుండరు. లైఫ్‌లో ఎప్పుడూ జరిగేదదే.

***మొట్టమొదటి గందరగోళం ఏమిటంటే,***

"అవకాశం ఇస్తే మేం చేస్తాం!"

✡ అవకాశం ఇస్తే మేము ఏదో చేసేయగలమని మీరు అనుకుంటారు. కానీ, నిజంగా అవకాశం ఇస్తే ఏం చేయాలో తెలియదు.

"మేం చాలా కష్టపడి వంటచేస్తాం!"

వెళ్ళండి వంటింట్లోకి, ఎంత వంటచేస్తారో చూస్తాను!

🙏 అంచేత మొట్టమొదట ఇవాళ మీరు నేర్చుకోవలసింది ఏమిటంటే,

జీ ప్రిపేర్డ్!

దేనికయినా మీరు ప్రిపేరయి ఉండాలి.

"అవసరమొచ్చినపుడు మేంచేస్తాం!"

కాదు, ముందు ప్రిపేరయి ఉండాలి.

కానీ, మీరు నిన్న చేసిన దానికి ఫిజికల్‌గా మహా పురుషుల యొక్క జీవితచరిత్రలలో, మేం ఇలాగే చేసి వంటిల్లు కడిగి, బాత్‌రూమ్సు కడిగి గొప్పవాళ్ళం అయ్యాం అని చెప్పిందెవరు?

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య.

**ఎవరి దగ్గరకెళ్ళి నేర్చుకున్నారాయన?**

మహాత్మాగాంధీ దగ్గరకి వెళ్ళి ఆయన నేర్చుకున్నది అది. అంచేత అక్కడ నుంచే మొదలెట్టాలి.

✡ Start from letter A.
మొట్టమొదట నుంచి మీరు మొదలెట్టాలి.

🙏 మీరు ఎక్కడ వున్నారో అక్కడ నీట్‌గా వుండాలి, ఎరేంజ్‌డ్‌గా వుండాలి.

ఇప్పుడు అక్కడ పుస్తకాలు అలాగ పడేసి ఉన్నాయనుకోండి, అవి చూస్తూ మీరు అలా వుండకూడదు. అంటే ఇప్పుడు లేచి వెళ్ళి పెట్టేయకండి. అలాగ ఇంకొకళ్ళ ఇంటికెళ్ళి సర్దకండని చెప్పాను కదా! ఇక్కడ సరే, ఇది మీ ఇల్లే ఇది. ఇక్కడ సర్దండి పరవాలేదు. ఇంకొకళ్ళ ఇంటికెళ్ళి "మీ ఇంట్లో నీట్‌గా లేదు. మీ ఇంట్లో ఎరేంజ్‌మెంట్ లేదు!" అని అసలు మాట్లాడొద్దక్కడ. అర్థమయింది కదా?

🙏 కానీ, మీ గది, మీ వస్తువులు ఇవి మాత్రము చాలా పెర్‌ఫెక్ట్ ఆర్డర్‌లో వుండాలి.

**రెండవది ఏమిటి?**

బీ ప్రిపేర్డ్!

✡ ఏదయినా ఒక అవకాశం మీకు కావాలి అనుకుంటే, ఆ అవకాశానికి కావలసినటువంటి పరిస్థితులు మీరు క్రియేట్ చేసుకోవాలి.

టీచరు అవ్వాలనుకొంటే, టీచింగ్ మొదలెట్టేయ్. ఇంజనీర్ అవ్వాలి, What is engineering అనేది ఆలోచించుకోవాలి. అది ఎవరికి వాళ్ళు ఆలోచించుకోవలసిందే.

కానీ, "మేం అదంతా చేస్తాం. కానీ, నా బట్టలు అమ్మ తీయాలి, నా పక్క అమ్మ వేయాలి, నా ఆహారం అమ్మ పెట్టాలి!"

కుదరదు.

🙏 మీరు ఎదగాలంటే, మీరు ఇంట్లో వాళ్ళకు చేసిపెట్టాలి తప్ప, ఇంట్లో వాళ్ళ చేత చేయించుకోకూడదు.

అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. తరవాత తరవాత తరవాత దానికి నేను మీకు ఎగ్జాంపుల్స్ యిస్తాను.

✡ If you want to grow, you start helping in the family, not outside the family.

ఇప్పుడు చాలా చోట్ల వెక్కిరిస్తున్నారుకదా, సోషల్ సర్వీసు చేస్తాం అని చేస్తారు. ఇంట్లో వాళ్ళను? ......

✡ వద్దు! ఇంటికి చేయండి ముందు. మీరు ఇంటి దగ్గర నేర్చుకోండి, చెయదల్చుకున్న హెల్ప్ ఏమిటో ఇంట్లో వాళ్ళకు చేయండి.

**బయటి వాళ్ళకు ఎందుకు చేయటం?**

"ఇంట్లో వాళ్ళు నాకు థాంక్యూ చెప్పరండి!"

చెప్పరు! వాళ్ళు థాంక్స్ చెప్తారని చేస్తున్నారా, మీరు గొప్పవాళ్ళు అవ్వాలని చేస్తున్నారా?

**అందుకే చెప్తాను,**

ఇంకొకళ్ళ గురించి ఆలోచించకండి.

✡ మీ ఇంట్లో మొత్తం బాధ్యతల్ని మీరు తీసేసుకోగలగాలి.

**చివరికి ఎలాంటి పరిస్థితి రావాలి అంటే,**

మీరెక్కడికయినా రెండుగంటలు బయటికి వెళితే, "ఇంకెలాగ, మావాడు లేకపోతే ఇంక ఫినిష్!" అని వాళ్ళు విలవిలలాడిపోవాలి.

**అంచేత మీరేం చేయాలి?**

ఇంట్లోవున్న వాళ్ళనందరినీ మీ పేరసైట్స్‌గా మార్చేయాలి. మీరు లేకపోతే పని జరగదు అనే పరిస్థితి ఉండాలి.

అది రిచ్‌నెస్‌కి, విశాలత్వానికి ఫస్ట్ మెట్టు.

"నాకు మాత్రమే కావాలి,
నా బట్టలే ఉతుక్కుంటాను!" లేదా,

"ఇంకొకడు చేయలేదు! ఇంకొకడు ఉతకలేదు!
మున్సిపాలిటీవాడు రాలేదు కనక క్లీన్‌గా లేదు!
పనిమనిషి రాలేదు కనక అంట్లు తోమలేదు!"

మనం ఇంత చిన్న మానసికస్థితుల్ని పెట్టుకుని
రిచ్ ఎలా అవగలం?

**కానీ తమాషా ఏమిటంటే,**

ఇవంతా మానేస్తాం కాని,
తిండి మానము.

నిజంగా అంత వరకూ వచ్చాక తిండి కూడా మానే శావనుకో, then its ok. మీరు అసలు ఐడియల్ ప్యూపుల్ అన్నమాట. మనోవాక్కాయ కర్మణా మీరు చెప్పింది మాత్రమే చేస్తున్నారు.

ఆ లాజిక్కు, రేషనింగు అర్థమవుతోందికదా! అంచేత అది నేర్చుకోవాలి మీరు. ఇక్కడ్నుంచి ఇంక మీకు ట్రబుల్స్ స్టార్టవుతాయి.

కానీ, To become rich, keys this.

ఏమిటా this?

గురువుగారు (పండిత శ్రీరామశర్మ ఆచార్య) గాంధీగారి ఆశ్రమానికి యోగవిద్య నేర్చుకోవటానికి వెళ్ళారు. వెళితే, ఆయన యోగవిద్యేం చెప్పలేదాయన.

**ఏం చెప్పాడు,**

"ఆశ్రమంలో ఏం జరుగుతోందో కాస్త చూడు" అన్నాడు.

సరే, ఈయన వేపచెట్టుకి వెళ్ళి పళ్ళు తోముకోవ డానికి ఒక పుల్ల కోసుకొచ్చాడు. నాలుగు అక్షింతలు!

"ఇంత పొడుగు పుల్లెందుకు? దాన్ని నాలుగు భాగాలు చేస్తే, నలుగురికి ఇవ్వచ్చు కదా!"

అంటే అక్కడే రిచ్‌నెస్ వచ్చిందిగా!

ఆయన కోసినటువంటి వేపరెమ్మ తను ఒక్కడే తోముకోవడానికి ఉపయోగించుకున్నాడు.

**నువ్వేంచేశావు,**

నీకు ఒక్కడికే కాకుండా, దాన్ని ఇంకా నాలుగు భాగాలు చేశావు. అంటే నలుగురికి ఉపయోగపడ్డావు.

అదేగా రిచ్‌నెస్ అంటే!

✡ First point - Multiplication.

రెండవది, మొహం కడుక్కోవటానికి జస్ట్ ఓ రెండు బకెట్లు నీళ్ళు ఉపయోగించుకొన్నాడు.

మనలో చాలా మంది ట్యాప్ వదుల్తాం! బ్రష్ చేసు కొంటూవుంటాడు, ట్యాప్ కారిపోతూవుంటుంది.

How can you be rich?
(ఇంక నువ్వు ఎలా బాగుపడగలవ్?)

**రిచ్ అంటే అర్థం ఏమిటి,**

ముందు వేస్ట్ చేయకుండా ఉండాలికదా!

ఓ చిన్న మందు వ్రాయాలి. ఫర్రమని పేజీ చింపు తాం. ఇంతా చేస్తే దాని మీద మందు పేరు వ్రాసుకుంటావ్.

You can't become rich.
(ఇంక నువ్వు బాగుపడలేవు.)

చిన్న కాయితం ముక్క అవసరమైతే, ఇంత పెద్ద కాయితం ముక్క చింపావనుకో, అప్పుడు ఏమయినట్టు?

You can't become rich.

✡ అసలు రిచ్ అనేటటువంటివి మీ యాక్షన్స్‌లోనే కనిపించడంలేదు.

ఈ చిన్న చిన్న పాయింట్స్ అర్థమవుతోందికదా! ఇవి నేర్చుకోండి ఇక్కడ. మిగతా వాళ్ళు ఏమనుకుంటారు? మిగతావాళ్ళు ఏమనుకుంటారో మీకనవసరం.

✡ ఎప్పుడూ కూడా Rich people are very few. చాలా తక్కువ ఉంటారు.

-- మిడిల్ క్లాసు ప్యూపుల్ చాలా ఎక్కువ ఉంటారు.

-- మళ్ళా పూర్ ప్యూపుల్ కూడా చాలా తక్కువుంటారు. రియల్లీ పూర్ చాలా తక్కువుంటారు.

ఆన్ యావెరేజ్, తిండికి కూడా గతిలేనటువంటి వాళ్ళు ఎంత మంది ఉంటారు?

✡ మిడిల్ క్లాస్, అప్పర్ మిడిల్ క్లాస్, వీళ్ళు చాలా ఎక్కువ. వీళ్ళేంటి,

-- ఇటు పూర్‌గా ఉండలేరు, అటు రిచ్‌గా వెళ్ళలేరు.

-- ఈ మధ్యలో వాళ్ళు ఇరుక్కుపోతూ ఉంటారు.

**మీరు ఎక్కడ తప్పు చేస్తున్నారో అర్థమైంది కదా,**

డెసైడ్ చేసుకోలేకపోతున్నారు,

మధ్యలో అలా ఇరుక్కుపోతున్నారు.

- ఆ డెసిషన్ ఇమ్మీడియేట్‌గా తీసుకోలేకపోయిన వాడు రిచ్ ఎలా అవుతాడు?

ఇక్కడ వేస్ట్ అవుతోంది, జారుతోంది! ఈ విధంగా మనకి కలవటం లేదు! అలాంటప్పుడు నిర్మొహమాటంగా, బ్లంట్‌గా No, it can't be done అని స్టాప్ చేయాలి.

- నువు మొహమాట పడ్డావనుకో,

You are unfit to become rich.

(బాగుపడటానికి నువ్వు పనికిరావు.)

అర్థమవుతోంది కదా!

- అలా అని కన్పించిన వాళ్ళనందరినీ నువ్వు తిట్టటం మొదలెట్టావనుకో,

నువ్వు అప్పుడూ అన్‌ఫిట్టే.

-- నీకు కనిపిస్తున్నటువంటి వేస్ట్‌ని, నువ్వు కంట్రోలు చేయగలిగే వేస్ట్‌ని ఇమ్మీడియేట్‌గా కంట్రోల్ చేసుకో.

**అందుకే నేను ఏం చెప్తాను,**

సమాజసేవ అనేది మానేయండి.

- మన ఇంట్లో ట్యాప్ లీకవుతుంటే బాగుచేయండికాని, బయటి ట్యాప్ లీకవుతుంటే దానిని మీరేమీ బాగు చేయక్కర్లేదు. ఎవడి కర్మ వాడిది.

అది మీ ట్యాప్ కాదుకదా! వద్దు.

"మరి సోషల్ రెస్పాన్స్‌బులిటీయో!"

- నువు బాగుపడు! అదే పెద్ద రెస్పాన్స్‌బులిటీ.

అర్థమవుతోందా లాజిక్కు, రేషనలీ.

అంచేత ఎక్కడున్నారో అక్కడ బాగుచేయండి చాలు. మళ్ళా అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

మీరు క్లాసురూమ్‌లో చదువుతున్నారు. ఆ ఇయర్ అంతా ఆ క్లాస్‌రూమ్ మీ బాధ్యతే. అక్కడ వరకూ మీదే. నెక్స్‌ట్ ఇయరు హయ్యరు క్లాసుకి వెళతావు. ఆ క్లాసురూమ్ మీది. అర్థమవుతోందికదా! ఇప్పుడు ఈ గదిలో ఉన్నారు. ఈ గది మీది.

అందుకే రైల్వేలో ఈ సామాను మీదని వ్రాస్తాడు. ఎవడో అది నిజమే అనుకొని సామాన్లు ఎత్తుకుపోతున్నాడు. పాపం వాళ్ళది కాదు తప్పు, రైల్వే వాళ్ళది. ఈ సామాను మీదని వాళ్ళెందుకలా వ్రాస్తారో నాకు తెలీదు. నీకు నిజంగా చదవటం వస్తే, మరి మీది అన్నప్పుడు ఏం చేయాలి? ఊడపీక్కుని పోవాలి. కొంతమంది అదే చేస్తున్నారు.

కానీ అక్కడ ఉద్దేశ్యం అది కాదు.

**ఉద్దేశ్యం ఏమిటంటే,**

నువ్వు ఉపయోగించుకుంటున్నంత వరకు అది నీది. నీ దాన్ని ఎంత జాగ్రత్తగా చూసుకుంటావో, అంత జాగ్రత్తగా చూసుకో అని. ప్రతి వస్తువుని.

అర్థమవుతోంది కదా! ఈ స్మాల్ స్టెప్స్ మీరు రెండు మూడు నెలలు బాగా ప్రాక్టీస్ చెయ్యండి.

**ఏవేంటి స్మాల్ స్టెప్స్?**

ఇల్లు చాలా నీట్‌గా ఉండాలి.

"నేను తుడుస్తాను, మా చెల్లెలో, మా తమ్ముడో పాడుచేస్తాడు. ఏం చేయాలప్పుడు?"

"తమ్ముడ్నో, చెల్లెల్నో నాలుగు ఉతికేయాలి."

You can not become rich.

మరేం చేయాలి? నువు తుడుస్తూవుంటావు, వాళ్ళు పాడు చేస్తూవుంటారు. ఏం చేద్దాం?

what is the solution?

రెండు సొల్యూషన్స్ ఉన్నాయి. తుడవటం మానేయవచ్చు. లేదా వాళ్ళని చితక్కొట్టేసి, "నేను తుడిచాను కదా వెధవా!"

మరి మన అమ్మా వాళ్ళు ఎన్ని సార్లు తుడిచారో, మనం ఎన్ని సార్లు పాడుచేశామో. అది మళ్ళా మన బుర్రకి ఎక్కదు. ఒక రెండు మూడు సార్లు తుడిస్తే, ఆ గందరగోళం

ఎలా ఉంటుందో, ఆ బాధ ఎలా ఉంటుందో నీకు అప్పుడు తెలుస్తుంది. అంచేత ఇది ప్రాక్టీస్ చెయ్యండి మీరు.

**ఇక్కడ కావలసింది ఏమిటంటే,**

ఒక లేబరేటరీ అనుకోండి. ఆ లేబరేటరీలో మనం రకరకాల ఎక్స్‌పెరిమెంట్స్ చేస్తాం.

✡ చేశాక ఆ లేబరేటరీ నాది అనం కదా! ఆ లేబరేటరీలో నేర్చుకున్నటువంటి జ్ఞానము మాత్రమే మీది.

అర్థమవుతోంది కదా! అంచేత ఈ విధంగా మీరు గుర్తుచేసుకొని స్టెప్‌వైజ్ చెయ్యండి. మొట్టమొదటి స్టెప్, ఇంటిని చాలా నీట్‌గా ఉంచాలి.

✡ పండుగలు వచ్చినపుడల్లా ఇంటికి వెల్ల వేయించటం అదీ చేస్తాం. ఎందుకు?

It gives the appearence of rich.

-- పెళ్ళిళ్ళు చేస్తాం! నీట్‌గా ఉంచుకుంటాం. ఎందుకు?

It gives the appearece of rich.

✡ అంచేత ఆ రిచ్‌నెస్‌కి కావలసినటువంటి పరిస్థితులు ఎలా వస్తాయి అంటే,

By keeping clean.

కాని మరి పిల్లలు, తమ్ముళ్ళు, వాళ్ళు పాడు చేశారు? అప్పుడు ఏం చేయాలని. అది నాకిప్పుడు అర్థం కావటంలేదు. పెద్ద ప్రాబ్లమ్ వచ్చింది నాకు. What should I do? తుడిచాం, ఏం చేద్దాం?

మళ్ళా ఇమ్మీడియేట్‌గా తుడిచేయటమే.

తక్షణమే, మళ్ళా ఎప్పుడో వీలున్నప్పుడు కాదు.

అలా అని పరీక్షకెళ్ళాలి, మాస్టారు తుడవమని చెప్పారు, అంచేత పరీక్షకెళ్ళనంటే?

☝ అంచేత మీరు వీటిని పనులు ఎగ్గొట్టటానికి ఉపయోగించుకోకూడదు. పనులు ఇంకా ఎక్కువ చేయటానికి ఉపయోగించుకోవాలి.

-- గురువుగారు గాంధీగారి ఆశ్రమంలో ఏమేం చేశారో "సాఫల్యమునకు స్వర్ణిమ సూత్రాలు" అని ఆయన తన ఆత్మకథలో వ్రాశారు. అది మళ్ళా చదువుకోండి. చాలా జాగ్రత్తగా చదువుకొని ప్రాక్టీస్ చేయండి.

లావెట్రీలు క్లీన్ చేయడం, కట్టెలుకొట్టడం దగ్గర్నుంచి మొదలెట్టాడాయన.

He became so great.

✡ అంచేత అవి చిన్న చిన్న పనులని మాత్రం అనుకోకండి. అంచేత ఇంటి బాధ్యతలు మొత్తము మీరు తీసేసుకోగలిగితే ఇంకా మంచిది. Being becoming rich, becoming resposible.

బాధ్యత వహించడమే రిచ్‌నెస్!

ఎవడు బాధ్యత వహిస్తాడో వాడ్నే పిలుస్తూవుంటాం. పెళ్ళిళ్ళలో వాటిల్లో మీరు చూస్తూవుంటారు, కొంతమందిని మనుష్యులు వాయించేస్తారు. వాళ్ళు అలా తిరుగుతూ ఉంటారంతే. వాడిని ఆ పనిచేయమని ఎవడూ చెప్పలేదు. It is his nature.

✡ మీరు అలాంటి వాళ్ళని అబ్జర్వ్ చేయండి లైఫ్‌లో, If they continue that nature, they will become very great.

-- కంటిన్యూ చేయరు.

**ఎంచేతంటే,**

మనలాంటి బడుద్దాయిలు కొంతమంది ఉంటారు.

"నీకు బుద్ధుందా, పెళ్ళి వాళ్ళది. నువ్వెందుకురా పిచ్చివాడిలాగ తిరుగుతున్నావ్?"

✡ వాడికి రిచ్ అయ్యే ఆ ఉన్న ఒక్క అవకాశం మీరు పోగొట్టేస్తారు.

ముఖ్యంగా మనింట్లో వాళ్ళే చెప్తారు. బయటవాళ్ళ సంగతేం అక్కర్లే. చాలా జాగ్రత్తగా ఉండండి.

☝ **ఎంచేతంటే,**

You are unique.

(నువ్వు విలక్షణమైనవాడివి)

-- ఈ ఐడియా ఉండి, ఈ విధమైన అప్రోచ్‌లో ఎదగాలి అనుకొనేవాడు ప్రపంచంలో ఎవడూ ఉండడు.

**ప్రపంచంలో అందరూ,**

నాకు రోగంగా ఉంది,

నాకు బాధగా ఉంది,

నన్నెవడూ ప్రేమించటం లేదు,
నన్నెవడూ చూట్టం లేదు,
భగవంతుడి అనుగ్రహం నా మీద లేదు,
ఈ జాడ్యం ఉన్నవాళ్ళే తప్ప,
ఇలాంటి వాళ్ళులేరు.

✡ "ఎందుకలా ఉంది, నేనెందుకు మారలేను?" అనుకొనేవాడు గ్యారంటీగా మారిపోతాడు.

☛ మొట్టమొదటి స్టెప్ ఏమిటి అంటే,
ఎవర్నీ అడుక్కోకు!
గురువుగార్ని కూడా అడుక్కోవద్దు!

నేనేం చేస్తాను, "నువు చేస్తే చెయ్. లేకపోతే ఎందుకు చేయవో చూస్తాను!" అంటాను.

మాకు చాలా చోట్ల ఇంటిలిజెంట్స్ స్టూడెంట్సు వస్తారు. పేపరు వేల్యుయేట్ చేసి ఇస్తాం. లిటరల్‌గా మా చెవులు పట్టుకుంటారు వాళ్ళు. "ఏమయ్యా, నేను వ్రాశాను కదా, మార్కులు ఎందుకు వెయ్యవు?"

"ప్లీజ్, ప్లీజ్, లాస్ట్ అటెంప్ట్, ఈసారి నన్ను పరీక్ష పాస్ చేయకపోతే మా వాళ్ళు ఫీజు కట్టరు, నేనేం చదువుకోలేదు, దయచేసి పాస్‌చేయండి" అని కొంతమంది వ్రాస్తారు.

ఇప్పుడు ఇంతకీ ఎవడికి మార్కులు వేయమంటావు?

✡ దయతో వచ్చేది మీ చేతిలో ఏం లేదుగా! ఇచ్చే వాళ్ళ ఇష్టం. ఇచ్చే వాళ్ళ మూడ్‌బట్టి వస్తుంది.

కాని నువ్వు బాగా చదివావు, టూ ది పాయింటు ఆన్సర్ వ్రాశావు. మార్కులు వేయలేదు! కోర్టులో కేసు పెట్టొచ్చు. చచ్చినట్టు వాడు మార్కులేయాల్సి వస్తుంది, లేకపోతే వాడి ఉద్యోగం పోతుంది.

**రెండిట్లో తేడా ఏమిటి?**

రిచ్‌నెస్‌కి, పూర్‌కి ఉన్న తేడా.

✡ పూర్ వాడు ఎప్పుడూ అడుక్కుంటూ ఉంటాడు.

-- రిచ్‌వాడు అడుక్కోడు. He demands.

**అందుకే తమాషా ఏమిటి,**

అడుక్కొనే వాడికి ఏం వెయ్యం. రాజుగారి దగ్గరికి మీ దగ్గర ఉన్నటువంటి costliest thing తీసుకెళ్తారు. రాజుకి ఎందుకో పాపం! వాడికి ఎందుకదంతా? కానీ వాడి దగ్గరకి ఉత్తి చేతుల్తో ఎవడూ వెళ్ళడు. మామూలువి కూడా తీసుకెళ్ళడు. మామూలుగా ఒక అరటిపండో, రెండు అరటి పళ్ళో తీసుకెళ్ళాలనుకో, రాజుగారి దగ్గరకి వెళితే గెలలు తీసుకెళతావు. "గెల తీసుకెళ్ళినా ఏమో బాగుండదేమో, ఎందుకయినా మంచిది రెండు గెలలు తీసుకెళదాం!"

ఎందుకది?

Because he is rich.

లాజిక్ అర్థమవుతోంది కదా! అంచేత ఆ మానసిక స్థితి మీరు తెచ్చుకోవాలి. యాక్టింగ్ కాదు.

✡ కానీ, ముందు యాక్ట్ చేస్తూవుంటే,
ఆ మానసికస్థితి వచ్చేస్తుంది.

యాక్టర్స్ ఉన్నారు, వాళ్ళకి కోపం రావటంలేదు, అప్పుడేం చేస్తాడు? పళ్ళు బిగించేసుకొని, కళ్ళు పెద్దవి చేసేసి, హూ హా అని అరుస్తున్నాడనుకో, వాడికి లోపల కోపం ఉన్నా లేకపోయినా, బయటకి కోపం ఉన్నటువంటి ఫీలింగ్సు వచ్చేస్తాయి. కదా! అదే చేసుకోమంటున్నాను.

రిచ్‌నెస్‌కి మీరు చేయాల్సింది అంతే,
It is so simple as that.

అంచేత చేతల్లో వాటిల్లో రిచ్‌నెస్ ఎలా కనిపిస్తుంది, ఏ విధంగా కనిపిస్తుంది అంటే, ఇది చేస్తూ ఉండటమే.

✡ కానీ రిచ్‌నెస్ కనిపించడానికి పది రూపాయలు ఖర్చు పెట్టే చోట వంద రూపాయలు ఖర్చు పెట్టావనుకో,
నువ్వు కచ్చితంగా రిచ్ కాలేవు.

☛ మళ్ళా అక్కడ కామన్‌సెన్స్ ఉండాలి. దేనికి ఎంత ఖర్చు పెట్టాలో, అంత మాత్రమే ఖర్చుపెట్టాలి.

చిల్లర ఉంచేసుకో అని మిడిల్ క్లాస్ ఫ్యామిలీ వాడు అంటాడుతప్ప, రిచ్‌మేన్ అనడు. చిల్లర తే అంటాడు.

☛ రిచ్‌మేన్ ఎలా బిహేవ్ చేస్తాడో అబ్జర్వ్ చేయండి.

**అంచేత,**

చిల్లర ఉంచేసుకోవటం అడుక్కునే వాళ్ళ లక్షణం. వాడు ఉంచేసుకోమన్నాక వీడు ఉంచేసుకున్నాడనుకో, వీడు కచ్చితంగా ఏ బేరరో అయివుంటాడు. ఏ హోటల్ బేరర్‌గానో

ఉద్యోగం చేసుంటాడు, ఆ బేరర్‌కి టిప్ తీసుకొనే అలవాటు ఉండుంటుంది.

"నువు ఇవ్వవలసినది ఇవ్వుకాని, నాకు ఎక్కువ ఎందుకిస్తున్నావు?"

అర్ధమవుతోందా ఆ మానసికస్థితి?

It is a mental state. బాహ్య జగత్తులో మీరేం చేస్తున్నారు అనే దానితో సంబంధం లేదు.

***అంచేతే నేను చెప్పానుకదా,***

పాకిస్థాన్ నుంచి కట్టుబట్టల్తో వచ్చినటువంటి వాళ్ళందరూ మళ్ళా కోటీశ్వరులు అయిపోయారు. Because they were multimillioners. ఎంచేత?

ఆ మానసికస్థితి ఉంది వాళ్ళకి.

బోంబేలో అప్పుడు టీ రెండు అణాలో ఎంతో. ఐదుగురు కలిసి ఒక టీ తెప్పించుకొనేవారు. వాళ్ళు ఐదుగురూ కలసి ఆ ఒక టీ త్రాగేవారు. అలాగ కొన్ని రోజులు గడిచాయి ఒక్కొక్కసారి. అందులో ఇద్దరు బాంబోలో వాళ్ళే. వాళ్ళిద్దరూ మంగలిషాపులో పనిచేస్తుండేవారు. మిగతా వాళ్ళు ఎవరో నాకు ఐడియా లేదు. కాని వాళ్ళ పేర్లు చెప్తే మాత్రం మీకు ఐడియా వచ్చేస్తుంది.

శంకర్ జైకిషన్ పేరు విన్నారు కదా! వాళ్ళు మంగలి షాపులో పనికుర్రాళ్ళలాగా పనిచేసుకొంటూండేవారు.

రాజ్‌కపూర్ ఎందుకో వచ్చాడు. వచ్చినప్పుడు అక్కడికి హెయిర్ కటింగ్‌కి వెళ్ళాడు. అక్కడ ఆ పనివాళ్ళ ఫీలింగ్స్ చూశాడు. They can become rich అనుకున్నాడు, లాక్కెళ్ళిపోయాడు.

హస్రత్ జైపురి, శైలేంద్ర అని పాటలు వ్రాసేవారు. ఒకడు పాకిస్థాన్ నుంచి వచ్చాడు. రెండోవాడు ఎక్కడ నుంచి వచ్చాడో నాకు గుర్తులేదు. జైపురి అంటున్నాడు కనక జైపూర్ అనుకుందాం. తెలీదది. సరే వాడు. ఇద్దరూ. ఈ ఇద్దరితో మొత్తం ఎంతమంది? ఐదుగురు.

ఈ ఐదుగురు రైట్ రాయల్‌గా హోటల్‌కి వెళ్ళిపోవటం, రెండు అణాలివ్వటం, టీ కప్పు తెప్పించుకోవటం, అయిదుగురు అయిదు గుక్కలు త్రాగటం, పడుకోవటం.

కానీ ఆ Richness paid, they have become world famous. కదా!

ఆ రిచ్‌నెస్ అన్నది వాళ్ళ యాక్షన్‌లో పట్టుకోవచ్చు.

కానీ యాక్షన్ ఉన్నంత మాత్రాన ఇమీడియెట్‌గా రిజల్ట్స్ వస్తాయా? They have to work hard. ఒకొక్క అడుగు, ఒకొక్క అడుగు మీరు వేసుకుంటూ వెళ్ళాలి.

అంతే తప్ప, "మాస్టారూ చెప్పేశారు కదా, అయితే మేం ఇవాళ తుడిచేశాం మాస్టారూ! ఇవాళనుంచీ మేం కోటీశ్వరులం అయిపోతామా?"

✡ అయిపోతారు. కానీ, ఫస్ట్ స్టెప్!

-- మూడు వేల కిలోమీటర్లు నడవాలనుకోండి, మొదటి అడుగు వేసినట్టు.

-- ఒక పది అడుగులు వేశాక మీరు ఆపేశారు. ఆగిపోతారు. కానీ పరవాలేదు. పది అడుగులయినా ముందు ఉంటారు కదా!

అంచేత ఈ మూడు పాయింట్స్ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. మొట్టమొదట మీరు నేర్చుకోవలసింది, మీరు inculcate చేసుకోవలసిన హేబిట్ ఏమిటంటే,

డీప్ బ్రీతింగ్. ఇది అలవాటు అయిపోవాలి మీకు.

✡ మీ శ్వాస ఎంత లోతుగావుంటుందో, ముందు ఫిజికల్ ఆరోగ్యం అంత బావుంటుంది. ఫిజికల్‌గానే కాకుండా రిచ్‌నెస్‌కి కూడా చాలా ఉపయోగపడుతుంది.

మీరు ఈసారి ఎప్పుడైనా నిజమైన రిచ్‌నెస్ ఉన్న వాడ్ని అబ్జర్వ్ చెయ్యండి. వాణ్ణి చంపేసి, వీణ్ణి చంపేసి, బియ్యంలో రాళ్ళు కలిపేసి, అలా వచ్చినటువంటి రిచ్‌నెస్ వదిలేసెయ్, అది వేస్ట్!

అదేం ఎక్కువ రోజులు ఉండదు.

అంచేతే అయిదేళ్ళకి ఎలక్ట్ అవుతారు, వంద రోజులు అయిపోయే సరికల్లా అదో ఘనవిజయం. సినిమా వాళ్ళు శత దినోత్సవం చేసుకోవటం మానేశారు, పొలిటికల్ వాళ్ళు చేసుకుంటున్నారు. ఎంచేత? అదే పెద్ద క్రెడిటు.

***ఎంచేతంటే,***

యు ఆర్ నాట్ రిచ్. నీకు డెప్త్ లేదు.

మరి నెహ్రూ వాళ్ళు అసలు నామినేషను పడేసి ఊరుకునేవారు. స్టంపింగ్ మెజారిటీ. వాళ్ళు నిలబడ్డారంటే ఇంక వాళ్ళే విన్. ఓడిపోవటం అంటూ ఉండదు. ఎంచేత అంటే, డీప్ బ్రీతింగ్.

**కానీ డీప్ బ్రీతింగ్ చేస్తే వచ్చేస్తుందా రిచ్‌నెస్?**

రాదు. నాలెడ్జ్ కావాలి.

విపరీతమైనటువంటి నాలెడ్జ్ కావాలి.

**మీరు ఏ డైరెక్షన్‌లో వెళ్ళాలి?**

టీచరవ్వాలా? Try to become the best teacher where you are.

ఇంజనీరింగ్ బెస్ట్ స్టూడెంట్.

బిజినెస్, బెస్ట్ బిజినెస్.

అది అలా స్టార్ట్ చేసుకోవాలి.

- <u>నువ్వు ఎక్కడున్నావో అక్కడ బెస్ట్‌గా ఉంటే చాలు.</u>

**అంచేత సెకండ్ పాయింట్ ఏం చెప్తున్నాను,**

ఎక్వైర్ నాలెడ్జ్.

ఫస్ట్ డీప్ బ్రీతింగ్,

రెండు ఏమిటి? ఎక్వైర్ నాలెడ్జ్.

జ్ఞానము లేకుండా నువ్వు అభివృద్ధి చెందలేవు.

మరి Aquire knowledge in what field?

మీరు ఎన్నుకున్నటువంటి ఫీల్డ్‌లో.

మీరు ఏ క్షేత్రంలో ఉన్నారో,

మీ ఏరియా ఏమిటో, దాంట్లో.

బట్టల షాపు పెట్టాం అంటే బట్టల గురించి నాలెడ్జ్ ఉండాలి. ఇంకోటేదో పెడితే దాని గురించి నాలెడ్జ్ ఉండాలి. అసలు మొత్తం డీటైల్స్! మీ ఫీల్డులో సూపర్ లెవెల్‌లో ఉన్నటువంటి వాళ్ళు ఎవరు, వాళ్ళు ఎక్కడ నుంచి వచ్చారు, వాళ్ళ బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి?

And all of them are very poor in the beginning.

- చాలా తక్కువ మంది మాత్రమే పుట్టుకతోనే రిచ్‌గా పుడతారు. మెజారిటీ ఆఫ్ ద మల్టీ మిలియనీర్స్‌కి మొదట్లో ఏమీ ఉండదు.

అక్కణ్ణుంచి పెరిగి వాళ్ళు గొప్పవాళ్ళవుతారు.

కానీ ఆ సస్టయిన్స్ వినటానికి బాగానే ఉంటుంది ఇదంతా, చెయ్యటానికి కష్టమవుతుంది.

మీరు మర్చిపోకుండా డీప్ బ్రీతింగ్ చెయ్యండి. మళ్ళా మర్చిపోయారుగా! వింటూ డీప్ బ్రీతింగ్ చేసుకోవచ్చు కదా! లోతుగా ఊపిరి ఎవడు పీల్చుకోవద్దన్నాడు? మేం ఇక్కడ ఉన్నప్పుడే కాదు, ఎక్కడైనా కంటిన్యూస్‌గా చేస్తాం అన్నప్పుడే తప్ప, లేకపోతే అది లాభం లేదు.

ఇప్పుడు ఎ బి సి డి, ఎక్స్ వై జెడ్, సి ఏ టి - కేట్, ఆర్ ఏ టి - రేట్ చదివారు మీరు, క్లాస్ అయిపోగానే మర్చిపోయారు. ఇంక ఇంగ్లీషు మీకు ఈ జన్మలో రాదు.

- అలాగే డీప్ బ్రీతింగ్ అని నేను చెప్తోన్నది, is a 24 hours problem.
- -- Your breathing must change.
- <u>మీ ఊపిరి పీల్చే విధానం మారిపోతే</u>
  <u>మీ జీవితాలు మారిపోతాయి.</u>
- అది యోగవిద్య యొక్క Fantastic conclusion.
- -- కచ్చితంగా మారుతుంది.
- -- ప్రపంచంలో ఎవ్వడూ ఆపలేడు దాన్ని.

అంచేతే మన లక్ష్మీదేవి విగ్రహం రెండువైపులా ఏం ఉంటుంది? చూశారా ఎప్పుడైనా? లక్ష్మీదేవి విగ్రహంలో సాధారణంగా ఏం ఉంటాయి? ఇలా లక్ష్మీదేవి విగ్రహానికి అటో ఏనుగు ఉంటుంది, ఇటో ఏనుగు ఉంటుంది.

- ఏనుగు దేనికి సింబల్ అంటే, డీప్ బ్రీతింగ్‌కి.

అంచేత డీప్ బ్రీతింగ్ రాకుండా మీరు రిచ్ అవలేరు.

మీరు అది చేసుకోండి. చేసుకుని చూసుకుంటే మీకు రిజల్ట్ వస్తుంది . మీరు ఇక్కడున్న రెండు మూడు రోజుల్లో అదొక్కటీ మీరు బాగా అలవాటు చేసేసుకుని, ఇంటికి వెళ్ళినా కూడా డీప్ బ్రీతింగే ఉండాలి.

"డీప్ బ్రీతింగ్ ఉన్నాక ఎన్నాళ్ళల్లో రిచ్ అవుతాం మాస్టారూ?"

- ఎన్నాళ్ళల్లో నువ్వు నాలెడ్జ్ ఎక్వైర్ చేస్తావో అన్నాళ్ళల్లో. డీప్ బ్రీతింగ్ gives you the foundation.

డీప్ బ్రీతింగ్ బియ్యం లాంటిది. బియ్యాన్ని బియ్యంలా తినలేముకదా! మళ్ళా దాన్ని వండుకోవాలి.

వండుకోవాలంటే నాలెడ్జ్ కావాలి.

ఎలా వండాలో వచ్చును అనుకుంటారు చాలా మంది. రాదు. చాలామందికి ఆ పదును రాదు.

అది నాలెడ్జ్‌తో వస్తుంది,
ఎక్స్‌పీరియన్స్‌తో వస్తుంది.

✡ అంచేత ఏ ఫీల్డులో మీరు డెవలప్ కాదల్చుకున్నారో, ఏదో ఒక సింగిల్ ఐడియల్‌ని ఇవాళ మీరు డిస్కస్ చేసుకోండి.

బిజినెస్‌మేన్, రాక్‌ఫెల్లరు ఉన్నాడు,
ఆదిత్యా బిర్లా ఇప్పుడున్నాడు.
టాటా, అంబానీ, ఇంకా ....

ముందు మీ ఐడియల్ ఎవరు?
మీ గోల్ ఏమిటని?
దానిని బట్టి తెలుస్తుంది.

అంచేత ఈ నాలెడ్జ్ ఎక్వైర్ చెయ్యటంలో ఫస్ట్ ఆ లక్ష్యాన్ని సాధించిన ఒక ఐడియల్ వ్యక్తి పేరు వ్రాసుకోండి.

హాజీ మస్తాన్ పేరు వ్రాసుకోకండి. వ్రాసుకుంటే మీరు స్మగ్లర్ అవ్వండి, నేనేం కాదనను. అంత లెవెల్‌లో అవ్వాలి మళ్ళా మీరు. అర్థమైంది కదా, అది మనకొద్దు. ఎందుకా గొడవలంతా.

✡ అంచేత ఒక నీట్‌గా, కరెక్ట్‌గా జీవించి గొప్ప ప్లేస్‌కి వెళ్ళినటువంటి వ్యక్తులు, మీకు నచ్చినటువంటి వ్యక్తులు, ముందు వాళ్ళ పేర్లు వ్రాసుకోండి.

-- వ్రాసుకున్న తరవాత వాడు ఎలా గొప్పవాడయ్యాడు? దాన్ని పట్టుకోండి.

☙ దైర్ లైఫ్ ఈజ్ దైర్ మెసేజ్. వాళ్ళు ఎలా జీవించారో చూడండి తప్ప, ఏం చేస్తున్నారో చూడకండి.

వాళ్ళ జీవిత విధానాలు మీరు గమనిస్తే, Especially those who are rich, వాళ్ళు ఎలా జీవిస్తారో చాలా విచిత్రంగా ఉంటుంది. దానికి మీ ఐడియల్ ఏమిటో వ్రాసుకోవాలి. అది హోమ్ వర్క్. అర్థమైంది కదా!

అంచేత ఫస్ట్ పాయింట్ ఏం చెప్పాను, డీప్ బ్రీతింగ్. ఇది వింటూనే ఇప్పట్నుంచి మొదలెట్టండి.

మీరు శ్వాస పీల్చుకుంటున్నారు. పీల్చుకునేదేదో చప్పుడు లేకుండా లోతుగా పీల్చుకోండి. పూర్తిగా వదలండి.

✡ ఇది మీకు అలవాటయిపోయి మామూలుగా పీల్చుకోవటం మీరు మర్చిపోవాలి. ఆ స్థితి వస్తేనే మీరు ఎదుగుతారు. లేకపోతే ఎన్నిసార్లు మీరు ప్రాణాయామం చేసినా ఏమీ లాభం లేదు.

-- రోజుకి 288, 588 కాదు, 21,600 సార్లు చెయ్యాలి.

**ఎందుకు 21,600 అంటున్నాం?**

✡ రోజుకి 21,600 సార్లు మనం గాలి పీలుస్తున్నాం అని సైంటిస్ట్‌లు చెప్తున్నారు.

వాళ్ళు లెక్క పెట్టారు, పాపం వాళ్ళ ఓపికకి మెచ్చుకోవాలి. కదా! కానీ, లెక్క పెట్టటానికి 24 గంటలు చూడాల్సిందేనా? ఒక రోజుకి 21,600 సార్లు. అంచేత నిమిషానికి రఫ్‌గా 15 సార్లో, 16 సార్లో మనం పీలుస్తున్నాం అని ఒక నిమిషానికి చూస్తే సరిపోతుంది.

✡ నువ్వు నిమిషానికి 3 సార్లు శ్వాస పీల్చుకునేటటువంటి స్థితికి వస్తే, You become a multimillionair అని శాస్త్రాలు చెప్తున్నాయి.

**అంటే మీ శ్వాస పీల్చుకునేటటువంటి రేటు ఎంత తగ్గాలి?**

ఫైవ్ టైమ్స్ తగ్గించుకోవాలి మీరు.

అది బై ప్రాక్టీస్ వస్తుంది. మీరు మళ్ళా చూసుకోండి. మన కంప్యూటర్‌లో డిఫాల్ట్ అని ఉంటుంది, తక్కువని మళ్ళా అది మామూలు బ్రీతింగ్ రేటుకి వెళ్ళిపోతుంది. చాలా ఎవేర్‌నెస్‌తో మీరు మార్చుకోవాలి.

**అంచేత,**

బస్‌లో ప్రయాణం చేస్తోన్నా,
రైల్లో ప్రయాణం చేస్తోన్నా,
వంట చేస్తోన్నా,
చదువుకుంటోన్నా
నవల చదువుకుంటోన్నా,
టెక్స్‌ట్ బుక్స్ చదువుకుంటోన్నా,
టీవీ చూస్తోన్నా,

బ్రీతింగ్ చేసుకోవచ్చు కదా! అంచేత ఈ క్షణం నుంచీ దాన్ని మీరు ప్రాక్టీస్‌లో పెట్టుకోండి.

**దాని తరవాత ఏమిటి,**

బేక్ బోన్ ఎప్పుడూ కూడా స్ట్రయిట్‌గా ఉండాలి.

అలా స్ట్రయిట్‌గా ఉండటానికి ఏం చేస్తారంటే, ఎప్పుడూ స్టూల్స్ మీదే కూర్చోండి. వెనకాతల ఆనుకునే టటువంటిది మీరు పెట్టుకోకండి.

వంగిపోకండి.

ఇవి రెండూ పొజిషినల్ ఛేంజెస్. దీనివల్ల మీరు ఏదో అయిపోరు. కానీ ఇవి కరెక్ట్‌గా లేకపోతే ఎదగటానికి చేసే ప్రయత్నాలకి ఫుల్ బెనిఫిట్ రాదు.

డీప్ బ్రీతింగ్, బేక్ బోన్ స్ట్రయిట్.

ఇవి మీకు నేచురల్‌గా అయిపోవాలి.

**తరవాత ఏం చెస్తాను?**

ఒక ఐడియల్, ఒక ఆదర్శాన్ని మీరు ఎన్నుకోండి. మీకు ఇమీడియట్‌గా ఆ ఆదర్శం లేదు.

✡ కానీ, మీరే కనుక ఆ ఆదర్శవంతమైన స్థితికి వెళ్ళిపోతే,
మీరు ఎలా జీవిస్తారు?
మీ రొటీన్ ఎలా ఉంటుంది?
డైలీ రొటీన్ ఎలా ఉంటుంది?
అది ప్లాన్ చేసి నాకు చూపించండి.

✡ ఎప్పుడు? ఆఫ్టర్ యు బికమ్ దట్,
మీ టైమ్ టేబుల్ ఎలా ఉంటుంది?
మీరు ఎన్ని గంటలకు లేస్తారు?
మీరు ఎవరితో మాట్లాడతారు?
మీరు ఊహించండి. ఆ టైమ్‌టేబుల్ వ్రాయండి.

దాన్ని విజువలైజేషన్ టెక్నిక్స్ అంటాం,
ఇమాజినేషన్ అంటాం.

ప్రతీది గూడా ఊహోజనితమైనదే.

**ఏరోప్లేన్ ఎలా వచ్చింది?**

కొన్ని వందలమంది వ్యక్తులు మనిషి ఎగరగల డేమో అని ఆలోచించారు. వాళ్ళందరి యొక్క కల్మినేషన్ రైట్‌బ్రదర్స్‌లో అయింది.

✡ కానీ రైట్ బ్రదర్స్ మాత్రమే మేము ఎగరాలి అని ఆలోచించి ఉంటే అయ్యుండేది కాదు.

✡ ఇది ఎందుకు చెప్తున్నాను? వాళ్ళ వెనకాతల కొన్ని వందలమంది ఆలోచనలు కల్మినేట్ అవుతాయి.

మీకు ఆ రహస్యం తెలిసినప్పుడు మీరు పిచ్చివాళ్ళలాగా మళ్ళా క్రొత్తగా ఆలోచించటం ఎందుకు?

**మీరు ఏం చెయ్యాలి?**

ఆ లాజిక్ పట్టుకుని, ఆ స్థితికి ఎదిగిన వాళ్ళని ముందు మీరు ఒక వందమందిని పట్టుకోండి.

వాళ్ళు ఎలా ఆ స్థితికి వెళ్ళారో చూస్తే, వాళ్ళు చేసిన తప్పులు పాపం వాళ్ళు చెప్తూనే ఉంటారు. "మేం ఇలా అనుకున్నామండీ, ఇలా చేశామండీ!"

ఆ తప్పులు మీరు కరెక్ట్ చేసుకోవాలి.

✡ ఆ పాయింట్ అర్థమయ్యిందా ఎందుకు చెప్తున్నానో? వాళ్ళు నాకు ఆదర్శం అనకూడదు.

**వాడు ఎందుకు ఆదర్శం అంటున్నాం?**

నీకు ఆ స్థితికి వెళ్ళాలనే కోరిక ఉంది కనుక.

✡ అంచేత ఎవడ్నయినా నువ్వు ఆదర్శంగా పెట్టుకున్నాక, నీ లైఫ్ ఆ పేటర్న్‌లో మౌల్డు కాలేదనుకో,
వాళ్ళు నీకు ఆదర్శం కాదు.

మీరు చాలా సార్లు చూడండి, రెండు మూడు డిఫరెంట్ టైప్స్ ఆఫ్ యాక్టింగ్ టెక్నిక్స్ ఉండే యాక్టర్స్ అన్‌ఫార్చునేట్లీ ఇప్పుడు లేరు. నార్త్ ఇండియాలో 3 డిఫరెంట్ టైప్స్ ఆఫ్ యాక్టర్స్ ఉండేవారు. దేవానంద్ పేరు విన్నారా? ఇంకొకడు రాజ్‌కపూర్, ఇంకొకడు దిలీప్ కుమార్.

మనుష్యులు వాళ్ళ సినిమాకు వెళ్ళి బయటకి వచ్చిన తరవాత, వాళ్ళ నడకలో వచ్చే తేడా మీరు అబ్జర్వ్ చెయ్యండి. దేవానంద్ సినిమా చూసి బయటకొస్తోన్నప్పుడు యూత్ ఎలా నడుస్తున్నారో ఓసారి అబ్జర్వ్ చెయ్యండి.

ఇక్కడి సినిమాల్లో మరి అంత యాక్టింగ్ టాలెంట్ ఉన్న యాక్టర్స్, మిమ్మల్ని మౌల్డ్ చెయ్యగలిగినటువంటి వాడు ఎవడూ నాకు కనిపించలేదు. యాక్టింగ్ అంటే అది. లేనిది ఉన్నట్టు చూపించగలగాలి. మరి అది లేదిప్పుడు. లేకపోతే ఆ టైప్ ఆఫ్ క్రాఫ్ పెట్టుకుంటామని, వాడు వేసుకున్న డ్రెస్ వేసుకుంటామని ఉండేదికదా!

**అంటే ఎందుకు ఇదంతా చెప్పకొస్తున్నాను నేను?**

✡ ఎప్పుడయితే నువ్వు ఎదగాలనుకుంటున్నావో, ఎవడో ఒకడిని మౌల్డ్ చేసుకుని మీరు ఎదగాలి.

☝ మీ అంతట మీరు ఎదగలేరు.

అది అసంభవం!

అంచేత ఎవడ్నో ఒకళ్ళని మీరు ఆదర్శంగా పెట్టుకోవాలి. వాడు ఎవడయినా కావచ్చు, ఐ డోంట్ మైండిట్.

కాని మీరు ఆదర్శంగా వాళ్ళని పెట్టుకున్న తరవాత మీ వేషభాషల దగ్గిర్నుంచి మారతాయి.

ఆటోమాటిగ్గా మారిపోతాయి.
మీరు మార్చుకోవక్కర్లేదు.

మీరు కాస్త మంచి సినిమా ఏదయినా చూస్తే, మీకు నేను చెప్పింది అర్థమవుతుంది. అన్‌ఫార్చునేట్ ఏమిటంటే, అలాంటి సినిమాలు లేవిప్పుడు. అంచేత నేను చెప్పలేను మీకు. అసలా సినిమా హాలులో నుంచి బయటకు వస్తోన్నప్పుడు ఆ మాటలు గానీ, ఆ చేతలు గానీ చూస్తే, ఎంతలాగ వాళ్ళు ఇన్‌ఫ్లుయెన్స్ చేసేవాళ్ళో తెలిసేది. నడకతో సహా మారిపోయేది మనుష్యులది. ఒక 5 అడుగులు వేసేసరికి మళ్ళా మామూలే అనుకో.

కానీ మిమ్మల్ని ఐడియల్‌గా ఎవర్నో ఒకర్ని ఎందుకు ఎన్నుకోమంటున్నానంటే,

**మీ నడక ఎలా ఉండాలి?**

మీరు ఎవర్ని ఎన్నుకున్నారో వాళ్ళని అనుకరించాలి.

✡ అనుకరించారు, మీరు గ్రో అయిపోయారు. ఆ స్థితికి వెళ్ళిపోయారు. వెళ్ళిపోయాక మీ టైమ్‌టేబుల్ ఎలా ఉంటుందో ఊహించి నాకు వ్రాసి చూపించండి.

ఆ స్థితిలో! ఇప్పుడు మీరున్న స్థితిలో కాదు.

ఆ స్థితిలో మరి మీకు రెస్పాన్స్‌బులిటీస్ పెరుగుతాయి. మరి మాకు తెలీదుకదా, మీరు ఎవరెవరితో సంబంధాలు పెట్టుకోవాలనుకుంటున్నారో!

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వచ్చి ఇంటర్వ్యూ అడిగితే, నాకు టైమ్ లేదంటావా? ఏమో మీ ఇష్టం! ఇదేంటి, ఇలా వ్రాస్తున్నానని ఏమీ సిగ్గుపడకుండా వ్రాసుకోండి.

మీరు ఆ స్థితికి వెళ్ళాక,

How you are going to live a day?

అంచేత ఆదర్శముగా ఒక వ్యక్తిని పెట్టుకొన్నాక క్రిందన వ్రాసుకోండి,

Time table of a day.

ప్రొద్దున నిద్ర లేచిన దగ్గర్నుంచి, పడుకొనే లోపల అసలు మీరు ఏం చేయబోతున్నారు?

అది వ్రాయండి. దాంట్లో ఉండే అనేక సాధక బాధకాలు, అది మీకు ఎలా హెల్ప్ చేస్తుందో, నేను తరవాత డిస్కస్ చేస్తాను.

మీరు ఊహించడమే! అంతకంటే మీరు ఏం చేయక్కర్లేదు. ఒకళ్ళకొకళ్ళు చెప్పుకోకండి. అది మాత్రం మీది కంప్లీట్‌గా ప్రైవేట్. దాన్ని మనం మళ్ళా సాయంత్రం ఎప్పుడో క్లాసు తీసుకొన్నప్పుడు డిస్కస్ చేసుకుందాం.

✡ అంచేత ఫస్ట్, అన్నిటికంటే ముందు డీప్ బ్రీతింగ్ ఇమ్మీడియట్‌గా స్టార్ట్ చేసేయ్యాలి.

✡ వెన్నుపూస స్ట్రయిట్‌గా ఉండటం.
ఎట్టి పరిస్థితుల్లోనూ వెన్నుపూస వంగకూడదు.

✡ తరవాత మీ ఆదర్శం ఎవరు? Who is your ideal?

ఆ ఐడియల్ మీరు అయిపోయారనుకోండి, For one day, ఎందుకో ఆయనకి మూడ్ వచ్చేసింది అనుకోవాలి. మీ ఆదర్శమూర్తులు "నా బదులు నువ్వు బ్రతకవయ్యా" అన్నాడు. ఎలాగ? మరి ఆయన పేరుకి చెడ్డ పేరు రాకూడదు కదా! మరి ఆయనకు చెడ్డ పేరు రాకూడదు కనుక మీ ఆదర్శం ఎలా బ్రతుకుతాడో, అలా బ్రతకటానికి ట్రై చేయండి. టైమ్ టేబుల్ వేసుకోండి.

సెకండ్ స్టెప్ అర్థమయింది కదా!

**థర్డ్ స్టెప్,**

ఇక్కడ ఉన్న వాటిని వ్యవస్థ, ఆర్గనైజ్ చేయండి.

**మొదట ఏమిటి,**

మీ టైమ్‌ని, మీ శ్రమని ఆర్గనైజ్ చేయండి.

ఒకరు చీపురు పెట్టి తుడిచేయగానే, మళ్ళా ఇంకొకళ్ళు చీపురు పెట్టి తుడవడం మొదలు పెట్టారనుకోండి,

మాస్టారు చీపురు పెట్టి తుడవమన్నారుకదా అని మీరు పది మందీ ఈ గదినే పది సార్లు తుడిచారనుకోండి,

You can never become rich.

(మీరు చచ్చినా బాగుపడరు)

ఆర్గనైజేషను!

ఒకడు తుడిస్తే, రెండో పని ఇంకొకడు చేయండి.

***అది చేయాలంటే ఏం కావాలి మీకు?***

ప్లానింగ్ కావాలి.

***ప్లానింగ్ కావాలి అంటే ఏం కావాలి?***

కో-ఆపరేషను కావాలి.

***కో-ఆపరేషను కావాలంటే ఏం కావాలి ముందు?***

ఎవరు, ఏ బాధ్యతల్ని తీసుకోగలరో దానిని తీసుకోవాలి. అందరూ అన్ని పనులూ బాగా చేయలేరు. ఎవరు ఏ పని చాలా బాగా చేయగలరో, ఆ పని చేయండి.

***ఆ విధంగా ఒకొళ్ళకొకళ్ళు ఏం చేస్తారు?***

కో ఆపరేట్ చేస్తారు.

అందుకే భర్తృహరి నీతిశతకంలో అనుకుంటా ఒక శ్లోకం ఉంది. శ్లోకం గుర్తులేదు, దాని మీనింగ్ గుర్తుంది.

✡ మంత్రము కానటువంటి వాక్కు లేదు.
వనమూలిమి కానటువంటి గడ్డి లేదు.
గడ్డి అంటే In the broad sence.
పనికిరానటువంటి వ్యక్తి లేదు.

**యోజకః తత్ర దుర్లభః**

కాని వీళ్లను ఉపయోగించుకొనే వాడుంటాడే,
ఆ బడుద్దాయి దొరకడు అన్నాడు.

ఉపయోగించుకోవడం చేతకాదు మనకి.

✡ ఎవర్ని ఎక్కడ ఎలా ఉపయోగించుకోవాలో,
అలా ఉపయోగించుకోగలిగే వారందరూ
గొప్పవాళ్ళు అయిపోయారు.

***అంచేత మొట్టమొదట మీరు ఏం నేర్చుకోవాలి?***

ఇతరులను ఉపయోగించుకోవడం నేర్చుకోండి.

ఇది Third step.

ఫస్ట్ డీప్‌బ్రీతింగ్.

నెక్స్ట్ ఐడియల్. ఆ ఐడియల్‌గా మీరు మారితే, మీరు ఎలాగ ఉంటారో, అలాగ వ్రాసుకోమన్నాను కదా!

ఆ తరవాత ఏం చెప్తున్నానిప్పుడు, మీ చుట్టుప్రక్కల కొన్ని లక్షల మంది వ్యక్తులు ఉన్నారుకదా!

శ్రీ నేను బ్లంట్‌గా చెప్తున్నాను,
-- వాళ్ళని ఉపయోగించుకోవడం నేర్చుకోండి.
మీరు ఒక్కరే చేసేసుకొంటే గొప్ప కాదది.

To grow, you should learn how to utilise people.

దీనికి కరోలరీ ఉంటుంది,
కరోలరీ అంటే తెలుసా మీకు?

✡ ఇంకొకళ్ళను ఉపయోగించుకోండి అంటున్నాన్నేను. అనగానే దానితో పాటు సహజంగానే ఇంకొక మాట వస్తుంది. ఏమిటది?

మీరు కూడా ఇంకొకళ్ళకి ఉపయోగపడాలి.

అంతే తప్ప నేను ఇంకొకళ్ళకి ఉపయోగపడను అంటే కుదరదు. అంచేత అది అర్థం చేసుకోవాలి మీరు.

అంచేత, ఈ టిప్స్ మీరు ప్రాక్టీస్ చెయ్యండి.

① డీప్ బ్రీతింగ్
② ఐడియల్
③ మాక్షిమమ్ పోజిబుల్ ఎక్స్‌టెన్ట్ ఎక్స్‌ప్లాయిడ్ చేయండి.

చాలా సార్లు, నిన్న కూడా నేను చెప్పాను. ఫ్యాక్టరీ ఉంటుంది, మంచి మంచి బిల్డింగ్సు ఉంటాయి, దాని చుట్టూ పూరిగుడిసెలు ఉంటాయి.

✡ పూరిగుడిసెలో ఉన్నటువంటి వాడికి ఫ్యాక్టరీ ఇచ్చేస్తే, రెండవరోజు ఫ్యాక్టరీ మూతపడుతుంది.

***అనుకుంటారు వీళ్ళు, నిజంగా వెళ్ళి చేయమనున?***

అంత ఈజీయేం కాదది మానేజ్‌మెంట్ చేయటం.

✡ పూరి గుడిసెలయినా అక్కడ ఉండటానికి కారణం ఏమిటంటే, అక్కడ ఫ్యాక్టరీ ఉంది కనుక.

***ఫ్యాక్టరీ ఉండటానికి కారణం ఏమిటి?***

ఆర్గనైజరు ఉన్నాడు కనుక.

అంచేత పిచ్చివాళ్ళు ఏం చేస్తారు ఆ ఆర్గనైజర్ని? "నువ్వుచెయ్యకు బాబూ, మేం చేస్తాం" అంటారు.

వాడొక్క నిముషం మానేశాడనుకో, అస్సలు బుర్ర పనిచేయదు. వీళ్ళేం చేస్తారు లేబరర్స్?

- అంచేత కొన్ని విషయాలు నమ్మకండి.
You should become capitalist.

"అమ్మో, మేం సోషలిస్టులం, అందరూ ఈక్వలే!"

- ఛీ! అందరూ ఈక్వలు కాదు, కాలేరు.
ఎవడి తెలివితేటలు వాడివి.

అర్థమవుతున్నాయికదా! చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మీరు మిగతా వాళ్ళందరి కంటే ముందుకు వెళ్ళాలి అంటే, ఉపయోగించుకోవటం నేర్చుకోండి.

**కానీ, ఎప్పుడు?**

ఉపయోగపడుతూ.

- మనం రెండు రకాల పిచ్చి పనులు చేస్తాం.

సర్వీస్ అనే పేరుతో ఎవరు పడితే వాళ్ళ కాళ్ళ క్రింద, అంటే వెట్ బ్లాంకెట్ అంటామే, డోర్ మేట్ అంటాం. ఎవడయినా వచ్చి కాళ్ళకి వ్రాసేసుకొని వెళ్ళిపోవచ్చు.

- వాడి మట్టి అంతా మన నెత్తిమీద పోసుకొని,
"అబ్బో, మేం ఎంత మంచివాళ్ళమో!
మేం ఎంత సేవ చేస్తున్నామో!"

- మీ అంత పరమ మూర్ఖులు ఎవడూ ఉండడు.

ముందు ఇతరులను ఉపయోగించుకో.

**ఇతరులను నువ్వు ఎప్పుడు ఉపయోగించుకోగలవు?**

నువ్వు వాళ్ళకి ఉపయోగపడితే. That is a pure business transaction అయినా అనుకోండి అభ్యంతరం లేదు. కానీ, It has got a high scientific rationary.

✡ ఎప్పుడు నువ్వు ఇంకొకడికి ఉపయోగపడితే,
ఎవడో ఒకడు అప్పుడు నీకు ఉపయోగపడతాడు.

- కానీ జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఈ ఉపయోగపడటం అనే దానికంటే ముందు ఒకటి చెప్పాను నేను,

ఐడియల్.

- ఈ ఉపయోగపడటం, ఉపయోగించుకోవడం
మీ దిశ వైపు తీసుకెళ్తోందా?
మీ ఐడియల్ వైపు మీరు రోజూ వెళ్తున్నారా?

ఈ నాలుగు స్టెప్స్ చాలా క్లియర్‌గా వ్రాసుకోండి.

① డీప్ బ్రీతింగ్.

② ఐడియల్. ఐడియల్‌లోనే ఏం చెప్పాను, నువ్వు ఆ స్టేట్‌కి వెళ్ళిపోతే, ఓ 24 అవర్స్ ఎలా గడుపుతావు, ఎలా ఉంటుందని ఊహిస్తున్నావ్?

③ Aquire knowledge. ఆ ఐడియలు అంత స్థితికి ఎలా వెళ్ళాడో, దానికి కావలసిన జ్ఞానము, దానికి కావలసిన అనేక టిట్ బిట్స్.

మూడేళ్ళు కష్టపడి, పి.హెచ్‌డీ. థీసిస్‌లు అవీ వ్రాస్తారు. చాలా కలెక్ట్ చేస్తారు. చివరికి అదేం పనికిరాదు. అంతా ఎడిక్ట్ చేస్తే, కొన్ని పేజీలు మాత్రమే ఉపయోగపడు తుంది. కాని అదంతా కలెక్ట్ చేయకపోతే, ఇది వ్రాయలేవు.

✡ అంచేత నువ్వు తెచ్చుకొన్న ప్రతీ జ్ఞానము నీకు ఉప యోగపడుతుందా? ఉపయోగపడదు.

-- కొన్ని టన్నుల టన్నుల జ్ఞానము నువ్వు సంపాదించు కుంటే, నీకు ఉపయోగపడేది మహా అయితే ఒక గ్రామో, రెండు గ్రాములో.

నేను అది అతిశయోక్తిగా ఏం చెప్పటంలేదు. జ్ఞానము టన్నులు ఉంటేనే నీకు ఉపయోగపడేది రెండు గ్రాములో, మూడు గ్రాములో. అంచేత మన దగ్గర రెండు గ్రాముల జ్ఞానమే ఉందనుకోండి, అదే మన బాధ.

**మనం ఎందుకు ఎదగలేకపోతున్నామంటే,**

"బిజినెస్ చేస్తాం మాస్టారు!"
ఏం బిజినెస్ చేస్తారు?
ఎలా చేస్తారు? ఏం చేస్తారు?
దానికి ఏం చేస్తే పైకి వస్తాడు?
ప్రక్కవాడు ఏది పెడితే అది పెట్టేస్తాడు.

పయనీరింగ్ స్కిల్ కావాలి. దానికి నాలెడ్జి కావాలి.

"నాలెడ్జి ఉన్నవాడి దగ్గరకి వెళ్ళామండి,
వాడు మాకు చెప్పలేదు."

ఎందుకు చెప్తాడు?

వాడేం పిచ్చివాడా చెప్పటానికి మీకు?

అంచేత వాడి చేత నువ్వు చెప్పించుకోగలగాలి.

చెప్పించుకోవాలి అంటే, నువ్వు వాడికి ఉపయోగ పడాలి. అంతేగా! నువ్వు వాడికి ఉపయోగపడాలి అంటే నీ దగ్గర ఉన్నదేదో వాడికి ఉపయోగపడేది అయివుండాలి.

నేను గాయత్రీ మంత్రం చాలా బాగా ఉచ్చారణ చేస్తాను అంటే, "అయితే నన్నేం చేయమంటావయ్యా, ఓ పది పైసలు ఇచ్చేదా?" అంటాడు.

✡ ఎదుటి వాడికి ఏం కావాలో అది చేయాలి. ఉపయోగపడటం అనేది అది.

అమ్మకికాని, నాన్నకి కాని, పిల్లలకి కాని, ఇంట్లో వాళ్ళకి కాని, బయటివాళ్ళకి కాని, వేదాంతాలు అక్కర్లేదు. మెయిన్ ఏం కావాలి అంటే, నువ్వు వాళ్ళకి ఎలా ఉపయోగ పడగలవు, వాళ్ళని ఎలా ఉపయోగించుకోగలవు!

అంచేత ఇప్పుడు మీరు ఈ టాపిక్‌లో మీ చుట్టు ప్రక్కల ఉన్న వాళ్ళని మీరు ఎలా ఉపయోగించుకోదల్చు కున్నారో వ్రాయండి. నేను వాళ్ళకి చెప్పనులెండి. అంచేత మీరేం కంగారు పడక్కర్లేదు.

ముందు ఎక్కడ నుండి స్టార్ట్ చేస్తారు? ఇంటికెళ్ళాక కాదు, ఇక్కడ! ఇక్కడ ఇదే ఉద్దేశ్యంతో అందరం కలిసి ఉన్నాం కనుక, వీళ్ళని ఎక్స్ప్లాయిడ్ చేయండి మీరు.

**నేను వాడిన వర్డ్ గుర్తుందా మీకు,**

ఎక్స్ప్లాయిడ్!

☙ పూర్తిగా వాళ్ళని పిండేసుకోండి.

అది ముందు నేర్చుకోవాలి. లేకపోతే ఏం ఎదగరు.

ఈ కేరక్టర్, ఈ మెంటాలిటీ ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో పోయింది. మరి ఎలా ఇంట్రడ్యూస్ చేస్తారో టీచర్స్? టీచర్స్‌కి ఇది చెప్పటానికి నేను ఎప్పుడూ ట్రై చేస్తూవుం టాను. కాని చెప్తున్నట్టు తెలియకూడదు. ఇక్కడయితే ఇది చెప్పటానికి వచ్చాను కనుక చెప్తున్నానుకాని, రెగ్యులర్ క్లాసులో ఇదంతా చెప్పానంటే, ముందు వీడికి పిచ్చెత్తింది అంటారు. కదా! అంచేత ఇలా చెప్పకూడదు అప్పుడు. ఇంకోలా చెప్పాలి. కానీ, ఇక్కడ అదే ఉద్దేశ్యంతో మనం ఏకత్రితమయ్యాం కనుక పర్వాలేదు.

**అంచేత మీరు ముందు ఎవర్ని ఎక్స్ప్లాయిడ్ చెయ్యాలి?**

ముందు నన్ను ఎక్స్ప్లాయిడ్ చెయ్యాలి. అంతేగా మరి!

మరి నేచురల్గీ నేను మిమ్మల్ని ఎక్స్ప్లాయిడ్ చేస్తాను. మరి అంతేగదా! పరస్పరం భావయంతః చూద్దాం, ఎవడు ఎవడ్ని ఎక్స్ప్లాయిడ్ చేస్తాడో!

✡ A richman always exploid the poor man. అదెప్పుడూ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. పూర్ మేన్‌కి బాధ అదే.

అంచేత బాగా ఎక్స్ప్లాయిడ్ చేయండి. ఇక్కడున్న రోజుల్లో నన్ను ఎలా ఎక్స్ప్లాయిడ్ చేస్తారో మీరు ప్లానేసి నాకు చూపించేయండి. ఏం ఫర్వాలేదు, నేనేం అనుకోను. కాని You should exploid. మీకసలు ఆ ఇది రావాలి.

"ఎలాగో అలా మాస్టరుగార్ని బోల్తా కొట్టించాలి. ఆయన విసిగిపోయి, అలిసిపోయి బాబోయ్ ఇంక నేను చెప్పలేను అనిపించాలి."

☺ కాని తప్పించుకోవటానికి నా దగ్గర చాలా సింపుల్ టెక్నిక్స్ ఉన్నాయి. అది వేరే విషయం!

కాని నన్ను ఎలా ఎక్స్ప్లాయిడ్ చేయాలో చేస్తే, మీరు నాకు ఎలా ఉపయోగపడతారో చెప్పాలి. లేకపోతే నేనెందుకు ఒప్పుకుంటాను? నేచురల్ కదా!

**కాని, ప్రతీ గురువూ చెప్పేది ఒకటే,**

శిరిడీసాయి దగ్గర్నుంచి,

సత్యసాయి దగ్గర్నుంచి,

వెంకయ్యస్వామి దగ్గర్నుంచి,

శ్రీరామశర్మ ఆచార్య దగ్గర్నుంచి,

లోప్‌సాంగ్ రంపా దగ్గర్నుంచి,

మేడమ్ బ్లావెట్స్కీ దగ్గర్నుంచి, వాళ్ళ గురువుల యొక్క గురు గురు పరంపర అంతా చెప్పేదేమిటంటే,

☙ "బడుద్దాయిల్లారా! మీరు మమ్మల్ని ఎక్స్ప్లాయిడ్ చేసుకోలేకపోతున్నారు. మేమేదో మీకిద్దామని వచ్చాం. అది తప్ప మీరు మిగతావంతా అడుగుతున్నారు."

✡ అంచేత వాళ్ళని కూడా ఎలా ఎక్స్‌ప్లాయిడ్ చేసుకోవాలో చూసుకోండి.

-- ఎక్స్‌ప్లాయిడ్ చేయాలంటే వాళ్ళకు ఉపయోగపడాలి.

ప్రతీ గురువు యొక్క చరిత్ర ఏమిటంటే, "LORD THY WILL BE DONE" అంటాడు క్రైస్ట్. గురువుగారు ఏమంటారు, "నాకంటూ ఏం లేదు, మా గురువుగారిని నన్ను ఎక్స్‌ప్లాయిడ్ చేసుకోనిచ్చాను" అన్నాడు.

✡ అంతేకదా, గురువుగారు చెప్పింది చేశాను అంటే అర్థమేమిటి? ఇంకొక భాషలో ఆయన గురువు ఆయన్ని ఎక్స్‌ప్లాయిడ్ చేశాడు.
ఈయనేం చేశాడు? ఆయన్ని ఎక్స్‌ప్లాయిడ్ చేశాడు.

ఈ ఎక్స్‌ప్లాయిటేషన్ పాయింట్ అర్థమయింది కదా! ఇక్కడ మీరు నాకు ఎలా ఉపయోగపడదల్చుకున్నారు అన్నది సాయంత్రానికి వ్రాసి రెడీగా ఉంచండి.

✡ అందులో కొన్ని పాజిటివ్ స్టెప్స్, కొన్ని నెగెటివ్ స్టెప్స్ ఉంటాయి. అవి నేను మీకు ఎక్స్‌ప్లయిన్ చేయాలి.

శ్రీ ఈ అడగటం, ఎక్స్‌ప్లాయిట్ చేయటం,
ఇవి డేంజరస్ సిటుయేషన్స్.

**ఎంచేతంటే,**

శ్రీ మీరు ఎక్స్‌ప్లాయిటేషన్‌కి ఓపెన్‌గా ఉన్నారు అనగానే ఎవడైనా మిమ్మల్ని ఎక్స్‌ప్లాయిడ్ చేసేస్తాడుగా! మరి అది చేయకూడదు. దానికి ప్రికాషన్స్ తీసుకోవాలి.

శ్రీ ఎవడికి పడితే వాడికి ఉపయోగపడకూడదు. ఎవడికి ఉపయోగపడాలో, వాడికి మాత్రమే ఉపయోగపడాలి.

-- మేం చాలా సేవ చేస్తున్నాం అని సేవ చేయించుకొనే వాళ్ళకే చేస్తున్నావు అనుకో, నువ్వెందుకూ పనికిరావు.

✡ చాలా కుటుంబాలు ఎత్తిరిల్లపోవటానికి కారణం ఏమిటంటే, నువ్వు చేసే సర్వీసుకాని, నువ్వు చేస్తున్న హెల్ప్‌కాని పనికిరాని వాళ్ళకు చేస్తున్నావు.

పనికొచ్చే వాళ్ళకి హెల్ప్ చేయండి.
పనికిరాని వాళ్ళకెందుకు?

ఇది మనసులో పెట్టుకొని, ఇది ఎందుకు చెప్పానో తెలుసుకదా! Exploid your teacher, be exploided by him. టీచర్ని ఎక్స్‌ప్లాయిడ్ చేసుకోండి, తరవాత టీచర్ ద్వారా మీరు ఎక్స్‌ప్లాయిడ్ అవటానికి రెడీగా ఉండండి.

అంతే తప్ప "నేను టీచర్ని ఎక్స్‌ప్లాయిడ్ చేసేస్తాను, నేను మాత్రం టీచర్‌కి ఏం ఇవ్వను!"

జరగదది.

Desire mutual give and take reaction.

✡ ఉపయోగించుకోవాలి, ఉపయోగపడాలి.
రెండూ ఈక్వల్‌గా ఉండాలి.
నువ్వు 100 పర్సెంట్ ఇంకొకడికి ఉపయోగపడు,
ఎదుటివాడు నీకు 100 పర్సెంట్ ఉపయోగపడతాడు.

*ఈ నియమాన్ని మాత్రం ప్రపంచంలో ఎవడూ మార్చలేడు.*

నువ్వు 10 పర్సెంటే ఉపయోగపడు ఎదుటివాడికి, నీకూ 10 పర్సెంటే వస్తుంది. అది సమ్ నేచురల్ లా. జస్టిస్ అది. అక్కడ మాత్రం మనం ప్రకృతిని మోసగించలేం. అంచేత మనకి తప్పు అక్కడ జరుగుతోంది.

ఎవర్ని ఉపయోగించుకోవాలో వాళ్ళకి ఉపయోగపడటం నేర్చుకోండి. ఎవరికి పడితే వాళ్ళకి కాదు. లైఫ్‌లో అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. దీనికి చాలా చాలా భ్రష్టు పట్టిన స్థితి, కాకా కొట్టటం. భ్రష్టుపట్టిన స్థితి అది. మీకు ఎప్పుడూ ఉపయోగపడదది. కానీ, అదే చేస్తాడు. ఎదుటివాడికి ఏది కావాలో అది మాట్లాడతాడు. అంతేగా.

నేను కూడా అదే చెప్తున్నాను,
కాని ఆనెస్ట్‌గా చేయమంటున్నాను.

ఇప్పుడు మనం చేసే పన్లన్నీ డిజానెస్ట్‌గా చేస్తున్నాం, ఆ చేసేదేదో మీరు ఆనెస్ట్‌గా చేయండి.

మీరు పూర్తిగా ఉపయోగపడండి, ఎదుటివాడిని పూర్తిగా ఉపయోగించుకోండి. మీ చుట్టుప్రక్కల ఉన్న వాళ్ళల్లో ఎవర్ని ఏ లక్ష్యాన్ని సాధించడానికి మీరు ఉపయోగించదల్చుకున్నారో, వాళ్ళకి ఎలా ఉపయోగపడదల్చుకున్నారో వ్రాయండి. వాళ్ళని ఎలా ఉపయోగించుకొంటావ్?

ఏదో సినిమా చూశాన్నేను, నాకు గుర్తురావటం లేదు. వాడు మోర్నింగ్ వాక్ చేస్తాడు. వీడికి తొమ్మిది గంటలకి లేవటం అలవాటు. మరేం చేయాలి వీడు?

బయట వాడ్ని కలుసుకోలేరు, He is a very busy man. మార్నింగ్ వాక్ టైమప్పుడే నువ్వు కలవగలవు వాడ్ని.

**అంచేత ఏం చేయాలి మందు?**

నువ్వు మార్నింగ్ వాక్ అలవాటు చేసుకోవాలి. డైరెక్టుగా వెళ్ళి కలిస్తే వాడికి అనుమానమొస్తుంది. అంచేత వాడు ఎక్కడ నడుస్తున్నాడో అక్కడ వీడు నడిచేవాడు. వాడి కంటే చాలా సీరియస్‌గా సైంటిఫిక్‌గా. చివరికి ఏమిటి, ఆ మార్నింగ్ వాక్ ఇంట్రస్ట్ ఉన్న ఆ కోటీశ్వరుడికి వాకింగ్‌లో వాడికి తెలియని మెలకువలు ఏవో వీడు చెప్పాడు. ఏ సినిమాయో గుర్తు రావట్లేదు. That is how he entered.

అంటే ఉపయోగపడ్డాడు కదా, తరవాత వాడు ఉపయోగపడతాడు వీడికి. ఆ లాజిక్కు అర్థం చేసుకోండి,

- మీకు జీవితాన్ని జీవించడం చేతకావటం లేదు.
  దేవుడు మీకు ఏమీ చేయడు,
  ఈ విధమైనటువంటి ఐడియాస్ ఇస్తాడు.

కాని ఐడియాస్ విని, చాలా బాగున్నాయి అని వది లేశారు అనుకోండి, "నాకు ఆరోగ్యం బాగుంటే మాస్టారు, మీరు నాకు చెప్పాలా ఏమిటి?"

కథలు చెప్పకండి.

మీరు ఎలా ఉన్నా అక్కడ నుంచే మొదలెట్టండి.

- <u>మీ పరిస్థితులు మీరు మార్చుకుంటేనే మారతాయి తప్ప, ఎవరి అనుగ్రహం వల్ల, ఎవరి ఆశీర్వాదాలు వల్ల మారవు.</u>

-- కాని ఎదుటివాడికి ఉన్నటువంటి జ్ఞానం దానిని మార్చటానికి ఉపయోగపడుతుంది.

కానీ, "మేము మారము, మేం ఎక్కడున్నామో అక్కడే ఉంటాము, మీరిచ్చేసేయండి బ్లెస్సింగ్స్!"

ఎవ్వడూ ఇవ్వలేడు.

<u>మీరు తీసుకోలేరు ఆ బ్లెస్సింగ్స్, తమాషా అది.</u>

సూర్యకిరణాలు వస్తూనే ఉన్నాయి. కానీ, సోలార్ ఎనర్జీ ఎలా ట్యాప్ చేయాలో ఇంత వరకూ ఎవడికీ రాలేదు. తెలీదుగా ఇప్పటి వరకూ. సూర్యుడ్ని ఎక్స్‌ప్లాయిడ్ చేయటం ఎవరికీ చేతకావటం లేదు. సూర్యుడ్ని మరి ఎక్స్‌ప్లాయిడ్ చేయాలంటే, ఇప్పుడు చెప్పిన లాజిక్కేంటి?

సూర్యుడికి నువ్వు ఉపయోగపడు.

**మరి నువ్వు సూర్యుడికి ఎలా ఉపయోగపడతావు?**

అదే లాజిక్, అదే యోగవిద్య అంటే.

అంతకంటే ఏం లేదు.

కాని ఆ పరాకాష్ఠ ఎలా చెప్తుందో చెప్తున్నాను నేను. కానీ, సూర్యుడుకి ఎలా ఉపయోగపడాలో అదంతా మనకు ఇప్పుడు తెలీదుగా!

ముందు ఇక్కడ, చుట్టుప్రక్కల ఉన్నటువంటి మనుష్యులు నీకు కావలసినటువంటి లక్ష్యానికి ఎలా ఉపయోగపడతారు? అది చూసుకోండి.

అర్థమైంది కదా! అనుమానముందా ఎవరికైనా?

ఇప్పుడు చెప్పిన పాయింట్స్ అన్నీ ఒకసారి గుర్తు చేసుకోండి. ఇక్కడ మళ్ళా జాగ్రత్తగా గుర్తుంచుకోండి,

మనం హెల్ప్ చేస్తాం! ఎవడికి?
మనకి ఉపయోగపడేవాళ్ళకి.

చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. మీరు ఎవరికి బడితే వాళ్ళకి హెల్ప్ చేస్తూ కూర్చోకండి.

- తరవాత మీరు పెద్దవాళ్ళయ్యాక, మీరు ఒక స్థితికి వచ్చాక, అప్పుడు ఆ పాయింట్.

- సహాయం తప్పని నేను అనటం లేదు.
  కాని అది మాత్రం ఇప్పుడు చేయకండి.

**నువ్వు ఎంతమందికి హెల్ప్ చేయగలవు?**

ప్రపంచంలో ఉన్నవాళ్ళందరికీ చేయలేవు కదా!

మీకు ఎలాగూ లక్ష్యం ఒకటుంది. ఆ లక్ష్యం దగ్గరకు మీ చుట్టూరా ఉన్నవాళ్ళు కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని తీసుకెళ్ళగలరు అనుకుంటాం కదా! వాళ్ళకి హెల్ప్ చేయటం మొదలెట్టండి. మెల్లిమెల్లిగా వాళ్ళ ద్వారా మీకు ఆటోమాటిక్‌గా హెల్ప్ వస్తుంది. అర్థమైంది కదా!

మనకి ఉపయోగపడే వ్యక్తులెవరు?
వాళ్ళకి మనమెలా ఉపయోగపడగలం?
ఎక్స్‌ప్లాయిడ్!

ఇక్కడ వీటి అన్నిటిలోనూ చాలా ముఖ్యమైనది ఏమిటంటే, ఐడియల్. ఆదర్శము. అది చాలా ఇంపార్టెంట్. అది క్లియర్‌గా లేదు. "ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థన చేసేస్తున్నా మాస్టారు!"

మంచి ఏమిటో తెలియకుండా ఏమీ జరగదు.

ఎండ ఉండకూడదు, చల్లగా గాలి వీచి వర్షం కురి సేయాలని నువ్వు ప్రార్థన చేయటం మొదలెట్టావనుకో,

అందర్నీ గంగలో ముంచిన దానివవుతావు.

ఎంచేతంటే, ఎండాకాలం ఎండగా ఉండాలి. ఎండాకాలం ఎండగా ఉంటేనే తరవాత నేల కరెక్ట్‌గా పగిలి, రాబోయేటటువంటి అగ్రికల్చరల్‌కి కరెక్ట్‌గా ఉంటుంది.

అందుకనే నాలెడ్జి ఉండాలి.

మన ప్రార్థనలు ఫలించకపోవడానికి కారణం అదే.

నువ్వు ఏం ప్రార్థిస్తున్నావో నీకే తెలీదు.

మనం భలే ప్రార్థిస్తాం. మన ప్రార్థనల్లో పటుత్వం లేకపోవడానికి కారణం అదే.

ఇప్పుడు ఈ బ్యాక్‌గ్రౌండ్ అర్థం అయింది కదా! దీని మీద హెడ్డింగ్స్ పెట్టి ఎవరికి వాళ్ళు నోట్స్ వ్రాయండి.

వ్రాసిన తరవాత ఆ ఆదర్శంలో టైమ్‌టేబుల్ వేయమని చెప్పాను కదా! అక్కడ ఆ మానసిక స్థితి కూడా వ్రాయాలి. వాడు టిఫిన్ ఏ మానసికస్థితిలో తింటాడో మీరు వ్రాయాలి. లెక్చరర్ ఉన్నాడనుకో, ఆయన క్లాసుకెళ్ళాలి, ఏం ఆలోచిస్తూ తింటాడు? ఐడియా ఉంది కదా!

అలా నువ్వు అనుకున్నటువంటి ఓ ఆదర్శమూర్తి అయినటువంటి ఆ వ్యక్తి,

టిఫిన్ చేసినప్పుడు ఎలా చేస్తాడు?

నడుస్తూవున్నప్పుడు ఎలా నడుస్తాడు?

ఖాళీ టైమ్ ఉంటే, మీరు ఆదర్శంగా పెట్టుకొంటే గ్యారంటీగా వాడికి ఖాళీ టైము ఉండదు పాపం. అంచేత ఖాళీ టైమ్ ఉంటే, ఆ ఖాళీ టైమ్‌లో వాడి మనస్సులో ఏ ఆలోచనలు ఉంటాయో మీరు ఆలోచించండి.

అర్థమైంది కదా! తింటాడు, పడుకుంటాడు, అది కాదు నేను కోరుకొనేది.

మీరు ఆ మానసికస్థితిని విజువలైజ్ చేయగలగాలి.

రైట్!

దీనికి ఏవేం చేస్తాం మనం? ఆ పంచోపచార పూజ ఐదూ చెప్పేయండి.

ప్యూరిటీ!

ప్యూరిటీ అంటే, ఐడియల్ గురించి మీరు వ్రాస్తున్నప్పుడు మిగతా ఆలోచనలన్నీ ప్రక్కన పడేసెయ్యాలి. కేవలం ఆ ఐడియాస్‌లోకెళ్ళినప్పుడు, వాడెలాగుంటాడు, ఎలా జీవిస్తాడు, ఆ మానసికస్థితి ఎలాగుంటుంది, అలా ఆలోచించేటటువంటి మానసిక స్థితి ముందు తెచ్చుకోవాలి.

**తెచ్చుకోగానే ఏం చేయాలి,**

వాడి మనస్సు, వాడి వాక్కు, వాడి ఆచరణలు ఎలా ఉంటాయి? - అది ఆచమనం.

తరవాత వాడి బుర్రలోకి ఎలాంటి ఆలోచనలు దిగుతూ వుంటాయి? - శిఖాబంధనం.


తరవాత ప్రాణాయామం - డీప్ బ్రీతింగ్‌ని ఎలా చేస్తాడు?

న్యాసం, యాక్షన్స్ - జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు ఎలా పనిచేస్తాయి?

అంచేత పంచ పూజ చాలా ఇంపార్టెంట్ అనిపిస్తాం దమ్మా నాకు. అది ఏదో దేవాలయంలో చేసే పూజ మాత్రమే కాదు అన్పిస్తోంది. సరేనా, రైట్!

కొంచెం సేపు కళ్ళు మూసుకొని, సైలెంట్‌గా కూర్చుని డిస్పర్స్ అయిపోదాం. డీప్ బ్రీతింగ్ మీ ఇష్టం. ఎన్ని సార్లు చేయదల్చుకుంటే అన్ని సార్లు చేసుకోండి. మీరు మళ్ళా కళ్ళు తెరిచే సరికి నేను ఇక్కడ ఉండను.

స్వస్తి.



# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - 5

## చూపించవలసిన కృతజ్ఞత



- ✧ లక్ష్యసాధనకై ఉండవలసిన ధృడత్వం
- ✧ రోజుకి 125 గంటల ఫలితాన్ని పొందవచ్చు
- ✧ ఆలోచించి ఆలోచించి రాంగ్ స్టెప్ వేస్తాం
- ✧ మొదటి కృతజ్ఞత తల్లితండ్రుల మీద ఉండాలి
- ✧ కృతజ్ఞత ఉంటే వాతావరణ కాలుష్యం ఉండదు
- ✧ కృతజ్ఞతా రాహిత్యం వల్లే ఓల్డ్ ఏజ్ హోమ్స్
- ✧ లక్ష్యం లేకపోతే టైమ్ టేబుల్ వేసుకోలేవు
- ✧ మీ కాళ్ళ మీద మీరు నిలబడటం తప్ప మీకు ఇంకో గతి లేదు
- ✧ ఫ్రీ టైమ్ ఉంది అంటే, మీకు బాధ్యత లేదని అర్థం
- ✧ ఆ ఆదర్శాలు మీకు అర్థం కావు. అవి అతి మానవ ఆదర్శాలు

---

**మొట్టమొదటి రోజు ఏం చెప్పుకున్నాం?**

మన లక్ష్యం ఏమిటి?

మానసికస్థితి ఎలా ఉండాలి?

ఇందులో మెయిన్ పాయింట్స్ ఏం చెప్పుకున్నామో గుర్తుచేసుకోండి. అంటే ఇప్పుడు లక్ష్యం ఏమిటి అనేదాంట్లో మనం చాలా జాగ్రత్తగా చూసుకోవలసింది ఏమిటంటే,

మన లక్ష్యాన్ని చాలా హేజీగా చెప్తాం.

❀ మనం ఏదైనా ఒక ఫలితాన్ని పొందలేకపోవటానికి కారణం ఏమిటంటే, స్పష్టమైన లక్ష్యం ఉండదు.

"మంచి జరగాలి!" అంటే?

"అందరూ సుఖంగా ఉండాలి!" అర్థం పర్థం లేదు!

ఒకణ్ణి తీసుకొచ్చి ఈ క్లాస్‌లో కూర్చోపెట్టాం అనుకోండి, వాడికి ఎంత విసుగేస్తుందో! ఇంకొకళ్ళకి అసలు ఈ క్లాస్ జరక్కపోతే విసుగేస్తుంది.

**ఇంతకీ సుఖం ఎవరికి?**

మీరు అన్నీ చాలా క్లియర్‌గా ఉండాలి. మీకు సుఖం ఎందులో ఉందో, You should define. అర్థమైంది కదా! వీటిని పాయింట్స్‌లాగా పెట్టుకుని నోట్ చేసుకోండి.

**లక్ష్యంలో మీరు నేర్చుకోవలసినదేమిటి?**

మీరు ఒక లక్ష్యం పెట్టుకున్నారు. మీరు ఒక లక్ష్యం పెట్టుకున్న తరవాత "ప్రక్క వాళ్ళు ఏం చెప్పినా వినం!" అనే ధృడత్వం మీలో ఉండాలి.

ప్రక్క వాళ్ళు చెప్పింది విని మీరు ప్రభావితం అయ్యారనుకోండి, ఇంక మీరు లైఫ్‌లో సక్సెస్ కాలేరు.

అది ఎప్పుడూ గుర్తుంచుకోండి.

తల్లే కానివ్వండి, తండ్రే కానివ్వండి, భర్త కానివ్వండి, పిల్లలు కానివ్వండి, స్నేహితులు కానివ్వండి, ప్రశ్నే లేదు. వాళ్ళకోసం మనం చేయటం లేదు. అది గుర్తుంచుకోండి. ఈ లక్ష్యం మన కోసం పెట్టుకుంటున్నాం.

**కానీ ఇక్కడ కండిషను ఏమిటి?**

మీరు వాళ్ళని నెగ్లెట్ చేయకూడదు.

చాలా జాగ్రత్త! నెగ్లెట్ వేరు, వాళ్ళు మీ మీద ఆపాదించేటటువంటి బాధ్యతలు వేరు.

వాళ్ళకు కావలసిన ఫుడ్, వాళ్ళకు కావలసిన బట్టలు, వాళ్ళకు కావలసినటువంటి ఎడ్యుకేషను, ఇదేగా మనం పిల్లలకు ఇవ్వాల్సింది! లేకపోతే పిల్లలు తల్లితండ్రుల నుంచి ఆశించవలసింది.

అది ఇస్తోన్నంత వరకూ మిగతాది, అంటే, "నన్ను పట్టించుకోలేదు, నా గురించి ఏం చేయలేదు" అని వాళ్ళు అనటం చాలా తప్పు. వాటిని పట్టించుకోకండి.

లక్ష్యం ముఖ్యం! అది జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

***లక్ష్యంలో మనం చాలా తప్పులు ఎక్కడ చేస్తాం అంటే,***

"మా నాన్న మాకు చెప్పలేదు!"

సినిమా చూడమని, సిగరెట్లు త్రాగమని నాన్న చెప్పాడా? అదెందుకు చేస్తున్నావ్ మరి?

అంచేత వంకలు వద్దు!

అది నీకు ఇష్టం కనుక చేస్తున్నావు.

అలాగే లక్ష్యం అన్నది నీకు చాలా ఇష్టమైనటువంటిది అయ్యుండాలి. ఆ లక్ష్యసాధన కొరకు ప్రపంచం అంతా ఎదురొచ్చినా ప్రశ్నే లేదు!

ఆ ధృడత్వం ఉంటేనే నెక్స్‌ట్ స్టేజ్‌కి వెళతావు. లేకపోతే పుస్తకం ప్రక్కన పెట్టెయ్యండి అని చెప్పాలి.

మనం ఈ పుస్తకం ప్రింటు చేయిందాం అనికదా అనుకుంటున్నాం. అంచేత ఫస్ట్ పేజీలోనే ఇది చెప్తాం,

"నీ లక్ష్యాన్ని నువ్వు చేరుకుంటాను అంటే ఈ పుస్తకం నీకు ఉపయోగపడుతుంది కానీ, నా ప్రక్కవాళ్ళు నన్నేం అనకూడదు, బయటివాళ్ళు నన్నేం అనకూడదు, వీళ్ళు రాముడు మంచి బాలుడు అనుకోవాలి అనుకుంటే మాత్రం ఈ పుస్తకం ఉపయోగపడదు."

నిన్నెవరూ మంచిగా అనుకోరు.

ఇప్పటికీ రాముణ్ణి మంచి బాలుడు అనటంలేదు మనం. అంటున్నామా? రాముడు ఎన్ని తప్పులు చేశాడో అని విశ్లేషణ చేసేవాళ్ళు పేజీల మీద పేజీలు వ్రాసి పారేస్తున్నారు. పేజీలు వ్రాస్తూవున్నారంతే. వాళ్ళేం మారటంలేదు. అర్థమవుతోందా? ఫస్ట్ స్టెప్, ఈజ్ ఇట్ వెరీ క్లియర్?

అంచేత మొట్టమొదటి ఛాప్టర్, జీవితం యొక్క ఉద్దేశ్యం ఏమిటి, లక్ష్యము.

తరవాత వ్యవస్థ,

ఆర్గనైజేషన్ అంటే ఏమిటి ఇప్పుడు? లక్ష్యాన్ని సాధించటానికి మీ కాలాన్ని ఆర్గనైజ్ చేసుకోవాలి.

ఇప్పుడు నాకు కంప్యూటర్ నేర్చుకోవాలనుంది. నా దగ్గిర ఓ నయా పైసా లేదు. అప్పుడు ఏం ఆర్గనైజ్ చేసుకోవాలి? కంప్యూటర్ వచ్చిన వాళ్ళతో స్నేహం చెయ్యాలి ముందు. అంతేకదా!

వాడు ఒక రోజులో స్నేహితుడు అయిపోతాడా?

"హలో సార్! అయామ్ యువర్ ఫ్రెండ్" అంటే కుదరదు కదా! ఆ స్నేహాన్ని మీరు పెంపొందించుకోవాలి. గాఢ స్నేహంగా మార్చాలి. మార్చేక వాళ్ళంతట వాళ్ళు నీకు కంప్యూటర్ నేర్పిస్తాను అనే పరిస్థితి తీసుకురావాలి. నువ్వు అడిగావ్ అనుకో, లోకువయిపోతావు, చెప్పడు.

కానీ స్నేహం చెయ్యటంలోనే అంతరార్థం ఎక్కడుంది? మీకు లక్ష్యం క్లియర్‌గా ఉంటే ఉంటుంది.

మీకు లక్ష్యం క్లియర్‌గా లేదనుకోండి,
మీ స్నేహితులందరూ మీ టైమ్ వేస్ట్ చేసేవాళ్ళే.

వాళ్ళు వచ్చి మీరు పరీక్షలకో దేనికో చదువుకుంటూ ఉంటే, వాళ్ళు మీతో కబుర్లు చెప్పటం, మీరేమో ఐసయిపోయి "మాట్లాడకపోతే వాడు ఏదో అనుకుంటాడు!"

**ఏమనుకుంటాడు వాడు?**

ఈ అమ్మాయికి గొప్ప అనుకుంటాడు. అంతేకదా! ఫోజు కొడుతోంది అనుకుంటాడు.

"హమ్మయ్య, అసలు రాకపోతే ఇంకా హాయి!"

- ఎక్కడా కూడా, ఎవరి ద్వారా కూడా.

మీ టైమ్ వేస్ట్ కాకూడదు

**అంటే అర్థం ఏమిటి?**

మీరు కూడా ఇతరుల టైమ్ వేస్ట్ చెయ్యకూడదు.

అంచేత, వ్యవస్థలో మొట్టమొదట మీరు నేర్చుకోవలసింది, మీ టైమ్‌ని వ్యవస్థీకృతం చేసుకోవటం.

ఇప్పుడు ప్రొద్దున్నే లేచాను, డాబా మీదకి నీళ్ళు ఉన్నాయో లేవో చూడడానికి వెళ్తే, ఈ పుస్తకాన్ని బుక్‌గా ప్రింట్ చెయ్యాలనే ఐడియా వచ్చింది. అప్పటికప్పుడు పరిగెట్టుకొచ్చి మీకు అంతా చెప్తే, within an hour అంతా మొబలైజ్ అయిపోయిందికదా! ఐడియా వచ్చాక నాలుగు రోజులు నిద్రపోయి, తరవాత ఎప్పుడో చెబుదామనుకుంటే, చివరికి ఆ ఐడియాయే ఎగిరిపోతుంది.

ఇంక ఈ ఐడియా పూర్తయ్యేంత వరకూ దీని తరవాత ఏమిటి, దీని తర్వాత ఏమిటి, దీని తర్వాత ఏమిటి అని ఇలాగ మీ ప్రాణాలు తీస్తూనే ఉంటాను.

అంచేత, వ్యవస్థ! వ్యవస్థ అంటే దేని యొక్క వ్యవస్థ? మొట్టమొదట టైమ్‌ది.

ముందు చాలా మందికి టైమ్ సెన్స్ లేదు.

- ఒకే పనిని ఇరవై సార్లు చేసుకోవాల్సి వస్తుంది. ప్లాన్డ్‌గా చేస్తే అదే పనిని ఒక స్ట్రోక్‌లో లాగించెయ్యొచ్చు.

అది విత్ ప్రాక్టీస్ వస్తుంది.

- టైమ్‌ని సదుపయోగం చేసుకోవటం అనేది ప్రాక్టీస్ లోనే వస్తుంది. ప్రాక్టీస్ లేకుండా, ఆ పనులు చెయ్యకుండా మీకు ఎక్స్‌పర్టయిజ్ రాదు.

టైమ్ తర్వాత మీ దగ్గర ఉన్నటువంటి వనరులు.

పుస్తకాలున్నాయి, లైబ్రరీ ఉంది, స్టేట్ రీజనల్ లైబ్రరీ ఉంది, లెక్చరర్స్ ఉన్నారు, ప్రొఫెసర్లు ఉన్నారు. నాకు తెలుసున్నంత వరకూ ఒకళ్ళో ఇద్దరో తప్ప వీళ్ళలో ఎవ్వరూ కూడా మీరు అడిగితే కాదు అనరు. ఆ ఒకళ్ళో, ఇద్దరో ఎప్పుడూ ఉంటారు.

కానీ ఇన్ జనరల్‌గా నాలెడ్జ్ ఉన్నవాడు నువ్వు కరెక్ట్‌గా అప్రోచ్ అయితే చెప్పను అని మాత్రం గ్యారంటీగా అనడు. కానీ వాడు బిజీగా ఉండటం వల్లో, లేకపోతే కొంతమందికి వీడు నిజంగా నేర్చుకుంటాడా, లేకపోతే ఉత్తినే వచ్చాడా అని టెస్ట్ చేసే అలవాటు ఉంటుంది.

నా దగ్గరికి కొంతమంది వస్తూవుంటారు.

"ఇంతకీ గాయత్రీ గురించి చెప్పండి సార్! రెండు మంచి మాటలు విందాం!" అంటాడు.

"నాకు రావు!" అంటాను.

ఎందుకు? నీకు నేర్చుకోవాలనుంటే నువ్వు దానికి స్పెషల్‌గా అవస్థపడి రావాలి. అది లేనప్పుడు ఎందుకని. చెప్పకూడదని కాదు. ఇంట్రస్ట్ లేని వాళ్ళకి కంఠశోష పెడితే నా టైమ్ వేస్ట్‌గా!

అర్థమవుతోందా? అంచేత మీకు హెల్ప్ రాకపోవచ్చుకాని, లేకపోతే గ్యారంటీగా హెల్ప్ వస్తుంది.

- వనరుల్ని ఉపయోగించుకోవటంలో మొట్టమొదట మీరు ఉపయోగించుకోవలసింది, రీజనల్ లైబ్రరీ.

ఎప్పుడైనా రీజనల్ లైబ్రరీలో టెక్స్ట్ బుక్స్ సెక్షన్స్‌కి వెళ్ళారా మీరు? ఎన్ని అద్భుతమైన బుక్స్ ఉంటాయో!

నేను చదివిన మెజారిటీ ఆఫ్ ద బుక్స్ అక్కడే చదివాను. నేను 1964లోనో ఎప్పుడో గుంటూరు వచ్చినప్పుడు స్టేట్ రీజనల్ లైబ్రరీలో నాకు సంబంధించిన పుస్తకాలన్నీ చదివేశాను. అప్పుడు ఆ లైబ్రేరియన్ పాపం ముచ్చటపడిపోయి, నాకు కావలసిన బుక్స్‌కి 20 వేల రూపాయలకి స్పెషల్ ఆర్డరిచ్చారు.

రమణయ్యగారని ఉండేవారు అక్కడ. నేనేం ఆయన్ని అడగలేదు, ఉన్న పుస్తకాలు చదివానంతే.

నువ్వు చదివితేకదా మిగతావి వస్తాయి?

అక్కడున్న పుస్తకాలు చదివి ఈ పుస్తకం ఉంటే బావుణ్ణే అని అనుకుంటున్నాను, మూడో రోజు తెప్పిం

చేశాడు. ఇప్పుడు ఎక్కడున్నాడో ఆ మహానుభావుడు. అరవిందో సొసైటీ మొత్తం సెట్టు తెప్పించాడు అప్పుడు. ఎందుకు అంటే, ఆ బుక్స్ నేను వెతుక్కుంటున్నాను. దానికేం ఉందయ్యా తెప్పించేస్తానన్నాడు.

ఎవడో ఒక తిక్క లైబ్రేరియన్ ఉంటాడెక్కడో, అది వేరే విషయం. రోజూ అక్కడికి వెళ్ళి మీరు వాటిని ఉపయోగించుకుంటే 90% లైబ్రేరియన్స్ హెల్ప్ చేస్తారు. అక్కడికెళ్ళి ఏ యండమూరి వీరేంద్రనాధ్ నవలో ఏదో చదివావనుకో, అంతకాడికి ఇంటి దగ్గరుండటం మంచిది.

వనరులు ఉపయోగించుకోవటంలో లైబ్రరీస్‌ని ఉపయోగించుకోవటం నేర్చుకోండి. అన్ని పుస్తకాలూ మనం కొనలేం, ఎక్స్‌పర్ట్స్ అందరూ మీ ఇంటికి రారు. కానీ లైబ్రరీలో ఎక్స్‌పర్ట్ నాలెడ్జ్ దొరుకుతుంది. అంచేత మొట్టమొదటి వనరులు పుస్తకాలు, లైబ్రరీస్.

**ఇంకా ఏం వనరులున్నాయి మీకు?**

శ్రమ! ఇండస్ట్రీ!

- మీరు చాలా బాగా కష్టపడాలి.
- మీరు కష్టపడితే రోజుకి 125 గంటలు ఉన్నంత రిజల్ట్ మీరు పొందవచ్చు.

-- అలాగ పొందిన వాళ్ళు ఉన్నారు.
అంటే రోజుకి ఐదు రోజులున్నాయా అన్నంత.
అలా చేసిన వాళ్ళు ఉన్నారు.

- ఆల్ సక్సెస్‌ఫుల్ ప్యూపుల్స్ హిస్టరీ అంతే.

-- మనం ఒక జీవితకాలంలో చేయలేనిది వాళ్ళు రెండు మూడు రోజుల్లో చేసేస్తారు.

**ఎలా చేయగలిగారు?**

వాళ్ళకేం ఎక్స్‌ట్రా టైమ్ ఏంలేదు.
ఉన్న టైమ్‌ని వ్యవస్థీకృతం చేసుకోగలిగారు.

**నెక్స్‌ట్ ఏమిటి?**

మానసికస్థితిలో రిచ్‌నెస్.

❀ రిచ్‌నెస్ అనేది భౌతిక జీవితంలో లేదు.
రిచ్‌నెస్ అనేది మీ మనస్సులో ఉంటుంది.

అది గుర్తుంచుకోండి.

**ఆ రిచ్‌నెస్ అనేది మనసులో ఎలా ప్రతిబింబిస్తుంది?**

❀ మొట్టమొదట మీ దగ్గర ఏదయినా ఒక వస్తువు ఉంటే మిగతావాళ్ళతో పంచుకోవటం నేర్చుకోండి.

అది మనం చేయం చాలాసార్లు.

- కానీ, కొన్ని విషయాలు పంచుకోవచ్చు,
కొన్ని విషయాలు పంచుకోకూడదు.

**అంచేత అంతా పంచుకుంటాం అంటే ఎలా?**

❀ మనం ఎప్పుడూ తిక్క పన్లు చేస్తాం,
ఏది పంచుకోకూడదో, అది పంచుకుంటాం.

ఎప్పుడూ we go to the wrong type.
అలవాటయిపోయింది అలాగ.

ఆలోచించి ఆలోచించి ఆలోచించి
రాంగ్ స్టెప్ వేస్తాం.

అంచేత పంచుకోవటం నేర్చుకోండి.
ఏదయినా ఒక విషయం మీకు తెలిసినా,
ఏదయినా ఒకటి జరుగుతోన్నా,
కలిసి పనిచేయటం నేర్చుకోవాలి.

ఆర్గనైజేషన్‌లో చాలా పనులు జరుగుతాయి.

ఇప్పుడు నేనొక్కణ్ణే అన్నీ చేసుకోవాలంటే కష్టమవుతుంది. కానీ ఇంతమంది ఇన్ని పన్లు చేస్తూ ఉంటే బుక్ సాయంత్రం లోపల రెడీ అయిపోతుంది. ఏముందక్కడ, నాలెడ్జ్‌ని కలిసి పంచుకుంటున్నాం.

అర్థమైందా? కలిసి చేశాం, ఇంకా?

**కృతజ్ఞత!**

అదొకటే మిస్సింగ్ మనకి.

❀ మొత్తం మన మోడరన్ ఎడ్యుకేషన్‌లో కృతజ్ఞత అనేది మిస్సింగ్.

-- ఆ కృతజ్ఞత అనేది మిస్సింగ్ అయిపోవటంతో జీవితంలో ఉన్నటువంటి అనేక ఆనందాలు మనకి దక్కకుండా పోతున్నాయి.

❀ మనకి మొట్టమొదట కృతజ్ఞత తల్లి మీద ఉండాలి.

ఆ తల్లి మీద కృతజ్ఞత ఉండదు.

అమెరికా, ఇంగ్లాండ్ దేశాల్లోలాగా పుట్టగానే విసిరి పారేస్తే, మన పరిస్థితి ఎలా ఉండేది? ఇప్పటికీ పెంట కుప్పల మీద పిల్లల్ని విసిరేస్తూ ఉంటారుకదా!

అలా మనని పడేసి ఉంటే ఏమయ్యుండేది?

ఈ గొడవంతా భరించి ఎవడు అలా పెంచేది?

- మీకు జ్వరం వచ్చినప్పుడు, చిన్నపిల్లలుగా మీకు బాధ అంటే ఏమిటో తెలీనప్పుడు పాలు పోసి, అది పోసి పెంచిన వాళ్ళకి నువ్విచ్చే కృతజ్ఞత ఏమిటంటే,

అది కూడా మనకి గుర్తు లేకపోవటం.

అసలు ఆ కృతజ్ఞతని మీరు వంట పట్టించుకోవాలి.

**ఎంచేతంటే,**

వంటపట్టించలేదు మనకి. ఇప్పుడైనా నేర్చుకోండి.

- తల్లి ఏం చేసినా సరే, ఎలా ఉన్నా సరే, ఆ కృతజ్ఞత మాత్రం నువ్వు చూపించాల్సిందే.

రాత్రి పగలూ నువ్వు మెలకువగా ఉండు చూస్తాను!

మరి ఏడుస్తోన్నా, ఏం చేస్తోన్నా, మన కంటికి కనిపిస్తోంది కదా! ఇదంతా కచ్చితంగా మన తల్లి మనకి చేసి ఉంటుంది కదా! అంచేత తల్లికి మొదటి కృతజ్ఞత.

- అంత చేసిన వాళ్ళతో ఒక ప్రేమగా ఒక మాట మాట్లాడ లేం. ప్రేమగా ఒక చోటకి తీసుకెళ్ళలేం.
  ప్రేమగా వాళ్ళతో కలిసి ఎక్కడికీ వెళ్ళలేం.

కృతజ్ఞత ఉంటే గ్యారంటీగా తీసుకెళతాం.

**మరి కృతజ్ఞత లేకపోతే ఏం చెయ్యాలి?**

నేర్చుకో, అది ఇన్‌కల్కేట్ చేసుకో.

**నెక్స్ట్ ఎవరు?**

ఫాదరు.

ఏం చేశారు అంటారు అందరూ కూడా.

**ఏం చేశారేమిటి,**

నువ్వు వేసుకున్న బట్టలు,
నువ్వు తింటున్న తిండి,
నువ్వు చదివిన చదువు,

ఎవడు చదివించాడు?

వాళ్ళే కదా!

మరి వాళ్ళకి రీ-పే గా ఏం చేస్తున్నావ్?

- వాళ్ళని నువ్వేంచేశావ్ అనకుండా కనీసం ప్రేమగా మాట్లాడొచ్చుకదా!
- వాళ్ళు చేసిన దానికి మీరు రీ పేమెంట్ ఏం చేయలేరు. అందుకని వాళ్ళని దేవతలంటారు.

**ఎంచేతంటే,**

దేవతలకి మీరేం తిరిగి ఇవ్వలేరు.

గాలి వీస్తోంది. గాలిలోని ఆక్సిజన్‌ని నువ్వు పీల్చు కుంటున్నావ్. నువ్వు గాలికి కృతజ్ఞతగా ఉండాలా వద్దా?

మరి నువ్వు ఏం రీ పే చేస్తావు దానికి?

- కృతజ్ఞత ఇవ్వు అంతే! అంతకంటే నువ్వు చెయ్య గలిగేదేంలేదు. హ్యూమిలిటీ.
- తల్లిని తండ్రిని మాతృదేవో భవ, పితృదేవో భవ అనటం అదేం ఫిలాసఫీ ఏం కాదు.
- -- నీలో మానవీయ గుణాలు ఉంటే, నువ్వు నిజంగా మనిషివయితే, సహజంగానే అనాలి.

ఎవడో గ్లాసుడు మంచినీళ్ళు ఇస్తే థాంక్స్ అనేస్తా వాయే, ఎంత కృతజ్ఞతతో! థాంక్స్ అంటే కృతజ్ఞతే కదా.

- ఓ గ్లాసుడు మంచినీళ్ళు ఇచ్చిన వాడికి థాంక్స్! ఇంత కాలం నిన్ను పోషించి పెద్ద చేసిన వాళ్ళకి తిట్లూనా?
- -- అందుకే మన జీవితాలు యుద్ధాలమయం అయిపో తున్నాయి.

**ఎంచేతంటే,**

కృతజ్ఞత ఎప్పుడయితే నీ మనసులో ఉంటుందో, అందరూ ఒకళ్ళ మీద ఒకళ్ళు కృతజ్ఞత చూపించుకుంటారో, అసలు నువ్వు గట్టిగా మాట్లాడలేవు, పరుషంగా మాట్లాడ లేవు. మాట్లాడవలసిన అవసరం కూడా లేదు.

గురువులు, టీచర్స్ మీకు అక్షర జ్ఞానం ఇచ్చారు. ఆ అక్షరజ్ఞానం వల్లేకదా ఇదంతా చదువుతున్నారు. ఇప్పుడు ఎ.బి. సి.డి లు, అ.ఆ.ఇ.ఈలు నేర్పి, ఎలా కూడగ లుపుకుని చదవాలో ఎలిమెంట్రీ స్కూల్లో నేర్పారు.

వాళ్ళకేం ఇస్తావు నువ్వు?

10 రూపాయలు, 30 రూపాయలు, 2 వేలు, 5 వేలు, 50 వేలు, లక్ష.

నువ్వు బ్రతికే బ్రతుకంతా కూడా వాళ్ళిచ్చిన అక్షర జ్ఞానమేనాయె! వాళ్ళు ఆ అక్షర జ్ఞానం ఇచ్చుండకపోతే మీ జీవితాలు ఏమయ్యుండేవి?

**మరి ఏం కృతజ్ఞత చూపిస్తున్నాం మనం వాళ్ళకి?**

అంటే, మనం ఎంత రాక్షసుల్లాగా ప్రవర్తిస్తున్నామో, ఎంత అమానవీయంగా ప్రవర్తిస్తున్నామో ఊహించుకోండి.

కృతజ్ఞత! కృతజ్ఞత అనేది చాలా ఇంపార్టెంట్.

"మదర్" పేరు విన్నారా ఎప్పుడైనా?

అరవిందో యొక్క శిష్యురాలు. అరవిందో ఆశ్రమాన్ని ఆవిడ డామినేట్ చేసింది. ఆవిడ లెవెల్ని అదీ మనం చూస్తే, ఈ మహాయుద్ధాలు జరుగుతోన్నప్పుడు దేశాల భవిష్యత్తును ఆవిడ మార్చివేసింది.

❀ అలా మార్చివేయటానికే, మీరు ఆ స్థితికి ఎదగాలనే ఇప్పుడు నేను చేసే ప్రయత్నాలన్నీ కూడా.

❀ ఆ స్థితికి ఎదగాలంటే ముందు ఇవి వెళ్ళాలి.

-- ముందు మీ జీవితాలు రిచ్‌గా ఉండి, మీరు ఒక పది మందికి హెల్పు చేయగలిగే స్థితిలో ఉంటే కదా మిగతా పనులు మీరు చేయగలరు.

అంచేత లక్ష్యం అదే.

ఇందాక నేను చెప్పాను కదా, కంప్యూటర్ నేర్చుకోవాలంటే ముందు స్నేహం చెయ్యాలి

❀ కొన్ని నెలలు దానికి పట్టినట్టే, మీ ఉచ్ఛ ఆదర్శాలకు ముందు ఈ బ్యాక్ గ్రౌండ్, ఈ రిచ్‌నెస్ ఉండాలి.

ఆవిడ పిల్లలకి ఒక చిన్న కథ చెప్పేది. స్వర్గంలో ఒక డిన్నర్ పార్టీ ఇచ్చార్ట. ఏదో ఇంద్రుడు గెలవక గెలవక ఎవర్నో గెలిచాడు. సరే పార్టీ ఇచ్చాడు. అందులో అన్నీ దైవీ గుణాలు కదా, వాళ్ళ వాళ్ళ డ్రస్సులు అవీ అంతా వేసుకుని వెళ్తున్నారు. డిన్నర్‌కి రావటానికి ఆ పెద్ద పెద్ద వాళ్ళకి ఓ ఇన్విటేషన్ కార్డ్ ఉంటుంది. ఆ ఇన్విటేషన్ కార్డ్ చూపించి లోపలికి వెళ్తున్నారట. మరి దైవీ గుణాలన్నీ ఎంత గొప్పగా ఉంటాయో తెలుసుకదా, ఆ డ్రస్సులు అవీ, ఆ కవచాలు, కుండలాలు, కిరీటాలు, ముత్యాలు, లోలకులు అవంతా పెట్టుకుని వెళ్తున్నారు.

ఈ లోపల ఒక అతి సాధారణమైనటువంటి దుస్తుల్లో ఉన్నటువంటి ఒక ఆడావిడ, అందంగానే ఉంది, కానీ అతి సాధారణమైనటువంటి డ్రెస్ వేసుకుని వచ్చింది.

"నువ్వు లోపలికి వెళ్ళటానికి వీల్లేదు, నీకు ఇన్విటేషన్ ఇచ్చారా?"

"నాకు ఎవడూ ఇన్విటేషన్ ఇంత వరకూ ఇప్పించలేదు, కానీ, నేనూ మంచిగుణాన్నే" అంది.

"నీకు ఇన్విటేషన్ లేకపోతే నువ్వు మంచి గుణానివైతే, చెడ్డ గుణానివైతే ఏముంది, నిన్ను లోపలికి రానివ్వను" అన్నాడు ద్వారపాలకుడు.

సరే, చివరికి అందరూ వచ్చేశారు, ఇంద్రుడుగారు కూడా వచ్చేశారు, ఇంక డిన్నర్ మొదలెట్టాలి. ఒక దైవీ గుణం రాలేదు. దాని కోసం వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడూ అంతే కదా, చీఫ్ గెస్ట్ కోసం ఆగాల్సిందే. అందరూ వెయిట్ చేస్తున్నారు, కృతజ్ఞత ఇంకా రాలేదు.

ఇంతకీ ఆవిడ ఎక్కడా ఎక్కడా ఎక్కడా అంటే, ఎక్కడుంది కృతజ్ఞత? గేటు బైట సాధారణ దుస్తుల్లో ఉంది.

❀ మనం అన్నీ నేర్చుకోవటానికి ప్రయత్నిస్తాం తప్ప కృతజ్ఞతను నేర్చుకోం. కాని అది మెయిను.

-- అది లేకుండా మిగతా ఏ దైవీగుణమూ పనిచేయదు. అంచేత ఇది అలవాటు చేసుకోండి, హ్యుమిలిటీ.

❀ ఆ కృతజ్ఞత అనేది మీకు ఏ క్షణంలో వస్తుందో, అప్పుడసలు ఈ ఎన్విరాన్మెంటల్ పొల్యూషన్ ఉండదు.

భూమి మనకు ఇంత ఇచ్చింది కదా, మాట్లాడితే నేను భూమిని దున్నేస్తాను, భూమిలో ఉన్న ఖనిజాలు అన్నీ తీసేసుకుంటాను అంటే, నువ్వు చేస్తోన్నదేమిటి?

నీ తల్లి హృదయాన్ని చీల్చటమేగా!

శ్రీ కృతజ్ఞత ఉంటే చెయ్యవుగా!

❀ అందుకే ఋషులకి ఇంత శక్తి ఉన్నా ఈ భవంతులేం కట్టలేదు. ఎందుకు భవంతులు?

భవంతులు అవసరంలేదు.

కావలసినంత భూమి ఖాళీగా ఉంది.

నిన్న ప్రొఫెసరుగారు చెప్తున్నారు, అమెరికాలో ఒక స్టేట్‌ది 20 లక్షల పాపులేషనట. ఎంతుంటుంది ఆ స్టేట్ అంటే, ఆంధ్రా అంత ఉంటుంది. ఆంధ్రా అంత స్టేట్‌లో పాపులేషన్ ఎంత అంటే, 20 లక్షలు.

- అక్కడికి వెళ్ళిపోయి అడవుల్లో చిన్న హట్‌లు వేసుకుని ఉండొచ్చుకదా మనం? **ఎందుకు ఉండలేం?**

పృథ్వి మీద మనకు కృతజ్ఞత లేదు,
గాలి మీద మనకు కృతజ్ఞత లేదు.

గాలి మీద కృతజ్ఞత ఉంటే, తప్పురా నాయనా, అది చేయకూడదు అంటే, ఈ సిగరెట్లు, ఫ్యాక్టరీ పొగలతో మనం గాలిని నింపుతామా?

**నీ ఇంట్లో ఎవరైనా పొగ పెట్టేస్తే ఏంచేస్తావు నువ్వు?**

మరి ఇన్ని ఫ్యాక్టరీస్ అందరూ పెట్టేస్తూ ఉంటే మీరు ఎందుకు నోరు మూసుకుని ఊరుకుంటున్నారు?

- ఆ కృతజ్ఞత అనేది అసలు ఉంటే, అది ఎంత దూరం తీసుకెళుతుందో చూడండి.

ప్రకృతి మీకు ఇన్ని వనరులు ఇచ్చింది. అంతా నీదే అనుకుని నువ్వు దానిని సర్వనాశనం చేస్తున్నావే,

**నీ ఒక్కడిదేనా ప్రకృతి?**

ఎన్ని జీవరాశులున్నాయి,
ఆ జీవరాశులన్నిటినీ నాశనం చేసేస్తున్నావ్!

ఇప్పుడు నదుల్లో వేస్ట్ అంతా డంప్ చేసి పారేస్తు న్నావు. ఎంత నాశనమై పోతున్నాయో చెప్తున్నారుగా! మొన్న రాజీవ్‌గాంధీ గంగానదిని క్లీన్ చెయ్యటానికి చచ్చాడు. 200 క్రోర్స్ పెట్టినా ఏం క్లీన్ అవలేదు.

**అసలు నాశనం చేసుకోటం ఎందుకు?**

తరవాత కోట్లు కోట్లు దానికి ఖర్చు పెట్టటం ఎందుకు?

- ఆ కృతజ్ఞతని మనం తల్లిగా గుర్తించాం.
- గంగానదిని వాటినీ తల్లిగా చెప్పటంలో ఉద్దేశ్యం ఏమిటంటే,

**మీకు తిండి పెట్టటంలేదా?**

గంగానది ఎక్కణ్ణుంచి ప్రవహిస్తోందో, అవంతా ఫెర్టయిల్ లాండ్సేగా! తల్లి పాలు నిన్ను ఎలా పోషిస్తున్నాయో అలాగ గంగానది ప్రవాహం వలన వచ్చేటటువంటి ఫెర్టయిల్ లాండ్స్ నీకు తిండి పెడుతూ ఉంటే,

**మరి ఆ గంగానదిని ఎంత పవిత్రంగా చూసుకోవాలి?**

కాశీలో ఎవరూ గంగానదిలో గబుక్కున దిగరు. ముందు దణ్ణం పెట్టుకుని, చాలామంది సాష్టాంగ నమస్కారం పెట్టుకుని, తలమీద నీళ్ళు చల్లుకుని, తల్లీ అని అప్పుడు దిగుతారు.

**అంటే మూర్ఖత్వమా అది?**

- కృతజ్ఞత ఉన్నవాడికి అది మూర్ఖత్వం కాదు.

కృతజ్ఞత లేనివాడు, "పిచ్చివాడు! గంగానదిని అమ్మా అంటాడేమిటి!" అని నవ్వుతాడు.

**అమ్మ అంటే ఏమిటి? పోషించేదేగా!**

కృతజ్ఞత ఎంతవరకూ మిమ్మల్ని తీసుకెళుతుందో అర్థమవుతోందా! నిజంగా కృతజ్ఞత అనేటటువంటి ఆ ఫీలింగ్ మీ మనసులో ఇన్‌కల్కేట్ చేసుకుంటే, నీకు సహాయపడ్డ వాడికి కచ్చితంగా నువ్వు సహాయపడాలి.

**వీళ్ళకి ఏం సహాయ పడగలవని నువ్వు?**

చివరికి ఓల్డ్ ఏజ్ హోమ్స్ కట్టిస్తున్నాం మనం.

**ఎందుకు కట్టిస్తున్నాం?**

కృతజ్ఞత లేక.

వాళ్ళు పిచ్చివాళ్ళు! కృతజ్ఞత లేనివాళ్ళ మీద అంత ప్రేమ ఎందుకు సంపాదించుకుంటారో నాకు తెలీదు. వీళ్ళు మొదటే గెంటెయ్యొచ్చుగా! "నీకు కృతజ్ఞత లేదు. వద్దు, నువ్వు మా ఇంట్లో ఉండకు. నువ్వు పో బయటకి" అని వాళ్ళు ఒక్కసారి అంటే, నీకు వాళ్ళ విలువ తెలుస్తుంది.

అనరుగా! అంటే వాళ్ళు తల్లితండ్రులు ఎందుకు అవుతారు? వాళ్ళూ మన బ్యాచ్చే అవుతారు.

- కృతజ్ఞత చాలా మిస్సింగ్ ఇన్‌గ్రేడియన్ట్! నేర్చుకోండది.
- ఎదుట వాళ్ళు చేసిన చాలా సహాయాలకి మీరు తిరిగి సహాయపడలేరు.

డాక్టరున్నాడు, విపరీతమైన నొప్పితో బాధపడు తున్నావ్. వాడి జ్ఞానంతో నీకు మందు వేశాడు, తగ్గించాడు.

వాళ్ళని ఎంత క్రిటిసైజ్ చేస్తున్నాం మనం?

**ఎందుకు ఆ క్రిటిసిజం?**

వాళ్ళకున్న జ్ఞానంతో చేశాడు. మళ్ళా వాళ్ళే నీకు శరణాగతి. అదీ తమాషా! తిట్టిన వాళ్ళే. నువ్వు ఇంకోచోటికి వెళ్ళు పోనీ చూద్దాం. ఇన్ని హాస్పిటల్స్ ఉన్నాయి కదా, నువ్వు "డబ్బు సంపాదిస్తారు, అది సంపాదిస్తారు, ఇది చేస్తారు, ఇష్టం వచ్చినట్టు టెస్ట్‌లు వ్రాస్తారు" అని తిడుతున్నావు కదా వాళ్ళని, మరి వాళ్ళు టెస్ట్‌లు వ్రాసిస్తే నువ్వు చేయించుకోకు.

**మరి ఎందుకు భయపడి చేయించుకుంటావ్?**

❀ అంటే, నీకు వాళ్ళ జ్ఞానం కావాలి. కాని కృతజ్ఞత లేదు. ఆ కృతజ్ఞత ఎప్పుడు ఉండదో, ఆ వైద్యులూ అలాగే తయారయిపోతారు. అంతే కదా!

తల్లితండ్రుల మీద మీరు ప్రేమ మెల్లిమెల్లిగా పోగొట్టుకుంటే, నెక్స్‌ట్ జనరేషన్‌లో తల్లి మీద ఆ ప్రేమ ఉండదు. నువ్వు నీ తల్లిని ప్రేమించలేదుకదా, నువ్వు నీ తల్లితండ్రుల్ని ఎలా చూస్తున్నావో వాళ్ళకి కనిపిస్తూనే ఉంటుంది కదా! మరి నీ పిల్లలు నిన్ను అలా ఎందుకు చూడరు? ఇంకాస్త అసహ్యంగా చూస్తారు.

❀ అంచేత కృతజ్ఞతలో పెద్ద స్వార్థం కూడా ఉంది, రేపు మళ్ళా మనకు అది కాకుండా.

☞ అంచేత ఈసారి మీరు ఎవర్నయినా క్రిటిసైజ్ చేస్తోన్న ప్పుడు ఒకే కండిషన్‌లో క్రిటిసైజ్ చెయ్యండి, "ఇంక వాళ్ళని మీరు ఉపయోగించుకోరు!"

అంటే మీకు డాక్టర్లతో ఈ జీవితంలో ఉపయోగం అవదు అన్నప్పుడు మీరు వాళ్ళని ఇష్టం వచ్చినట్టు తిట్టచ్చు. కాని అలా అన్న రెండోరోజే గ్యారంటీగా మీకు తలనొప్పి వస్తుంది. గ్యారంటీగా మీరు డాక్టర్ దగ్గరికి వెళ్ళాల్సిందే.

**మరి ఎందుకు తిట్టావు?**

❀ మందు పనిచెయ్యదు. కృతజ్ఞత లేకపోతే జీవితంలో ఏదీ పనిచెయ్యదు, మందు కూడా పనిచెయ్యదు. మందులు పనిచెయ్యక పోవటానికి కారణం అదే.

☞ సింపుల్‌గా మనం ఎక్కడ బ్లాక్ అయిపోయామో అర్థమైందా?

కృతజ్ఞతారాహిత్యం.

***ఆ కృతజ్ఞత ఎలా వస్తుంది అంటే,***

అలవాటు చేసుకోవటమే.

అహోభావం, తన్వభావం అంటాం, ప్రొద్దున్నే ఆ మలయ మారుతం వీస్తూవుంటే, చల్లగా ఉంటే ఆ బ్యూటీ ఉందే, ఆ బ్యూటీ మీకు ఏ సినిమాలో చూస్తే వస్తుంది?

మరి ప్రకృతిలో ఉన్నటువంటి ఆ బ్యూటీని మనం చూస్తున్నామా? అప్పుడు మనం ఏం చేస్తూవుంటాం? గుర్రు పెట్టి నిద్రపోతూవుంటాం.

అంటే మరి కృతజ్ఞత చూపించకపోవటమేగా!

మరి తప్పుకదా!

ఇలా మీరు కృతజ్ఞతని అనేక రకాలుగా ఎనలైజ్ చేసి వ్రాయండి. ఎక్కడ ఎక్కడ మనం కృతజ్ఞత చూపించ టంలేదో తెలుస్తుంది.

రకరకాలుగా మనం తిట్టుకుంటాం. మున్సిపాలిటీ వాళ్ళని తిడతాం, కరెంటు వాళ్ళని తిడతాం. ఇప్పుడు కరెంటు పోగానే కరెంటు వాళ్ళని తిడతాం.

❀ కానీ ఈ రెండు మూడు గంటలే మీకు కరెంట్ లేదు. కదా! పుట్టిన దగ్గర్నుంచి కొన్ని వేల వేల గంటలు మీరు కరెంటుని ఆనందించారుకదా!

**మరి దేనికి ఏం కృతజ్ఞత చూపించారు మీరు?**

అంటే ఆ మానసిక స్థితిని అర్థం చేసుకోండి. అందుకు చెప్తున్నాను. ఇదంతా కూడా ఒక మానసికస్థితి.

మీరు వెళ్ళి వాళ్ళ కాళ్ళమీద పడిపోవక్కర్లేదు. పడితే మళ్ళా వాళ్ళ పనులకి అడ్డు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కి మీరు కృతజ్ఞత చూపిస్తూ అందరూ తలో కాలూ పట్టుకుని కూర్చున్నారు. ఒకడు వెళ్ళిపోగానే ఇంకొకడు వాడి కాలు పట్టుకుంటాడు. అప్పుడేమవుతుంది?

అర్థమైందా చెప్పిందేమిటో? అలా చేయక్కర్లేదు.

ఆ మానసికస్థితి ఉంటే చాలు.

❀ మనం ఎంతమందికి ఋణపడి ఉన్నామో, దానిని అయిదుగా విభజన చేశారు.

పితృఋణము - తల్లితండ్రులకి,
దేవఋణము - నేచురల్ ఫోర్సెస్‌కి,
ఋషిఋణము - సైంటిస్టులకి, సోషల్ రిఫార్మర్స్‌కి.

వీళ్ళందరికీ నువ్వు ఋణపడి ఉన్నావు. సొసైటీ ఇంతలాగ డెవలప్ అయివుంది, నీ మీద సింహాలు, పెద్ద పులులు ఏమీ రావటంలేదు కదా! అసలు చాలా మంది వాళ్ళ జీవితాలలో సింహాలు, వాటిని చూడరు.

**ఎంచేత?**

సొసైటీ అంత బాగా డెవలప్ అయింది.

❀ మరి అంతలాగ సొసైటీని డెవలప్ చేసిన వాళ్ళకి మనమేం ఇస్తున్నాం? అసలు వాళ్ళ పేర్లయినా గుర్తుంచుకొంటున్నామా?

ఇదంతా ఆలోచించి, ఆ కృతజ్ఞత టాపిక్‌ని మీరు కలిసి కూర్చుని వ్రాయండి.

నెక్స్ట్, పంచోపచార పూజ చాలా జాగ్రత్తగా, నీట్‌గా వ్రాసుకోండి. పంచోపచార పూజలో మొట్టమొదట అపవిత్రః పవిత్రోవా. అంటే ఏమిటి?

❀ మీరు ఏ స్థితిలో ఉన్నా కూడా ధనమని సబ్జెక్టులోకి వెళ్ళిపోవాలి. మిగతావన్నీ వదిలేయాలి.

కెమిస్ట్రీ చదువుతూవుంటే కెమిస్ట్రీ, మీ కోర్సు పుస్తకాలు చదువుతూవుంటే మీ కోర్సు పుస్తకాలు.

కోర్సు పుస్తకాలు చదువుకొంటున్నప్పుడేమో క్లాసుకి వెళ్ళలేదని, క్లాసులో కోర్సు పుస్తకాలు!

చివరకి రెండింటికి చెడిపోతారు.

***అంచేత,***

*అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా*
*యః స్మరే త్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శుచిః*

తరవాత ఆచమనం. ఆచమనం అంటే ఏమిటి?

నీ మనస్సు, వాక్కు, కర్మ - త్రికరణశుద్ధి.

మనలో త్రికరణశుద్ధిలేదు. అది చాలా జాగ్రత్తగా చూసుకోండి. ఒక గంట సేపు జపం చేద్దాం అని కూర్చుంటాం, రెండో నిముషం లేచిపోతాం.

***ఇది నేను ఎలా చెప్పగలిగాను?***

అది నేను చేస్తాను కనుక. అందరం అంతే.

❀ కానీ నాలో ఆ వీక్ పాయింట్ ఉంది అని తెలిస్తే, దాన్ని సవరించుకోగలుగుతాను. రెండో నిమిషంలో లెగిసే బదులు కనీసం అరగంట తరవాత లెగుస్తాను.

అంచేత ఆ త్రికరణశుద్ధి! కానీ ఇలా కూర్చున్నాం, అర్జంటుగా ఏ టెలిఫోనో ఏదో వచ్చింది, మాస్టారు త్రికరణ శుద్ధి అన్నారు, కూర్చున్న చోటనుంచి కదలకూడదు! ......

మరేం చేయాలప్పుడు?

కామన్‌సెన్స్! ఇంపార్టెన్స్‌ను బట్టి పనుంటే పనిచేస్తాం, అర్థమవుతోంది కదా!

అంచేత ముందు మనస్సులో తీసుకొనే నిర్ణయాలు చాలా స్పష్టంగా ఉండాలి.

❀ ఎంత స్పష్టంగా ఉన్నా ఇవాళ ఏం చేయబోతున్నాం అనేది చాలా స్పెసిఫిక్‌గా ఉండాలి.

-- దీనిని మళ్ళీ మళ్ళీ మీరు డిస్కస్ చేసుకోండి.

ఎమ్.బి.బి.యస్. ఒక హ్యూజ్ కోర్సు. ఇంజనీరింగ్ ఒక హ్యూజ్ కోర్సు. అది ఒక రోజు, రెండు రోజుల్లో అవదు కదా! పెద్ద సిలబస్ ఉంటుంది.

***కాని అంత పెద్ద సిలబస్‌ని ఎలా పూర్తిచేయగలుగుతున్నారు?***

ప్రతి రోజు ఒక టైమ్‌టేబుల్ వేసుకుంటారు.

ఈ రోజు 9 నుంచి 10 వరకు ఇది చదువుతాం. కొన్ని సబ్జెక్ట్స్‌కి మళ్ళీ ఆ క్లాసు వారానికి ఒకసారే రావచ్చు. అలా ఉంటాయి చాలా సార్లు.

***కాని ఐదేళ్ళలో ఏమవుతోంది?***

మొత్తం సబ్జెక్ట్ వచ్చేస్తోంది.

☝ అలాగే మీరు కూడా ఒక హ్యూజ్ గోల్ పెట్టుకోండి.

-- మనస్సులో హ్యూజ్ గోల్ పెట్టుకొన్నాక, ఆ గోల్‌కి వెళ్ళటానికి ఈ రోజు మీరు ఏం చేయబోతున్నారు?

అది టైమ్ టేబుల్.

**కాని నాకు టైమ్‌టేబుల్ ఎలా వేసిస్తారో చెప్తానుకదా,**

"మాస్టారు, మేం 5 గంటలకు నిద్రలేస్తాం!"

నువ్వు నిద్ర లేవకయ్యా!
నువ్వు ఎప్పుడు లేస్తావో నాకెందుకు?

"మాస్టారు, కరెక్ట్‌గా 7-55 టీ త్రాగుతాం."

నువ్వు త్రాగకయ్యా!
నువ్వు టీ త్రాగావో లేదో నాకెందుకు?

"నువ్వు టీ త్రాగావా, ఎన్ని గంటలకు లేచావు, నువ్వు టిఫిను తిన్నావా, భోంచేశావా?" అని కాలేజీలో ఎవడైనా అడుగుతున్నాడా?

**ఏం అడుగుతారు?**

చదువుకున్నావా?
టైమ్‌టేబుల్ ప్రకారం చదువుకుంటున్నావా?

❀ ఆ టైమ్‌టేబుల్ ఇవ్వండి అని అడుగుతాను.
అది తప్ప మిగతావన్నీ వస్తాయి.
కాదా? ఎన్నేళ్ళబట్టి చెప్తున్నానది?

**కారణం ఏమిటి?**

మనసులో ఏం లేదు, బ్లాంక్.

శ్రీ లక్ష్యం ఉంటేనే టైమ్‌టేబుల్. ఎప్పుడైతే లక్ష్యం లేదో, నువ్వు టైమ్‌టేబుల్ వేసుకోలేవు.

అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

అంచేత ముందు మనస్సులో నీకేం కావాలో చాలా క్లియర్‌గా ఉండాలి. ఏం కావాలి?

"సుఖంగా ఉండాలి మాస్టారు!"

ఎండాకాలం అంటే ఏసీ బావుంటుంది, శీతాకాలంలో ఎవడైనా నీకు ఏసీ పెట్టాడంటే వాడి మీద నీకు ఎంత వళ్ళు మండుతుందో! అంచేత నీకు ఏం కావాలో చాలా స్పష్టంగా ఉండాలి.

ఎప్పుడూ ఎదుటివాడు అలా చేస్తున్నాడా లేదా అని పట్టించుకోవద్దు.

"మిగతా వాళ్ళందరికీ మేం గాయత్రీ చేప్పేస్తాం!"

వాడు చేయడు!

"ఊరునంతా మేము బాగు చేసేస్తాం!
మేము మాత్రం బాగుపడం!"

❀ మీరు నిజమైన త్యాగమూర్తులు అనుకోండి, దాన్నేం కాదంటం లేదు. కాని ఆ త్యాగం వద్దంటున్నాను.

నిజంగా అది మంచిది అని తెలిస్తే నువ్వు ఏం చేస్తావ్? అసలు ఇంకొకడికి చెప్పవు. పేపరు అవుటైపోతుంది అని తెలిసిందనుకో, అందర్నీ తీసుకెళతావా, నువ్వు ఒక్క దానివే వెళతావా? తెలివైన దానివైతే నువ్వు ఒక్కదానివే వెళతావు, చదివేసుకొంటావ్.

అలాగే గాయత్రీ మంత్రం చాలా గొప్పది అని తెలిసినప్పుడు ఏం చేయాలి? ఇతరులకి చెప్తావా, చెప్పవా?

చెప్పవు.

అందుకే ఇది వరకు చెప్పేవారు కాదు.
గ్యారంటీగా అందుకే చెప్పేవారు కాదు.

**కాని అలా అలా దాని వల్ల చివరికి ప్రమాదం ఏమయింది,**

అది చేసేవాళ్ళు మాయమైపోయారు, దాని గొప్పదనం ఎవడికీ తెలియటం లేదు, మెల్లిగా అది గంగలో దిగిపోతోంది. కనుక దాన్ని అందరికీ చెప్తున్నారుకాని, అందరూ ఉపయోగించుకోలేరు.

**నేను ఇంకొకటి కూడా చెప్తాను,**

మీరు జపాలు చేస్తున్నారు తప్ప,
మీరెవరూ ఉపయోగించుకోలేకపోతున్నారు.

గాయత్రీ మంత్రాన్ని ఉపయోగించుకొన్న ఇద్దరు వ్యక్తులే నాకు కనిపించారు.

ఒకాయన దయానంద సరస్వతి,
రెండో వ్యక్తి శ్రీరామశర్మ ఆచార్య.

మిగతా వాళ్ళెవ్వరికీ గాయత్రి ఉపయోగించుకోవడం రాదు. సైంటిస్టులు కొంచెం ఉపయోగించుకుంటున్నారు. మిగతా వాళ్ళు ఎవరూ ఉపయోగించుకోవడం లేదు! మిగతా వాళ్ళేం చేస్తున్నారు? సైంటిస్టులు నేర్పినటువంటి జ్ఞానాన్ని ఉపయోగించుకొంటున్నారు.

మరి ఉపయోగించుకొంటున్నప్పుడు సైంటిస్టులకి కృతజ్ఞతలు చెప్పాలా, వద్దా?

ఆ కృతజ్ఞత చెప్పన్నేమా?

అదే మనం చేసే తప్పు.

- ఎప్పుడైతే నువ్వు కృతజ్ఞత చెప్పవో, ఆ వస్తువు నీకు పనికిరాదు.

**మీరు కావాలంటే చూసుకోండంది,**

ఒక స్వీపింగ్ స్టేట్‌మెంట్!

నాకు కృతజ్ఞత అలవాటవ్వాలి అని మీ మనస్సులో ఇది ఒక్కటీ ఇక్కడ నేర్చుకోండి చాలు.

**న్యూటన్ ఏమన్నాడు,**

"నేను చాలా గొప్ప సైంటిస్ట్‌ని. కానీ, ఎందుకు నేను గొప్ప సైంటిస్ట్‌ని అయ్యానంటే, జయింట్స్ యొక్క భుజస్కంధాల మీద కూర్చున్నాను కనుక. మహామహులు నాకంటే ముందు వచ్చారు. వాళ్ళ జ్ఞానాన్ని కూడా నేను ఉపయోగించుకొని, దాని తరవాత ఒక్కడుగు ముందుకు వేసానంతే. నాకెందుకు మీరు భుజకీర్తులు పెడుతున్నారు? దాన్ని వాళ్ళందరూ చేశారు."

ఇప్పుడు ఒక ఎగ్జాంపులు ఇచ్చానుకదా, రైట్ బ్రదర్సు ఏరోప్లేన్ కనిపెట్టారంటావ్.

కానీ రైట్‌బ్రదర్సు మాత్రమే కనిపెట్టారా?

దాని వెనకాతల ఒక పరంపర ఉంది.

కానీ, ఆ పరంపర ఆ ఏరోప్లేనుని ఎలా చేశారో అది మనకు తెలుసా? దానిని ఉపయోగించుకొంటున్నాం కదా! ఉపయోగించుకొని దాని మీద ఎక్కుతోన్నప్పుడు, అసలు ఎంత మంది యొక్క ఆలోచనా సరళి మిమ్మల్ని ఏరోప్లేను ఎక్కించిందో అనే ఒక కృతజ్ఞత ఉండాలి కదా! వాళ్ళ పేర్లు కూడా ఎవడికీ తెలియదాయే!

అదీ అమానవత్వం అంటే.

- కానీ భౌతిక విజ్ఞానమే ఇంత సౌకర్యాలు అందజేసి నప్పుడు, నీకు ఇన్ని సుఖాలిచ్చినప్పుడు, గాయత్రీ మంత్రం ఇంకా చాలా సుఖాలిస్తుంది. గాయత్రీ మంత్రాన్ని కల్పవృక్షం, కామధేనువు అంటారు.

**మరి మనం ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నాం?**

కృతజ్ఞత లేదు కనుక.

చాలా స్పష్టంగా అర్థంచేసుకోండి. కృతజ్ఞతలు లేవు మీకు. దాన్ని డెవలప్ చేసుకోండి.

- ఆలోచించండి! చెప్పింది మీకు అర్థం అయిపో యింది అనిపిస్తోంది. కానీ మీకు పదాలు అర్థమవు తున్నాయి తప్ప, పదాల వెనకాతల ఉన్నటువంటి భావం అర్థమవటం లేదు.

**కృతజ్ఞత ఏం చెప్తోంది?**

వాళ్ళు ఇంకొకళ్ళ దగ్గర నుంచి నేర్చుకొన్నటువంటి జ్ఞానాన్ని ఉపయోగించుకొన్నప్పుడు, ఆ జ్ఞానాన్ని వాడు ఇతరులకి చాలా ఫ్రీగా ఇస్తోన్నప్పుడు, మనం ఒక పెద్ద మూర్ఖత్వం చేశాం.

"పేటెంట్సు" అన్నాం.

పెద్ద వాడే కనిపెట్టినట్టు.

మొత్తం సైన్సు గంగలో దిగిపోయింది.

ఫేరడే, క్యూరి, ఇలాంటి పేర్లు ఇప్పుడు మీకు వినిపిస్తున్నాయా? ఎంచేత లేదు?

"పేటెంటు! నేనివ్వను ఇంకొకళ్ళకి!
ఈ జ్ఞానం నాదే!"

కుళ్ళిపోతుంది.

కచ్చితంగా కుళ్ళిపోతుంది జ్ఞానం.

ఉపయోగించని జ్ఞానం ఏం లాభం?

- మరి ఆ వ్యవస్థకి ఎదురుతిరగాలి మనం.
- అంచేత మనకి ఉన్నటువంటి జ్ఞానాన్ని చాలా ఫ్రీగా ఇతరులకి పంచిపెట్టాలి.

**చాలాసార్లు మీకు చెప్తున్నాను.**

ఇంకొకళ్ళకి చెప్తే, ఎదుటివాడు విన్నా, వినక పోయినా మీ జ్ఞానం డెవలప్ అవుతుంది.

**అంచేత ఎదుటివాడికి చెప్పటం వల్ల లాభం ఏమిటంటే,**

మీరు ఎదుగుతారు.

ఎదుటివాడు ఎదిగిపోతే మీరు బాధపడాల్సిన పని లేదు. ప్రపంచంలో కావల్సినంత స్పేస్ ఉంది. కావల్సినంత స్పేస్ ఉంది. మిమ్మల్నందర్నీ బిజినెస్‌లోకి దిగమనేది అందుకే.

ఎందుకు మీరసలు ఇంకొకళ్ళ దగ్గర పనిచేయాలి?

అడుక్కొనే మనస్తత్వం ఉంది కనుక.

మిమ్మల్ని మీరు రఫ్‌గా చాలా తీవ్రంగా ఎనలైజ్ చేసుకోవాలి. ఉద్యోగం కావాలని ఎందుకంటున్నారు?

బిక్షమెత్తుకోవడమే కదా!

వాడో సంస్థ పెట్టాడు.

వాడు నీకంటే తెలివైనవాడా?

నీకంటే ఎక్కువ జ్ఞానం ఉన్నవాడా?

వాడికి నీకంటే ఎక్కువ ఏముంది వాడి దగ్గర?

నువ్వు ఇంకొకళ్ళను ఎందుకు అడుక్కోవాలి?

64 - 65లో నేను వచ్చినప్పుడు, అప్పుడు రవి ట్యుటోరియల్ కాలేజి ఒకటే ఉండేది. సైకాలజీలో ఎమ్.ఏ. చేశాడాయన. అనేక ఉద్యోగ ప్రయత్నాలు చేసాడు, దొరకలేదు.

చివరికి ఏం చేశాడు?

ఏమయింది చివరికి?

ఈ రెసిడెన్షియల్ కాలేజెస్ అన్నిటికి అతను మూల పురుషుడు అయ్యాడు. ఆయన్ని చూసి నేర్చుకున్నదే ఇదంతా కూడా. అప్పుడేం లేదు కదా! ఉద్యోగం చేసుకోకుండా పిచ్చివాడు, ఇది పెట్టాడు అని అప్పుడు ఆయన్ని వెక్కిరించారందరూ.

అంచేత ఉద్యోగం చేసుకోవచ్చా, చేసుకోకూడదా అని నేనంటంలేదు.

***నేను అనేదేమిటంటే,***

ఉద్యోగం కోసం వెంపర్లాడకండి.

మీ దగ్గర టేలంట్ ఉంటే దాన్ని ఉపయోగించండి.

నేను అయిదో క్లాసు పాసయిన వ్యక్తి గురించి చెప్పాను కదా, ఇప్పుడు రెండు కోట్లో ఎంతో ఆయన ఇన్‌కమ్‌టాక్స్ కడుతున్నాడు. అయిదో క్లాసు పాసయ్యాడు, ఆయన దగ్గర ఈ ఎమ్.బి.య్యేలు ఇవంతా చదివిన వాళ్ళు ఉద్యోగస్తులు. ఖర్మది.

***దానికి కారణం ఏమిటి?***

బాధ్యతను స్వీకరించటం.

ప్రొద్దున చెప్పానుకదా, ఎమ్.ఏ. పాసయ్యావు. 55% కంటే తక్కువుంటే నీకు యూనివర్సిటీలో టీచింగు పోస్టు ఇవ్వరు. కాని ఆ టీచింగు పోస్టు రావాలంటే నీకు ఎడ్యుకేషను మినిష్టర్ రికమెండ్ చేస్తే గ్యారంటీగా వస్తుంది.

**మరి ఎడ్యుకేషన్ మినిష్టర్ ఏం చదివాడు?**

మరి ఇంతమంది విద్యార్థికుల యొక్క భవితవ్యాన్ని నిర్ణయించే ఆ ఎడ్యుకేషన్ మినిష్టర్‌కి ఆ శక్తి ఎలా వచ్చింది? అది మీరు ఎప్పుడూ ప్రశ్నించరు.

"వాడికి చదువురాదు, దద్దమ్మ!"

ఆయన దద్దమ్మెయ్యుంటే ఎందుకొస్తుంది ఆ శక్తి ఆయనకి? మీ పిచ్చి, అనుకోకండి.
ఉత్తినే ఎవడికీ ఏం వచ్చేయదు.

నువ్వు అక్కడ కూర్చుంటే తెలుస్తుంది, పరిస్థితి ఎంత గందరగోళంగా ఉంటుందో!

కలెక్టరు అయిపోదామనుకుంటారు. అయిపోయాక, ఎందుకయ్యామురా దేముడా అని ఏడ్చేవాళ్ళు నాకు చాలా మంది పెర్సనల్‌గా తెలుసు. ఇంకో గతి లేక వాళ్ళు కంటిన్యూ చేస్తున్నారు. చాలా మంది కలెక్టర్స్ అయితే రిజైన్ చేసేద్దామనే మూడ్‌లో ఉన్నారు.

***నేనిచ్చే సలహా ఎప్పుడూ ఒకటే కదా,***

ఎందుకు రిజైన్ చేయటం?
నీకై రిజైన్ చేస్తే నేను ఒప్పుకోను.
నువ్వు శాసించి రిజైన్ చెయ్యి, ఒప్పుకుంటాను.

లేకపోతే ఇంక నువ్వు ఎందులోనూ సక్సెస్ కావు.
కష్టాలు వచ్చేసరికల్లా పోతానంటావు.

అదీ లాజిక్. అర్థమవుతోందా!
అదీ రిచ్‌నెస్ యొక్క మానసికస్థితి.

ఓటమి ఒప్పుకోము.
ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటమి ఒప్పుకోము.
ఓటమి వస్తుందంటే గెలిచి తరవాత వదిలేస్తాము.

భరద్వాజ మాస్టారు, మిగతా మాస్టార్లకి తేడా అక్కడ వస్తుంది, ఎక్కిరాల భరద్వాజ. ఐ.ఏ.యస్. పోస్టింగు వచ్చి, అస్సామ్‌లో కలెక్టరుగా పోస్ట్ అయ్యాక, వాళ్ళ అన్నతో

చెప్పాడు, "వచ్చిందికదా! కాని నాకు ఇష్టం లేదు. మానేస్తున్నాను." వచ్చాక మానేయండి. రాక ముందు కాదు.

కాని ఇదంతా ఏ పాయింట్ చెప్పు, డిస్కస్ చేస్తూ చెప్తున్నాను నేను, ఎడ్యుకేషన్ మినిష్టర్‌కి లేకపోతే ఏ మినిష్టర్‌కి అయినా ఆ శక్తి ఎక్కడ్నుంచి వచ్చింది?

**ఎక్కడ్నుంచి వచ్చిందంటే,**

వాడంతట వాడు నేను బాధ్యత తీసుకుంటానని ముందుకు వచ్చాడు. "ఎమ్మెల్యేగా నేను నించుంటాను."

నామినేషన్ వేశాడు.

గెలవటానికి మనస్ఫూర్తిగా ట్రై చేశాడు.

మంచి మార్గమా, చెడ్డ మార్గమా? మన పాయింట్ ఆఫ్ డిస్కషన్ అది కాదు. హీ ట్రైడ్ ఇట్. గెలిచాడు. గెలిచాక మళ్ళా మినిస్ట్రీకి, లక్ష్యసాధనకి ఎన్ని మానిప్యులేషన్స్ చేశాడో! చేశాడు. చేశాక ఆ కుర్చీని వదల్ను అంటాడు.

**బాధ్యత.**

**మనమో?**

"నాకు బాధ్యత వద్దు."

"ప్రిన్సుపాలా?" నాకు చాలా మంది తెలుసు, "ప్రిన్సుపాలు పోస్టు వద్దు!" నాకిస్తానంటే నేను వద్దంటాను.

- బాధ్యత స్వీకరించనప్పుడు ఉద్యోగాలు ఇచ్చే అర్హత కూడా పోతుందిగా! ప్రిన్‌పాల్‌గా కూర్చుంటే నువ్వు ఉద్యోగాలు ఇవ్వగలవు.
- బాధ్యత స్వీకరించు!

"మాకు బాధ్యతలొద్దు, శక్తి కావాలి!"

రాదు. అసంభవం!

అంచేత బాధ్యతలు స్వీకరించు.

**ఎక్కడ్నుంచి బాధ్యతలు స్వీకరించాలి?**

మీ ఇంట్లో, మీ కుటుంబాలలో మీరు బాధ్యతలు స్వీకరించటం మొదలెట్టండి. మీ కన్నా చిన్నవాళ్ళుంటారు, మీకంటే పెద్దవాళ్ళు ఉంటారు. రోగాలతో బాధపడుతున్న పెద్దవాళ్ళు ఉంటారు. వాళ్ళకి కరెక్ట్ టైమ్‌కి మందు వేయటం, ఇవి చేయండి.

"నేను ఎందుకెయ్యాలి వాళ్ళకి?"

ఆ పరిస్థితుల్లో ఉన్నప్పుడు నీకు ఎవడూ మందు వేయకపోతే అప్పుడు తెలుస్తుంది, ఎందుకు వెయ్యాలో. అప్పుడు అర్థమవుతుంది అదంతా. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నావు కదా, నీకేం తెలియవు.

**ఆ మంచం మీద పడితే వచ్చే బాధలు ఊహించుకోలేవా?**

- కానీ, <u>ఇంట్లో వదిలేసి,</u>
  దేశసేవ చేస్తామని రోడ్ల మీద పడతారు.

బాధ్యత ఇంటి నుంచి స్వీకరించండి.

- కానీ ఇంటిలో బాధ్యత స్వీకరించటంలో మళ్ళా తేడాలు ఉన్నాయి. నీ లక్ష్యసాధనకి ఆ బాధ్యత అడ్డొస్తే, <u>మరి లక్ష్యసాధనే ఇంపార్టెంట్ ఎప్పుడైనా.</u> అదెప్పుడూ గుర్తుంచుకోవలసిందే.

కానీ ఇంటిలో బాధ్యతలు నిజంగా మీరు చేయలేరా? అంత బిజీగా ఉన్నారా?

అంత బిజీగా లేరు, మీరు చేయదల్చుకుంటే,
ఇష్టమయితే చేయవచ్చు.

- కానీ, బాధ్యతను స్వీకరించకుండా, మీకు ఏ విధంగానూ నిర్ణయించే హక్కు రాదు.
  అది మాత్రం గుర్తుంచుకోండి.

And you can never become rich.

అసంభవం.

- భారతదేశం ఇలా అడుక్కుని తినటానికి కారణం ఏమిటంటే,

ఇట్స్ యూత్!

మాకు బాధ్యత వద్దూ అని ఏడ్చేవాళ్ళే అందరూ.
బాధ్యతలొద్దు, మాకు గవర్నమెంట్ జాబ్ కావాలి.
ప్రైవేట్ కంపెనీలో జాబ్ వద్దు.

**ఎందుకు?**

ప్రైవేట్ కంపెనీ అయితే చావగొట్టి చెవులు మూస్తారు.

ఆల్ గవర్నమెంట్ కంపెనీలు లాస్‌లో ఉంటాయి,
ప్రైవేట్ కంపెనీలు ప్రాఫిట్‌లో ఉంటాయి.

బిర్లా అనుకుంటాను, టాటాయో! ఇందిరాగాంధీ జీవించి ఉన్నప్పుడు ఒక ప్రొపోజల్ పెట్టాడు. ఇప్పుడున్న టికెట్ రేట్లుకి సగం రేటే పెడతాను, ఆరోజుల్లో. అంతకంటే ఎక్కువ పెంచను, రైల్వేను నాకు ఇచ్చేయండి అన్నాడు.

**ఎంచేత?**

ఈ పోస్టని, ఆ పోస్టని అనవసరంగా పెట్టడు. అతను కేలిక్యులేట్ చేసి చూసుకున్నాడు.

ప్రతీ గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ స్కీములో 80 పర్సెంట్ అన్‌వాంటెడ్. అంటే, వంద మంది ఉంటే 80 మందికి అసలు ఉద్యోగాలు అక్కర్లేదు.

మేం కాలేజీలో లెక్చరర్స్‌గా 1980లో జాయిన య్యాం. అప్పటి నుంచి నో ఎంప్లాయిమెంట్. ఇప్పటికీ సర్‌ప్లస్‌గా ఉన్నారు. గవర్నమెంట్ వాడు మింగలేక కక్కలేక చస్తున్నాడు. ఎంచేతంటే, తీసేయలేడు. ప్రైవేటు ఎంప్లాయి మెంట్ అయితే తీసిపారేయవచ్చు.

- ఎందుకు పిచ్చివాళ్ళు గవర్నమెంట్ ఉద్యోగాలకై ఇంకా వెంపర్లాడుతున్నారు?

అర్థమవుతోందా రేషనరీ, ఎక్కడకి వెళ్ళమంటున్నానో!

- దేశకాల పరిస్థితుల్ని అవగాహన చేసుకొంటే, మీ కాళ్ళ మీద మీరు నిలబడటం తప్ప,

ఇంకో గతి మీకు లేదిప్పుడు.

వచ్చినట్టు మీరు చేయాల్సిందదే.

ఆ చేసేదేదో ఆనందంగా చేయండి.

ఇంకో గతి లేదు మీకు.

You have to stand on your own legs.

నేను 1979లో ఆంధ్రా యూనివర్సిటీకి కెమిస్ట్రీ లెక్చరర్ పోస్టుకి ఇంటర్వ్యూకి వెళితే, 84 మంది ఉన్నాం.

84 M.Sc. Ph.D.'s for a single chemistry post.

ఎక్కణ్నుంచి ఉద్యోగాలొస్తాయి మీకు?

ఎనాలసిస్! చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

కానీ మీ కాళ్ళ మీద మీరు నిలబడలేరా?

ఒక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ వరంగల్‌లో ఓ టీ కొట్టుపెట్టాడు. నా ఫ్రండే అతను. ఇలాగే మాట్లాడుకొనే వాళ్ళం, పెట్టేశాడతను. ఇప్పుడు అది అతనికి ఎలా ఉంది అంటే, "ఇంక నాకు ఉద్యోగం ఎందుకు రామకృష్ణా! నేనే ఓ పదిమందికి ఉద్యోగం ఇస్తాను, ఎవడ్నైనా పంపించు" అంటున్నాడు.

"టీ కొట్టా?"

ఏం? నువ్వు టీ త్రాగకుండా ఉండగలవా? ఇవాళ ప్రొద్దున టీ రావటానికి నాకు కొంచెం లేటయింది. టైమ్‌కి రాలేదు. ఎలా వెంపర్లాడిపోయానో నేను.

కరెక్ట్‌గా మీరు అనుకున్న టైమ్‌కి నేను మీ ఇంటికి టీ సప్లయి చేస్తానని ఒక్కడు కాలనీలో మొదలెడితే, వాడు కోటీశ్వరుడైపోతాడు. వాడింకేం చేయక్కర్లేదు. కాలనీలో వాళ్ళు మీ టీ త్రాగకుండా ఉండలేరు.

చెయ్యొచ్చు! పెద్ద బిజినెస్ అది.

దానికేం తెలివితేటలు కావాలి?

మీరేం చదువుకోవాలి?

కష్టపడాలి.

"ఓ ఆఫీసు కావాలి మాస్టారు దానికి. Tea will be supplied here. Proprietor, విజయలక్ష్మి అని బోర్డ్ ఉండాలి. ఏసీ రూమ్ ఉండాలి. నా క్రింద పదిమంది పనిచేస్తే, నేను వాళ్ళకి ఆర్డరిస్తాను!"

కచ్చితంగా రాదది.

తరవాత ఆ చైన్ ఆఫ్ ఈవెంట్స్ రావచ్చు.

అర్థమౌతోందా, బాధ్యత ఎలా స్వీకరించాలి అన్న దానికి ఇది చెప్తున్నాను.

- ప్రతీవాడికీ ఏవో అవసరాలు ఉంటాయి.
  వాళ్ళ అవసరాలు పట్టుకోండి.
  ఆ అవసరాలు తీర్చే బాధ్యత మీ నెత్తి మీద వేసుకోండి.

మీరు లేకపోతే ఇంక వాళ్ళ పని జరగదు.

మీరు అలా తయారవ్వాలి.

బై ఛాన్స్ ఎప్పుడైనా మీరు ఇంట్లోంచి బయటకి వెళితే, "అబ్బ, మేం ఎలా జీవిస్తాం?" అని మనుష్యులు వెంపర్లాడిపోవాలి.

"మేం ఎందుకు అంత కష్టపడాలి మాస్టారు!"

You can't become rich.

రిచ్ అవకపోవడానికి కారణం అదే.

ఎన్ని యాంగిల్స్‌లో బాధ్యత తీసుకోవచ్చో అర్థమయిందా? మనం ఏ బాధ్యతా తీసుకోవటం లేదు, అది గుర్తుంచుకోండి.

**ఇంట్లో మీరు ఏ బాధ్యత తీసుకొంటున్నారు?**

"ఇదిగో మా అమ్మాయుంది, మా అబ్బాయున్నాడు. వాడు చూసుకుంటాడ్లే, మేం దీని గురించి ఆలోచించక్కర్లేదు." అనే పరిస్థితి ఇంట్లో తెచ్చుకోగలగాలి.

మా స్నేహితుడు రామసుబ్బయ్య గురించి చెప్తూ వుంటానుకదా! నేను అతనికి ఏదైనా ఒక మాట చెప్పానను కోండి, నేనింక అది ఆలోచించక్కర్లేదు. అది జరిగిపోతుంది.

ఎలా చేస్తాడో నాకనవసరం. తలక్రిందులవుతాడో, ఎక్కువ డబ్బు ఖర్చుపెడతాడో, తక్కువ డబ్బులు ఖర్చుపెట్టేస్తాడో, నాకు మాత్రం చెప్పడు, నా వరకూ రానివ్వడు. నేను చెప్పుకొంటున్నాను కదా ఓపెన్‌గా. తను బిజీ అయిపోయాడు ఇప్పుడు, నా బాధ అది. అంచేత గుర్తొస్తున్నాడు. తన యూనివర్సిటీలో ఏదో పని మీద బిజీగా ఉన్నాడు.

**అలాంటి వారు ఎందుకు తెచ్చుకోలేరు?**

అలాంటి పరిస్థితి తెచ్చుకొంటే ఇలాగే చెప్పుకొంటాం. చెప్పుకోవటమే కాదు, మీ పనుల కోసం మీరు వెళ్ళిపోతానంటే, వెళ్ళకుండా అనేక రకాలుగా ఆపుతారు.

***ఇదంతా దేని మీద బేసయింది?***

బాధ్యత.

❀ అంచేత ఎక్కడికి అయినా వెళితే బాధ్యత స్వీకరించటం బట్టి మీ ప్రాముఖ్యత ఉంటుంది.

మా ఫాదరు సిక్కింలో ప్రిన్సుపాలుగా పనిచేస్తూ వుంటే ఎండాకాలం సెలవలకి ఒకసారి అక్కడికి వెళ్ళాను. నాకు ఎక్కడికి వెళ్ళినా లైబ్రరీకి వెళ్ళటం అలవాటుకదా, లైబ్రరీకి పోయి కూర్చున్నానక్కడ. ప్రొద్దున్న 8 గంటలకి వెళ్ళి, రాత్రి ఎనిమిది గంటలకి వచ్చేవాడిని. టిఫిను మా ఫాదరో ఎవరో తీసుకొని వచ్చేవారు. ఆయన కాలేజీకి దారది.

ఒకరోజు అయింది, రెండు రోజులయింది. మూడో రోజు పచార్లు చేస్తున్నాడు లైబ్రేరియన్. నాకు సిక్కిం భాష రాదు. అతను ఇంగ్లీషు అద్భుతంగా మాట్లాడతాడు, సగం అర్థమవుతుంది, సగం అర్థంకాదు. అయినా ఊరుకోక అడిగాను, ఏం చేస్తున్నావు అని. ఏదో వాళ్ళబ్బాయికి ఏదో వంట్లో బాగోలేదట, హాస్పిటల్‌కి తీసుకెళ్ళాలి. వాళ్ళ అసిస్టెంటు రాలేదు.

**ఏం చేశాన్నేను,**

"నేనున్నాను కదయ్యా, ఎలాగు నేను 8 గంటలు వరకు ఉంటాను. నువ్వు హాయిగా వెళ్ళిరా!"

అతని కళ్ళల్లో మెరుపు చూడాలి ఆ రోజు.

సరే, కొంచెం సీరియస్ కేసు కాబోలు, రెండో రోజు, మూడో రోజు, నాలుగో రోజు కూడా అదే అయింది. అక్కడ నేనున్నది పది రోజులే. అందులో నాలుగు రోజులు ఇలా గడిచాయి. లైబ్రరీలో నేనేం కాపలా కాయలేదు. అది నా అలవాటు. <u>వెళ్ళి కూర్చుంటే మళ్ళా సాయంత్రం వస్తాను.</u>

కాని ఏమైంది, ఆరో రోజు వాడేదో బాగుపడ్డాడు, వచ్చేశాడు. వచ్చాక నేనేదో పుస్తకాలు బుద్ధియిజమ్ గురించి చదువుతూవుంటే, లోపల్నుంచి ఒక బుక్ తీసుకొచ్చాడు.

❀ 64వేల రూపాయల పుస్తకం అది. బుద్ధుడి మీద వెరీ స్పెషల్ బుక్. ప్రపంచంలో ఎక్కడా లేదది.

"మీరీ బుక్కు చదివారా?" అన్నాడు.

"ఎక్కడ చదువుతానయ్యా, నువు లోపల ఎక్కడో పెట్టుకుంటే" అన్నాను.

"మీరు చదవండి" అన్నాడు.

రేర్ బుక్ కలెక్షన్స్!

అసలు దాన్ని బయటకి రానివ్వడు. బయటకి తేవటానికి చీఫ్ మినిస్టరు పర్మిషను కావాలట.

***ఎందుకిచ్చాడు?***

బాధ్యత!

"అమ్మో, ఇంత పెద్ద లైబ్రరీని చూడడమా?"

ఏం చూట్టానికేముంది? అక్కడ కూర్చోవటమేగా! ఎలాగూ చదువుకొంటున్నాను కదా!

అలా మీకు ఆ మానసికస్థితి ఉందా?

నిజంగా చెప్పండి!

బాధ చెప్తాడు, "అయితే నువ్వు తాళం వేసుకొని పోవయ్యా! నేనూ పోతాను." అంటావ్.

❀ మరి బాధ్యత తీసుకొన్నప్పుడు కష్టాలూ రావచ్చు, దానికేం ఉంది. ఓర్చుకో!

కొన్ని వస్తువులు పోతే ఏం చేస్తావ్? .....

బాధ్యత స్వీకరించడం అంటే ఏమిటో అర్థమయిందా? అలాగ మీరు ఎక్కడున్నది అక్కడ చూసుకోండి.

Be ready to take up responsibility.

You take responsibility and get result.

❀ పొస్టులో పెరుగుతోన్న కొద్దీ రెస్పాన్సిబులిటీయే. అంతకంటే ఏం లేదు.

వాచ్‌మన్ ఉన్నాడు, ఎవడూ ఏం పట్టించుకోడు.

క్లర్కు ఉన్నాడు, ఎవడూ ఏం పట్టించుకోడు.

సూపర్‌వైజరుంటే క్లర్కు మీద అథారిటీ వాడు.

ప్రిన్సుపాల్ అయితే?

కాలేజీ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ అయితే?

**ఏంటక్కడ తేడా!**

బాధ్యత.

స్వీకరించండి. యాక్సెప్ట్ ఇట్.

"నేను చూస్తాను, ఏం ఫర్వాలేదు!"

❀ రెండు మూడుసార్లు తప్పులు జరగొచ్చు. రెండు మూడుసార్లు మనం కరెక్ట్‌గా రెస్పాన్సిబిలిటీ నెరవేర్చలేకపోవచ్చు. నాలుగు తిట్లూ అక్షింతలూ పడొచ్చు.

పడతాయి. దానికేం ఉంది!

❀ అక్షింతలు పడతాయి అని వదిలేస్తే రెస్పాన్సిబులిటీ ఎలా స్వీకరించగలవ్?

అర్థమయిందా, responsibility in all angles.

నెక్స్ట్, మీరు ఇక్కడ అది నేర్చుకోవాలి. ఎక్కడ ఉంటే అక్కడ ఆ రెస్పాన్సిబులిటీ తీసుకోవడం నేర్చుకోండి.

కానీ, రెస్పాన్సిబులిటీ తీసుకొన్న పోజు కొట్టకుండా.

నెక్స్ట్, శిఖాబంధనం.

శిఖాబంధనం అంటే ఇందాకనే చెప్పానుకదా, లైబ్రరీలు, మనకంటే ఎక్కువ తెలుసున్న వాళ్ళ పుస్తకాలు చదవటం, రీడింగ్ హేబిట్.

❀ పుస్తకాల్ని గబ గబ గబ చదివేయగలగాలి. ఏ లైబ్రరీలో అయినా నన్ను పదిరోజులు వదిలేయండి, అందులో ఉన్న పుస్తకాలన్నీ అయిపోతాయి.

ఆ రీడింగ్ హేబిట్, ఆ స్పీడు రావాలి.

**ఆ స్పీడు ఎలా వస్తుంది?**

చదవగా,చదవగా వస్తుంది. టైప్ చేస్తున్నావ్, ఏ అక్షరం ఎక్కడుందో మొదట వెతుక్కుంటావ్. తరవాత?

"స్పీడు రావాలి, ఎలా వస్తుంది మాస్టారు!

మీ మేజిక్కు ఏమిటి?"

శ్రీ ఏం లేదమ్మా, పది పుస్తకాలు చదివితే, పదకొండో పుస్తకం పదో పుస్తకం కంటే స్పీడుగా చదువుతావు.

నెక్స్ట్ ప్రాణాయామం! ఇదొకటి చాలా జాగ్రత్తగా నేర్చుకోండి. ఇటీజ్ ఏ టెక్నిక్.

❀ జీవితాలలో లోతు రావాలి అంటే,

మీ ఊపిరి పీల్చుకోవటంలో లోతు ఉండాలి.

-- లోతైన శ్వాస మీకు సబ్జెక్ట్‌లో కూడా లోతునిస్తుంది.

అదెలా ఇస్తుంది, ఎందుకిస్తుంది అనే దానికి

చాలా ఫిలసాఫికల్ ఎక్స్‌ప్లనేషన్స్ ఉన్నాయి,

సైంటిఫిక్ ఎక్స్‌ప్లనేషన్స్ ఉన్నాయి.

కాని మనకి ఎక్స్‌ప్లనేషన్స్ ఎందుకు?

❀ ఇలా చేస్తే ఫలితం వస్తుంది అని మీకు తెలిసినప్పుడు, దానిని ప్రాక్టీస్ చేసుకోండి.

-- రోజుకి కనీసం మినిమమ్ 144 సార్లు నడుస్తూనో, ఏదో చేస్తూనో, ఎలాగోలా చేసుకోండి.

ఈ కాలనీలో నడుస్తూ ఒక ముక్కులోంచి పీల్చి, ఇంకొక ముక్కులోంచి వదులుతూ చేయండి. నేను ఆనందిస్తాను కూడా. వీళ్ళు ఆ పిచ్చివాడి బ్యాచే అని కనీసం కాలనీ వాళ్ళకి తెలిసిపోతుంది. ఏమయింది, ఏమీ పర్వా లేదు. అంతేకదా!

రేపు ఒక పిచ్చి డ్రెస్ ఏదో వస్తుంది, వేసుకోవటం లేదా? ఈ బెల్‌బాటమో ఏవో ఉండేవి ప్యాంట్లు, ఇప్పుడవి ఎవడూ వేసుకోవటం లేదు. అప్పుడు అందరూ వేసుకొనే వారు. ఏంటిట అందులో? కానీ ప్రాణాయామం చేసుకొంటూ నడిస్తే చాలా మంచిది. మీరేం సిగ్గుపడక్కర్లేదు, దానికేం ఉంది, ముక్కు గోక్కుంటున్నారు అనుకుంటారు.

- మీ పిచ్చి కాని, అసలు మిమ్మల్నెవడూ చూడడు.
- మీకు చాలా పిచ్చి ఎక్కడుంది అంటే, అందరూ మిమ్మల్నే చూస్తున్నారని. <u>ఎవడూ చూడడు మిమ్మల్ని.</u>

ఎందుకు చూస్తారు మిమ్మల్ని?

వాళ్ళ గొడవలు వాళ్ళకున్నాయి. అర్థమయిందా?

అంచేత చేస్తే చేయండి, నేనేం కాదనలేదు కాని, నా కోరిక ఏమిటంటే, డీప్ బ్రీతింగ్ ఇక్కడ మీకు అలవాటు అయిపోవాలి. అది అలవాటవకపోతే నేను ఎంత చెప్పినా మీరు లోతుల్లోకి వెళ్ళరు. సబ్జెక్ట్ మీకు అవగాహన కావాలి అంటే డిప్ బ్రీతింగ్ చేయాల్సిందే.

- అందుకే మన వాళ్ళు ఏ సీరియస్ పనైనా ముందు ప్రాణాయామంతో మొదలెడతారు.

ఇన్ డెప్త్, లోతుగా పీల్చుకోవాలి. పైపైన ఒకసారి చేసేసి ఆ, ప్రాణాయామం అయిపోయింది అంటే ఏమీ లాభం లేదు. రోజుకి 144 సార్లు మినిమమ్. అది అధమ ప్రాణాయామము అని పుస్తకాల్లో వ్రాస్తాడు, అధమము అంటే తెలుసుకదా, పరమ నీచ నికృష్ట ఏదో ఉందే అంత. అంటే నువ్వేం గొప్ప ప్రాణాయామాలేం చేసేయటంలేదు.

రోజుకి 21600 సార్లు చేస్తే, ఇట్స్ ఓ.కె.

Spiritualism is hard subject.

(ఆధ్యాత్మికత అంత తేలికేం కాదు బాబూ!)

అంచేత ప్రాణాయామం అర్థమైయింది కదా, అంచేత ఇప్పుడు కూర్చుని ఉన్నారు, మామూలు బ్రీతింగ్ చేయకండి. నా మాటలు వింటూ లోమ విలోమ ప్రాణాయామం లాగించేస్తూవుండండి. ఏంటిట తప్పు? చేయండి. నా మాటలు వింటూ చేసుకుంటూ ఉండండి.

అది అలవాటు అవ్వాలని. అంతకంటే ఇంకేం లేదు. సరే, ఇంకా?

**న్యాసము అంటే ఏమిటి?**

మంచి ఐడియాస్ ఉన్నాయి.

ఎలా చేయాలో తెలిసింది.

కానీ దాన్ని ఆచరణలో పెట్టవు.

- న్యాసము అంటే ఐడియాస్‌ని ఆచరణలో పెట్టటం.

చేతిద్వారా కాని, కాళ్ళ ద్వారా కాని,

కళ్ళ ద్వారా కాని, చెవుల ద్వారా కాని, న్యాసంలో మనకు తెలిసిన జ్ఞానాన్ని ఆచరణలో పెడతాం.

సాధారణంగా పరీక్ష రోజుల్లో మీకు ఉండే టెన్షన్ ఉంటుందే, ఆ టెన్షన్ ఈ రోజుల్లో మీరు తెచ్చుకుంటే పరీక్ష రోజుల్లో టెన్షనుండదు. అప్పుడు నువ్వు టెన్షన్ పడినా ఏం చేయలేవు. It is a cyclic process కదా! అంచేత ఇప్పుడు మీరు చదువుకోవటం అలవాటు చేసుకోండి. ఎందుకు <u>టైమ్</u> వేస్ట్ చేసుకోవటం?

"సెలవలు మాస్టారు?"

దేనికి సెలవలు? దేనికీ సెలవల్ లేవ్. భోజనానికి నువ్వు సెలవు ఇచ్చిన రోజు, నువ్వు చదువుకీ సెలవిచ్చుకో. అదీ కండిషను.

దానికెప్పుడూ మనం సెలవు ఇవ్వం.

జ్వరంగా ఉన్నా, డాక్టరు తినొద్దన్నా మానం. బాబూ నువ్వు తినొద్దు, డయాబెటిస్ పెరిగిపోతుంది అంటాడు. నేనదే తింటాను. తరవాత డాక్టరు నన్ను తిడతాడు, ఏం లాభం? సలహాని ఆచరణలో పెట్టలేదుగా!

అంచేత ఆ యాంగిల్లో న్యాసము. కానీ, ఇప్పుడు చెప్పినదంతా మీరు ఆచరణలో పెట్టాలి.

- నేను జనరల్ టెక్నిక్స్ చెప్పాను. మీ స్పెసిఫిక్ ప్రాబ్లమ్స్‌కి ఏ పుస్తకాలు చదువుకోవాలి, ఎలా చదువుకోవాలి, ఏం చేయాలి అనేది అలోచించుకోండి.

**మీకో లక్ష్యం ఏర్పరచుకోమని చెప్పాను కదా,**

లక్ష్యాలేం మార్చేసుకోకండి.

ఇప్పుడున్న లక్ష్యాలు అలాగే ఉంచుకోండి.

కుటుంబంలో మీరు ఎలా జీవిస్తున్నారో అలాగే జీవించండి.

బట్ రెస్పాన్సిబులిటీ మీరు తీసుకుంటారు కనుక, ఇదేంటి సడన్‌గా వీడు ఇలా మారిపోయాడు అనే ఫీలింగ్ రావాలి మనుష్యులకి.

"వాళ్లేదో అంటారు, వాళ్ళు వెక్కిరిస్తారు మమ్మల్ని."

వెక్కిరించనీ. మంచి పని చేస్తున్నప్పుడు వెక్కిరిస్తే ఏమవుతుందిట?

- ప్రతీ మంచి పని చేసే వాళ్ళని ముందు అందరూ వెక్కిరించిన వాళ్ళే.

-- అల్, ఈ సంఘ సంస్కర్తలు ఉన్నారే, వీళ్ళందర్నీ ఏడిపించలేదా మనుష్యులు?

వాళ్ళని తిట్టారు.
తరవాత వాళ్ళని మహనీయులన్నారు.

మనల్ని మహనీయులు అంటారో, అనరో మనకి అనవసరం. కాని మీరు రెస్పాన్సిబులిటీ తీసుకోవటం మీ ఇళ్ళ నుంచి మొదలెట్టండి.

తమ్ముళ్ళు ఉండొచ్చు, పిల్లలు ఉండొచ్చు, ఇంట్లో వాళ్ళకి మీరు కొంచెం ఫ్రీ టైమ్ ఇవ్వచ్చు. అమ్మకి వంటలో సాయం చేయొచ్చు. నాన్నకి ఆయన ఆఫీసు పనుల్లో సహాయం చేయొచ్చు.

"నాకు బోరు!"

- బాధ్యత తీసుకున్నప్పుడు ఇంక బోరేం ఉండదు. బాధ్యత లేనప్పుడే బోరు.

పిల్లవాడికి ఫీజు కట్టాలి. ఎక్స్‌ట్రా పని చేస్తాడు తండ్రి. బోర్ అనడే! ఇంకా దొరకలేదని ఏడుస్తాడు. నేను ఇంకా కష్టపడతాను అంటాడు.

**ఆయన ఎంచేత కష్టపడగలుగుతున్నాడు?**
బాధ్యత స్వీకరించాడు కనుక.

- అంచేత మీరు బాధ్యత స్వీకరించిన మరుక్షణం ఏమవుతుంది అంటే,
  అసలు మీ జీవితాలు మారిపోతాయి.

-- మీకు ఫ్రీ టైమ్ ఉండదు. ఫ్రీ టైమ్ ఉండకూడదు.
-- ఫ్రీ టైమ్ ఉందంటే, మీకు బాధ్యత లేదు.

చాలా జాగ్రత్తగా చూసుకోండి.

అర్థమయింది కదా! ప్రాణాయామం చేయటం మాత్రం మానకండి. అది అలవాటవటం లేదు. నేను ఎన్నేళ్ళ బట్టి చెప్తున్నానమ్మా భువనా ఇది?

కాని నిరాశ చెందవద్దు.

**ఎంచేతంటే,**

అంత ఈజీగా మార్పు వచ్చేస్తే చాలా ప్రమాదం. అందరూ గొప్పవాళ్ళు అయిపోతారు. ఒద్దు మనకి. అందరూ గొప్పవాళ్ళు అయిపోతే ఎట్టా? మనమే గొప్పవాళ్ళం అవుదాం. మనమే గొప్పవాళ్ళం అవ్వాలంటే మనమే కష్టపడదాం. సరేనా! నెక్స్‌ట్.

**నెక్స్‌ట్ టాపిక్ ఏమిటి?**

ఐడియల్!

దీనిని వర్క్‌షాప్‌లాగా కాస్త డిస్కస్ చేద్దాం.

నీ ఐడియల్ ఎవరమ్మా? నిర్ణయించుకొన్నావా? ఐడియల్ ఎవరో పేరు చెప్పు.

ఒక ఐడియల్ ఉండాలమ్మా నీకు.

**ఇప్పుడు ఒకటి చాలా జాగ్రత్తగా గుర్తుంచుకో,**

ఒక శిల్పి బొమ్మ చెక్కుతున్నాడు. చెక్కేటప్పుడు ఏం చేస్తాడు? మొత్తం చెక్కేయడు. కొంచెం చెక్కేక అటు నించొని చూస్తాడు, ఇటు నించొని చూస్తాడు.

**ఎందుకు చూస్తాడు?**

అనుకున్నట్టుగా ఉందో లేదో అనే
ఒక ఐడియల్ ఉందక్కడ.

నీ ఐడియల్‌కి దరిదాపుల్లో ఒకళ్ళో ఇద్దరో ఉండి ఉంటారుకదా! అలాంటి వాళ్ళవి పేర్లుండాలి క్లియర్‌గా. అవి రెడీ రిఫరెన్స్.

**అందుకే నేనేం చెప్తాను,**

చివరికి నువ్వే ఆ స్థితికి వెళ్ళిపోతే నీ జీవితం ఎలా ఉంటుందో అది వ్రాసుకోమంటున్నాను. నువ్వే ఐడియల్‌వి. ఇంకొకళ్ళని ఐడియల్‌గా పెట్టుకోమనటం లేదు. కానీ మీకు రిఫరెన్సు ఉండాలి కదా! లేకపోతే ఎదగలేం మనం. అంచేత పెట్టుకో ఎవర్నో ఒకర్ని.

పోనీ మీ ఐడియల్ దినచర్య ఎలా ఉంటుందో

చెప్పు. ఎన్ని గంటలకి నిద్రలేస్తావు? ఏదో ఒకటి వేసుకొని ఉంటావుకదా!

**(ఒక పార్టిసిపెంట్ గాంధీగారి టైమ్‌టేబుల్ పాటించదల్చు కున్నాను అన్నప్పుడు)**

మరి గాంధీగారి టైమ్‌టేబుల్ అంటే, నువ్వు పొలిటికల్ లీడరువి అవ్వాలి. అదా నీ లక్ష్యం?

మరి అది తప్పు కదా!

రాంగ్ ఛాయిస్. అంతేగా!

నిజమైన పొలిటికల్ లీడర్, ఆదర్శవంతమైన పొలిటికల్ లీడర్ అయితే, గాంధీగారినే ఐడియల్‌గా పెట్టుకోవాలి. ఆయన పేరు చెప్పుకొనే కదా, ఓట్లు సంపాదించుకొంటున్నాడు. కాదా! వాడు ఎలా జీవిస్తేనేం, నా ఆదర్శం గాంధీ అని చెప్పుకొంటున్నాడు. కాదా?

మరి గాంధీగారు పొలిటికల్ లీడరు కాదని మళ్ళా నీకెందుకు డౌటొచ్చింది? ఈనాడు పొలిటికల్ లీడర్సు అలా లేరు కనుక. కానీ, పొలిటికల్ లీడరు "నా ఆదర్శం గాంధీ" అని కూడా అనటం లేదు వాడు.

**వాడేం అంటున్నాడు,**

"నేను గాంధీనే" అంటున్నాడు.

**అంటే ఏమిటి?**

వాడు ఆయన్ని ఆదర్శంగా పెట్టుకున్నాడు.

ఆదర్శంగా పెట్టుకొంటేనే అలా ఓట్లు వచ్చేస్తే, నిజంగా అయితే ఏం అవుతాడో?

ఐడియల్ ఎందుకు పెట్టుకోమంటున్నానో అర్థమైందా? అంచేత గాంధీగారి టైమ్‌టేబుల్ ఉండాలంటే నీకు పొలిటికల్ యాంబిషన్స్ ఉండాలి.

**(ఇంకొక పార్టిసిపెంట్ స్పిరిట్యువల్ లైఫ్ ఆదర్శం అన్నప్పుడు)**

- స్పిరిట్యువల్ లైఫ్ మీకు వద్దన్నానుగా!
  మీకు స్పిరిట్యువల్ లైఫ్ అంటే అవగాహన లేదు.
- ఎందుకు లేదని చెప్తున్నానంటే,

-- భౌతికమైన జీవితాన్ని పరిపూర్ణంగా జీవించేస్తున్న వ్యక్తికి స్పిరిట్యువలిజమ్ కావాలి.

ఒక రాజకుమారుడికి స్పిరిట్యువలిజమ్ కావాలి.

- అందుకే మన అవతారపురుషులు అందరూ రాజులే.

-- అడుక్కుతినే వాడెవడూ అవతారపురుషుడు అవలేదు. కారణం అది.

- స్పిరిట్యువలిజమ్ అంటే మీకు చాలా ఆషామాషీగా ఉంది.

షేపులు మారిపోతాయక్కడ.

- భౌతికజీవితంలోనే సక్సెస్ కాలేనివాడు,
  స్పిరిట్యువల్ లైఫ్‌లో ఏమాత్రం సక్సెస్ కాలేడు.

అసంభవం అది!

**ఎంచేతంటే,**

ట్రిమండస్ విల్ పవర్ కావాలక్కడ.

ఏకాగ్రత!

ఏది ఆ ఏకాగ్రత మనకి?

**ఇప్పుడు నేను చెప్తానే,**

ఈ పాయింట్సు వల్ల ఏకాగ్రత వస్తుంది.

- అంచేత స్పిరిట్యువల్ ఐడియాస్
  వద్దు, వద్దు, వద్దు
  అని చెప్పాను.

**ఎందుకంటే,**

స్పిరిట్యువల్ ఐడియాలంటే ఏమిటో మీకు తెలీదు.

రాముడికి, కృష్ణుడికి ఏమిటి తేడా?

కానీ ఐ స్పెషలిస్ట్‌కి, థ్రోట్ స్పెషలిస్ట్‌కి తేడా ఏమిటో మీకు తెలుసుకదా!

ఇక్కడ మీకు తేడా స్పష్టంగా తెలుస్తోంది?

అక్కడ ఎందుకు తెలియటం లేదు?

- మీకు సబ్జెక్ట్ తెలీదు.
  సబ్జెక్ట్ తెలీక అంతా ఒకటే అనుకొంటున్నారు.
- అంతా ఒకటే ఎందుకవుతుంది?
  అంతా ఒకటే కాదు, చాలా డీప్ సబ్జెక్ట్ అది.

అసలు ఈ ప్రయత్నం అంతా దాని కోసమే.

మిమ్మల్నేం కోటీశ్వరుల్ని చేయాలని నా కోరిక కాదు.

❀ జీవితంలో మీరు అవగాహన పెంపొందించుకొని, పరిపూర్ణమైనటువంటి వ్యక్తులుగా జీవించగలిగితేనే స్పిరిట్యువలిజమ్.

-- లేకపోతే స్పిరిట్యువలిజమ్ ఎందుకూ పనికిరాదు. నవ్వుల పాలు అవుతుందంతే.

☝ రామకృష్ణ మిషన్‌లో ఇంకొక వివేకానంద ఏడి? అందరూ కాషాయ బట్టలు కట్టుకొని అడుక్కుతినే వాళ్ళే.

-- శిరిడి సాయి భక్తుల్లో ఇంకో శిరిడిసాయి ఏడి? అందరూ ఆయన్ని పట్టుకొని పీక్కుకు తినే వాళ్ళే.

**ఎంచేత?**

ఆయనేం చేశాడో తెలియదు.

☝ ఆ ఆదర్శాలు మీకు అర్థం కావు.
అవి అతి మానవ ఆదర్శాలు.

-- ముందు మీరు మానవ ఆదర్శాలను పట్టుకోండి. మీకు అవగాహన ఉన్నటువంటి ఆదర్శాలను ముందు పాటించండి.

టైమ్ వేస్ట్ ఎంత చేస్తున్నారు మీరు?

**ఇక్కడ ఎంత టైమ్ వేస్ట్ చేస్తున్నారు?**

❀ టైమ్‌ని చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని చెప్పే క్లాసులో టైమ్ వేస్టయిపోతోంది.

-- మరి ముందు అక్కడ్నుంచి బయటపడండి. అదీ నేను చెప్పేది. అందుకని ఈ యాంగిలు.

**అందుకే మొదటి క్లాసులోనే చెప్పాననలు,**

అసలు స్పిరిట్యువల్ ఆదర్శాలు అవీ పెట్టుకోవద్దు.

సమాజానికి మీరు సేవ చేయకండి.

☝ ముందు సమాజం నుంచి మీరు లబ్ధి పొందండి.
తరవాత సమాజానికి ఇద్దురు గాని.

-- ముందు సమాజంలో ఉన్నటువంటి వనరులే మీరు ఉపయోగించుకోలేకపోయినప్పుడు,

మీరు సమాజానికి ఏం ఇవ్వగలరు?

నీ ఆదర్శం ఏమిటమ్మా?

**(ఆ పార్టిసిపెంట్ పూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య తన యొక్క ఆదర్శం అన్నప్పుడు)**

నువ్వు శ్రీరామశర్మ ఆచార్య అయిపోయావు.

ఈ క్షణం నుంచి నీ టైమ్ టేబుల్, ఏదో ఒక టైమ్ టేబుల్ వేసుకొని ఉంటావుకదా! ఒకరోజు శ్రీరామశర్మ ఆచార్యలాగా ఎలా జీవిస్తావో చెప్పు?

**(పార్టిసిపెంట్ ఉదయం లేవగానే ఆత్మబోధ చేసుకుంటాను అన్నప్పుడు)**

శ్రీరామశర్మ ఆచార్యకి ఆత్మబోధ అవసరమా?

నువ్వు చేసుకొనేది అడగలేదు నేను.

నువ్వు శ్రీరామశర్మ ఆచార్యవి అయిపోతే నీకు ఆత్మబోధ అవసరమా? ఎందుకవసరమవుతుంది?

He has realised himself as a soul.

ఇంకేం బోధ?

అందుకోసం. ఎందుకు నేను టైమ్‌టేబుల్‌కి ఆ కండిషన్ పెట్టానో మీకు అర్థమయిందా?

❀ ఆ స్థితికి వెళ్ళిపోయాక కూడా మీరు ఈ స్థితిలో ఉన్నట్లే టైమ్‌టేబుల్ వేసుకుంటారు.

చాలామంది అంతే. అందుకే మీరు ఈ తప్పు చేస్తారని ఆ రోజు చెప్పలేదు.

☝ మీరు ఆ స్థితికి వెళ్ళిపోయాక అది చేయరు.

-- కాలేజి స్టూడెంటు టీచర్ అయిపోయాక, కాలేజీ స్టూడెంట్‌లాగ టైమ్‌టేబుల్ వేయడు. లెక్చరర్‌లాగా టైమ్‌టేబుల్ వేస్తాడు.

❀ ఆ మానసికస్థితి మారితే చాలు,
మీరు ఆ స్థితికి వెళ్ళిపోతారు.

అంచేత ఆత్మబోధ అవసరం ఉండదు.

He knows what he is. అంచేత ఆత్మబోధ బదులు ఆయన ఇంకోటేదో చేస్తాడు.

సరే, అది తరవాత చూద్దాం.

నెక్స్ట్ ఏం చేస్తావ్? కాని ఇలా క్రిటిసైజ్ చేస్తున్నాను అనుకోకు. ఆ భావన మీకు అర్థమవ్వాలి. నెక్స్ట్,

**(గురుదేవులు శ్రీరామశర్మ స్నానం)**

కానీ, ఆయన స్నానానికి, మన స్నానానికి ఏమైనా తేడా ఉంటుందనుకుంటున్నావా, ఉంటే ఎలా ఉంటుంది తేడా? స్నానం చేస్తున్నప్పుడు ఆయనేం చేయగలుగుతాడు, మనం ఏం చేయలేకపోతున్నాం?

ఆయన పుస్తకాలు బట్టే చెప్పేది. నాకూ తెలీదు. ఆయన పుస్తకాలను బట్టి ఆయన స్నానం చేస్తున్నప్పుడు నీటిని ఎలా ఉపయోగించుకొంటాడు అనుకొంటున్నావ్? ఆయన పుస్తకాల్లోనే వ్రాశాడు.

❀ నీటిలో "హవ్యవాహ, కవ్యవాహ" అనేటటువంటి శక్తులు ఉంటాయి. వాటిని ఉపయోగించుకున్నవాడు అమరుడైపోతాడు.

**అంచేత ఇప్పుడు ఏమయింది?**

మనం ఆ స్థితికి వెళ్ళాలి.

స్నానం చేస్తున్నప్పుడు హవ్యవాహ, కవ్యవాహ అనేటటువంటి విద్యుత్తును ఉపయోగించుకోవాలి అంటే, ఇప్పుడు ముందు లైబ్రరీకి పరిగెట్టాలి.

ఈ హవ్యవాహ అంటే ఏమిటో తెలీదు, కవ్యవాహ అంటే ఏమిటో తెలీదు. పోనీ సైంటిఫిక్ పుస్తకాల్లో ఆ పుస్తకాలు ఉన్నాయా అంటే లేవు. ఎక్కడ వెతుకుతాం? కచ్చితంగా ఆయన పుస్తకాల్లోనే ఎక్కడో ఉంటుంది.

మీకు అర్థమయిందా ఆ టైమ్‌టేబుల్ ఉపయోగం, ఆయనలాగే జీవించడం వల్ల ఈ పాయింట్స్ ఎలా దొరుకుతాయో? నెక్స్ట్!

**(గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య పూజావిధి)**

**పూజావిధి ఆయనకి అవసరమా?**

ఆయనకెందుకు పూజలు?
మరేం చేస్తాడాయన?

ఆయన సాధన చేసినప్పుడు చేసిన పూజావిధి అది. నువ్వు టైమ్‌టేబుల్ వేశావ్, కరెక్టేనమ్మా! ఇప్పుడు అర్థమయిందా? ఇప్పుడు రీ రైట్ చేసుకోండి.

☞ మీరందరూ కూడా టైమ్ టేబుల్ వేసుకొనేటప్పుడు ఈ కరెక్షన్ చేసుకోండి.

మీరు ఎదిగిపోయారు.
మీరు ఆ స్థితికి వెళ్ళిపోయారు.

**ఇంక పూజెందుకు? జపాలెందుకు?**

✺ **అందుకే ఆయనకేం చెప్తున్నాం,**

-- "రాత్రి నిద్ర అంతా ఉపాసన,
పగలు అంతా ఆరాధన అనే సాధనా పద్ధతిని నేర్పిన మహనీయునికి నమస్కారము."

అంచేత, నిద్రపోతేనే ఉపాసన. మెలకువగా ఉంటే ఆరాధన అని ఆయనే చెప్పుకున్నాడుగా? మరి అది మనకి ఇప్పుడు ఎలా అర్థమవుతుంది? అర్థమవదు.

❀ అంచేత నీకు ఆ ఐడియల్ ఎప్పుడైతే పెట్టుకున్నావో, నువ్వు ఎటు కష్టపడాలో అర్థమవుతుంది. అంచేత ఇంక నువ్వు అది ఆలోచిస్తావు.


అందుకు ఐడియల్స్ పెట్టుకోమనేది.
నువ్వు ఆ ఆదర్శాలుగా మారిపోవాలి.
ఇలా కరెక్ట్ చేసుకోండి.

స్వస్తి.



# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - 6

## సరిచేసుకోవాల్సిన డిఫాల్ట్



- డిఫాల్ట్ అంటే మీ సహజస్థితి
- ఉత్సాహం తగ్గితే, మీరు డిఫాల్ట్‌లో ఉన్నారని అర్థం
- రేపు మారతానంటే, మీరు కచ్చితంగా మారరు
- కలలు 6 నెలల ముందు మీ జీవితంలో రాబోయే మార్పుల్ని చెప్తాయి
- ఇతరులకి నువ్వేం చెప్పవు, నీ లైఫ్ చెప్తుంది
- మీరు మారలేదనుకోండి, నేను చేసిన ఇంకొక ప్రయత్నం గంగలో దిగింది అనుకుంటాను
- ఇంట్రస్ట్ ఉంటే నిద్ర అదే కంట్రోలయిపోతుంది
- మీ టైమ్ వేస్ట్ చేసే వాళ్ళు సూపర్ దొంగలు
- బాధ్యత తీసుకున్న వాళ్ళే అవతారపురుషులు
- శారీరక శ్రమకు భయపడే వాడు రిచ్ కాలేడు

కంప్యూటర్ టెక్నాలజీలో డిఫాల్ట్ సిస్టమ్ అనే పేరు ఎంతమంది విన్నారు? వినకపోయినా దాని మీనింగ్ ఏమిటి? డిఫాల్ట్ అంటే ఇంగ్లీషులోని ట్రూ ట్రాన్స్‌లేషన్ మీనింగ్ కాదు. అందుకే కంప్యూటర్‌లో డిఫాల్ట్ సిస్టమ్ అంటే ఏమిటి అన్నాను.

### డిఫాల్ట్ సిస్టమ్ అంటే,

మీరు సహజంగా ఉండే స్థితి. సహజస్థితి.

ఇప్పుడు కంప్యూటర్‌ని ఓపెన్ చేసి మీరు ఏదో టైప్ చెయ్యాలనుకుంటున్నారు. టైప్ చెయ్యాలంటే, దానికి అనేక ఫాంట్స్ ఇస్తాడు. పెద్దక్షరాలా, చిన్నక్షరాలా, వంకర టింకరగా ఉండేవా, వేవీగా ఉండేవా, అలాగ రకరకాలైన పేర్లు ఉంటాయి. ఒక 40, 50 రకాలైనటువంటి ఆ ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్క్రిప్ట్స్, వంకరగా ఉండేవి, ఇటాలిక్‌లో ఉండేవి, బోల్డులో ఉండేవి ఉంటాయి. అవన్నీ ఒకేసారి టైప్ అవ్వవుగా! అంచేత మీకు నచ్చింది ఏదో ఒకటి డిఫాల్ట్‌లో పెట్టుకుంటామంటాం.

### డిఫాల్ట్‌లో పెట్టుకోవటమంటే అర్థమేమిటి?

* నేను ప్రత్యేకంగా ఏదీ చెప్పకపోతే, ముందే నేను పెట్టుకున్న ఆ డిఫాల్ట్ స్టయిల్‌లో ఓపెన్ అవుతుంది.

దాన్ని ప్రత్యేకంగా మారిస్తే తప్ప మారదది.

అర్థమైందా లాజిక్!

దాన్ని డిఫాల్ట్ సిస్టమ్ అంటారు.

❋ దానిని జాగ్రత్తగా గుర్తుంచుకుంటే మీ జీవితాల్ని మార్చటానికి ఏం చెయ్యాలో మీకే అర్థమైపోతుంది.

కంప్యూటర్ల యుగం అనేది అందుకు.

☝ కంప్యూటర్స్ మనకు చాలా చెప్తాయి.

-- ఆ చెప్పేదేమిటో మీరు అర్థం చేసుకుంటే, మీ జీవితాలు మార్చుకోవటానికి చాలా సింపుల్ టెక్నిక్స్ మీకు దొరుకుతాయి.

**డిఫాల్ట్ సిస్టమ్ అంటే,**

కంప్యూటర్‌లో మీరు ఒక ప్రోగ్రామ్ ఓపెన్ చెయ్యగానే సాధారణంగా ఒక విండో ఓపెన్ అవుతుంది. అంటే పుస్తకంలో ఒక పేజీ ఓపెన్ అవుతుంది. మనం కూడా ఎప్పుడూ ఏదో ఒక పుస్తకాన్ని చదువుతూ ఉంటామనుకోండి, మనకి నచ్చిన ఛాప్టర్, నచ్చిన పేజీని చాలా సార్లు తెరుస్తూ ఉంటాం. చివరికి సాధారణంగా ఆ పుస్తకం అలా తెరవగానే ఏమొస్తుంది?

ఆ పేజీయే వస్తుంది. దాన్ని డిఫాల్ట్ అంటాం.

కానీ ఆ పేజీలోనే మనం ఉండాలని రూల్ ఉందా ఎక్కడైనా? ఉండకూడదంటే ఏం చెయ్యాలా పేజీని?

పేజీ మార్చటమే.

పేజీ మారుస్తాం. కానీ చాలా సార్లు దాని ముందు పేజీయే తీస్తున్నాం కదా, అంచేత గబుక్కున ఏ మంచినీళ్ళు త్రాగడానికో దేనికో వెళ్ళి వచ్చి, ఆ పుస్తకం తెరిస్తే ఏమౌతుంది మళ్ళా? ఆ పేజీయే వస్తుంది.

భావం అర్థమైందా పూర్తిగా?

❋ అందువల్ల, మనం మారాలి అనుకుంటున్నాంకాని, మనం ఒక సిస్టమ్‌కి అలవాటు పడిపోయాం.

☝ ఒక సిస్టమ్‌కి అలవాటు పడిపోవటం వల్ల ఏమౌతుంది? మీరు కాస్త జాగరూకతతో ఉండకపోతే, మళ్ళా డిఫాల్ట్‌లోకి వెళ్ళిపోతారు.

అంటే మళ్ళా ఇది వరకు ఎలా ఉన్నారో అదే అవుతారు.

"మరి మేం ప్రయత్నం చేశాం, మారలేదు!"

☝ నువ్వు ప్రయత్నం చెయ్యలేదు.

ప్రయత్నం చేశాం అనకండి మీరు.
చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

☝ ప్రయత్నం చేశాక, మారకుండా ఎలా ఉంటారు? అసలా మాటకి అర్థం లేదు.

"నేను ప్రయత్నం చేశాను, జరగలేదు!"

జరగకుండా ఎందుకు ఉంటుంది?

ఆలస్యం అవ్వచ్చు, అవరోధాలు రావచ్చు,
అది వేరే విషయం.

❋ కానీ అవరోధాలు వస్తున్నాయంటేనే అర్థం ఏమిటి?
నువ్వు ప్రయత్నిస్తున్నావని కదా!
<u>ప్రయత్నించకపోతే అవరోధాలే రావు.</u>

**అంచేత ప్రయత్నం చేసేవాడు నాతో ఏం చెప్తాడంటే,**

"అసలు ప్రయత్నం చెయ్యకుండా ఉన్నవాళ్ళు చాలా హాయిగా ఉన్నారండీ" అని.

☝ ప్రయత్నం చెయ్యకపోతే నువ్వు కూడా హాయిగానే ఉంటావు. కానీ, ఆ హాయి డిఫాల్ట్ సిస్టమ్.
<u>ఆ హాయికి విలువ లేదు.</u>

ఆ డిఫాల్ట్ అనే పదాన్ని చాలా బాగా అర్థం చేసుకోండి. అది మీరు ఎప్పుడైనా మర్చిపోతే డిఫాల్ట్‌లోకి వెళ్ళిపోయారన్నమాట.

☝ మీ మూడ్ పాడైపోయిందనుకోండి,
ఉత్సాహం తగ్గిందనుకోండి,
ప్రక్కవాళ్ళు చెప్పుడు మాటలు మీరు విన్నారనుకోండి,
అంటే మీ సిస్టమ్ ఎందులో ఉందన్నమాట,
డిఫాల్ట్ సిస్టమ్‌లో ఉందన్నమాట.

**మరి మీ సిస్టమ్ ఎలా ఉండాలి?**

మీరు అనుకున్నటువంటి సిస్టమ్‌లోకి మారాలి.

కదా! మీరనుకున్నటువంటి సిస్టమ్‌లోకి మారితే, ఎదుటివాడు ఏమన్నా మీరు వినకూడదు అని కదా మీరు పెట్టుకున్నారు. మరెందుకు వింటున్నారు?

"వాళ్ళు వినటం లేదండి, వాళ్ళలా అంటున్నారండి."

వాళ్ళెవరు మనకి చెప్పేది?

చాలాసార్లు, చాలామంది నాకు చాలా ఉచిత సలహాలు ఇస్తూ ఉంటారు, రకరకాలైనటువంటి సలహాలు. ఆ సలహాలు ఇచ్చినపుడు నేను ఒకటే అంటాను, "నువ్వు నాకు ఇచ్చావు, నేను విననయ్యా! ఇంకా ఏమన్నా చెప్ప దలచుకుంటే చెప్పేయి! గ్యారంటీగా నేను వినను."

మీరు అది చెప్పగలగాలి.
అలాగని మీరు మొండిగా అనటం మూర్ఖత్వం.
చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

* జీవితాన్ని మార్చుకునేటప్పుడు ఇతరుల సలహాలు వినొద్దు అని నేను అనటం లేదు.
-- ఇతరుల సలహాలలో మీకు ఉపయోగపడేదేమైనా ఉంటే, దానిని మాత్రమే తీసుకోండి.

మూర్ఖత్వం ఎలా ఉంటుందో, దానికి ఉదాహరణ ఇస్తాను. దీనికి అనేక ఉదాహరణలు ఇలాంటివి మీకు తెలుస్తాయి. కానీ, నేను మాట్లాడుతున్నప్పుడు ప్రతీసారి ఆ ఉదాహరణే ఎందుకిస్తానంటే,

* నేను ప్రతి రోజూ చెప్తూ ఉంటాను, కానీ ఎన్నిసార్లు చెప్పినా, అందులోంచి మా వాళ్ళు బైట పడటం లేదు.

లాస్ట్ టైమ్ నేను హార్ట్ ప్రాబ్లమ్‌తో విజయవాడ రమేష్‌గారి హాస్పిటల్‌లో ఎడ్మిట్ అయ్యాను. పాపం ఆయన ఏదో ఎమ్.డి.డి.ఎమ్. అదీ చేసి, ప్రెసిడెంట్ చేత తన హాస్పిటల్ ఓపెన్ చేయించుకొన్నారు. ఫారిను అదీ వెళ్ళి ఏదో పెద్ద చదువులు ఆయన చదువుకున్నారు.

* ఇంక నన్ను చూడటానికి క్యూ!
ఏం తినాలో, ఏం తినకూడదో వాళ్ళు చెప్తారు.
ఎప్పుడు పడుకోవాలో, ఎప్పుడు పడుకోకూడదో వాళ్ళు చెప్తారు. రమేష్‌గారు చెప్పరు.
-- ఆ డాక్టర్‌గారు ఏమన్నారు, "ఇంకా ఆపరేషన్‌కి నేను టైమ్ చెప్పలేదుకదా, మీరు ఏదైనా తినెయ్యండి."
-- నన్ను చూడటానికి వస్తారు, వాళ్ళు చెప్తారు, "అది తినకూడదు!"
* ఆ అలవాటు, ఆ రోగం ఇప్పటికీ మనలో చాలా మందికి ఉంది. ఏమిటా రోగం అంటే, డాక్టర్ చెప్పింది వినకుండా ప్రక్కవాళ్ళు చెప్పింది వింటాం.

చాలా జాగ్రత్తగా మీ జీవితాలలో చూసుకోండి. డాక్టర్ చెప్పింది వినం. ప్రక్కవాళ్ళు చెప్పింది వింటాం. ఈ డాక్టర్ మంచివాడు కాదండి అని రిక్షా వాడెవడో చెప్తాడు. చాలా సార్లు వాడి మాట మీద, అంత వరకు వెళ్ళి తిరిగి వచ్చినవాళ్ళు నాకు చాలామంది తెలుసు. మూర్ఖత్వం కదా!

ఆ డాక్టర్ ఏదో వైద్యం గురించి చదువుకున్నాడు, అక్కడకి వెళ్ళి ఆయన చేతుల్లో నీ జీవితాన్ని పెట్టావు. ఇంక ఆయన చెప్పినట్లు వినకుండా, ప్రక్కవాళ్ళు చెప్పినట్టు విని, ఆయన మందు పని చెయలేదంటే?

ఆయన ఏదో డోసేజ్ ఇస్తాడు. చాలా మంది మూర్ఖత్వంగా చేసే తప్పులు గురించి చెప్తున్నాను. నాకు వాళ్ళు సలహాలిచ్చారని నేనేం అనటంలేదు. డాక్టర్ రోజుకి ఏదో 3 సార్లనో, 4 సార్లనో వేసుకోమని ప్రిస్క్రిప్షన్ ఇస్తాడు. "సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయండి, నేను ఒకసారే వేసుకుంటాను."

**అంతకాడికి నువ్వు డాక్టర్ దగ్గరికి వెళ్ళటం ఎందుకు?**

డాక్టర్ దగ్గరికి వెళ్ళాక నోరు మూసుకొని ఆయన చెప్పినట్లు విను. లేదా నువ్వు ఆయనతో చెప్పు, ఇలా నాలుగు సార్లు వేసుకుంటే నాకు ఈ ఇబ్బంది ఉందండి, ఓవర్ హీట్ చేస్తుందనో లేకపోతే నాకు వాంతులవుతున్నా యనో, ఏదో నీకు ఇబ్బంది ఉంది కదా. చెప్తే, మార్చాలా అక్కర్లేదా అనేది ఆయనే చెప్తాడు.

నువ్వే మార్చేసుకున్నావనుకో, నువ్వే మానేశావ నుకో, అప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్ళటం ఎందుకు?

☝ అదే మూర్ఖత్వం ఇక్కడ కూడా చేస్తాం మనం. అందుకు చెప్పింది డిఫాల్ట్ సిస్టమ్ అని.

**మన అలవాటు ఏమిటంటే,**

ఇతరులు చెప్పింది వినటం.

ఆ ఇతరులు ఎవరౌతాడు సాధారణంగా?
ఆ సబ్జెక్ట్ మీద అవగాహన లేనివాడు.
'గాయత్రి' ఆడవాళ్ళు చెయ్యవచ్చా?

**ఎవరు చెప్పాలి మనకది?**

* రిక్షావాడో, కూలివాడో, లేకపోతే గాయత్రీ మంత్రం అంటే ఏమిటో తెలియని వాళ్ళు చెప్తారు.

"ఏం పర్వాలేదయ్యా, నిప్పులో చెయ్యి పెట్టెయ్!" అన్నాను అనుకో, పెట్టవ్!

② కానీ, ఒకవేళ శ్రీరామశర్మ ఆచార్య, శిరిడి సాయి లెవెల్‌లో వ్యక్తి ఎవడైనా పెట్టమన్నాడనుకో, కొంచెం ఆలోచిస్తావు నువ్వు. "ఏమో!"

**ఎంచేత?**

వాళ్ళ దగ్గర ఉన్న శక్తులు మనకు తెలుసు. కదా!

- అలాగే ఇక్కడ కూడా మీకు నేను ఇచ్చే సలహాలను గురువు యొక్క సలహాలుగా కళ్ళు మూసుకుని పాటించకండి. కామన్‌సెన్స్ యాస్‌పెక్ట్ చూసుకోండి.

**కామన్‌సెన్స్ యాస్‌పెక్ట్‌లో నేనేం చెప్తున్నాను,**

మీకు మారాలని ఉంది.
రేపు మారతాను అన్నారనుకోండి,

మీరు కచ్చితంగా మారరు.

ఇంక అది అసంభవం!

సిగరెట్లు మానలేని వాళ్ళు, మానగలిగే వాళ్ళకి తేడా నా జీవితమే పెద్ద ఉదాహరణ అని చెప్తున్నాను కదా! పబ్లిక్ మీటింగ్స్‌లో కూడా నేను సిగరెట్ కాలుస్తూ చెప్పేవాడిని. వింటే వినండి లేకపోతే మీ ఖర్మ అనేవాడిని. దాచుకునే వాడిని కాదు.

నాకు అది అలవాటు!
మీతో దాచాల్సిన పనేం ఉంది?

నేను గోడ వెనకాతలకి వెళ్ళి త్రాగాల్సిన అవసరం ఏం ఉంది? నేను చెప్పే విషయాలు మీకు నచ్చితే, మీరు విషయాలు కోసం రండి.

వీడు సిగరెట్ త్రాగుతున్నాడు కనుక వీడు చెప్పిన విషయాలు వినకూడదు అనుకున్నాం అనుకోండి, అప్పుడు తప్పు ఎవరిది?

డాక్టరే, చాలా పెద్ద డాక్టరే, కేన్సర్ స్పెషలిస్టే, కాని వాడు సిగరెట్ త్రాగుతున్నాడు. కాని వాడు ఏం చెప్తున్నాడు మనకి? అప్పుడు ఏం చెయ్యాలి మనం? నువ్వు త్రాగుతున్నావు కదా అంటావా? ఇక్కడా అంతే. కామన్‌సెన్స్ యాస్‌పెక్ట్ అంటే అర్థమైందా ఏం చెప్తున్నానో నేను?

అంచేత సిగరెట్ మానెయ్యాలి! ఎప్పట్నుంచి మానెయ్యాలి? ఈ క్షణం నుంచి మానెయ్యాలి. సిగరెట్ బదులు మీరు ఏం బ్రాకెట్స్‌లో పెట్టుకోవాలి? నేను సిగరెట్ అనే ఉదాహరణ మామూలుగా ఇచ్చాను.

**మీరు ఏం చెయ్యాలి,**

ఇది వరకు ఉన్నటువంటి డిఫాల్ట్ సిస్టమ్‌లో మీ అలవాట్లు ఉన్నాయే, ఎందుకూ పనికిరాని అలవాట్లు. ఆ అలవాట్లని ఎప్పుడు మానెయ్యాలి?

ఈ క్షణం నుంచి మీరు మానెయ్యాలి.

- తక్షణమే మానలేదు,

మీరు మారరు!

- ఎంత గొప్ప విషయాలు విన్నా,
ఎంత గొప్ప వ్యక్తి మీకు చెప్పినా, మీరు మారరు.

**అంచేత నేను ఇప్పుడు మీకు ఇచ్చిన సలహా ఏమిటి?**

మొట్టమొదట మీరు వచ్చారు. ఏం వినటానికి వచ్చారో మీకు స్పష్టమైన అవగాహన లేకుండా వచ్చారు. అవగాహన రాగానే నేను మీకు ఒక టార్గెట్ ఇచ్చాను.

**ఏం టార్గెట్ ఇచ్చాను?**

ఇప్పుడు మీరు నేర్చుకున్న విషయాన్ని మనం ఒక బుక్‌గా ప్రింట్ చేస్తాం.

**బుక్ ప్రింట్ చేశాక, నేను ఏం కండిషను పెడుతున్నాను?**

ఆ బుక్ యొక్క ప్రచారము, సేల్సు మీవే.
దాంట్లో వచ్చే లాభాలు మీవే.

చూసుకోండి ఇంక, ఇవాళ సాయంత్రానికి అయిపోవాలి. Written By Group Of Rich Psychologists. First attempt. అదీ మీరు చెయ్యాల్సింది.

కష్టపడ్డారు, ఆ కష్టానికి ఫలితం మీకే రావాలి.
అహంకారం కాదది.

* ఆ పిచ్చిని మన నెత్తురులో ఎక్కించేశారు.
చాలా విషప్రాయమైనటువంటి పిచ్చి అది.

నువు కష్టపడతావు, నీకు లాభం రాకూడదా?

అదేంటి, నాన్సెన్స్!

నువ్వు ఇంకొకళ్ళకి ఇష్టపడి ఇస్తే అది వేరే విషయం. దానిని అసలు నేను కాదనను.

దానికేం ఉంది, మొత్తం ఇచ్చేయ్.

కానీ, నువ్వు ఇష్టపడి ఇవ్వాలి!

మీరు కష్టపడి పుస్తకం వ్రాశారుకదా! తయారవుతోంది కదా! దాన్ని మీరు బాగా పాలిష్ చెయ్యండి. ఎంచేత? అది పబ్లిష్ అయ్యేది మీ పేరు మీదే. మీ పేరు మీదే పబ్లిష్ చేస్తాందాన్ని. అందుకే మీరు ఇంగ్లీష్‌లో కూడా దాన్ని వ్రాసెయ్యండి. నేను దానిని చూసి, ఎక్కడైనా భావాలు అవీ కరెక్ట్‌గా లేకపోతే కచ్చితంగా నేను దాన్ని పాలిష్ చేస్తాను.

అంచేత, మీరు రాగానే మొట్టమొదట ఇక్కడ్నుంచి తీసుకెళుతోన్న గిఫ్ట్ ఏమిటి?

ఈ బుక్. Written By Youth.

వారం రోజుల్లో మీరు అంత గొప్ప పని చేయగలిగినప్పుడు, ఇంకా ఎంత గొప్ప గొప్ప పనులు మీరు చేయగలరు? మరి ప్రతీ రోజూ మీరు అది ఆలోచించుకోవాలి. అది నేనొచ్చి మీకు చెప్పాలంటే ఎలా కుదురుతుంది?

కేవలం వారం రోజుల్లో మానవజాతిని మార్చివేయగలిగేటటువంటి ఒక పుస్తకాన్ని మీరు వ్రాయగలిగారు కదా!

**మం మీరు వ్రాసిన పుస్తకాన్ని మీరేం చెయ్యాలి?**

* అందులో ఉన్న సూత్రాలు మీరు ఆచరణలో పెట్టాలి.

అర్థమయింది కదా! అంచేత ఈ డిఫాల్ట్ సిస్టమ్ మీరు మార్చుకోండి. అందుకు చెప్పింది.

టైమ్ వేస్ట్ కాకూడదు. టైమ్ వేస్టయ్యే డిస్కషన్స్ ఉండకూడదు. మీలో మీరు చెప్పుకోండి. ఎవరైనా మిమ్మల్ని మాట్లాడొద్దు అంటే గాభరా పడకండి. మీలో మీరు నేర్చుకోవాలది. భావావేశానికి లోనయి తెలియకుండా గంటలు గంటలు మాట్లాడేస్తాం.

* ఎప్పుడూ కూడా మీరు మాట్లాడదల్చుకున్నప్పుడు డిస్కషన్స్‌లో రెండు నిముషాలకంటే ఎక్కువ టైమ్ తీసుకోకూడదు.

మీరు చెప్పదల్చుకున్న పాయింట్ ఏదో డైరెక్ట్‌గా చెప్పటమే. దానికి ఉపోద్ఘాతం చెప్పకూడదు.

నా దగ్గరికి చాలామంది వస్తారు.

"మాస్టారూ! మీ టైమ్ వేస్ట్ చేస్తున్నానేమో!"

మాస్టారూ మీ టైమ్ వేస్ట్ చేస్తున్నామేమో బదులు, మాస్టారూ నాకిది కావాలి అని రెండుముక్కలు చెప్పేస్తే, నేను యస్ అంటాను, అయిపోయిందది. కదా! ఫోన్ చేసి ఏమంటారు వాళ్ళు, అది మళ్ళా యస్.టి.డి.

"మాస్టారూ! మీరేం చేస్తున్నారు? చదువుకుంటున్నారేమో!"

"లేదయ్యా."

"కాదు మాస్టారూ! మీరు చదువుకుంటున్నారు."

"లేదయ్యా, నేను చదువుకోవటం లేదు."

నిజంగా జరిగిన డిస్కషనే ఇది.

"అయితే కంప్యూటర్ ముందు ఉండుంటారు. కంప్యూటర్ ఆన్‌లో ఉందేమో!"

"అదంతా ఎందుకయ్యా బాబూ! రాత్రి పదకొండున్నరకి నువ్వు ఫోన్ చేస్తున్నావ్, ఇంతకీ నువ్వు ఎందుకు ఫోన్ చేశావ్?"

"మిమ్మల్ని డిస్టర్బ్ చేస్తున్నామేమో! మీరేమీ అడగకూడదు అన్నారు కదా!"

ఉత్తరాల్లో వాటిలో వ్రాస్తూ ఉంటానుకదా, మీరు నన్నేం అడగక్కర్లేదు, గురువు అనే వాడు సర్వజ్ఞుడు అని.

అంటే నేను కాదు సర్వజ్ఞుణ్ణి. మీరు బాధ పడుతున్నారని మీ లోపల ఉన్న చేతనత్వానికి తెలుసుకదా!

* మీ కాలు తిమ్మిరెక్కిందనుకో, కాలు తీసి విదిలించాలి అని నేనొచ్చి చెబుతానా మీకు?

**ఎవడు చెప్తాడు?**

మీ శరీరమే చెప్తుంది కాలు విదిలించు అని.

చెయ్యలేదనుకో, ఇంకా తిమ్మిరెక్కుతుంది.

అలాగే మీరు బాధపడుతోన్నప్పుడు,
ఆ బాధకి కావలసినటువంటి నివారణోపాయము కచ్చితంగా మీలోంచే వస్తుంది.

చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండది.

అదే ఆ సర్వజ్ఞత్వము అంటే.

మీకు కోటీశ్వరులు అవ్వాలని ఉంది,
దానికి ఆన్సర్ ఎవడిస్తాడు?

నేనివ్వను. మీలోంచే వస్తుంది.

ఇప్పుడు నేను చెప్పిన మాటలు మీరు వినకపోతే ఏం లాభం? అర్థమవుతోందికదా! ఇదంతా వినరు వాళ్ళు.

"మీరు అడగొద్దన్నారు కదా మాస్టారూ!"
"అవునయ్యా అడగొద్దన్నాను."

"కానీ ఓ చిన్నది అడగాలి మాస్టారూ!"
"ఫోన్ చేశావ్ కదా, అడిగెయ్యొచ్చుకదా!"

తప్పు ఎక్కడో అర్థమైందా! డిస్కషన్స్‌లో ఇవి మీరు చేయకండి. చేస్తారు చాలామంది.

డైరెక్ట్ టూ ది పాయింటు మాట్లాడండి. ఏదో ఒక పాయింట్ మీద మీ ఒపీనియన్ చెప్పాల్సి వస్తుంది.

"నేను ఇలా కాదనుకుంటున్నాను, ఇదనుకుంటున్నాను" అని చెప్పు. లేదూ "నువ్వు చెప్పింది నాకు నచ్చింది. ఆ పాయింట్‌కి ఇది కూడా కలుపుకోవచ్చు" అని చెప్పు.

ఛాప్టర్‌వైజ్, ఒక ఛాప్టరు తరవాత ఒక ఛాప్టరు అలా డిస్కస్ చేసుకోండి. కానీ ఆ డిస్కషన్ ఎందుకు పెడుతున్నానో మీకు అర్థమైందా?

- మిమ్మల్ని బుక్ వ్రాయమని కాదు.
  ఆ విషయాలు మీ సొంతం అవ్వాలి. అందుకు.

  Talking, writing makes a man Perfect.

- మీ మనసులో ఉన్న భావాల్ని కాయితం మీద పెట్టగలిగారు అంటే మీరు కచ్చితంగా ఆ పని చేయగలరు.

లేకపోతే చెయ్యలేరు. అందుకని ముందు వ్రాయమనటం.

- అందుకే Dairy writing is very important అని చెప్పేది. డైరీ రైటింగ్ ఒకటి వ్రాసుకోమని చాలాసార్లు చెప్తూ ఉంటాను. ఇంకొకటి,

- మీకు వచ్చే కలలను వ్రాసుకోండని ప్రతీ సారి ఎప్పుడు ఈ టాపిక్ వచ్చినా నేను చెప్తూవుంటాను.

- మీ కలలు ఆరు నెలల ముందు మీ జీవితాలలో రాబోయేటటువంటి మార్పుల్ని చెప్తాయి.

వార్నింగ్స్ ఇస్తాయి,
పాజిటివ్ ఇండికేషన్స్ ఇస్తాయి.

కానీ అది తెలుసుకోవడం ఎలాగో మీరు నేర్చుకోవలసిందే. ఒక క్లాసులో నేను మీకు ట్రైనింగ్ ఇవ్వలేను. ఇప్పుడు ఎలాగయితే How to become rich అని ఒక కేంప్ పెట్టుకున్నామో, రేపు ఎప్పుడైనా మనం డ్రీమ్ ఎనాలసిస్ కేంప్ పెట్టుకోవచ్చు.

**కానీ ఎప్పుడు పెట్టుకోగలం?**

ఒక ఆరు నెలలపాటు మీరు ప్రతీ రోజు మీకు వచ్చేటటువంటి డ్రీమ్స్‌ని రికార్డ్ చేసి ఉంటే.

ఏ రోజు ఏ డ్రీమ్ వచ్చిందో రికార్డ్ చేసిన తరవాత, ఆ డ్రీమ్ టైము, డేటు, సోమవారమా, మంగళవారమా అనేది రికార్డ్ చెయ్యాలి.

ప్లస్ దానికి అస్ట్రలాజికల్ యాస్పెక్ట్స్ ఉన్నాయి. మిట్ట మధ్యాహ్నం చూసే డ్రీమ్‌కి ఒక ఇంటర్‌ప్రెటేషన్ ఉంటుంది. సాయంత్రం చూసేటటువంటి డ్రీమ్‌కి ఒక ఇంటర్‌ప్రెటేషను ఉంటుంది.

పూర్వకాలంలో అయితే రాజులు dream intrepret చెయ్యటానికి స్పెషల్‌గా ట్రైన్డ్ ప్యూపుల్‌ని పెట్టుకునేవారు. ఎంచేతంటే, యుద్ధాలకి దానికి వెళ్ళేటప్పుడు రాజులకి వచ్చే డ్రీమ్స్ సింబాలిక్ డ్రీమ్స్. దానిని బట్టి వాళ్ళు నిర్ణయించేసుకోవచ్చు.

చాలా విషయాలు ఈ యాంగిల్‌లో ఉన్నాయి కదా, అంచేత Dream analysis work shop మనం పెట్టుకోవాలి అంటే మీరు చెయ్యాల్సిందేమిటి?

- ఇవాళ నుంచి మీ డ్రీమ్స్ రికార్డ్ చేసుకోవాలి.

రికార్డ్ చేసుకున్నాక ఆ టైమేదో వ్రాస్తాం కదా, ఏదో పదకొండు గంటలకి డ్రీమ్ వచ్చింది. టైమ్ నోట్ చేసుకోండి. నెక్స్‌ట్ డే అస్ట్రాలజీ తెలుసున్న వాళ్ళతో ఆ టైమప్పుడు ఉన్నటువంటి ప్లానెటరీ పొజిషన్ వేయించుకోండి.

అది నేర్చుకోవటానికి మీరు నారాయణరావుగారి దగ్గరకు వెళితే, ఎలా వేసుకోవాలో ఆయన మీకు అర గంటలో చెప్పేస్తారు. పంచాంగం మీ దగ్గరుంటే చాలు.

ఆ కలల్ని మీరు ఇప్పుడిప్పుడే ఇంట్రప్రెటేషన్ చేసుకోలేరు. కానీ డేటా కలెక్ట్ చెయ్యాలి కదా!

**సైంటిఫిక్ ఎనాలసిస్‌లో మొట్టమొదట ఏం చేస్తాం మనం?**

డేటా కలెక్ట్ చేస్తాం. అది మన Next topic of discussion అవుతుంది, అంచేత ఆ టైమ్ ఆఫ్ డ్రీమ్, ఏం చూసారో, ఆ డ్రీమ్ యొక్క ఆస్ట్రలాజికల్ యాస్పెక్ట్స్, ఒక డైరీ మెయిన్‌టైన్ చేసుకోండి.

**కానీ డైరీ ఎప్పుడు వ్రాయాలి?**

రాత్రి పడుకునేముందు వ్రాసుకోవాలి మీరు. వ్రాసుకునేటప్పుడు ఇప్పుడిదంతా మీరు ప్రాక్టీస్ చెయటానికి ట్రై చేస్తున్నారు కదా! చేయగలిగామా, చేయలేదా అని ఐదారు టాపిక్స్ పెట్టుకోండి.

మొట్టమొదట ఏం చెప్పాను, బాధ్యత.

దాని తరవాత వ్యవస్థ.

ఒక ఆర్డర్‌లో చెప్పక్కర్లేదు. మీకెలా తెలిస్తే అలా. డీప్ బ్రీతింగ్, ఇంకా అలాగ ఏడో, ఎనిమిదో, తొమ్మిదో పాయింట్స్ ఉన్నాయి. అలా పెట్టుకోండి. మాగ్జిమమ్ మార్క్స్ 10. మీరే మార్కులు వేసుకోండి.

బాధ్యతలో టెన్‌కి టెన్ వచ్చాయా, లేదా అనేది మీరు ఆనెస్ట్‌గా మార్కు లేసుకోండి. పోనీలే వేసేసుకుందాం అని మాత్రం వేసుకోకండి. మీ, మీ ఆనెస్టీయే అది. అది మీరు చూసుకోవాలి.

**అది ఇలా వ్రాసుకోండి,**

7 లైన్లు వ్రాస్తారుకదా! పైన 10 మార్కులు వేసుకుంటారు. అది ఎప్పుడూ డిఫాల్ట్ సిస్టమ్‌లో ఉంటుంది. ఇంక మీకు వచ్చిన మార్కులు మీరు వేసేసుకోవటమే.

| | |
|---|---|
| మొదటి దానికి | 5 మార్కులు. |
| రెండో దానికి | 10 మార్కులు. |
| మూడో దానికి | 0 మార్కులు. |

నెగెటివ్ మార్కింగ్ కూడా వేసుకోండి. అప్పుడు మీరు ఎంత దూరం వెళ్ళిపోయారు? అర్థమైంది కదా, రైట్.

మీ డైరీ వ్రాసుకుంటారు. డైరీ వ్రాసుకున్న తరవాత మీ ప్రక్కనే పెట్టుకోండి డైరీని. పడుకుంటారు.

☝ ఎప్పుడు కల వస్తే అప్పుడు రికార్డ్ చెయ్యండి.
కళ్ళు తెరవక ముందే డైరీ, పెన్సిలు పట్టుకోవాలి.
కళ్ళు తెరిచారో డ్రీమ్ ఎగిరిపోతుంది.

చెప్పాను కదా, అంత తమాషాగా ఉంటుంది డ్రీమ్.

ఇంక ఇప్పట్నుంచి ఏం చెయ్యాలి మీరు? ఇక్కడ నేను ఆపేస్తాను. డిఫాల్ట్ సిస్టమ్ గుర్తుంచుకోండి. మీకు ఎప్పుడు బోర్ కొట్టినా, ఇంక చాలులే అనిపించినా మళ్ళా ఏమైనట్టు, మీరు ఎక్కడికి వెళ్ళిపోయారు? ఈ క్లాసుకు రాక ముందున్న డిఫాల్ట్ సిస్టమ్‌లోకి వెళ్ళిపోయారు మీరు.

వద్దు! మళ్ళా దాన్ని తీసుకురావాలి. నోరు మూసుకోవటం, ఆ ఛాప్టర్ చదవటం. అంచేత ఇప్పుడు ఆపుతాను నేనిక్కడ. ఇంక మీరు ఛాప్టర్‌వైజ్ ఎడిక్ట్ చేసుకోండి.

✻ మీరు చేసే పని నిజంగా క్లిక్ అయితే, ప్రపంచపు యువత యొక్క భవిష్యత్తును మార్చేయొచ్చు. కదా!

అంచేత మీరేం సిగ్గు పడక్కర్లేదు.
మీరు బాగుపడదాం అనుకోవడం తప్పా,
కోటీశ్వరులు అవుదాం అనుకోవడం తప్పా?

✻ అవుదాం అనుకొని ప్రయత్నించకపోవడం గ్యారంటీగా తప్పే. అది వేరే విషయం.

సరేనా! ఇన్నాళ్ళు బట్టి వచ్చి వింటున్నారు. ఇంక మీకు డౌట్స్ ఏవో వచ్చుంటాయి కదా! అవి అడగండి.

**బాధ్యత: ఎక్కడెక్కడ మనం బాధ్యత మిస్సవుతున్నాం?**

టీవీ చూస్తున్నప్పుడు నీ బాధ్యత మిస్సవుతున్నావు.

**ఎందుకు బాధ్యత మిస్సవుతున్నావు?**

You are a student. you are supposed to read. నువ్వు టీవీ ఎందుకు చూస్తున్నావ్? తప్పు.

**మరి టీవీ చూడొచ్చా, చూడకూడదా?**

అలిసిపోయినప్పుడు చూడు.

నేనూ టీవీ చూస్తాను. ఎప్పుడు? 10, 15 రోజులకు ఒకసారి. ఇంక పిచ్చెక్కిపోతుంది నాకు. అప్పుడు చూస్తాను. చూసింది ఇంక చాల్లే, సెట్ అయింది బుర్ర, ఆపేస్తాను.

టీవీ చూడటం కోసం చూడకూడదు.

రిలాక్సేషన్ కోసం చూడాలి.

**మరి రిలాక్సేషన్ అవసరం ఎప్పుడొస్తుంది మీకు?**

ఓ పది పదిహేను రోజులు రోజుకు 125 గంటలు చొప్పున వర్క్ చేస్తే, అప్పుడు రిలాక్సేషన్ కావాలి మీకు. అది గుర్తుంచుకోండి.

**ఇంక బాధ్యతలు మీరు ఎక్కడ నుండి చేస్తారు?**

మీరు కూర్చున్న చోటకి మీ అమ్మకాని, మీ ఇంట్లో వాళ్ళు కాని మీకు గ్లాసుడు మంచినీళ్ళు తెచ్చి ఇస్తే, నువ్వు కచ్చితంగా బాధ్యతా రాహిత్యంగానే జీవిస్తున్నావు.

నీకంటే పెద్దవాళ్ళకి నువ్వు తీసుకెళ్ళి ఇవ్వాలి.

"అందరూ అలాగే చేస్తున్నారు!"

కుదరదు.

"భలే మాస్టారు దొరికాడు నీకు, నోర్మూసుకో, చదువుకో నువ్వు అని మా అమ్మ నవ్వుతుందేమో రేపు!"

చిన్నప్పుడు నేను గీతా ప్రెస్, గోరఖ్‌పూర్ వాళ్ళది అచ్చే బాలక్ అని ఒక పుస్తకం చదివాను. ఏడో క్లాసులోనే. అక్కడివే ఈ పాయింట్స్ అన్నీ. అప్పట్నుంచి ఇప్పటి వరకు ఏ పాయింటూ మారలేదు. అందులో అమ్మకి, నాన్నకి వాళ్ళకి సహాయం చేయాలి అని ఇదే చెప్పాడు.

నాన్నగారికి నేనేం సహాయం చేస్తాను, చిన్నవాణ్ణి. అమ్మకు వంటలో సహాయం చేస్తానని వెళ్ళేవాడిని.

**అమ్మ ఏం అనేదో తెలుసా అప్పుడు,**

"నాన్నా! నువ్వు వంటింట్లోకి రాకుండా ఉంటే పెద్ద సహాయం" అనేది.

**ఎంచేత?**

సహాయం చేయటం చేతకానప్పుడు, నువ్వు వాళ్ళకి ఇంకొంచెం అడ్డం పడినవాడివి అవుతావు.

అంచేత మాస్టారే అలాగ ఉండేవారుకదా అని ఎగ్గొట్టకండి. హెల్ప్ చేయడం నేర్చుకోండి. బాధ్యతలు ఎక్కడ నుండి మొదలు పెట్టాలో అది చూడండి.

- ఇంట్లో మీ పనులు ఇంట్లో వాళ్ళు చేశారు అంటే మీరు రిచ్ అవలేరు. ఇంపాజిబుల్ అది.

కొన్ని బేసిక్ సిస్టమ్స్ ఉన్నాయి.

**ఎందుకు భారతీయ ఎకానమీ దిగజారుతోంది అంటే,**

ప్రతీ వాడు ఇంకొకడికి అప్పజెప్తాడు.
ఆ పని వాడు చేయడు.

ఇప్పుడు మీకు కంప్యూటరు అదీ నేర్చుకోమని నేను ఇంతలాగ చెప్తున్నానంటే, ముందు నేను రాత్రల్లా, పగలల్లా దాని ముందు కూర్చుని, దాన్ని ఎక్స్‌పీరియన్స్ చేసి వస్తున్నాను. ఇప్పుడు కూడా అందుకే డిలే అవుతోంది.

**అప్పుడు కదా నేను మీకు చెప్పగలను,**

"నేను చేశానయ్యా, నువ్వెందుకు చేయలేవని."

with all other programmes. మీకు ఇంకో ప్రోగ్రామ్ లేదు. నాకు మిగతా ప్రోగ్రామ్స్ ఉన్నాయికదా!

అర్థమైందా? అంచేత బాధ్యత. అది ఎక్కడ్నుంచి మొదలెడతారు? మీరు ఇక్కడ్నుంచి చూడండి.

ఇక్కడ మీరు ఏ బాధ్యతల్లో మీరు పాలుపంచుకోగలరు? ఎలాంటి బాధ్యతల్ని మీరు స్వీకరించగలరు?

ఆలోచిస్తే తడతాయి.

"మాకు తట్టటం లేదు మాస్టారు?"

- బాధ్యత స్వీకరించే స్థితికి మీరు ఎదగలేదు. అదీ అర్థం.

**నేను మీకు చెప్పాను కదా,**

చాలా సీనియర్ వ్యక్తి గత ఇరవై ఏళ్ళుగా చేశాక, "గాయత్రిని ఎలా ఉపాసన చేయాలో తెలియటంలేదు" అని హాస్పిటల్‌లో నన్ను అడిగాడు.

☺ అసలు అప్పుడే నా గుండె ఆగిపోవాల్సింది.
ఎందుకాగలేదో!

ఇరవై ఏళ్ళ నుంచి చెప్తున్నాను ఏం చేయాలో.
అక్కడ డౌటొచ్చింది వాడికి.

**అది కూడా ఆ డౌటెందుకొచ్చింది?**

ఇతరులకి ఏం చెప్పాలో తెలియలేదట.

- ఇతరులకి నువ్వేం చెప్పవు,
నీ లైఫ్ చెప్తుంది.

యువర్ చేన్జ్‌డ్ లైఫ్ టీచెస్.

అది గుర్తుంచుకోండి ఎప్పుడూ.

✻ మీరు ఇదంతా విని, ఇదేదో బాగా నచ్చిందని అందరికీ చెప్పకండి.

మీరు మారితే,
మీ దగ్గర్నుంచి వాళ్ళే నేర్చుకుంటారు.

☝ మీరు మారలేదనుకోండి,
I thing one more attempt has failed.

నేను చేసిన ఇంకొక ప్రయత్నము
గంగలో దిగింది అనుకుంటాను.

☝ కానీ, నేను ఆగను!

ఆ మానసికస్థితి ఉండాలి.

"నేను ప్రయత్నించాను, అవలేదు మాస్టారు!"
మళ్ళీ ప్రయత్నం చెయ్.
"అవలేదు మాస్టారు!"
మళ్ళీ ప్రయత్నం చెయ్.

"అవలేదు మాస్టారు!"

.....................

**అలా ఎంత వరకు ప్రయత్నం చేస్తావు?**

చచ్చేంత వరకు.

✻ చచ్చేక కూడా ప్రయత్నం చెయ్యొచ్చు!
అది ఎలా చేయాలో నేను తరవాత చెప్తాను.
It is possible. కానీ అవంతా ఇప్పుడొద్దు మనకి.

అంచేత మీ అటెంప్ట్ ఒకరోజు ఫెయిలయింది, రెండో రోజు ఫెయిలయింది, "ఇంకెందుకులెండి మాస్టారు! వదిలేద్దాం!"

**అంటే ఏ సిస్టమ్‌కి వెళ్ళారు మీరు?**

డిఫాల్ట్‌కి వెళ్ళిపోయారు.

✻ డిఫాల్ట్‌కి వెళ్ళిపోవటం చాలా సహజం.
ఎప్పుడెప్పుడు కంప్యూటర్ ఆఫ్ అవుతుందో,
అప్పుడప్పుడు అది డిఫాల్ట్‌కి వెళ్ళిపోతూ వుంటుంది.

అదే తప్పు ఇక్కడా జరుగుతోంది.

అది గుర్తుంచుకోండి. అంచేత కంగారు పడిపోవక్కర్లేదు. అందుకు చెప్పేదది.

☝ మన మైండ్ కూడా కంప్యూటరే.

-- అంచేత ఎప్పుడైతే నువ్వు ఈ మార్పుని కాన్‌స్టెంట్‌గా దాని మీద ఉంచుకోవో, అది డిఫాల్ట్‌కి వెళ్ళిపోతుంది.

కంప్యూటర్ క్లోజ్ చేసి మళ్ళా బయటకొచ్చేస్తావు, రెండో రోజు మళ్ళా ఓపెన్ చేస్తావు. ఏం అవుతుంది? మళ్ళీ డిఫాల్టే. ఎక్కడుందో అక్కడే వస్తుందది.

**మళ్ళా ఏం చేసుకోవాలి?**

మార్చుకుంటావు. అది చేసుకోండి.

✻ ఈ మార్చుకొనే దానినే,
నిద్రలేవగానే చేయవలసినది, డైరీలో వ్రాసుకోవల్సిన దాన్ని "ఆత్మబోధ" అంటాం మనం.

-- ఇవాళ నువ్వు ఏ సెట్టింగ్స్ పెట్టుకొంటున్నావ్?

-- నీ జీవితాన్ని మార్చుకోవటానికి ఏ పెరామీటర్స్ పెట్టుకొంటున్నావ్?

**అంచేత ఎక్స్‌ట్రా భాష్యరు మీరు వ్రాయాల్సింది ఏమిటంటే,**

ఆత్మబోధ.

☝ "నేను ఆత్మని, నేను దివ్యాత్మని,
ప్రపంచం అంతా నాది" అనుకోబాకండి.

మీది కాదు.
మీరు ఆత్మలు కారు.

☝ నేను ఆత్మని అనుకుంటే ఏం లాభం?
నీకు తెలుసా నువ్వు ఆత్మవని?

**ఎందుకు మనల్ని మనం మోసం చేసుకోవటం?**

☝ అక్కడ మొత్తం భారతీయులు నాశనమైపోతున్నారు.
నేను ఆత్మని అని నువ్వెందుకు అనటం?
నీకు తెలుసా? Have you realised it?

✻ వద్దు! నువ్వు మనిషివి. అందులో డౌటులేదు కదా! నువ్వు ఆలోచించిన దాన్ని ఇంకొకడెవడూ అడ్డు పెట్టలేడు. నువ్వు చేయదల్చుకున్నదాన్ని ఎవడూ ఆపలేడు.

సినిమాకెళ్ళిపోతాం, సిగరెట్లు కాలుస్తాం,
త్రాగుడు త్రాగుతాం. ఇదంతా తల్లిదండ్రులకి ఇష్టం లేకుండానే చేస్తున్నారు కదా!

ఇది చేయగలిగినప్పుడు వాళ్ళకి ఇష్టం లేకుండా మంచి పనులెందుకు చేయలేరు?

**అంచేత మిమ్మల్ని మీరు మోసగించుకోకండి.**

"మా తల్లిదండ్రులు ఒప్పుకోరండి.
లేకపోతే మేం ఊడబొడిచేసేవాళ్ళం!"

* తల్లితండ్రులకి ఇష్టం లేని అనేక పనులు మీరు చేయ గలిగినప్పుడు, ఇది కూడా వాళ్ళకి ఇష్టం లేకపోతేనేం? చేయండిది.

**ఎంచేత ఇది చేయమంటున్నాను?**

గ్యారంటీగా రేపు మిమ్మల్ని చూసి వాళ్ళు ఆనందిస్తారు. మీరిలా చేస్తే ఇవాళ కూడా వాళ్ళేం కంగారుపడిపోరు. చాలా ఆనందిస్తారు.

**కాని చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి,**

తప్పు అని తెలిసాక, చేయకూడదు అని తెలిసాక, మీరు దానిని మానలేకపోతే ఏ సిస్టమ్‌లో ఉన్నారు? ....

ఉండకూడదుగా!

కంప్యూటరు డీఫాల్ట్ సిస్టమ్‌లో ఉంటే అలాగే పని చేస్తుంది. అంచేత మళ్ళా మీరు దాన్ని ప్రయత్నించండి. దాన్ని అధిగమించండి.

దీన్ని ఏమని పేరుపెట్టి వ్రాస్తారు? ఆత్మబోధ.

రాత్రి పడుకొనేటప్పుడు డైరీ వ్రాసుకునే చాప్టరొకటి పెట్టుకొండి. ఇంకా అడగాల్సిన వేవైనా ఉంటే అడిగేయండి. ఇప్పుడు మీరు చాలా డిస్కస్ చేశారుకదా! అనుమానాలు వచ్చుంటాయి కదా!

**కాని తమాషా ఏమిటో తెలుసా,**

* భారతీయ ఆధ్యాత్మిక జగత్తులో ఇదంతా కూడా "క్లీం బీజ సాధన" అంటాం.

మావాళ్ళు మొన్న గంటలు, గంటలు క్లీం బీజ సాధన చేశారు. ఎవడూ మారినట్టు నాకేం అనిపించలేదు.

* కాని ఇది ఆ పేరు పెట్టుకోకపోయినా, మీ జీవితాలను మార్చేస్తుంది. అందుకు చెప్పేది.

**అంచేత ఇదంతా ఏమిటి అంటే,**

క్లీం బీజ సాధనే.

క్లీం అంటే కాలము.

How to utilise time!

ఇంకా? డౌట్సు అడగండి. ఉంటే. క్రియేట్ చేసి అడగక్కర్లేదు. కానీ లేవంటే మళ్ళా మీరు డిఫాల్ట్‌లోకి వెళ్ళిపోయారేమో అని నాకు అనుమానం వస్తుంది.

**(నిద్రను కంట్రోల్ చేసుకోవడం)**

* ఇంట్రస్ట్! <u>వర్కు మీద ఇంట్రస్ట్ ఉంటే, ఆటోమాటిక్‌గా నిద్ర కంట్రోలయిపోతుంది.</u>

మీరు అది కూడా ఎప్పుడూ చూసుకోండి.

విజయవాడలో మా లక్ష్మి, అంటే మా చెల్లెలు, మా చెల్లెలు కూతురు విష్ణు కబుర్లు చెప్పుకుంటూ ఉండే వాళ్ళం. "అన్నా! నిద్రొస్తోంది" అనేది తొమ్మిదిన్నరకి. నేనేం మాట్లాడేవాడ్ని కాదు. టీవీ ఆన్ చేసేవాడ్ని. అంతే కంటిన్యూగా చూసేది. మరి ఆ నిద్ర ఏమైందో అప్పుడు?

**టెక్ట్స్ బుక్ తెరవగానే నిద్రొస్తోంది అంటే అర్థమేంటి,**

మీకు ఇంట్రస్ట్ లేదని.

చాలా జాగ్రత్తగా అది అర్థం చేసుకోండి.

**మరేం చేయాలి?**

<u>నేనింత గొప్ప పని చేస్తున్నానని ఇంట్రస్ట్ క్రియేట్ చేసుకోవటమే.</u>

మరి పరీక్ష రోజుల్లో నిద్రొచ్చినా ఎందుకు పడుకోరు మీరు? ఇంట్రస్ట్. మరి ఆ ఇంట్రస్ట్ మీరు 24 అవర్సు ఉంచుకోవచ్చుగా! జాగ్రత్తగా గుర్తుంచుకోండి,

**ఎప్పుడైనా మీకు నిద్రొచ్చింది అంటే అర్థం,**

① ఇంట్రస్ట్ లేదు,

② మీరు బాగా అలసిపోయి ఉండాలి.

* బాగా అలసిపోయినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ మిమ్మల్ని ఆపలేదు. ఓకే యూ స్లీప్.

కానీ, అది నేను ఒప్పుకోను.

I don't think so.

**ఏమిటంటే,**

Lack of interest.

చాలా ఆనెస్ట్‌గా మిమ్మల్ని మీరు తరచి, తరచి చూసుకోండి. ఎప్పుడైనా మీరీ పని నిద్రవల్ల చేయలేక పోయాము అనుకున్నారు అంటే, that only shows you are not interested.

***అప్పుడేం చేయాలి?***

ఇంత గొప్పవాళ్ళం అవుతాం అని ఇంట్రస్ట్‌ని క్రియేట్ చేసుకోవటమే.

నేను చెప్తూవుంటాను కదా, రెండు రకాలుగా ఇంట్రస్ట్ క్రియేట్ చేసుకొనేవాడిని.

① సరే, ఏదో సబ్జెక్ట్ మీద ఇంట్రస్ట్‌తో చదివేవాడ్ని.

② పరీక్ష రోజుల్లో గేదెలు నాకు చాలా ఇన్స్పిరేషన్ ఇచ్చేవి. బఫెలోస్.

కాశీలో బెనారస్ యూనివర్సిటీ కేంపస్ చాలా పెద్దది. ఆ కేంపస్సే గుంటూరుకి మూడు నాలుగు రెట్లు ఉంటుంది. సరే, అందులో పొలాలు, కాలవలూ అవీ ఉంటాయి. గేదెలు అందులో ఏం ఆనందంగా పడుకొనేవో!

మధ్యాహ్నం మేం పరీక్ష వ్రాసి వస్తూవుంటే వాటిని చూచి, "ఎమ్మెస్సీ పరీక్ష వ్రాశాక చచ్చినా నేనింక పరీక్ష వ్రాయక్కర్లేదుకదా! హాయిగా అలా పడుకోవచ్చు కదా!" అని ఇన్‌స్పైర్ అయ్యేవాడ్ని.

ఏదో ఒకటి. నేను అలా అనుకొనేవాడ్ని, మీరు ఇంకొకలాగ అనుకోవచ్చు. కాని ఈసారి గేదెని చూడగానే మీకు ఎమ్మెస్సీ పరీక్షలు గుర్తొస్తాయి. కదా! అందుకు చెప్తానది. ఈవెన్ ఏ గేదె మీకు ఇన్స్పిరేషన్ ఇవ్వవచ్చు, ఇంట్రస్ట్ క్రియేట్ చేస్తుంది.

ఇంకా?

ఇవాళ సాయంత్రానికి బుక్కు తెలుగు యాస్పెక్ట్ పూర్తిచేసేయండి. ఆ కేసెట్స్ డి.టి.పి. కూడా పూర్తయి పోవాలి. యాజ్‌టీస్ ఉండాలవి. వాటిని మార్చొద్దు మనం. వాటి మీద కమెంట్స్ మారుద్దాం. ఎడిట్ చేద్దాం వాటిని కూడా. కానీ మెటీరియల్ చాలా కలెక్ట్ చేస్తాం.

పి.హెచ్.డీ, అదీ చేస్తున్నప్పుడు మీకు తెలీదేమో, ఈ గదంతా నిండిపోతుంది. కాని అందులో వాళ్లు యూజ్ చేసేది 5 పేజీలే. కానీ అదంతా ఎందుకు అంటే, ఆ 5 పేజీల యొక్క క్వాలిటీ కోసం. అర్థమైందా? మరి అది ఎలా చేస్తారో మీరు ప్లాన్ చేసుకోండి. అయిపోయింది అయిపోయినట్టు డి.టి.పి. చెయ్యొచ్చు. ఇవాళ అయి పోయేటట్టు చూడండి. అయిపోయాక రాత్రి కూర్చుందాం. రాత్రి కూర్చుంటే We will finish it off by tomorrow morning. అర్థమైంది కదా!

అంచేత రాత్రి మనం నిద్రపోం. అంటే ఇప్పట్నుంచి నిద్ర వస్తుందేమో!

(ఒక పార్టిసిపెంట్‌తో)

మీ బావగారి విషయం ఏం చేశావయ్యా? ఇంకా డిసైడ్ చేసుకోలేకపోయావు. మరి ఎట్టా గ్రో అవుతావు?

తన పాయింట్ ఎందుకు చెప్తున్నాను అంటే, మనం ఇదే తప్పు చేస్తాం. మన ఇంట్లో వాళ్ళని కాని, స్నేహితులు అని కాని మొహమాటపడతాం.

* నువ్వు మొహమాటపడ్డావనుకో, నీ టైమ్ తినేస్తారు.
* మీరు చాలాచోట్ల చాలా బ్లంట్‌గా ఉండగలగాలి.
  నేర్చుకోండి ఆ బ్లంట్‌నెస్.
  పదిమంది ఏమనుకున్నా ఏం పరవాలేదు.
* మీ టైము వేస్ట్ చేసేవాళ్ళని,
  మీ ధనాన్ని వేస్ట్ చేసేవాళ్ళని,
  మీ వనరులు వేస్ట్‌చేసే వాళ్ళని దగ్గరికి రానివ్వకండి.
* దొంగాడు ఎవడైనా వాడు దొంగాడు అని తెలిస్తే ఇంట్లోకి రానిస్తామా?

-- మరి మీ టైమ్ వేస్ట్ చేసే వాళ్ళందరూ పెద్ద దొంగలు. సూపర్ దొంగలు వాళ్ళు.

***ఎంచేతంటే,***

మీ ఆప్యాయుతులుగా,
మీ స్నేహితులు అనే పేరు పెట్టుకుని,
మీ బంధువులు అనేటటువంటి పేరు పెట్టుకుని
మీ కాలాన్ని వాళ్ళు తినేస్తున్నారు.

ఒప్పుకోకండి.

ఎక్కడ గట్టిగా ఉండాలో,
ఎక్కడ గట్టిగా ఉండకూడదో నేర్చుకోండి.

బై ప్రాక్టీస్ వచ్చేదే అది. చెప్తే వచ్చేదేం కాదది.

* కాని అలా గట్టిగా ఉండాలి, ఉండకపోతే అది తప్పు అని మాత్రం మీరు మీ డిఫాల్ట్ సిస్టమ్‌లో పడేసుకోండి.

ఈసారి ఎవడైనా వస్తే రెండు నిమిషాలు మాట్లాడితే మాట్లాడండి. మూడో నిమిషం, "దయచేయండి!"

లేదూ, వాణ్ణి ఉపయోగించేసుకో.

వచ్చారనుకో, ఇప్పుడు ఎవడో వస్తాడు, మాట్లాడుతూ ఉంటారు. "ఇదిగో ఇది తీసుకున్నాను, భలే టైమ్‌కి వచ్చావయ్యా నువ్వు, ఏం చెయ్యాలో అనుకుంటున్నాను. ఇది వ్రాసిపెట్టు" అను. వ్రాసి పెట్టాడనుకో, ఇంక అంతకంటే కావలసిందేముంది? వ్రాసి పెట్టలేదనుకో, వీళ్ళింటికెళితే పని చెప్తారు అని మరి రాడు.

ఇంకా? చాలా టైమ్ వేస్టవుతోందమ్మా! ఇక్కడ కూడా నేను అబ్జర్వ్ చేస్తూవుంటానుకదా, నేను మధ్య మధ్య ఒకసారి ఇలా తొంగి చూస్తూ ఉంటాను.

చాలా టైమ్ వేస్ట్ చేసుకుంటున్నారు.

ఒక్క నిమిషం కూడా ఇక్కడ వృధా కాకూడదు. ఇక్కడకి వచ్చాక కూడా మీకు టైమ్ వేస్టయితే ఎలా?

ఇప్పుడు బాధ్యతలు అవీ ఇవీ పెట్టాంకదా! వాటిని మీరు డిస్కస్ చేసుకుని, మనం మన జీవితంలో

-- ఎక్కడ బాధ్యతలు నుంచి మనం తప్పుకుంటున్నాం?
-- తప్పుకోకుండా మనం ఏం చెయ్యాలి?
-- ఎక్కడెక్కడ మనం తప్పు చేస్తున్నాం?

అది కాస్త కొన్ని పాయింట్స్‌లాగా వ్రాయండి. We are not taking responsibility at many places.

**(ఏదైనా కోర్సు చేస్తున్నవాళ్ళు దానిని మార్చడం గురించి)**

ఆ కోర్సులో జాయినయ్యే ముందు ఇవంతా ఆలోచించుకోవాలి.

జాయినయిపోయాక ఆ కోర్సుని పరిసమాప్తి చేశాకే మార్చుకోవాలి. మధ్యలో మార్చకూడదు.

అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

* మీరు పని మొదలెట్టక ముందు You are allowed to think. పని మొదలెట్టేసేక అది పూర్తి చెయ్యాల్సిందే! పూర్తయ్యాకే మార్చటం.

ఆ అలవాటు ఇన్‌కల్కేట్ చేసుకోండి.

చాలామందికి మొదలెట్టి పని మానెయ్యటం అలవాటు. ఏదో టాపిక్ వ్రాస్తున్నారు, భోజనం టైమయింది. ఏం చెయ్యాలి? రెండున్నాయి అక్కడ.

ఇక్కడ ఉన్నప్పుడు టైముకి భోజనం చేసి రండి.

* ఇంట్లో ఉన్నప్పుడు మాత్రము పని పూర్తి చేసుకున్నాకే భోజనానికి వెళ్ళండి.

ఇక్కడ ఎందుకు అంటున్నాను అంటే, Here bound by their time. ఆ టైమ్‌కి వెళ్ళలేదనుకోండి మీరు, వాళ్ళ పని ఆగిపోతుంది. ఆ కామన్‌సెన్స్ చూసుకోవాలి.

పని మొదలెట్టాం. పని పూర్తిచెయ్యకుండా వెళ్ళటం తప్పే. కానీ పని పూర్తి అయ్యాక వెళ్తే అక్కడ హోటల్లో వాళ్ళు చాలా ఇబ్బంది పడతారు. వాళ్ళూ మనవాళ్ళేగా! మరి ఏం చెయ్యాలి? ఏం చెయ్యాలో అది చెయ్యాలి.

ఇంక వర్కుషాపు తయారుచెయ్యమ్మా. వర్క్‌షాప్ అంటే ఏమిటో అర్థమయ్యిందా?

ఏదో ఒక టాపిక్ మీద ఒకసారి నా ముందు డిస్కస్ చేసుకోండి. ఆ, వ్యవస్థీకృతం గురించి చెప్పు.

**అక్కడ క్వశ్చన్ ఏం వ్రాస్తానంటే,**

మీరు అవ్యవస్థంగా చేసే పన్లు ఎన్నున్నాయి?
మీరు ఆ క్వశ్చన్ వెయ్యాలి.

ఇప్పుడు ఇక్కడికి రాగానే చెప్పులు పెడుతున్నారు. ఇది వరకు ఎలా ఉండేవి? ఇప్పుడు ఎలా ఉన్నాయి?

తేడా ఉంది కదా!

మనింట్లో కూడా చెప్పులు ఎందుకు అలా జాగ్రత్తగా పెట్టుకోకూడదు? మనింట్లోవాళ్ళ చెప్పులే కదా!

అంచేత ఏం చేయాలి? మీరు చెప్పులు విప్పి పెడుతున్నపుడు అక్కడున్న చెప్పులు వ్యవస్థగా లేకపోతే ఏం చేయాలి? పెట్టు, ఏముంది మనవాళ్ళదేగా! మన అమ్మదో, నాన్నదో, తమ్ముడిదో, చెల్లెలుదో, వాళ్ళవేగా ఉంటాయి.

**ఇంకా అవ్యవస్థ ఎక్కడొస్తుంది?**

పుస్తకాలు పెట్టటం, డ్రస్సు విప్పటం. కచ్చితంగా ఎవడూ బట్టలు మడతపెట్టి మళ్ళా రేపటికి అనుకూలంగా ఉండేటట్టు పెట్టరు. ఎక్కడో అక్కడ పడేస్తే, అమ్మో ఎవరో వచ్చి తీస్తారు.

ఇవి చాలా ఇంపార్టెంట్.

ఇవి చేయనివాడు ఎదగలేడు. ఇంపాజిబుల్.

**ఎంచేతంటే,**

లైఫ్ ఈజ్ ఏ కంటిన్యూస్ ప్రొసెస్.

ఒకటి తప్పిందంటే అన్నీ తప్పుతాయి.

**ఇంకా అవ్యవస్థ ఎక్కడొస్తుంది?**

దండెం మీద బట్టలు ఆరేస్తాం. ఎడ్జెస్ కరెక్ట్‌గా లాగం. ముద్ద ముద్దగా పడేస్తాం.

మీరు కోటీశ్వరులు అవ్వరు.

* కరెక్టుగా ఆరెయ్యాలి. సాగదీసి మరీ ఆరెయ్యాలి.

ఇదంతా మీరు ఆ వర్క్‌షాప్‌లో ప్రజెంటు చేయాలి. ఆ రోజు చేయించాలది. నేనందుకే చెప్తానుకదా, లేచాక ఇక్కడ నేల మీద పరచినవి సాగదీచి అయినా కరెక్ట్‌గా చేసి వెళ్ళాలి. లేదా మడత పెట్టి అయినా వెళ్ళాలి.

"మాకెందుకు?"

ఇర్రెస్పాన్సిబిలిటీ, బాధ్యతా రాహిత్యం అవుతుంది.

నాకెందుకు అంటే కుదరదు.

**మీరెప్పుడూ గుర్తుంచుకోండి,**

- బాధ్యతను తీసుకొన్నవాళ్ళే అవతారపురుషులు.
- వాళ్ళేం గొప్పవాళ్ళేం కాదు.
- -- వాళ్ళేం చేసుకున్నారంటే, సమాజంలో ఉన్నటువంటి అవ్యవస్థను చూశారు,

  వాళ్ళ జీవితాన్ని వ్యవస్థ పర్చుకున్నారు.
- -- మీ జీవితాన్ని కూడా ఇలా చేసుకోండి, వ్యవస్థగా వస్తుంది అన్నారు.

ఈనాడు వాళ్ళ ఫోటోలు పెట్టుకొని దండలేస్తున్నాం.

**ఎంచేతంటే, వాళ్ళకి ఎవరు చెప్పారు ఇదంతా చేయమని?**

ఒక మంచిని పదిమందికి చెప్పాలని బాధ్యతగా స్వీకరించారంతే.

**ఇంకా ఎక్కడెక్కడ తప్పు చేస్తాం?**

భోజనానికి కూర్చుంటాం. అన్నం ఎలా వడ్డించాలి? పెళ్ళిళ్ళు వాటిల్లో చాలా మంది వడ్డిస్తారు చూశారా?

* ఓ రెండు పెళ్ళిళ్ళకి అటెండ్ అయితే, ఎలా వడ్డించకూడదో మీకే తెలుస్తుంది.

ఆ వడ్డన స్టైలు ఎంత విసుగ్గా, ఎంత కోపంగా ఉంటుందో మీకు అర్థమయిపోతుంది. నడుం వంగదుగా!

వడ్డనలో వ్యవస్థ!

నడుం వంచి మరీ వడ్డించాలి.

మళ్ళా పప్పు ఎక్కడ వెయ్యాలి?
కూర ఎక్కడ వెయ్యాలి?
మంచినీళ్ళ గ్లాసు ఎటు పెట్టాలి?
ఎంత దూరంలో పెట్టాలి?

దీనికి పెద్ద సైన్స్ ఉంది.

**ఫాస్ట్ ఫుడ్స్ వస్తే ఇంక సైన్స్ ఏం వుంటుంది నా మొహం?**

మన సురుచి అనేది పెట్టిందే అందుకు. కానీ, దాని మీద కాన్‌సన్‌ట్రేట్ చేయలేకపోతున్నాను, అది వేరే విషయం. Other things are taking more priority.

వ్యవస్థ అర్థమయిందా? సాధారణంగా వంటిళ్ళల్లో కంచాలు ఎక్కడుంటాయి? నేను చాలా వంటిళ్ళలోకి వెళ్ళి చూస్తాను, కంచాలు ఆర్డర్లో ఉండవ్, అలాగ పడేస్తారు.

- చిన్న కంచం ముందు పెట్టి, పెద్ద కంచం వెనకాతల పెట్టాలి అనే సింపుల్ వ్యవస్థలేదు.

  వాళ్ళ జీవితాలూ అలాగే ఉంటాయి.
- -- పెద్ద పెద్ద ప్రొబ్లమ్స్ వాళ్ళు టేకిల్ చేయలేరు.
- -- చిన్న ప్రొబ్లమ్స్‌ని వాళ్ళు టేకిల్ చేయటానికి తగిన మనస్సు ఉండదు. చివరికి ఏమిటంటే, రిజల్ట్ ఒకటే.

అర్థమయిందా? ప్రతి ఒక్కడూ వాళ్ళ లోపాలు చూసుకొని, ఈ మొత్తము మీరు డిస్కస్ చేసి వ్యవస్థ టాపిక్‌లో వ్రాయాలి.

దువ్వెన ఉంటుంది. చాలా మంది ఇళ్ళల్లో దువ్వెన్ని చూస్తే నాకు భలే ఆనందంగా ఉంటుంది. మట్టి పూడుకుపోయి ఖాళీలుండవ్. మీరు తల దువ్వుకున్నప్పుడే మీరు దాన్ని క్లీన్ చేసేస్తే, ఆ మట్టి ఉండదుగా!

* ఇన్ని తప్పులు ఉన్నాయి, మనం కోటీశ్వరులం అవ్వాలనుకుంటున్నాం, ఎలా అవుతాం అని మీరు క్వశ్చన్ మార్క్ వేసుకోవాలి.

వీటిని చేయటం వల్ల ఎలా అవుతాం? ప్రతీదీ వర్క్‌షాప్‌లో అలా వ్రాయండి. ప్రతీ చిన్న పాయింటును మీరు ఇన్‌కార్పోరేట్ చెయ్యాలందులో. ఇవి అందరికీ జనరల్‌గా ఉంటాయికదా! జనరల్‌గానే ఉండక్కర్లేదు. ఎవరయినా ఒక స్పెషల్ పాయింట్ చెప్తే, అది వ్రాసుకోండి.

చాలా ఇళ్ళల్లో ఓవర్‌హెడ్ ట్యాంక్స్ నింపుతారు. ఏమవుతుంది? ఓవర్ ఫ్లో అయ్యాక ఆపుతారు.

**అక్కడ జరిగే రెండు తప్పులేమిటి?**

1. వాటర్ వేస్ట్, 2. కరెంటు వేస్ట్.

పనిమనిషికిచ్చి ఓవర్‌హెడ్ ట్యాంక్ నింపాలి అనుకుంటే, ఆవిడ ఎంత నింపుతుంది?

ఓవర్ ఫ్లో అయ్యేంత వరకూ నింపదు.
నిండగానే ఆపుతుంది.

**మీరే నింపాలి అనుకుంటే,**

అసలు నింపరు.

"ఆ, ఎందుకులే ఓవర్‌హెడ్ ట్యాంక్."

అంటే ఏం జరిగిందక్కడ?

రిచ్‌నెస్‌లో ఎక్కడ తప్పు జరుగుతోంది?

నేను చెప్పిన ఉదాహరణ గుర్తుంచుకోండి. నేను కావాలనే ఆ ఉదాహరణ తీసుకున్నాను. సింపులుగా అక్కడే we become poor. మనం ఎడ్జస్ట్ అయ్యేది అక్కడే.

* అసలు అక్కడ మీరు ఆపుకోగలిగినా మీరు రిచ్ అయిపోతారు.

**మొట్టమొదట ఏం చెప్తాను,**

ఓవర్‌హెడ్ ట్యాంక్ ఫిలప్ అయిపోయిక ఓవర్ ఫ్లో అవనిచ్చి, ప్రకృతిలో దొరికేటటువంటి నీరు అనే వనరును మీరు వేస్ట్ చేస్తున్నారు. రాజస్థాను అక్కడ పాలు ఇస్తారు కాని, వాళ్ళు మీకు మంచినీళ్ళు ఇవ్వరు.

**ఎంచేత?**

మంచినీళ్ళు దొరకవు.

మీకు మంచినీళ్ళు ఉన్నాయి. ఉన్నాయని వేస్ట్ చేయటం తెలివైన పనా?

Save a drop or walk a mile. ఇది పెట్రోల్ బంక్స్ దగ్గిర ఉంటుంది.

- మీ కార్బ్యురేటరో ఏదో లీకవుతోంది.
  దాన్ని మీరు ఇమ్మీడియట్‌గా బాగు చేయించరు,
  You can not become rich.
- మీ ఇంట్లో ట్యాప్‌లు లీక్ అవుతున్నాయి.
  ఇమ్మీడియట్‌గా దాన్ని మీరు బాగు చెయలేదు,
  You can not become rich.

చాలా సీరియస్‌గా చెప్తున్నాను.

అక్కడే లీకింగ్ స్టార్ట్ అవుతుంది.

**ఎంచేత?**

బావిలో నీళ్ళు తీసుకోవటానికి చేద వేశావ్, బకెట్ వేశావ్. బకెట్‌లో కన్నాలుంటే ఎన్ని నీళ్ళు వస్తాయి మీకు? చాలాసార్లు కన్నాలు ఎక్కువయితే అసలు మీకు నీళ్ళే రావు. కేవలం ఈ శ్రమ మాత్రమే మిగులుతుంది.

* అలాగే మీరు ఎంతగా టైమ్‌ని సద్వినియోగపర్చుకున్నా ఎంత కష్టపడి చేసుకున్నా, ఇవి అన్నీ మీ నేచర్ (స్వభావం) లో ఉండేటటువంటి కన్నాలు.

వీటిని మీరు ప్రక్కవాళ్ళు ఏమనుకుంటున్నారో అని సరిచేసుకోకపోతే? సడన్‌గా మా అమ్మాయి ఇంత గుడ్‌గర్ల్ ఎలా అయిపోయింది అని అనుకుంటారేమో అని మీరు బేడ్‌గర్ల్ అయిపోతే ఎలా? గుడ్‌గర్ల్ అయిపోయావనుకుంటే కొంపలేం మునిగిపోవు. మనకి అదొక రోగం ఉందమ్మా!

* ఎప్పుడూ మంచి పని చేస్తున్న వాళ్ళని క్రిటిసైజ్ చెయ్యకండి.

అదొక పెద్ద రోగం మన వాళ్ళందరికి. తల్లితండ్రులకి ఉందా రోగం, టీచర్స్‌కీ ఉంది ఆ రోగం.

మంచివని ఎవడైనా చేస్తే "అహా, ఎన్నాళ్ళు చేస్తావులే" అనకుండా Try to give a boost. పోనీలే ఒక రోజయినా చేస్తున్నాడుగా!

అంచేత మీరు డిఫాల్ట్ సిస్టమ్‌లో ఇది పెట్టుకోండి.

"ఎవరు ఏమన్నా నేను నిరాశపడను.
నేను మారాలి అనుకున్నాను, మారుతున్నాను."

ఇది out of the context చెప్తున్నాను. ఎంచేతంటే, ఇక్కడ తప్పు వస్తుందని.

**అంచేత, ఆ లీకింగ్‌కి రెండో ఎగ్జాంపుల్ ఏం చెప్తాను?**

పనిమనిషిని పెట్టుకుని కనుక మీరు పోస్తే బకెట్‌కి 5 రూపాయలో, 4 రూపాయలో ఎంతో అందనుకో, ఎంత పోయిస్తారు మీరు? ట్యాంక్ ఫుల్ చేస్తారా, లేకపోతే మీకు అవసరం ఉన్నంతా తీసుకుంటారా?

**అవసరం ఎలా నిర్ణయిస్తారు మీరు?**

మీరు తగ్గించుకుంటారు. పనిమనిషి చేత ఓవర్ హెడ్ ట్యాంక్‌లో కనుక నీళ్ళు నింపించుకుంటే మీరు నీళ్ళు వేస్ట్ చేయరు. కదా!

మీరే నింపాలనుకుంటే అనలు ఓవర్‌హెడ్ ట్యాంక్‌లో నీళ్ళే పోయరు.

**ఏం చేస్తారు?**

"ఇవాళ్టికి సర్దుకుందాంలే!"

- ఈ సర్దుకుందాంలే అనే మనస్తత్వం ఉందే,
అది ఉంటే మీరు రిచ్ అవరు.
అదీ నేను చెప్పదల్చుకున్నది.

పనిమనిషి ఉంటే సరిపడా నీళ్ళు మోయిస్తారా!
మీరే ట్యాంక్ నింపాల్సి వస్తే, నీళ్ళు మోయరా!
కరెంటు ఉంటే ఓవర్ ఫ్లో అవనిస్తారా!

**అంటే అర్థం ఏమిటి? .....**

- వనరులు ఉన్నా, <u>శారీరక శ్రమకు భయపడి వనరులను ఉపయోగించుకోనివాడు రిచ్ కాలేడు.</u>

అదొక సూత్రంలాగ గుర్తుంచుకోండి.

భారతీయులందరికీ ఈ జాడ్యం ఉంది.

వాడిని చేయమన్నాం అనుకోండి, వెళ్ళడు.

ఆ పాయింట్ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. మీకు వనరులున్నాయి, ఇంద్రియాలున్నాయి, అవున్నాయి, టైము, శ్రమ ఉన్నాయి. కానీ మిమ్మల్ని చేయమంటే?

జపం చేసుకోవటం చాలా మంచిది,
రాత్రి, పగలు జపం చేసుకోవటం చాలా మంచిది,
జపం చెయ్యటానికి రండయ్యా!

వెతుక్కోవాలి. మళ్ళా వాళ్ళని నిద్ర లేపాలి.

అదే క్రికెట్ మ్యాచ్ వస్తుంది అర్ధరాత్రి ఒంటి గంటకి. ఎవడూ లేపక్కర్లేదు. వీడు 3 సార్లు లేచి చూస్తాడు టైమ్. మా తమ్ముడు పెద్ద ఉదాహరణ.

"ప్రొద్దున్నే లేవరా, చదువుకోరా!"
"లేవలేను అన్నా!" అనేవాడు.

రెండున్నరకి ఆస్ట్రేలియాదో, ఏదో మ్యాచ్ వచ్చేది. నన్ను లేపి కూర్చోపెట్టేవాడు వాడు ఒంటిగంటకి. వాడికి కంపెనీ కావాలిగా, "అన్నా చూడు!"

ఎందుకు లేవగలిగావ్?
ఎందుకు చేయగలిగావ్?

అర్థమైంది కదా! చూసుకోండమ్మా అది.

Create interest in yourself.

శ్రమ, వనరులు ఉపయోగించుకోవడంలో ఎక్కడెక్కడ తప్పులు జరుగుతున్నాయో అర్థమైందికదా! నేను మళ్ళా చెప్పక్కర్లేదుగా! ఈ యాంగిల్‌లో మీరు వ్రాసుకోండి.

నెక్స్ట్, కృతజ్ఞత.

ఎక్కడెక్కడ మీరు కృతజ్ఞత చూపించగలరో, అక్కడక్కడ మీరు కృతజ్ఞత చూపించడం నేర్చుకోండి. If possible with expression. చాలా చోట్ల ఎక్స్‌ప్రెస్ చేయలేం, కొన్ని పరిస్థితులు అలా విచిత్రంగా ఉంటాయి. ప్రతీ వాళ్ళకీ ఎక్స్‌ప్రెస్ చెయలేంకదా, చెప్పక్కర్లేదు.

"ఈ క్లాసు తీసుకున్నారు, థాంక్యూ మాస్టారు!" అనక్కర్లేదు. అమ్మ మంచినీళ్ళు ఇచ్చిందనుకో, థాంక్యూ అనక్కర్లేదు. కాని నీ మనసులో ఫీలింగ్ వచ్చి తీరాలి.

మీరు ఆ ఫీలింగ్ తెచ్చుకోవాలి.

ఎక్కడ మిస్సయ్యారో చూసుకోండి. ఎక్కడెక్కడ మీరు కృతజ్ఞత చూపించవచ్చో, ఎక్కడెక్కడ మీరు కృతజ్ఞత చూపించటం లేదో మీరు చూసుకోండి.

ఇప్పుడు నేను చెప్పిన ఎగ్జాంపుల్స్‌లాగ ఎక్కడ తప్పు జరుగుతోందో మీరు ఎగ్జాంపుల్స్ ఇవ్వండి. కొన్ని ఊహించి చెప్పొచ్చు. ఎందుకు ఊహించి చెప్పటం, మన జీవితాల్లోనే కావలసినన్ని దొరుకుతాయి. కోకొల్లలు.

ఇంకా? పంచోపచార పూజ.

ఎక్కడెక్కడ ఎలా ఎలా చేసుకోవాలో ఆ ఫైవ్ పాయింట్స్ చాలా క్లియర్‌గానే ఉన్నాయికదా! ఎలా ప్రాక్టీస్ చేసుకోవాలో ప్రాక్టికల్ ఎగ్జాంపుల్స్‌తో ఇవ్వండి. మీ లక్ష్యానికి ఎలా వెళ్ళాలి అనే టైమ్‌టేబుల్ వేసుకోండి.

**ఇప్పుడు మీరు ఏం టైమ్‌టేబుల్ వేసుకోవాలి?**

మన బుక్ పూర్తవ్వాలి. అది మన లక్ష్యం అంతే. ఇంక మిగతావేం వద్దు. అపవిత్రః పవిత్రోవా అంటే అంతే. ఇంకా చాలా ఉన్నాయి మీకు, రిచ్ అయిపోవాలని ఉంది, అది అయిపోవాలని, ఇది అయిపోవాలని, క్రొత్త బిజినెస్ ఒకటి ఆలోచించాలని. అవేం వద్దు ఇంక ఇవాళ్టికి.

**ఇవాళ్టికి లక్ష్యం ఏమిటి?**

పుస్తకం, అపవిత్రః పవిత్రోవా.

మనోవాక్కాయ కర్మలు మొత్తం పుస్తకం మీదకే.

మీరు లేబర్‌ని డివైడ్ చేసుకోండి. ఇంగ్లీషులో వ్రాయగలిగే వాళ్ళు ఇంగ్లీషు వ్రాసేస్తారు, తెలుగు డి.టి.పి చేయగలిగేవాళ్లు దానిని చేసేయండి. కొంతమంది డిస్టర్బ్ అవుతున్నారు, "ఇదిగో నువ్వు డిస్టర్బ్ కాకు!" అని చెప్పండి.

"బద్ధకంగా ఉంది."

ఒప్పుకోం! బద్ధకంగా ఉంటుంది, దానికేం ఉంది.

మనోవాక్కాయ కర్మలలో డివిజన్. ఆచమనం చేయటం అంటే ఇది. ఉత్తినే మూడు సార్లు నీళ్ళు తీసుకోవడం కాదు. ఆచమనం చేస్తున్నప్పుడు ఇవి మీరు డిసైడ్ చేసుకోవాలి. ఇంకా?.....

* లైబ్రరీ పెట్టాలని ఐడియా ఉందమ్మా.
  నా దగ్గర చాలా బుక్స్ ఉన్నాయి.

**మన లేజీనెస్ యొక్క పరాకాష్ఠ ఏమిటంటే,**

మూడేళ్ళ బట్టి వాళ్ళు లైబ్రరీ తయారు చేస్తున్నారు.

మూడేళ్ళ బట్టి వాళ్ళు ఆ లిస్ట్ వేస్తున్నారు.
నేను చూస్తున్నాను.

**ఎందుకని అంటే,**

అసలది ఒక, It is just a work of two days.

**ఎందుకు జరగటంలేదు మూడేళ్ళ బట్టి?**

* మీరు ఎవరైనా మేం ఆ బుక్స్ లిస్ట్ వ్రాసి, ఆ లైబ్రరీ ఎరేంజ్ చేస్తామంటే, మోస్ట్ వెల్‌కమ్!

We will hope that they will not finish this work. I am sure they will not do it.

అందుకే మొన్న ఎవరో పుస్తకం అడిగారు. లైబ్రరీ తయారయ్యాక ఇస్తానన్నాను. ఇది వరకు ఇచ్చేసేవాడ్ని బుక్. ఇప్పుడు నేను ఇవ్వటం లేదు.

☺ తమాషా ఏమిటంటే, వాళ్ళు చదవటం మానేశారు.

అదీ డిఫాల్ట్ అంటే.

ఎవడో చేస్తే మేం ఉపయోగించుకుంటాం!

* "మనమే ఎందుకు చేయకూడదు?" అనే ఐడియా రాదు.


శ్రీ ఆ మనమే ఎప్పుడు చేయలేమో,
అంత వరకు వర్క్ జరగదు.

క్రిటిసిజమ్ కోసం చెప్పటం లేదమ్మా!

మీకు ఆ తపన ఉంది అంటున్నారు కనుక, ఆ తపనను కరెక్ట్ చేసుకోండి. తరవాత నువ్వేం అంటావ్, "మాస్టారు చెప్పారు, అయినా విన్లేదు" అని.

ఏం లాభం? వినాలి.

స్వస్తి.



# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - 7

## చేయవలసిన సహాయం



- మర్చిపోయేవాడింక గొప్పవాడేం అవుతాడు?
- పని ఎగ్గొట్టేవాడు గొప్పవాడు అవడు
- పరిస్థితుల వల్ల ఎదగలేదు అంటే కరెక్ట్ కాదు
- ఎప్పుడైతే అంతా నా నెత్తి మీద పడుతుంది అన్నావో, ఆ క్షణంలో నువ్వు బికారివి అయిపోయినట్టే
- కాలాన్ని ఉపయోగించుకోవటం బాధ్యత, నాశనం చేయటం బాధ్యతా రాహిత్యం
- మీ పనులు మీరే చేసుకోవాలి
- ఇతరుల బరువుని ఎప్పుడయితే ఎత్తుకున్నావో, నీ బరువు ఎవడో గురువు ఎత్తుకుంటాడు
- మీ జీవితాలలోనూ అలాగే మేటరు పోతోంది
- బాధ్యత స్వీకరించి, టైమ్ వేస్ట్ చేసుకోకుండా ఉంటే ఆటోమాటిక్‌గా రిచ్ అయిపోతావు

---

కొన్ని ఆలోచనలు మీకు తడతాయి.
అవి ఒకళ్ళు చెప్తే వచ్చేవి కావవి.
గబుక్కున పోతాయవి.

**అందుకే ఏమంటాం మనం?**

శిఖాబంధనం.

నువ్వు అప్పుడు వాటిని బంధించకపోతే పోతాయి. అందుకని శిఖాబంధనం అన్నారు.

మీకు ఒక ఐడియా వచ్చింది, లేకపోతే నేను చెప్పిన ఏదైనా అలాంటి ఐడియా, ఏమని, "నిరాశ ఉండకూడదు."

దీనికి లైఫ్‌లో మనకి పద్మం ఒక ఉదాహరణగా కనిపిస్తుంది.

**పద్మాన్ని ఎందుకు ఉదాహరణగా తీసుకుంటాం?**

మట్టిలో పుట్టింది.
చుట్టుప్రక్కల ఎవ్వరూ ఉండరు.
కానీ దాని దృష్టి ఎక్కడ ఉంటుంది?

సూర్యుడు వైపు ఉంటుంది.

**అంతకంటే మనం ఏం తీసిపోయాం?**

మట్టిలో పుట్టలేదు. మనల్ని ఎవడూ పట్టించుకోలేదు అనలేము. అందుకే లోటస్‌ని ఎగ్జాంపుల్‌గా తీసుకోమంటారు.

**ఏం చేస్తారా ఐడియాని మీరు?**

శిఖాబంధనం! శిఖాబంధనం అంటే అది.

బుర్రలోంచి ఓ ఐడియా వచ్చింది, బంధించకపోతే అసలా ఐడియా పోతుంది. ఆ నెక్స్ట్ డే ఆ ప్లాన్ పోతుంది.

సేమ్ టాపిక్‌లో అలాగే వ్రాసుకుంటారుగా!

అంచేత మొదటి రోజు జీవితం యొక్క ఉద్దేశ్యం ఏమిటి, మన లక్ష్యం ఏమిటి అనేది అవంతా డిస్కస్ చేసుకొని ఈ నిర్ణయానికి వచ్చాం.

రెండో రోజు టాపిక్‌లో ఏదైనా ఒక పాయింట్‌గాని, క్లారిటీ లేనిదిగాని మీకు డౌట్సున్నవి అడిగెయ్యండి.

- ఎక్కడెక్కడ రెస్పాన్స్‌బులిటీ ఉండాలో, అక్కడక్కడ ఆ రెస్పాన్స్‌బులిటీ తీసుకోం.

చాలాసార్లు ఉత్తరం వ్రాసుంటుంది, పోస్ట్ చెయ్యం. లేకపోతే ఉత్తరం వస్తుంది, గూట్లో పెట్టేస్తాం. చెప్పం. లేకపోతే ఈ కబురు అందచెయ్యి అని ఎవడో ఫ్రెండు చెప్తాడు, అందజెయ్యం.

"మర్చిపోయాం" అని చాలా తేలికగా అనేస్తాం.

- అలాంటివాడు గొప్పవాడు అవడు.

మర్చిపోయేవాడింక గొప్పవాడేం అవుతాడు?

అంచేత అది మనం కరెక్ట్ చేసుకోవాలి.

***అలాగే ఇంకా ఏమిటి,***

"అక్కడకి వెళితే పని అప్పచెబుతారేమో, వెళ్ళొద్దు!"

- పని ఎగ్గొట్టేవాడు గొప్పవాడు అవడు.

Accept responsibility.
మీరు ఆ పాయింట్ ఎప్పుడూ గుర్తుంచుకోండి.
ఆ ఒక్క పాయింటు చాలు మీకు.

ఇప్పుడు ఫలానా వాళ్ళని బాగు చెయ్యాలి అని గురువుగారికి ఎవడూ చెప్పలేదు.

***ఎందుకాయన పెట్టుకున్నాడు?***

రెస్పాన్సిబులిటి.

కాని విన్న వాళ్ళకి చెప్పగలడు ఆయన.
వినని వాళ్ళకు ఏం చెప్తారు?

ఇప్పుడీ పుస్తకం వ్రాయమన్నాను. మళ్ళా వ్రాయాలి. ఇలాగ ఒకొక్క పుస్తకం కంప్యూటర్ ముందు కూర్చుని నేను ఎన్నిసార్లు మారుస్తానో! అంతా బావుంది, ఇంకేం ఉంది, ప్రింటింగ్ రెడీ అంటారు. మళ్ళా ఏదో ఐడియా వస్తుంది. మళ్ళా రీ రైట్.

"అబ్బ!"

You can't become rich.

క్వాలిటీ ఇంపార్టెంట్.

మా స్నేహితుడు ఒకతను ఉన్నాడు. "రామకృష్ణా, ఒకసారి వ్రాసేశాక నేను మళ్ళా చూడను" అన్నాడు.

"ఎందుకు? బోర్! మళ్ళీ ఎందుకు చూడటం?"

అలా అంటే కుదరదు. మీరు పాలిష్ చేస్తే ఇప్పుడు షేపు మారలేదా? మళ్ళా ఎన్ని షేపులు మారుతుందో!

- కాని దీనివల్ల ఏమౌతోంది? అసలు ఆ పుస్తకం ఏమౌతుందో మనకు అనవసరం. కానీ మీకు చాలా స్పష్టంగా ఒక అవగాహన వచ్చేసింది.

అంచేత రేపు ఫలానా వాళ్ళు ఇవ్వలేదు, ఫలానా వాళ్ళ వల్ల నేను పైకి ఎదగలేదు అంటే ఒప్పుకోరు.

అది నీది బాధ్యత.

***నువ్వు ఎదగవద్దని ఎవడన్నాడు?***

మా నాన్నగారి వల్ల ఎదగలేదు,
మా అమ్మ వల్ల ఎదగలేదు,
ఫలానా వాళ్ళ వల్ల ఎదగలేదు,
పరిస్థితులు అనుకూలించక పోవటం వల్ల ఎదగలేదు అంటే కరెక్ట్ కాదు.

- కాళ్ళు పడిపోయాయి, చేతులు పడిపోయాయి, మాట్లాడలేడు, చేతులు వ్రాయవు. ఆయనకి ఫిజిక్సులో నోబుల్ ప్రైజ్ వచ్చింది.

ఫిజిక్సులో నోబుల్ ప్రైజ్ ఈ సంవత్సరమో, లాస్ట్ ఇయరో వచ్చింది. కాళ్ళు లేవు, చేతులు లేవు, తన చేత్తో అన్నం తినలేడు, కేవలం కళ్ళు, బుర్ర పనిచేస్తాయంతే.

***మామూలు వ్యక్తులు అయితే ఏం అనేవారు?***

ఆ డిసీజ్ ఆయనకి ఏడో ఏట వచ్చింది. అప్పుడు ఫిజిక్సు అదీ ఏం రాదు. నోబుల్ ప్రైజ్ వచ్చింది. పేరు

స్టీఫెన్ డబ్లు. హాకింగ్. అతను వ్రాసిన పుస్తకం టైమ్ మీదే ఉంది, ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్. మరి తనంతట తను ఎక్కడికి కదలలేడు. నాలికతో తిప్పుకుంటాడు అంతాను. ఆ వ్యక్తి రీసెర్చ్ స్కాలర్స్‌ని గైడ్ చేస్తున్నాడు.

**ఆయనకంటే మీరు ఎంత ఉన్నతస్థితిలో ఉన్నారు? మరి మీకెందుకు నిరాశ?**

- ఇంక అంతకంటే నిరాశాజనకమైన పరిస్థితి ఉండదు.
- -- ఒక విషయంలో నోబుల్ ప్రైజ్ పొందటంకంటే భౌతిక జగత్తులో నువు సాధించవలసింది ఏం లేదు.

అద్భుతమైన ఉదాహరణ అది.
అలాంటి వాళ్ళు ఎంతమందో!

(హెలెన్ ..) పుట్టు గుడ్డిది, పుట్టు మూగది, పుట్టు చెవిటిది. కళ్ళు పని చెయ్యవు, నోరు పనిచెయ్యదు, చెవులు పనిచెయ్యవు. ప్రెసిడెంట్లు, ప్రైమ్ మినిస్టర్లు ఆవిడ్ని ఇన్వయిట్ చేసేవారు.

**మరి వాళ్ళకంటే మీరు ఎంత ఉన్నత స్థితిలో ఉన్నారు?**

***వాళ్ళు ఎదగడానికి కారణం ఏమిటి?***

వాళ్ళు ఎవరి సహాయం అడగలేదు.

మనకి ఇవన్నీ ఉన్నా కూడా మీరు సహాయం అడుగుతున్నారు. అంతేగా! చెవులున్నాయ్, కళ్ళున్నాయ్, అవే వనరులు అని చెప్పాను కదా! **We have all these things and all healthy people.**

**మీ ఆరోగ్యానికి ఏం లోపం ఉంది?**

వాళ్ళతో పోల్చి చూసుకోండి మీరు.

అర్థమవుతోంది కదా!

***అంచేత మీ జీవితాల్లో మీరేం చేసుకోవాలంటే,***

ముందు దేనికో దానికి బాధ్యత తీసుకోండి.

ఎప్పుడయితే మీరు బాధ్యత తీసుకోవటం మొదలెడతారో, మెల్లి మెల్లిగా మనుష్యులు మీకు బాధ్యత ఇస్తారు. ముందు ఒక బాధ్యత ఇస్తారు. బాగానే చేశాడు అని ఇంకొకటిస్తారు. అలా ఒప్పుకుంటూ వెళ్ళి పోవటమే.

నాకు వద్దు అనం.

"అప్పుడు చివరికి అంతా నా నెత్తిమీద పడుతుంది కదా!"

- శ్రీ ఎప్పుడయితే నువ్వు నా నెత్తి మీద పడుతుంది అనుకున్నావో, రిచ్‌నెస్ కోల్పోయావు.

ఆ క్షణంలో నువ్వు బికారివి అయిపోయినట్టే.

ఇప్పుడు తల్లితండ్రులు వాళ్ళకి ఈ నిరాశ అదీ రావటానికి కారణం ఎందుకు అంటే, పిల్లలు వాళ్ళని బాధ్యతగా స్వీకరించటంలేదు. వాళ్ళు ఇష్టపడటంలేదా బాధ్యత. అప్పుడు ఏమైపోతున్నాయ్, అంతా న్యూక్లియర్ ఫేమిలీస్ అయిపోతున్నాయ్.

"మాకు తల్లి, తండ్రి ఎవరూ వద్దు!
నేను, నా భార్య అంతే!"

ఇంక పిల్లలు కూడా బరువనిపిస్తున్నారు.

- దానికి ఏదో పిచ్చి లాజిక్ పెట్టుకుని, ఫ్యామిలీ ప్లానింగ్స్ అవన్నీ పెట్టుకున్నాం. కానీ బాధ్యతలు స్వీకరించగలిగితే ప్రకృతిలో అవంతా ఏం అక్కర్లేదు.

***(ఎవరైనా ఇద్దరు కొట్టుకుంటూ ఉంటే ఆపడం బాధ్యతా, కాదా?)***

నేచురల్‌గా ఆపక్కర్లేదు. వాడెవడో రౌడీ అయ్యాడనుకో, నువ్వు అనవసరంగా వెళితే నిన్ను పొడిచి పారేస్తాడు.

- మనింట్లో కొట్లాట జరిగితే ఆపుకుంటే చాలు మనం. బయట వాళ్ళని ఆపక్కర్లేదు.
- -- <u>మనింట్లో కొట్టుకుంటూ, బయటెందుకు ఆపటం?</u>

***(జీవితం అనేది ఒక నిరంతర ప్రవాహం)***

ఇప్పుడు ఇంట్లోకి ఒక అగ్గిపెట్టె కావలసి వచ్చింది. మీరు రెండు పన్లు చెయ్యొచ్చు. అప్పుడే వెళ్ళి అగ్గిపెట్టె తేవచ్చు, లేకపోతే బయటికి వెళ్ళినప్పుడు తెస్తానని ఆగి పోవచ్చు, తరవాత ఏం అవ్వచ్చు? మర్చిపోవచ్చు.

సరే పక్కింటి వాళ్ళ దగ్గర్నుంచి 4 పుల్లలో, ఇక్కడ్నుంచో, అక్కడ్నుంచో తెచ్చుకుంటాం. పనులేం ఆగవు కదా, చేసేసుకుంటాం.

***కానీ, ఇక్కడ తమాషా ఏం జరుగుతుందంటే,***

ఇక్కడ మీకు ప్రోబ్లమ్స్ ఎక్కడ వస్తున్నాయో చెప్తున్నాను.

Life is a continuous process.

- నువ్వు పుట్టిన దగ్గర్నుంచి చచ్చిపోయేంత వరకు కాలానికి ఎక్కడైనా బ్రేక్ వచ్చిందా?

ఆ కంటిన్యూటీ, అఖండ మండలాకారం అని వ్రాస్తామే, పుట్టాం. ఫర్ ఎగ్జాంపుల్ నేను 14 అక్టోబరు 1948 మధ్యాహ్నం 3 గంటలకి పుట్టాను. టైమ్ స్టార్టయింది.

ఈ టైమ్ యొక్క కంటిన్యూటీ ఎంతవరకూ ఉంటుంది? నిద్రపోయినా, మెలకువగా ఉన్నా, ఎంత వరకూ కంటిన్యూ అవుతుంది?

నేను చచ్చేంత వరకు కంటిన్యూ అవుతుంది.

**తరవాత ఏం జరుగుతుంది?**

ఫలానా తారీఖున చచ్చాం.

- ఈ మధ్య టైమ్ కంటిన్యూటీలో ఎక్కడా బ్రేక్ లేదు.

**మీకు ఈ పాయింటు అర్థమైందా క్లియర్‌గా?**

ఈ బాధ్యతలు స్వీకరించటం అంటానే, దానికి మీరు చాలా జాగ్రత్తగా దీనిని ఉపయోగించుకోవచ్చు.

పుట్టాను, ఓ 70 ఏళ్ళు బ్రతికాను. అంటే, 70 x 365 రోజులు x 24 గంటలు x 60 నిమిషాలు x 60 సెకండ్లు. కొన్ని కోట్ల కోట్ల సెంకడ్సు వస్తుందికదా!

- ఈ కోట్ల కోట్ల సెకండ్సులో ఏ మినిట్ అయినా కంటిన్యూటీ మిస్సయిందా?

**కంటిన్యూటీ మిస్సవలేదు,**

నేను మిస్సయ్యాను!

కొన్ని గంటలు నిద్రపోయాను,
కొన్ని గంటలు సినిమా చూశాను,
కొన్ని గంటలు అనవసరంగా మాట్లాడాను.

**కాని టైమ్ ఏమయింది?**

కంటిన్యూస్‌గా వెళ్ళిపోయింది.

ఇందులో పనికొచ్చేటటువంటి పనులు,
పనికిరానటువంటి పనులు ఏవి అంటే,

బాధ్యత - బాధ్యతారాహిత్యము.

మనం కుటుంబంలో ఉన్నాం. అమ్మ మంచి నీళ్ళు అడిగింది. "నువ్వు తీసుకో అన్నావ్." కదా!

నీకు రావలసిన ఉద్యోగం ఇంకొకడికి వెళ్ళిపోతుంది.

అందుకు జాబ్‌లు రావటం లేదు.

మీ స్వార్థం కోసమయినా మీరు చేయాలి.

"మా అమ్మాయి చదువుకొంటోంది కనుక, మా అమ్మాయికి పనులు చెప్పము!"

ఆ అమ్మాయికి పెళ్ళికాదు.

**ఎందుకు పెళ్ళికాదు?**

నువ్వు పనులు చేయలేదు.

అర్థమవుతోందా? ఇది మీరు చాలా డీప్‌గా, చాలా జాగ్రత్తగా అవగాహన చేసుకొని, రెండు మూడు పేజీలు అయినా వ్రాయండి. పాయింట్సు చెప్తున్నాను కదా! రికార్డు కూడా అవుతోందిగా! డౌటొస్తే మీరు అది చూసుకోండి.

**అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్**
**తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః**

- ఈ టైమ్ అనేది ఉందే, ఇది మన అందరిలోనూ ఆవరించి ఉంది.

ఇవాళ ఎంత తారీఖు? (1999 మే) 17వ తారీఖు. టైమెంతయింది ఇప్పుడు? 10.25 ఎంతో అయింది.

ఈ కాలము అందరికీనా, నా ఒక్కడికేనా?

- అంచేత ఈ కాలాన్ని నువ్వు ఎలా ఉపయోగించుకుంటున్నావు అనేదాన్ని బట్టి అందరి జీవితాలు ఎఫెక్ట్ అవుతాయి.

లాజిక్ అర్థమయిందా?

లెక్చరర్ ఉన్నాడు, 10.30 టూ 11.30 కాలేజీలో క్లాసు తీసుకోవాలి. తీసుకోలేదు, ఏమైంది ఆ రోజు? ఆ రోజు వల్ల ఏమైందో మీరు ఆలోచించుకోండి.

- ఆ రోజు చెప్పవలసినటువంటి పాఠం 40మంది పిల్లలకి చెప్పలేదు. మరి వాళ్ళ జీవితాలలో ఆ రోజు వాడు చెప్పాల్సిన ఆ క్లాసు వాళ్ళు చచ్చిపోయేంత వరకూ కూడా వినలేరు. ఫినిష్!

మళ్ళీ వీడు చెప్పుకోవచ్చు,
కాని ఆ టైమ్‌లో చెప్పడుగా!

- అంచేత మీరు ఆ క్షణంలో చెయ్యవలసినటువంటి పని మీరు చెయ్యకపోతే ఇంక మీరు ఆ జీవితంలో, ఆ పనిని, ఆ క్షణంలో చెయ్యరు. కదా?

- అంచేత మొట్టమొదట మీరు స్వీకరించవలసింది, నేర్చుకోవలసింది ఏమిటంటే,
ఒక మంచి పని వస్తే తక్షణమే చేసేయాలి.

చెడ్డపని చేస్తే అనేక మందికి ఎఫెక్టవుతుందది. అంతకంటే ఏముంది! మరి అది వద్దనుకుంటున్నాం కదా!

అంచేత నేను ఎంచేత ఇక్కడ తక్షణమే చేసేయమంటానో, అది అర్థం చేసుకోండి.

"రేపు మళ్ళా మీరే తీసేయొచ్చు మాస్టారు!"

- ఒక చిన్న ఇల్లు వేసుకున్నాం, రేపు ఒక పెద్ద ఇల్లు కట్టుకోకూడదా?
మరి అప్పుడేం చేయాలి? చిన్న ఇల్లు తీసేస్తాం కదా!

-- మరి అక్కడున్న కామన్‌సెన్స్ ఇక్కడెందుకు రావటం లేదు మీకు?

- ఆలోచించి మీరు ఎలా కట్టగలరు?
రేపు ఏం ఆలోచన వస్తుందో?

- అంచేత మీకు ఆ క్షణంలో వచ్చినటువంటి ఆలోచన, ఆ క్షణంలోనే ఇంప్లిమెంట్ చేసేయాలి.

-- కారణం ఏమిటి అంటే, ఆ టైమ్ లింక్ ఉందే, ఇది మొత్తం ప్రపంచాన్ని ఒక సూత్రంలో కట్టిపెట్టింది.

ఈ రోజు అందరికీ 17వ తారీకే.
రేపు అందరికీ 18 వ తారీకే.
నువు మార్చలేవు దాన్ని.

***కాని నువ్వు ఏం మార్చగలవు?***

ఈ కాలాన్ని నువ్వు ఉపయోగించుకొంటావా, ఉపయోగించుకోవా?

అదీ బాధ్యత స్వీకరించటం అంటే.

- కాలాన్ని ఉపయోగించుకోవటం బాధ్యత.
నాశనం చేయటం బాధ్యతా రాహిత్యం.

తమ్ముడికి చదువు చెప్పావు,
అమ్మకి హెల్ప్ చేశావు,
జోళ్ళు పాలిష్ చేసుకున్నావ్,
నీ బట్టలు నువ్వు ఉతుక్కున్నావ్.

ఇదంతా బాధ్యత స్వీకరించటమే.

***ఎంచేత?***

నీ పని నువ్వు చేసుకోవటం వల్ల, ఇంకొకడి జీవితంలో ఉన్నటువంటి టైమ్ నీకు వాడు వెచ్చించటం లేదు. లాజిక్ అర్థమయిందా?

- నీ జీవితంలో ఇంకొకడి ప్రభావం రానివ్వకుండా మరి అంత వరకూ నీ జీవితాన్ని నువ్వు కరెక్ట్ చేసుకున్నావు కదా!

లాజిక్కు అర్థమవుతోందా? చాలా జాగ్రత్తగా అవగాహన చేసుకోండి, జరిగే తప్పు అది.

***ఇక్కడ కూడా అందుకే ఏం అంటున్నాను నేను,***

మీ డిస్కషన్ మీదే. మీ గ్రోత్ మీదే.

- సమాజాన్ని మారుస్తాం అనకండి, మీరు మారతారు.

-- మీరు మారారు కనుక,
మీ చుట్టుప్రక్కల సమాజం మారుతుంది.

- చీకట్లు పోవు. క్రొవ్వొత్తి వెలుగుతుంది. ఎంత దూరం వరకూ వెలుగొస్తుంది? అంత వరకే వస్తుంది. తరవాత మళ్ళా చీకటే.

- కానీ నేను చీకట్లు పోగొడతాను, పోగొడతాను అని చెప్పి నువ్వు క్రొవ్వొత్తి వెలిగించకపోతే ఏం లాభం?

అర్థమయిందమ్మా! అంచేత బాధ్యత అంటే అది,
యుటిలైజేషన్ ఆఫ్ టైమ్.

***ఎందుకు యుటిలైజ్ చేసుకోవాలంటే,***

ఒక్కడు కనుక వాడి టైమ్‌ని ఉపయోగించుకోకపోతే, కొన్ని కోట్లమందిని వాడు నాశనం చేసినవాడవుతాడు. అందువల్ల బెడిసికొడుతుందది.

మీరు ఓ మంచినీళ్ళ గ్లాసు అందించకపోవటం, కంచాలు పెట్టుకోకుండా, అమ్మని పెట్టమనటం!

సహకరించుకోవచ్చు కదా!

"నేను చాలా సీరియస్‌గా చదువుకొంటున్నాను, అంచేత కంచాలు పెట్టం, అమ్మకి హెల్ప్ చేయం."

రేపు నీకు ఎవడూ హెల్ప్ చేయడు.
గ్యారంటీగా ఎవడూ హెల్ప్ చేయడు.

**ఎంచేత?**

నీ జీవితంలో నువ్వు హెల్ప్ అనేటటువంటి వైబ్రేషన్స్ పొందుపర్చుకోవటం లేదు.

కాని ఈ హెల్ప్ ఈజీకదా! బయటి వాడికి ఎవడికో హెల్ప్ చేయటం ఎందుకు? ఇది చాలా సింపుల్.

ప్లన్, కాలము యొక్క చక్రము నిన్ను ఆ కుటుంబంలో పడేసింది. ఎందుకు?

అక్కడ బాధ్యత తీసుకోమని.

"అది తప్ప నేను ఎక్కడో బాధ్యత తీసుకుంటాను!"

నాకు చాలా సార్లు నవ్వొస్తుందది. స్వయం సేవకులు కావాలి అంటారు. ఎందుకు నవ్వొచ్చింది?

**స్వయంసేవకుడు అంటే ఎవడు?**

వాడి పనులు వాడు చేసుకొనేవాడు.

మరి వాడి పనులు వాడు చేసుకొనేవాడు బయట ఎందుకు చేయటం?

**ఆ మాటలో ఉన్న విచిత్రత అర్థమయిందా?**

- వాడి పనులు వాడు చేసుకోగలగటమే ఇంకొకడికి సహాయం చేయటం అని అర్థం. వలంటీర్స్ కావాలి, స్వయం సేవకులు కావాలి అంటే అర్థం అది.

**మనం దాన్ని కాస్త జాగ్రత్తగా పట్టుకుంటే,**

నీ పని నువ్వు చేసుకోలేని వాడివి,
నువ్వే ఇతరుల మీద ఆధారపడేవాడివి,
ఇంకొకడికి ఏం సహాయం చేస్తావ్?

చెయ్యలేవ్.

- అంచేత ఆ స్వయంసేవక వృత్తి మీరు డెవలప్ చేసుకోవాలి.

-- అంచేత ఇళ్ళల్లో అక్కడ మీ పనులు పనిమనిషి కూడా చేయటానికి వీలులేదు.

అందుకే రిచ్ కంట్రీలో పనిమనుషులు దొరకరు.

**అంచేత ఏం చేస్తారు,**

ఇక్కడ్నుంచి పెళ్ళి చేసుకొని తీసుకుపోతారు.

నలభై ఏడు రోజులా, ఏదో సినిమా చూశాన్నేను. అందరూ అలా ఉన్నారో లేదో నాకు తెలీదు కాని, అమెరికాలో అక్కడా మీకు పని మనుషులు దొరకరు.

- ఇక్కడ భార్యల పేరుతో పనిమనుషులు చాలా ఈజీగా దొరుకుతారు, తీసుకుపోతారు.

సరే, అక్కడ జరిగే గందరగోళాలంతా మనకి ఎందుకు కాని, అక్కడేం జరుగుతోంది? ఎందుకు పని మనుషులు అమెరికాలో దొరకటం లేదు?

అందరూ స్వయంసేవకులే.
అందరూ స్వయంసేవకులే కనుక.

మన ఫిజిక్స్ ప్రొఫెసరుగారు (పీసుపాటి శర్మగారు) చెప్పున్నారు, ఈయన అమెరికా వెళ్ళారు, ఫలానా రూమ్‌లో ఉండండి అని ఒక రూమ్ ఇచ్చారు. ఇంతలో ఏదో కారు పేరు చెప్పారు, చాలా కాస్ట్లీ బ్రాండ్ నేమ్. వచ్చి ఆగిందట. అందులోంచి ఒక వ్యక్తి దిగాడు. సూటూ బూటూ అవీ కూడా అంతా ఆ లెవెల్‌లో ఉంది.

ఈయన అక్కడికి రీసెర్చికి వెళ్ళాడు.

ఎవడో ప్రొఫెసరో ఎవడో వచ్చాడేమో అని తలుపు తీస్తే, "గుడ్ మార్నింగ్ సార్" అన్నాడట వాడు. అంటే మనం కూడా నమస్కారం అంటాం కదా! ఈయనా "గుడ్ మార్నింగ్ సార్" అన్నాడు. సరే, "వేర్ ఈజ్ యువర్ కిచెన్" అదీ ఇదీ ఏదో అడిగాడు.

అంటే పనివాడు వాడు. కారులో వచ్చాడు.

రిచ్‌నెస్!

**ఆ రిచ్‌నెస్ ఎందువల్ల ఉంది?**

వాళ్ళ పనులు వాళ్ళు చేసుకుంటారు కనుక.

- వాళ్ళ దగ్గర్నుంచి మనం నేర్చుకోవాల్సింది అది.

మనమూ?

ఇంకొకడెవడో చేయాలి మనకి.

- ఇంకొకడు ఎవడో ఎంత చేస్తే మనం అంత గొప్ప వాళ్ళం అన్నమాట.

అబ్రహాం లింకను ఒకరోజు వైట్‌హౌస్‌లో కూర్చుని బూట్ పాలిష్ చేసుకుంటున్నాట్ట. సెనేటరు వచ్చాడు. అంటే మన ఎం.పీ. టైపు.

"అదేమిటి, మీరు జోళ్ళు పాలిష్ చేసుకుంటున్నారా?" అన్నాట్ట. "ఏం, నీ జోళ్ళు నువ్వు పాలిష్ చేసుకోవటంలేదా" అని అడిగాడట ప్రెసిడెంట్.

**మనం?**

జోళ్ళని కనీసం ఒక వ్యవస్థగా పెట్టం. అంచేత అర్థమవుతోందా, బాధ్యత అంటే. జోళ్ళు అడ్డదిడ్డంగా ఉన్నాయి, లైన్లో పెట్టేయండి.

ఎక్కడ? ఇక్కడ. లేకపోతే మీ ఇంట్లో. దయచేసి ఇంకొకళ్ళ ఇంటికెళ్ళి లైన్లో పెట్టకండి.

కాని మనకి అలా చూపించుకోవటం ఎక్కువ.

ఇతరుల ఇంటికెళ్ళి చేస్తాం.
మనింట్లో మనం చేయం.

అది తప్పు. రిజల్ట్స్ రావు.

**ఎంచేత?**

That is not your domain. ఇంకొకళ్ళ ఇల్లు. డొమైన్ అంటే అర్థమవుతోందా, మీ రాజ్యం కాదది.

**మీకు హక్కు ఎక్కడుంది?**

మీ ఇంట్లో ఉంది, లేకపోతే ఆశ్రమాల్లో ఉంటుంది.

ఆశ్రమాల్లో ఎందుకు ఉంటుంది అంటే మీరు నేర్చుకుంటున్నారు కనుక. అంచేత ఇక్కడెక్కడయినా మీరు సర్దేయొచ్చు. ఏం ఫర్వాలేదు.

కానీ, మీరు ఇంటికెళ్ళిపోయిన తరవాత మాత్రం, ఇంకొకళ్ళ ఇంటికి వెళ్ళి సర్దా వద్దు, వాళ్ళకి చెప్పావద్దు. అనవసరం.

**ఎంచేత?**

ఇది ఇంపార్టెంటు క్వశ్చను అని తెలిసాక, రేపు పరీక్షలో ఏం చేస్తాం మనం సాధారణంగా? నాకు తెలిసిపోతే నేను మాత్రం ఎవడికీ చెప్పను. నేను జాగ్రత్తగా చదువుకుంటాను. ఇంకొకళ్ళ ఇంటికి వెళ్ళి ఏం నేర్చుకుంటాను, వాడికేదయినా ఇంపార్టెంటు క్వశ్చను తెలిస్తే, అది నేర్చుకుంటాను. అది ఇక్కడ కూడా అంతేగా!

అంచేత బాధ్యత స్వీకరించటం చాలా ముఖ్యమని తెలిశాక, మీరు స్వీకరించండి. ఇంకొకళ్ళకి చెప్పకండి. అర్థమయిందా, ఈ బాధ్యత మీద కాస్త చాలా సీరియస్‌గా డిస్కస్ చేసుకోండి.

**అక్కడ బూజు కట్టించిందనుకో, ఏం చేయాలి?**

తక్షణమే దులిపేయాలి.

కాని క్లాసు జరుగుతున్నప్పుడేం దులపక్కర్లేదు. గుర్తుంచుకొని క్లాసు అయిపోగానే దులిపేయాలి. ఇళ్ళల్లో కూడా అంతే.

**కాని ఇంట్లో టెక్స్ట్ బుక్ చదువుతున్నావనుకో,**

అప్పుడు బూజు కనిపిస్తే,
దులిపేసి చదువుకోండి.

చూడండి ఏం అవుతుందో.

- అక్కడి బూజు తీస్తే,
  మీ మనస్సుల్లో బూజులు పోతాయి.

అంతా ఇంటర్‌లింకుడే.

మొత్తం ప్రపంచం ఇంటర్‌లింకుడు, అదీ అక్కడ చెప్పేది. ఒక దానికి ఒకటి, ఒక దానికి ఒకటి లింకు.

ఇరాక్ అక్కడ వార్ జరిగిందంటే మనకు పెట్రోలు రాదు, పెట్రోలు రాకపోతే పెట్రోలు ఖరీదు పెరుగుతుంది. నువ్వు నడిచి వెళ్ళాలి.

**ఇదంతా ఎందువల్ల అంటే,**

అక్కడెవడో కొట్టుకున్నాడు.

**మరేం చేయాలి?**

మీకు పెట్రోలు కావాలంటే వాడు కొట్టుకోకుండా చూడాలి.

ఇప్పుడు అర్థమయింది కదా! అంచేత ఇంక మీరు డిస్కస్ చేసి మీ నోట్సు వ్రాసుకోండి.

మొదట స్పీచ్. స్పీచ్ అయిపోగానే స్పీచ్‌లో చెప్పినటువంటి ఇంపార్టెంట్ టాపిక్స్.

ఒకదాని తరవాత ఒకటి టాపిక్స్ పేర్లుంటాయి.

దాని తరవాత మొదటి పాయింటుని డిస్కస్ చేయండి.

డిస్కషనులో దాని గురించి ముందు మీ ఒపీనియను ఏమిటి? ఎక్కడ తప్పులు చేస్తున్నాం, మీ ఇష్టం, ఎలా డిస్కస్ చేస్తారో, అలా డిస్కస్ చేయండి.

ఒకొక్క టాపిక్ ఒకొక్కలాగా డిస్కషన్ వస్తుంది, ఆ రోజు మూడ్ బట్టి, ఆ టైమ్ బట్టి.

దాని తరవాత రెండో పాయింటు, మూడో పాయింటు, ఆరో పాయింటు, ఏడో పాయింటు అలా డిస్కస్ చేసుకొంటూవుంటారు, ఆ డిస్కషన్ అప్పుడే ఒపీనియన్స్ కూడా అక్కడే వ్రాసేస్తారు. తరవాత అంతా కలిపి కన్‌క్లూజన్స్. క్లియర్? కన్‌క్లూజన్స్ కదా! దాన్ని బట్టి మీరు ఏం కన్‌క్లూజన్‌కి వచ్చారు?

పాయింట్ వైజ్‌గా వ్రాసేస్తారు.
కాని డీటైల్డుగా ఉండవు ఇంక.

ఇలాగే వ్యవస్థీకృతమైన జీవితం, సమయాన్ని సదుపయోగం చేసేటటువంటి జీవితము అని ఒక సింపుల్ టిప్స్. అందులో మీ లైఫ్‌లోనే మీలో ఏదైనా మార్చుకోవటానికి ఇమీడియట్‌గా ఏదైనా స్ఫూర్తి వచ్చిందనుకోండి, ప్రేరణ! ఇదుగో ఈ తప్పు చేశాం మేము. ఇది చదివాక, ఇది విన్నాక, మేము మా జీవితాన్ని ఇలా మార్చుకోబోతున్నాం అని ఆ కన్‌క్లూజన్‌లో వ్రాసెయ్యండి.

**ఎంచేతంటే,**

మొట్టమొదట ఏమిటంటే, రిజల్ట్ కావాలి.

ఇంత గొప్పది మనం మాట్లాడుకున్నా ఆచరణ లేదనుకోండి, ఎందుకూ పనికిరాదు. అంచేత ప్రతీ చోటా మీరు బాధ్యత స్వీకరించటమే.

బరువు నెత్తిమీద పెట్టుకుని ఎవడో వస్తున్నాడు. నాన్న వాళ్ళూ సంచి తీసుకొస్తూ ఉంటే వెళ్ళి ఏం నేర్పుతాం? ముందు ఆ సంచి పట్టుకో! చిన్నప్పుడు నేర్పేవారు.

ఇప్పుడు ఆయన బరువు మోసుకొస్తున్నా, ఎవడూ కూర్చున్న చోటు నుంచి కదలడు.

**ఎంచేత?**

వీళ్ళే చెడగొట్టారు వాళ్ళని.
మనమే చెడగొడతాం.

మీరు మరి చెడిపోకండి ఇంక.
వాళ్ళు ఎలాగు చెప్పరు మీకు.

**ఎంచేతంటే,**

వాళ్ళు ప్రేమ అనుకుంటారు,
అది మోహం అనుకుంటారు.

మూర్ఖత్వం అది.

**అంటే ఏంటక్కడ?**

బాధ్యత స్వీకరించటమే. "నువ్వు ఇంత వరకు మోసుకొచ్చావు కదా, ఇంక ఇప్పుడు నేను మోస్తాను!"

ఆ కొంచెమే,
రెండు అడుగులు అయితే మాత్రం ఏమైంది?

- ఇతరుల చేతిలో బరువు ఎప్పుడయితే నువ్వు ఎత్తుకుంటావో, నీ బరువు ఎవడో గురువు ఎత్తుకుంటాడు.

లేకపోతే ఆయన ఎత్తుకోలేడు.

ఇది కంటిన్యుటీ ప్రోసెస్, షిఫ్ట్ సిస్టమ్.

- మీరు ఆ కంప్యూటర్‌ని చూస్తే మీకు భలే అర్థమవుతాయి. అంచేతే నేను మోడరన్ ఏజ్‌లో కంప్యూటర్ భలే ఉపయోగపడుతుందని అంటాను.

ఇక్కడెక్కడో వాడు ఒక చోట అలా కొడతాడు, మొత్తం ఆ వంద పేజీలు ఉన్న మేటరు వెనక్కి వెళ్ళిపోతుంది. అంచేత 70వ పేజీలో ఉన్నది వెనక్కి వెళ్ళిపోయిందనుకో, అంటే అంతవరకూ 70లో ఉన్నది వాడు పోగొట్టుకున్నట్టేకదా!

మీ జీవితాల్లోనూ అలాగే మేటరు పోతోంది.

- ఈ రోజు మీరేమీ నేర్చుకోలేదు అంటే ఈ రోజు పోయినట్టేగా! అలాగే ఎన్ని సంవత్సరాలు, ఎన్ని రోజులు పోయాయో!

పోయాయని కూర్చుంటే ఏం లాభం? దాన్ని ఇప్పుడు మేకప్ చేసుకోవాలి.

క్లియర్‌గా అర్థమైందా?

ఇంకా ఏమైనా డౌటుంటే అడిగెయ్యమ్మా.

**ఓం అపవిత్ర్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా**
**యః స్మరే త్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శుచిః**

అనే శ్లోకం చదివినప్పుడు దాని అర్థం ఏమిటంటే, ఎదుటివాడు చెప్పింది మనకు తక్షణమే అర్థమైపోతే మైండ్ క్లియర్‌గా ఉందని అర్థం.

కాని ఎదుటివాడు చెప్తూన్నప్పుడు, చాలా స్పష్టంగా మీ అవగాహన ప్రక్కన పెట్టేయగలగాలి.

అది నేర్చుకుంటే వస్తుంది, లేకపోతే రాదది. మనం దానికి అలవాటు పడిపోయాం. ఎప్పుడూ నా అనేది తప్ప, ఎదుటివాడు ఏం చెప్తున్నాడో మనం విన్పించుకోం.

అంచేత మీరు ఎప్పుడు చెప్తారని కూడా అడిగే వాళ్ళున్నారు చాలామంది. వినం మనం. ఏం చెప్పినా అది చెప్పారా అంటాం మళ్ళా.

**ఎంచేత?**

మనస్సు ఖాళీగా లేదప్పుడు.

సరేనా! ఇంకా?

**ఇప్పుడు ఎప్పుడూ నేను చివరికి చెప్పేదేమిటంటే,**

<u>బాధ్యత స్వీకరించటం.</u>

<u>టైమ్‌ని వేస్ట్ చేసుకోకుండా ఉండటం.</u>

- అసలు చివరికి రెండే ప్రిన్స్‌పుల్స్ మిగులుతాయి. ఇవన్నీ ఇంక దాని చుట్టూ అల్లుకుంటాం. కన్‌క్లూజన్ మీరు దానికొస్తారు.

**మనం చేసే తప్పు ఏమిటి?**

బాధ్యతల్ని స్వీకరించం.

**రెండోది ఏమిటి?**

టైమ్‌ని వేస్ట్ చేస్తాం.

శ్రీ ఈ రెండూ నువ్వు చేయకుండా ఉంటే,
ఆటోమాటిక్‌గా నువ్వు రిచ్ అయిపోతావు.

చివరికి కన్‌క్లూజను సో సింపులు.

కానీ దాని వెనకాతల ఇంత గందరగోళం లేకపోతే బాధ్యత స్వీకరించటమంటే ఏమిటో అర్థం కాదు.

**ఇంకోకటి,**


ఈసారి ఏ బుక్ వ్రాసినా,
ఇటు తెలుగులోనూ ఉండాలి,
అటు ఇంగ్లీషులోనూ ఉండాలి.

ఇంక చివరి చివరి చివరికి ఇంగ్లీషులోకి మారిపోతుంది. తెలుగులో కావలసినంత లిటరేచర్ ఉంది. కానీ, ఇంగ్లీషులో లేదు. మన వెబ్ సైట్ ఇవాళ స్టార్ట్ చేశాడు, Amruthavarsini.org అని పెట్టాడు. మీరు కంప్యూటర్స్ ఉన్న వాళ్ళకి చెప్పండి. కావాలంటే వాళ్ళు చూసుకోవచ్చు అందులో. ఇవాళే స్టార్ట్ చేశాడు.

ఇంటర్నేషనల్ అయిపోయామన్నమాట మనం.

ఓకే! కదిలేదా నేను మరి!

స్వస్తి.



# ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - 8

## పొందవలసిన అపురూప కానుక



- నీరసం అనేది మనిషి యొక్క సహజ లక్షణం కాదు
- ఈ జగత్తును ఆ విధంగా మిథ్య అన్నారు
- అది భగవంతుడికి దగ్గరగా బ్రతికితే తెలుస్తుంది
- ఆటమ్‌నే చూపించలేకపోతే, అంతకంటే సూక్ష్మమైన పరమాత్మను ఎలా చూపిస్తావు?
- మనస్సుని మనం ఏర్పరచుకున్నాం
- మనస్సుకి అతీతమైన స్థితికి వెళ్లటానికి మనం శారీరకంగా, మానసికంగా అలసిపోవాలి
- నువ్వు హీరో అవటానికి అది ఛాన్సేమో!
- ప్రోబ్లమ్‌కి నీ ఎబిలిటీలో 1/3 ఉపయోగిస్తే చాలు
- అశరీరధారులైన మాస్టర్స్ చేసే సహాయాన్నే మనం ఇన్‌ట్యూషన్ అంటాం
- బాగా కష్టపడితే, మెలకువగానే కలగనవచ్చు

---

జీవితాన్ని సవ్యమైన దిశలో జీవించటం మొదలు పెట్టటంలో చాలా అడ్డంకులు వస్తాయి.

***మొట్టమొదటి అడ్డంకి ఏం వస్తుంది అంటే,***

- మనవాళ్ళు చెడ్డపని చేస్తే ఎవడూ ఏం అనడుకాని, మంచిపని చేస్తే మాత్రం భలే ఏడిపిస్తారు.

హరేరామ హరేకృష్ణ మూవ్‌మెంట్ చూశారుకదా, ఇండియాలో గుండు గీయించుకొని డాన్స్ చేస్తున్నవాళ్ళని ఎప్పుడైనా అలా చూశారా? ఫారిన్ కంట్రీస్‌లో వాళ్ళు చేస్తారు. That is why they are rich.

అంటే డాన్స్ చేయటం వల్ల రిచ్ కారు. అది మంచిది అని అనుకుంటే వాళ్ళు దాన్ని ఆచరిస్తారు.

మరి అలాంటివి మనం అమలు చేయాలా?

మీరు అలాంటివి చేయక్కర్లేదు. అలాంటి బట్టలు వేసుకొని రోడ్లు మీదేం డాన్స్ చేయక్కర్లేదు.

కానీ మీరు ఇంటికి వెళ్ళాక బాధ్యతల్ని మీరు స్వీకరిస్తున్నప్పుడు మీ అమ్మకాని, నాన్నకాని, వాళ్ళుకాని అడ్డుపడితే, లేకపోతే వెక్కిరిస్తే, "వాళ్లు వెక్కిరిస్తున్నారుకదా అని మానేశాం మాస్టారు!" అని చెప్పకండి. వెక్కిరిస్తున్నారు కదాని చాలా విషయాలు మనం మాట్లాడం. ఇంటికెళ్ళగానే ఈ వీక్ పాయింట్స్ మీకు తగులుతాయి

***రెండవ వీక్ పాయింట్ ఏమిటంటే,***

డిఫాల్ట్ సిస్టమ్.

**ఓపాల్ట్ సిస్టమ్ ఏమిటి?**

మళ్ళా మీరు నీరసించిపోవటం.

- ఆ నీరసం అనేది మనిషి యొక్క సహజ లక్షణం కాదు. ఆ నీరసించిపోవటం అనేది మీ వీక్‌నెస్ అంతే.

-- మీరు దానికి అలవాటు పడిపోయారు.

"రేపు ఏం అవుతుందో,

ఆ తరవాత ఏం అవుతుందో,

ఇది జరగలేదుకదా! ఇది జరగలేకపోవటం వల్ల అదేదో అయిపోతుంది ......"

ఎల్.ఐ.సి. పేరు విన్నారా ఎప్పుడైనా? ఎల్.ఐ.సీలో కమీషన్ చాలా ఎక్కువ ఇస్తారు. తెలుసా ఆ సంగతి మీకు? ఎందుకు ఎల్.ఐ.సీ. చేస్తాం మనం? తెలుసా? వాళ్ళు మీ దగ్గరకి వచ్చి ఏం చెప్తారు, "రేపు మీకేదైనా అయితే?" అని చెప్తారు వాళ్ళు. నిజంగా ఎల్.ఐ.సి. చేసిన వాళ్ళు అందరూ చచ్చిపోతే వాళ్ళు బ్యాంక్రప్ట్ అవుతారు. చచ్చిపోవద్దూ!

**కాని వాళ్ళకి లాభాలు ఎందుకొస్తున్నాయి?**

చావటం లేదు కనుక.

- అంచేత మీరు అనుకున్న బాధలు సహజంగా రావు.

-- వాడు ఏ బాధలు చెప్పి నిన్ను భయపెట్టి పాలసీ కట్టించుకొంటున్నాడో, ఆ బాధలు రావు.

అంటే ఎల్.ఐ.సీ. చెయ్యొచ్చా, చెయ్యకూడదా? దాని గురించి నేను మాట్లాట్టంలేదు. నేను చెప్పేదేమిటీ అంటే, మీ మానసికస్థితి అలా అయిపోయింది. "ఎల్.ఐ.సీ. చేయలేదా? అరే, రేపు లైఫ్ రిస్క్!"

అర్థమయిందా పాయింట్? చాలా జాగ్రత్తగా మీరు అది అర్థంచేసుకోండి.

- మీ మానసికస్థితిని ఈ స్థితి నుంచి దిగజారిపోనివ్వకండి. ఈ మానసికస్థితి, ఈ ఉత్సాహాన్ని నిరంతరం ఉంచుకొని, ప్రతీ రోజు మీరు ఏదో ఒకటి, ఒక అడుగు ముందుకు వేయగలగాలి.

**ఇక్కడ మీరు చూస్తున్నారు కదా,**

ఒకరోజు తరవాత ఒకరోజు, ఒకరోజు తరవాత ఒక రోజు పాపం వాళ్ళని ఖాళీగా ఉండనివ్వను. వాళ్ళు ఏదో చేస్తూవుంటే, మళ్ళా ఇంకోటేదో చెప్పేస్తూవుంటాను. అదేదో చేస్తూవుంటే, ఇంకోటేదో చెప్పేస్తూవుంటే పాపం ఇది చేస్తూ వాళ్ళు అది చేయకపోతే, మళ్ళా అదెందుకు చేయలేదంటూ వుంటాను.

- మరి నేనూ అదే చేస్తూవుంటానుకదా! రకరకాలుగా విద్యలూ అవీ నేర్చుకోవటానికి ట్రై చేస్తున్నానుకదా!

అంచేత మీ దగ్గర ఉన్న అపర్చ్యూనిటీస్‌లో మీకు తెలుసున్న వాళ్ళ దగ్గర ఏదైనా స్పెషల్ నాలెడ్జి ఉంటే, దాన్ని నేర్చుకోవటానికి ట్రై చేయండి.

**ఏం చేస్తూ?**

మీ పనులు మీరు చేస్తూ.

వాటిని నెగ్లెట్ చేస్తూ కాదు.

- స్టూడెంట్ అయితే ఇది వరకు కంటే మీకు ఎక్కువ మంచి మార్కులు రావాలి.

**ఎంచేత?**

మీరు ఎక్కువ సీరియస్‌గా చదువుతారు ఇప్పుడు. ఎక్కువ బాధ్యతగా చదువుతారు.

అవంతా చేస్తూ ఇది ఎక్స్‌ట్రా.

ఏవేం నేర్చుకోవాలి మీరు ఎక్స్‌ట్రాగా నేర్చుకోవటానికి?

**రెండు మూడు పాయింట్లు చెప్పేశాను,**

అస్ట్రాలజీ ఒకటి,

హోమియోపతీ ఒకటి.

లేదూ, మీ పరిచయస్థులు ఎవరికైనా ఏదైనా ఒక విశేషమైనటువంటి స్పెషల్ జ్ఞానం ఉందనుకోండి, దాన్ని వదలకండి మీరు. దాన్ని నేర్చుకోవటానికి ప్రయత్నించండి.

- కానీ, మీరు నేర్చుకోవటానికి ప్రయత్నిస్తున్నప్పుడు మీ క్లాస్ వర్క్‌కాని, ఇంటిలోని బాధ్యతల్నికాని నెగ్లెట్ చేశారనుకోండి,

నేను చెప్పిందంతా వేస్ట్.

**మీరు ఎప్పుడూ గుర్తుంచుకోండి,**

ఇదంతా ఎక్స్‌ట్రా. ఇవాళ ఇక్కడ మీరు నేర్చుకుని వెళ్ళేదంతా కూడా, మీ జీవితాలలో It should be extra.

- చివరికి మీ ఇండ్లలో కాని, మీ స్నేహితుల్లో కాని, మీ యొక్క ప్రవర్తన ఎలా ఉండాలి అంటే,

నువ్వు ఇంట్లోంచి వెళ్ళిపోతే, "హమ్మయ్యా పీడా వదిలింది బాబూ" అనుకోకుండా,

"వీడు వెళ్ళిపోతే మా పనులెట్లా? ఇన్ని పనులు చేసే వాడు కదా!" అనుకోవాలి.

"అలా ఉంటే అందరూ మనల్ని ఎక్స్‌ప్లాయిడ్ చేస్తున్నారు మాస్టారు!"

**నువ్వు నేచర్ని ఎక్స్‌ప్లాయిడ్ చేయటంలేదు?**

కళ్ళు ఇచ్చింది, చెవులిచ్చింది,
నోరిచ్చింది, టైమిచ్చింది,
నువ్వేం చేస్తున్నావ్ దాన్ని?
ఎక్స్‌ప్లాయిడ్ చేయటంతప్ప. అంతేగా!

- అంచేత ఏం పరవాలేదు, నిన్ను మనుషులు ఎక్స్‌ప్లాయిడ్ చేసినంత మాత్రాన నీకు ఏదీ లాస్ రాదు, అది గుర్తుంచుకోండమ్మా.

చేసినది ఎప్పుడూ పోదు.

**దాన్నే కర్మసిద్ధాంతం అని చెప్తాం.**

మీరు ఆ సిద్ధాంతంలోకి వెళ్లొద్దసలు.

**మీరు ఏం నేర్చుకొంటున్నారు?**

- పూర్తి బాధ్యత వహిస్తాం.
- ఎవరు వెక్కిరించినా బాధ్యతల్ని వదలం.
- సాధ్యమైనంత వరకు క్రొత్త విషయాలు నేర్చుకొంటాం.
- ఇదంతా నేర్చుకుంటున్నప్పటికీ కూడా ఎవరు ఏమన్నా కూడా నేను ఇతరులకి చేసేటటువంటి హెల్ప్ నేను ఎట్టి పరిస్థితుల్లోనూ మానను!
- మీరు చేయగలిగే హెల్ప్ ఏదైనా ఉంటే, నేను చేస్తానిది అని ముందు మీరు ఆఫర్ చేయండి.

ఏం తప్పులేదు. దాని వల్ల నాకు ఎన్ని సార్లు లాభం వచ్చిందో నేను మీకు చాలా ఎగ్జాంపుల్స్ ఇచ్చానుకదా!

కానీ ఇప్పుడు నువ్వు ఎవరికైనా హెల్ప్ చేస్తానంటే ముందు ఇంట్లో వాళ్ళే వద్దు అంటారు.

అక్కడ మళ్ళా కామన్‌సెన్స్ చూసుకోవాలి.

- నువు చేసేటటువంటి హెల్ప్ ఇంట్లో వాళ్ళని బాధ పెట్టకుండా, సమాజం నీ మీద వేలెట్టి చూపకుండా చేయగలిగే హెల్ప్ అవ్వాలి.

**అతిగా దేనికి వెళ్ళినా కూడా మంచిదికాదు.**

అంతవరకూ అర్థమయిందికదా! ఇంక మీరు చెప్పదల్చుకున్నది కాని, "మీరు ఏదో ఇలా అనేస్తే బాగానే ఉంది" అని నన్ను వాయించదల్చుకున్నది కాని, డౌట్స్ ఏవో ఉంటాయికదా, వాటిని అడగండి.

రిలాక్సింగ్ మూడ్‌లో ఉండండి. ఫైనల్‌గా చెప్పేది అసలు చెప్పేశానుకదా! ఇంక చెప్పేదేం లేదు.

**ప్రశ్న :** భగవంతుని ఇచ్ఛ ప్రకారమే బోడీలో ఉన్న పార్ట్స్ కాని, వాటి ఫంక్షనింగ్ కాని ఉంటుందని చెప్తారు కదండి. మరి, యోగవాసిష్ఠంలో ఈ జగత్తు మిథ్య అని ఎలా చెప్తున్నారండి?

-- ఇంత పెర్‌ఫెక్టుగా, ఇంత కరెక్టగా తయారుచేసిన బోడీని మిథ్య అని ఎలా అనగలం?

**జవాబు:**

మిథ్య అని జగత్తు గురించి చెప్పలేదు.

- ఉపనిషత్తులు వాటిల్లో కూడా ఈ ప్రపంచం అంతా కూడా భగవంతుని యొక్క ఎక్స్‌ప్రెషన్ అనే చెప్పారు.

-- మరి ఇది భగవంతుడి యొక్క ఎక్స్‌ప్రెషన్ అయితే ఇది మిథ్య ఎలా అవుతుంది?

- మనల్ని సర్వనాశనం వైపు తీసుకెళ్ళటానికి కొంత మంది దద్దమ్మలు చెప్పినటువంటి మాటలు అవి. దాంతో నాశనం అయిపోయింది మొత్తం.

ఇది మిథ్యకాదు.

**ఎందుకు మిథ్య అవుతుంది?**

"ఆ చెప్పినవాడ్ని నువ్వు ఒక కొట్టుకొట్టు, వాడి బుర్ర కచ్చితంగా పగులుతుంది" అన్నాడు రజనీష్.

**ఆయన వాడిన మాట ఏమిటంటే,**

"సరే నువ్వు మిథ్య అన్నావ్. సరే నీ తల మీద నేను ఒక కర్ర పెట్టి బాదాను. ఏమౌతుంది?" అన్నాడు.

**మిథ్య అయితే ఏమవుతుంది? పగలదా?**

పగులుతుందిగా!

**మరి మిథ్య ఎక్కడుంది?**

కాజ్ అండ్ ఎఫెక్ట్ ఉందికదా!

నువు ఇది చేస్తే ఈ ఫలితం వస్తుంది, ఇది చేస్తే ఈ ఫలితం వస్తుంది, కాజ్ అండ్ ఎఫెక్ట్ సైకిల్ కరెక్టే.

**ఎక్కడ మనం తప్పాం అంటే,**

- ఇది వరకు జన్మల్లో చేసినటువంటి కాజ్ అండ్ ఎఫెక్ట్సుల్ని మనం లెక్కలో చూసుకోం.

  అదే డిఫాల్ట్ సిస్టమ్ అని చెప్తున్నాగదా!

- ఈనాడు నీకు బాధలు వచ్చాయి అని బాధపడి పోతున్నావ్. కాని ఇది వరకు మనం చేసినటువంటి పనులు, మనం వేస్ట్ చేసినటువంటి టైము అదంతా చూస్తే, మీరు చాలా సుఖంగా ఉన్నారు.

**కాదంటారా?**

ఈ వారం రోజులు మీరు జీవించినటువంటి జీవితానికీ, ఇక్కడ కూడా మీకు ఫుల్ స్పీడ్ అందుకోలేదు. మీ అంతట మీకు వచ్చినటువంటి స్పీడే తప్ప, కర్ర పట్టుకొని పరిగెట్టించలేదు మిమ్మల్ని ఇంకా.

నెక్స్ట్‌సారి వచ్చినప్పుడు నేను పరిగెట్టిస్తాను.

- దానికీ, మీ అంతట మీరు పరిగెట్టడానికి అప్పుడు తేడా తెలుస్తుంది మీకు.

  అయినా తేడా ఉందా లేదా బాగా?

మరి ఇలాగ మీరు రెండో క్లాసులోనో, మూడో క్లాసులోనో, ఐదో క్లాసులోనో ఉన్నప్పుడు మీ టీచర్సు మిమ్మల్ని ఇలా జీవించమని నేర్పించి ఉండవచ్చు కదా!

అప్పుడు ఏయ్యుండేది?

తేడా మీకు అర్థమవుతోందా?

అందువల్లనే అక్బరు పన్నెండో ఏటకే చక్రవర్తి అవ్వ గలిగాడు. He could rule it. మరి మనం అవగలమా? గుంటూరు మునిసిపాలిటీకి మనం చైర్మన్‌గా పని చేశా మంటే చచ్చిపోతాం. ఏం చేయలేం. ఏదైనా చేయాలి అంటే, మనమేం చేస్తామండి డబ్బులేదంటాడు.

డబ్బు ఉంటే ఇంక వాడు చేసేదేముంది?

- అంటే, The man who wants to do something, ప్రపంచంలో ఏదైనా చేయదల్చుకున్నవాడు, ముందు వనరుల్ని సమకూర్చుకోవాలి.

- కాని అన్‌ఫార్చునేట్‌గా ఎక్కడ మన అలోచనా విధానం తప్పింది అంటే,

-- మిథ్య అనే మాట ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే,

మేరా నామ్ జోకర్ కథ ఎప్పుడూ చెప్తూవుంటాను కదా! ఉదాహరణ మార్చకుండా ఎప్పుడూ అదే ఎగ్జాంపుల్ నేను ఎందుకిస్తానంటే, ఆ మాట చెప్పగానే మీకు ఆ విషయం గుర్తొస్తుంది.

రాజ్‌కపూర్ ఒక సినిమా తీశాడు. ప్రొడ్యూసరు, డైరెక్టరూ తనే. యాక్టరూ తనే, ఎడిటరూ తనే. అలా అవి చాలా ఉన్నా యందులో. అంతా తనే. ఓపెనింగ్ సీన్ వస్తుంది. ఓపెనింగ్ సీన్ ఏమొస్తుంది అంటే, రష్యన్ సర్కస్ ఒకటి ఇండియాకి వస్తుంది. సినిమా షూటింగ్ కోసం ఆ రష్యన్ సర్కస్‌ని ఇండియాకి ఆహ్వానించింది కూడా తనే, రాజ్‌కపూరే. అందులో ఉన్నటువంటి యాక్టర్స్‌ని, అందులో ఉన్నటువంటి ఆ రష్యన్ క్రూరమృగాల్ని, మంచిమృగాల్ని, ఆ రింగ్ మాష్టార్ని వాళ్ళని కూడా పిలుచుకొచ్చింది తనే. సరే, గుడారం కొన్నాడు. పెద్ద పెద్ద హీరోలు, యాక్టర్సు, అందరూ ఆ సినిమా కథ ప్రకారం ఆ సర్కస్‌కి వస్తారు.

ఈ రాజ్‌కపూర్‌గారు చిరిగిపోయిన బట్టలు వేసు కుని బయట ఉన్నారు. ఓ పఠాన్ అక్కడ గేట్ కీపర్‌గా ఉన్నాడు. మరి ఇంతమంది సినిమా యాక్టర్లు, వాళ్ళు, వీళ్ళు, దేవానంద్ వస్తున్నాడు. సినిమా చూసి ఉంటే మీరు, వాడు అవంతా చూపిస్తాడు. రాజ్‌కపూర్‌గారు కూడా చూడటానికి ఎగబడతాడు.

**కానీ, అక్కడికి సర్కస్ వచ్చింది ఎవరివల్ల?**

అసలు రాజ్‌కపూర్ ఆ సినిమా తీసుండకపోతే, వాళ్ళెవరూ అక్కడికి రారు.

**కానీ, ఇప్పుడు రాజ్‌కపూర్‌గారి పర్జిషన్ ఏమిటి?**

రాజకపూర్ ఎగబడతాడు. అక్కడొక పఠాన్ బ్రతిమాలుకునుంటే, సరే నీకు ఒక రోల్ ఇస్తానులే అని

వాడికి ఆ గేటు దగ్గర కాపలా రోల్ ఇచ్చాడు. ఆ రోజు వాడికి ఏ 5 రూపాయలో, 10 రూపాయలో ఇచ్చుంటాడు. సరే వాడు ఆ డ్రస్సు అదీ మేకప్ వేసి అక్కడ నించున్నాడు.

**ఇప్పుడు ఆ పఠాన్ రాజకపూర్‌ని ఏం చేయాలి?**

రాజ్‌కపూర్ లోపలికొస్తే "రండి, రండి, రండి, రండి! నాకు సినిమాలో ఛాన్స్ ఇచ్చారు" అంటే?

మిగతా వాళ్ళందరూ కూడా వాళ్ళ రోల్సు అన్నీ మానేసి ఆయనకి అతిథి సత్కారం చేయటం మొదలెట్టారనుకో, సినిమా ఏమవుతుంది? ఫ్లాప్ అవుతుంది.

- ఆ విధంగా మిథ్య అన్నారు వాళ్ళు.

తేడా ఉంది రెండిటికి.

**ఏమిటి తేడా?**

ఈ జీవితంలో మీరు ఇంకాస్త హయ్యర్ ఫిలాసఫీకి కనుక వెళ్ళగలిగితే,

ఆ హయ్యర్ ఫిలాసఫీ ఇప్పుడు మీకు అనవసరం.

కానీ హయ్యర్ ఫిలాసఫీకి కనుక వెళ్ళగలిగితే,

**మన భారతీయ సంస్కృతి ఏం చెప్తుంది అంటే,**

ఇది నీ మొదటి బర్త్ కాదు,

ఇదే మీ మొదటి జీవితం కాదు.

**ఎన్నో జీవితం?**

- కనీసం నీ వెనకాతల కొన్ని కోట్ల సంవత్సరాల పరిణామక్రమం ఉంది.
- ముందు నువ్వు ఎక్కడో ఒక రాయిగా పుట్టుంటావు.
- రాయి నుంచి తరవాత నువ్వు చెట్టుగా మారావు.
- చెట్టు నుంచి జంతువుగా మారావు.
- జంతువులలో ఒక విశేష మానసికస్థితి వల్ల నువ్వు మనిషిగా అయ్యావు.

**కానీ, మనిషి కూడా ఎవడు?**

జంతువే.

అంచేత ఈ మనిషి కూడా జంతువే అయినప్పుడు, ఆ జంతువుగా మారటానికి కావలసినటువంటి పరిణామక్రమం అంతా నీ దగ్గర ఉన్నప్పుడు,

- ఈ రోజు నువ్వు చేస్తున్నటువంటి చిన్న చిన్న పనులు జరుగుతున్న సంఘటనలను మార్చగలవా?

ప్రశ్న అర్థమైందా?

**ప్రశ్న ఏమిటంటే,**

ప్రకృతిలో ఉన్నాం మనం.

**దాని వెనకాతల ఎంత పవరు ఉంది?**

ఓ 24 కోట్ల సంవత్సరాల అలవాట్లు ఉన్నాయి.

**మనం బ్రతికేదెంత?**

వంద యేళ్ళు అనుకో.

ఆ వంద ఏళ్ళల్లో సగం టైమ్ నిద్రలో పోతుంది.

**ఇంకెంత మిగిలింది?**

50 ఇయర్స్. ఆ 50 ఇయర్స్‌లో చిన్నవాళ్ళం అని, పెద్దవాళ్ళం అని, రిలాక్సేషన్ కావాలని, సినిమాలు చూడాలని, దాన్ని చూడాలని ఇంకో 25 ఇయర్స్ పోతాయి.

**ఇంకెంత మిగులుతుంది?**

25 ఇయర్స్. ఆ 25 ఇయర్స్‌లోనూ మీరు చదివే చదువంతా చదవాలి. చదువుకెంత పెడుతున్నారు మీరు? ఈనాటి ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో కనీసం 20 ఇయర్స్ కావాలి కదా! ఇంకా ఎంత మిగిలింది? ఐదు ఏళ్ళు మిగిలింది మీకు.

అంచేత యాక్చువల్‌గా, నిజంగా కూడా సీరియస్‌గా ఎవడైనా బ్రతికితే, వందయేళ్ళు వాడు బ్రతికాడంటే, వాడు యాక్చువల్ లైఫ్‌లో ఎంత కాలం బ్రతికినట్టు?

........

**అంచేత మిగతా లైఫ్ అంతా ఏమిటి?**

మిథ్యేగా!

- వందేళ్ళల్లో 95 ఇయర్స్ నీకు సంబంధించింది కాదు. నిద్రలోనో, కబుర్లలోనో గడిచిపోతుంది.

మీ వెనకాతల రోజులు చూసుకొని, నిద్రలేచిన దగ్గర్నుంచి పడుకొనే లోపల మీరు ఒక రోజంతా చూసుకొని, అసలు మీ జీవితానికి ఒక అర్థం కాని, నా జీవితాన్ని ఈ దిశలో తీసుకెళ్ళాలనికాని మీరు ఎప్పుడైనా అనుకున్నారా?

**ఇంజనీరు ఎందుకవ్వాలనుకున్నారు?**

సొసైటీ చెప్పింది.

***డాక్టరు ఎందుకవ్వాలనుకున్నారు?***

సొసైటీ చెప్పింది.

***మీరేం అవ్వాలనుకుంటున్నారు?***

తెలీదు.

***ఎందుచేత తెలీదు?***

మీకేం కావాలో మీరు ఆలోచించలేదు.

***అందువల్ల ఇదంతా ఏమైంది?***

ఆ విధంగా మిథ్య అయింది.

- ఇది మిథ్య కాదు,
  నువ్వు ఉపయోగించుకోవటం తప్పుగా ఉపయోగించుకొంటున్నావ్. అర్థమయిందా?

***ఒక పార్టిసిపెంట్ ప్రశ్న :***

ఎవరైనా ఇది నీ పూర్వజన్మల సుకృతమని, నువ్వు చేసుకున్న పాపాలకు ఫలితంగా ఇవి వస్తున్నాయి అని అంటారు. అయితే ఆ పూర్వజన్మలో ఆ సంస్కారాలు ఎందుకు ఏర్పడ్డాయి అని అడిగితే, అంతకు ముందు ఉన్నటువంటి ఇంకో జన్మలో ఉన్నటువంటి సంస్కారాల వల్ల అలా ఏర్పడ్డాయి అంటారు.

అలా ఆ సంస్కారాలు అనేవి ఎక్కణ్ణుంచి స్టార్ట్ అయ్యాయి?

ఆ సంస్కారాల పరంపర ఎందుకొస్తోంది మనకి?
ఎందుకు చుట్టుకుంటోంది?
అసలు మొట్టమొదట అలా ఎలా ఉంది?

దేవుని యొక్క ఆజ్ఞ లేనిదే ఒక ఆకు అయినా కదలదు అని అంటారు కదా! మరి ఒక చెడ్డ సంస్కారం ఎందుకు పుడుతోంది?

పుట్టినా అది దైవాజ్ఞ లేకుండా పుట్టదుకదా! అది ఎందుకు జరుగుతోంది అనేది తెలుసుకోవాలని ఉంది.

***జవాబు:***

ఇవి యూనివర్సల్ డౌట్స్!

***ప్రశ్న ఎక్కడ వచ్చింది అంటే,***

భగవంతుడు ఈ సృష్టిని ఎందుకు పుట్టించాడు? అని. కదా!

- "భగవంతుడు ఈ సృష్టిని ఎందుకు పుట్టించాడు?" అనేటటువంటి ప్రశ్నించే హక్కు మనకు ఎప్పుడు వస్తుంది అన్నది మనం ఆలోచించం ఎప్పుడూ.

ఇప్పుడు దారిలో వెళ్ళిపోతున్నటువంటి ఒక వ్యక్తి ఎలా ప్రవర్తిస్తాడో మనకి తెలియదు.

కానీ మనింట్లో కలసి మెలసి మనతో జీవిస్తున్న వ్యక్తులు ఎలా ప్రవర్తిస్తారో మనం చెప్పగలంకదా!

***రెండింటికి ఏమిటి తేడా?***

దారిలో నడుచుకుంటూ వెళ్ళిపోతున్నటువంటి వాడెవడో మనకు తెలియదు. వాడితో మనం కలసి మెలసి జీవించలేదు. కుటుంబ సభ్యులు ఎలా ప్రవర్తిస్తారో మనకు ఎందుకు తెలిసింది? ........

- అంచేత, భగవంతుడు ఏమి అనుకొని సృష్టి చేశాడు అనేది మనకు ఎప్పుడు తెలుస్తుంది?

ఆయనకి దగ్గరగా బ్రతికితే.

అంతేకదా! కాదా?
లాజిక్ అర్థమౌతోంది కదా!

- భగవంతుడికి దగ్గరగా మనం ఎలా వెళ్ళగలం?

ఇతరులు తీసుకెళితే.

-- అంతేకదా! భగవంతుడు ఎక్కడ ఉన్నాడో మేము చూశాము, భగవంతుడితో మేము మాట్లాడుతున్నాము అని చెప్పగలిగే వ్యక్తులు ఉంటే మనం వెళ్ళగలం.

అందుకే, వివేకానంద చాలా గొప్పవాళ్ళను కలిశాడు. కాని చివరికి ఒక పిచ్చి బ్రాహ్మణుడు దగ్గర ఆగిపోయాడు. వివేకానంద ఆయన దగ్గరికి వెళ్ళినప్పుడు ఆయనకి ప్రపంచంలో అప్పటికి పేరు ఏమిటీ అంటే, పగళా ఠాగూర్ అని. అంటే ఆయన పిచ్చివాడు అని. కాని ఆయన దగ్గరకెళ్ళి ఎందుకు ఆగాడు?

***అందర్నీ ఆయన ఒకే ప్రశ్న వేసేవాడు,***

"నువు భగవంతుణ్ణి చూశావా?"

చూశానని ఎవడూ చెప్పలేదు. కానీ, రామకృష్ణ పరమహంస ఏం చెప్పాడు, "నిన్ను ఎలా చూస్తున్నానో నేను, ఆయన్ని అలా చూస్తున్నాను."

**ఇప్పుడు ప్రశ్న ఏమిటి అంటే,**

"సంస్కారాలు మనకి ఎలా ఏర్పడ్డాయి?" కదా!

పాపము, పుణ్యము, దుఃఖము, సుఖము ఇవన్నీ కూడా మనకి ఎలా ఏర్పడ్డాయి? దీనికి భగవంతుడు ఏం అనుకున్నాడు? ఏం అనుకొని సృష్టించాడు అనేదానికి మనకి డైరెక్ట్‌గా ఏమీ తెలీదు.

ఇప్పుడు సైంటిస్టులు ఎలక్ట్రానుంది, ప్రోటానుంది, న్యూక్లియస్ ఉంది అని చెప్తున్నారుకదా!

- సైన్సు చదివిన వాళ్ళల్లోనే ఎంతమంది ఎలక్ట్రాన్స్‌ని చూసుంటారని నీ ఉద్దేశ్యం?

ఎలక్ట్రాన్‌ని ఎవడూ చూడలేదు.

- ఎలక్ట్రాన్‌ని సైంటిస్ట్ కూడా చూడలేదు.

**ఏం చేశాడు?**

ఎలక్ట్రాన్ ఉనికిని అనుమానించాడు. "ఇదిగో ఇలాంటి ఫలితాలు జరుగుతున్నాయి కదా, ఇలాంటివి జరుగుతున్నాయి కదా! అంచేత కచ్చితంగా ఇది ఉండి ఉంటుంది!" అని ఊహిస్తున్నాడు.

- అసలు ఆటమ్‌నే మనం కంటితో చూడలేం. ఇంక ఎలక్ట్రాన్‌ని ఎక్కడ చూస్తాం?

కాని ఉందని నమ్ముతున్నాం కదా!
దాని శక్తిని నమ్ముతున్నాం కదా!

అలాగే భగవంతుడు ఉన్నాడు, భగవంతుడి యొక్క శక్తి ఉంది అని, ఆ శక్తిని చూపిస్తున్నటువంటి వ్యక్తులు చెప్తే నమ్ముతాం మనం. అంతేగా!

**కాని తమాషా ఏమిటి?**

- యోగశక్తులు ఉన్నటువంటి వ్యక్తిని మనం నమ్మం! వాడు ఆ శక్తులు చూపించినా సరే!
- సైంటిస్ట్‌లు ఏదైనా చెప్తే మనం నమ్మేస్తాం.

నువ్వు కాస్త ఆ లాజిక్, ఆ రేషనరీ అర్థం చేసుకో. అప్పుడు నీ ప్రశ్నకు ఆటోమాటిక్‌గా అందులోనే ఆన్సర్ ఉంటుంది.

ఉదాహరణకి, నేను రిపీటెడ్‌గా అదే ఉదాహరణ ఎందుకిస్తాను అంటే, అది జరగాలి అని నా కోరిక.

"కేన్సర్‌కి మందు కావాలి!"

ఎన్ని రీసెర్చి ఇన్‌స్టిట్యూట్స్ పనిచేస్తున్నాయి? నీకు కరెక్ట్‌గా తెలియకపోవచ్చు. రఫ్‌గా చెప్పు. రెండా, మూడా? ప్రపంచంలో ఎన్నుండుంటాయని నీ ఉద్దేశ్యంలో? కరెక్ట్‌గా నీకు తెలీదు. ఒకటుందంటావా పోనీ. రెండుంటాయా?

చాలా ఉంటాయి.

ప్రతీ కేన్సర్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో ఓ 10, 15 మంది సైంటిస్ట్‌లు ఉంటారు. వాళ్ళందరికీ జీతాలివ్వాలి కదా! మామూలు జీతాలిస్తారా? కేన్సర్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ లో పనిచేస్తున్న వాళ్ళకి చాలా ఎక్కువగా జీతాలుంటాయి. కదా! ఇదంతా తెలుసుకదా మీకు.

ఇప్పుడు కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ గురించి మర్చిపొండి. నీ దగ్గరికి ఒకడు ఉద్యోగం కోసం వచ్చాడు.

"ఏమయ్యా, నువు ఏం చేయగలవ్?"
"నేనేం చేయలేనండి, ఏదో చేద్దామనుకుంటున్నాను."

"ఏదో చేద్దామనుకుంటున్నావు కదా, దానికోసం ఏం చేద్దామనుకుంటున్నావు?"

"అదీ నాకు తెలియదండి" అని చెప్పాడనుకోండి,

**ఉద్యోగం ఇస్తావా వాడికి?**

- మరి కేన్సర్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తున్నవాళ్ళు అలాంటి వాళ్ళేగా!

**కేన్సర్‌కి మందు తెలుసా వాళ్ళకి?**

తెలిస్తే రారుగా!

పోని ఏమేమి కలిపితే, ఇవిగో ఇవి, ఇవి కలిపితే ఇలా అవ్వచ్చుండి, మేము ఇలా ఎక్స్‌పెరిమెంట్స్ చేశాం, ఇంకొన్ని ఎక్స్‌పెరిమెంట్స్ చెయటం వల్ల ఇలాంటి ఫలితాలు వస్తాయనుకుంటున్నాం మేము అని చెప్పగలుగుతున్నారా వాళ్ళు? మరి ఎందుకిన్ని కోట్లు ఖర్చుపెడుతున్నారు?

ఏది లాజిక్? లాజిక్ ఏది రీసెర్చికి? కామన్‌సెన్స్ ఉండాలికదా! సైంటిఫిక్‌గా లాజిక్ ఉండాలి కదా!

"నువ్వు నాకు ప్రూఫ్ ఇయ్యి,
ప్రూఫ్ ఇస్తేనే నేను భగవంతుణ్ణి నమ్ముతాను!"

**నువ్వు కేన్సర్‌కి మందు కనిపెట్టగలవని ప్రూఫ్ ఏమిటి?**

పోనీ వాళ్ళు "రేపు కనిపెట్టేస్తాం, ఈ నెలలో కని పెట్టేస్తాం, ఈ సంవత్సరాంతంలో కనిపెట్టేస్తాం" అని చెప్ప గలరా? గ్యారంటీ ఉందా?

**మరి ఎందుకన్ని కోట్లు కోట్లు ఖర్చుపెడుతున్నారు?**

ఏముందక్కడ లాజిక్? సిల్లీగా లేదా అది? అసలు మనం ముందు యూత్ అంతా కలసి కేన్సర్ ఇన్‌స్టిట్యూట్స్ అన్ని మూసేయండి అని ఒక పెద్ద రివోల్ట్ లేవదీయాలి.

**ఎందుకు మూసేయాలి?**

"ఎన్ని కోట్లు ఖర్చుపెట్టేస్తున్నారు మీరు అనవసరంగా?"

ఇంక అసలు ప్రశ్నకి వద్దాం.

**ఇదంతా నేను ఏ డిస్కషన్‌తో మొదలెట్టాను?**

కష్టాలు, సుఖాలు, భగవంతుడి యొక్క ప్రేరేపణ వల్ల వస్తాయి కదా! ఈ సంస్కారాలు ఎందుకొచ్చాయి మనకి? అదేనా నీ ప్రశ్న? నేను చెప్పిన ఉదాహరణలో ఆన్సర్ ఏమైనా నీకు తట్టిందా?

సైన్సులో రెండు ఉదాహరణలు ఇచ్చాను. కంటికి కనిపించనటువంటి ఒక వస్తువు ఉంది, ఆటమ్ ఉంది. ఎలక్ట్రాన్ ఉంది, ప్రోటాన్ ఉంది, న్యూట్రాన్ ఉంది అని వాడు చెప్తున్నాడు. వాడూ దాన్ని చూడలేదు. వాడు ఉంది అంటున్నాడు.

**ఏ బేసిస్ మీద చెప్తున్నాడు?**

ఓ ఆటంబాంబు నెత్తి మీద పడేశాడు.

ఇంక ఆటంబాంబు నెత్తి మీద పడేసే సరికల్లా ఏమయింది? అద్భుతమైన శక్తి విడుదల అయింది. కదా!

**ఆ అద్భుతమైనటువంటి శక్తి దేనివల్ల విడుదలయింది?**

✧ ముందు, ఆటమ్ ఉందని,

✧ ఆ ఆటమ్ ఉంటే దానికి ఈ లక్షణాలు ఉంటాయని,

✧ ఈ లక్షణాలు ఉండటం వల్ల వాటిని ఇలాగ మనం వివరించుకోగలిగితే, ఇలాగ మనం ఉపయోగించు కోగలిగితే అద్భుతమైనటువంటి శక్తి వస్తుందని వాళ్ళు ఊహించారు.

ఊహించిన దాన్ని చేసి చూపించారు.

✪ మన యోగులు కూడా భగవంతుడు అనేటటువంటి ఒక అద్భుతమైనటువంటి శక్తి ఉందని ఊహించారు.

శ్రీ ఆటమ్‌నే నువ్వు చూపించలేకపోతే, అంతకంటే సూక్ష్మమైనటువంటి పరమాత్మని నువ్వు ఎలా చూపిస్తావు?

**కాని, వాళ్ళు ఏం చేశారు,**

"నువ్వు ఈ జీవిత విధాన్నాన్ని ఇలా ఒక సెట్ రూల్ ప్రకారం జీవిస్తే, మీకు కచ్చితంగా ఈ రిజల్ట్స్ వస్తాయి" అని ఆ రూల్స్ ఇచ్చారు.

సైంటిస్ట్ ఒక ఫార్ములా ఇచ్చాడు. ఉప్పు 5 గ్రాములు, బంగారం 20 గ్రాములు కలిపితే ఏదో మ్యాజిక్ జరుగుతుంది అన్నాడు. నా దగ్గర బంగారం 19. 9 గ్రాములే ఉంది అంటావా? అంటే ఏమవుతుంది? కచ్చితంగా రిజల్ట్ రాదు. అయినా ఉప్పు చవగ్గా దొరుకుతుంది కదండి, అది మొత్తం 24 గ్రాములు కలిపేస్తాను అంటావా? అనవు కదా?

**కాని మన పూజావిధానంలో ఏం చేస్తున్నాం?**

సర్వాభావే అక్షతాన్ సమర్పయామి.

**రిజల్ట్స్ ఎలా వస్తాయనుకున్నా?**

✪ కానీ, దీని వల్ల ఏమవుతుంది?

-- మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా అసలు అటువంటి శక్తి ఉన్నది అనే నమ్మకం పోతుంది. కదా!

-- ఆ నమ్మకం పోవటమే పాపం.

-- పాపం అంటే కష్టాలు.

నీ దగ్గర అంత డబ్బు ఉంది అని తెలుసు. ఎక్కడ పెట్టావో మర్చిపోయావు. మీకు ఆ అలవాటు ఉందో లేదో కాని, నార్తిండియాలో కొంతమందికి ఆ అలవాటు ఉంది. వాళ్ళు పుస్తకాల్లో డబ్బులు పెట్టేస్తారు. పాపం ఏ పుస్తకంలో పెట్టారో గుర్తుండదు. సినిమాకి వెళ్ళాలి అనుకునేటప్పుడు డబ్బులు కావాల్సి వస్తే మా ఫ్రెండు లాల్ పుస్తకాలు తీసేవాడు. "అప్పుడు ఏదో పుస్తకంలో పెట్టాను రామకృష్ణ, ఏ పుస్తకంలో పెట్టానో తెలీదు" అనేవాడు.

✪ భగవంతుడి యొక్క ఆ శక్తిని పొందటానికి కావలసిన దేవాలయాలను మనం విస్మరించాం.

విస్మరించి ఏం చెప్తున్నాం, పువ్వుకి భగవంతుడ్ని చేరుకోవాలి అనేటటువంటి కోరిక ఉంది కనుక నువ్వు పెట్టిన ఆ విగ్రహం మీద ఆ పూవు పడితే, ఆ పూవు భగవంతుడ్ని జేరుతుంది అనుకుంటున్నావు. కరెక్టా అది?

నువ్వు పెట్టిన విగ్రహంలో భగవంతుడు లేడు.

రామకృష్ణ పరమహంస పూజ చేసిన విగ్రహంలో భగవంతుడు ఉన్నాడు.

### మన విగ్రహాల్లో భగవంతుడెలా ఉంటాడు?

సర్వాభావే అక్షతాన్ సమర్పయామియాయె,

అక్కడెవడుంటాడు, ఎవడూ ఉండడు అక్కడ. ఉంటే, ఎలా జరిగిందా అది అని నేను ఆశ్చర్యపోవాలి.

మీకు కలర్ టి.వి. కావాలి. ఎవడో 18 వందలకే ఇచ్చేస్తానన్నాడు. అంటే ఏంటన్నమాట అది? కలర్ టి.వీ కాదు. లేకపోతే అది వాడిది కాదు! ఏదో ఒకటి అయ్యుంటుంది. కదా! లాజిక్ అర్థమవుతోందమ్మా!

అంచేత ప్రతీ వస్తువూ భగవంతుణ్ణి చేరుకోవాలి అనుకుంటోన్నది అన్నది కరెక్ట్ స్టేట్‌మెంట్.

కానీ మనమేం అనుకుంటున్నాం? భగవంతుడి విగ్రహానికి పడిన ప్రతీ పువ్వూ భగవంతుణ్ణి చేరుకుంటుంది అనుకొంటున్నాం, అది తప్పు.

- రామకృష్ణ పరమహంస అర్పించిన పువ్వులే భగవంతుడికి జేరతాయి.

చాలా జాగ్రత్తగా కొన్ని కథలు గుర్తుంచుకోండి. ఆ కథలు నువ్వు మననం చేసుకుంటే నీకు ఆలోచనలు ఇంకా ఇంకా డెప్త్‌కి వెళతాయి.

గురునానక్ పేరు విన్నారుకదా! చిన్నతనంలో అతను గోళీకాయలు ఆడుకుంటున్నాడు. 12 ఏళ్ళ వాడో ఎంతో. వాళ్ళ తండ్రి పూజారి. సరే ఒక రోజు తండ్రి ఏదో అర్జంటు పని మీద ఎక్కడికో వెళ్ళాడు.

కానీ, ఆయన గుడిలో నైవేద్యం పెట్టాల్సిన టైమ్‌కి రాలేకపోయాడు. నానక్ వాళ్ళ తల్లి నైవేద్యం పెట్టమని గుడిలోకి నానక్‌ని పంపించింది. నానక్ గుడిలోకి వెళ్ళాడు, గంట కొట్టేశాడు, తెర లాగేశాడు, నైవేద్యం పెట్టేశాడు.

"తిను" అంటాడు.

### విగ్రహం తింటుందా ఎక్కడైనా?

అసలు మనకి ఎంత నవ్వొస్తోంది? అంటే అక్కడ మనం భగవంతుడు ఉన్నట్టు అనుకుంటున్నామా? అనుకోవటంలేదు. అనుకుంటే మనకి నవ్వు రాదుగా! మన కాన్సెప్ట్లు అలా ఉన్నాయి. మన సంస్కారాలు.

### ఈ సంస్కారాంకి ఎక్కడ లోపం జరుగుతోంది?

మన ఆలోచనా విధానంలో లోపం అది.

భగవంతుడు విగ్రహం నువ్వు అక్కడ పెట్టావు. నివేదన చేస్తున్నావు. నివేదన చేసి ఏమిటంటావు?

ఒక చుక్క నీళ్ళు పోస్తావు - హస్తౌ ప్రక్షాళయామి.

ఏది? ఒక చుక్క నీటితో నువ్వు చేయి కడుక్కో చూస్తాను నేను.

ఇంకో చుక్క నీరు - మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. మళ్ళీ ఇంకో చుక్క నీరు - స్నానం.

అసలు ఒక చుక్క నీరుతో స్నానం ఎలా చెయ్యాలో ఆ టెక్నిక్ హైదరాబాద్ వాళ్ళకి చెప్పాలి. కదా!

తప్పు ఎక్కడ జరుగుతోందో చూశావా?

- నీకు నిజంగా అక్కడ భగవంతుడు ఉన్నాడు అనిపిస్తే, అసలు నీ పూజావిధానమే మారిపోతుంది.

అంచేత ఆ పిల్లవాడు అలా అనుకున్నాడు.

నాన్నగారు పెడితే తినేవాడు, నేను చిన్నకుర్రాణ్ణి. నాకు మంత్రాలు రావు. మంత్రాలు రావు కనుక నువ్వు తినవా అని ఇంక గొడవ. సరే పిచ్చిగా కొట్టుకున్నాడు, ఎదో చేశాడు. సరే ప్రత్యక్షమయి తిన్నాడు. ఈ తతంగం అంతా 15 నిమిషాల్లోనో, ఒక గంటలోనో జరగదుగా?

నన్ను చాలా మంది అడుగుతారు, "షార్ట్‌కట్స్ ఏమైనా ఉంటే చెప్పండి మాస్టారూ!" అని.

నా దగ్గిర షార్ట్‌కట్స్ ఏమీలేవు,
అంతా లాంగ్ కట్ లే.

**మీరు అడిగారో,**

నేను ఇంకా పెద్ద ప్రొగ్రామ్ చెప్తాను.

**అంచేత?**

సినిమా ఎప్పుడూ అరగంటలో అయిపోవాలని మీరు కోరుకోరు. పూజ ఎందుకు 10 నిమిషాల్లో అయిపోవాలని మీరు కోరుకొంటున్నారు?

**అర్థమవుతోందా లోపం ఎక్కడో?**

ఆ పూజలో అంత ఇంట్రస్ట్ లేదు మనకి.

**ఎందుకు లేదు?**

భగవంతుడు ఉన్నాడు, సర్వవ్యాపకుడు అయిన భగవంతుడు ఆ విగ్రహంలోంచి నేను చేస్తున్నటువంటి పూజను స్వీకరిస్తున్నాడు అనేటటువంటి భావన లేదు.

ఆ పిల్లవాడికి ఉంది, కొట్టుకున్నాడు, ప్రత్యక్షమయ్యాడు, తిన్నాడు. సరే గిన్నె ఖాళీ చేసేశాడు.

ఎన్నేళ్ల బట్టి ఆకలి ఉందో పాపం.
రోజూ ఆయనకు నివేదన చేయటం,
తినే లోపల తీసెయటమేనాయే! దేవుడిది!

పాపం సరే తినేశాడు. ఈ లోపల వాళ్ళమ్మొచ్చి "ఏమిటి నాయనా, ఏం చేస్తున్నావ్, నువ్వు ఇంకా రాలేదేం?" "భగవంతుడు భోంచేసేశాడు ఇవాళ" అన్నాడు. అంటే ఆవిడకి కోపం వచ్చింది.

"నీకు ఆకలేసి ఉంటుంది, నువ్వు తినేసుంటావు."
"నేను తిన్లేదు."

ఈ లోపల తండ్రి రానేవచ్చాడు. సాయంత్రం అయిపోయింది అప్పటికే. వచ్చాక, "ఏమిటి నాయనా! ఏం జరిగింది?" అని తండ్రి అడిగాడు.

"దేవుడు వచ్చాడు. నివేదన తిన్నాడు."

అబద్ధం చెప్పడని తండ్రికి నానక్ మీద నమ్మకం.

- పిల్లలకి అబద్ధం చెప్పటం మనం నేర్పిస్తాంకదా! ఆ తండ్రి ఎందుకో ఇంకా నేర్పించలేదు కాబోలు.

అంచేత, "తిన్నాడా? అయితే నాకూ చూపించు" అన్నాడు. "సరే పద నేను చూపిస్తాను" అన్నాడు.

అక్కడ అశరీరవాణి చెప్పిందట, "ప్రక్కన మీ నాన్న ఉంటే నేను రాను" అని. నానక్, "నాన్న బాధ పడతాడు, నువ్వు కనిపించకపోతే ఎలా?" అంటే, వాడి బాధ చూడలేక "తెరలాగేసి, నువ్వు లోపల ఉండు నా దగ్గిర. వెలుగు రూపంలో నేను కనిపిస్తాను!" సరే ఇదంతా నిత్య జీవితంలో జరిగినటువంటి సంఘటనలు.

**ఎందుకు ఇదంతా చెప్తున్నాను అంటే,**

మనం ఏమంటున్నాం ఇక్కడ, మన మాటలు ఏం చెప్తున్నాయ్, భగవంతుడు ప్రతీదీ తన దగ్గరికి జేరుకోవాలి అని కోరుకుంటున్నాడు అని.

**అంటే మనం ఎక్కడకి జేరుకోవాలి?**

భగవంతుడ్ని జేరుకోవాలి. కదా!

- మనం చదివే చదువు కాని, మన తల్లితండ్రులు మనకు చెప్పే విధానం కాని, అది ఏదైనా తండ్రీ హరి జేరుమా అని ఎవడైనా అంటున్నాడా?

కులి కష్టాలు రాక ఏం అవుతాయ్?

నీకు ఆన్సర్ అర్థమైంది కదా!

నువ్వు వెళ్ళవలసిన రూటు, లక్ష్యం నీ సొంతమేగా!

- ఇప్పుడు ఇంత స్పష్టంగా చెప్పాను. ఇదేమీ వద్దు, నాకు భగవంతుడే కావాలి అని అడిగేవాడు నాకు ఒక్కడు కనిపించలేదు.

**ప్రశ్న** మనస్సుకి, దైవానికి సంబంధం ఏమిటి?

**జవాబు:**

అసలు మనస్సే ఆ గందరగోళం అంతా చేసేది.

- ఈ మనస్సును దేవుడు ఏర్పరచలేదు, మనం ఏర్పరచుకొన్నాం. మనం అది ఎప్పుడూ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి.

ఇప్పుడు ఎలా ఉంటుంది అంటే, నేను ఒక కథ చెప్తూవుంటాను, ఒక పనివాడు వైజాగ్ వెళ్ళొచ్చేస్తాడు.

ఒక మంచి పనివాడున్నాడు ఒక కుటుంబంలో. ఇంక వాడు ఏం పని చెప్తే అది చేస్తాడన్నమాట. అసలు వాడంటే ఎంత ప్రీతో భార్యభర్తలిద్దరికీ. ఒకరోజు రాత్రి భోజనాలంతా అయిపోయిన తరవాత భర్త భార్యతో చెప్తున్నాడట, "రేపు మన పనివాణ్ణి వైజాగ్ పంపించాలి".

విన్నాడు వాడు. విని ఏం చేశాడు, వైజాగ్ వెళ్ళిపోయాడు. రెండోరోజు వీళ్ళు చూసుకుంటే లేడు. "అయ్యో

ఇంత మంచి నౌఖరు వెళ్ళిపోయాడే, ఎక్కడికి పోయాడొ, ఎక్కడకో వెళ్ళుంటాడులే" అనుకున్నారు, ఒక రోజు అయి పోయింది, రెండు రోజులయిపోయాయి, నాలుగోరోజు తిరిగొచ్చాడు. తిరిగొచ్చాక,

"ఎక్కడికెళ్ళావురా?"

"మీరే కదండి వైజాగ్ పంపిస్తానన్నారు, వెళ్ళొచ్చేశాను."

**ఏమిటక్కడ ఆ నౌఖరు చేసిన తప్పు?**

- ఆలాగే అసలు ఆ భగవంతుడు అనేటటువంటి వ్యక్తి, సర్వ నియామకుడు మన నుంచి ఏం ఆశిస్తున్నాడు అని ఆయనని ఒకసారి అడిగితే కదా ఆయన చెప్తాడు.

మనం ఆయన్ని చెప్పనివ్వంగా!

ఆయన చెప్పక ముందే తెర వేసేస్తాం. చెప్పే లోపలే మళ్ళా తెరతీసేస్తాం, "నీకు నివేదన పెట్టేసేమయ్యా, ఇంక నువ్వు తినకూడదు, ఇంక మేం తింటాం" అంటాం.

- ఈ సంపూర్ణ సృష్టి భగవంతుడి వైపు వెళ్ళాలి అనేది ఒప్పుకుంటూ ఉంటే, మరి మన ప్రయత్నాలు అటు వైపు ఎందుకు లేవు అని?

**ఎవడి ప్రయత్నాలు అటువైపు ఉన్నాయో చెప్పమ్మా?**

- భగవంతుడి వైపుకి వెళ్ళాలి అనే ప్రయత్నాలు ఎంత మంది చేస్తున్నారు? ఇన్‌క్లూడింగ్ మన సంస్థలో వాళ్ళు. అంటే నాతో సహా. అంతేగా! భగవంతుడి వైపు వెళ్ళాలి అనే ప్రయత్నం ఎక్కడ చేస్తున్నాను నేను?

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్‌నేటివ్ మెడిసిన్ అనో, లేకపోతే యూత్ వాళ్ళు వ్రాసిన ఏదన్నా బుక్కు పబ్లిష్ చేద్దామనో అంటున్నానుగాని, భగవంతుడి వైపు ఎక్కడ వెళ్తున్నాను? కదా!

**అంచేత మనం ఏం చేస్తున్నామన్న మాట,**

అన్‌నేచురల్ అటెంప్ట్స్ చేస్తున్నాం.

అంతేగా! సహజంగా మనం ఎటు వెళ్ళాలో అటు వెళ్ళటం లేదుగా!

కానీ, నువ్వేం కంగారు పడకు. అలాగని మనం తప్పు చేయటం లేదు. దానికి కారణం ఉంది. దానికి కారణాలు ఉన్నాయి.

- ఈ పూజావిధానాలు ఇలా ఎందుకు తగ్గిపోయాయో, ఎందుకు మనం ఈ విధంగా ప్రవర్తించాల్సి వస్తోందొ, ఎందుకు ఈ విధమైనటువంటి క్లాసెస్ మళ్ళా మనం పెట్టుకుంటున్నామో దానికన్నీ కారణాలు ఉన్నాయి.

**కాని మీకు ఈ డౌట్ ఎక్కడొస్తోందో తెలుసా?**

మన మనస్సులో వచ్చేటటువంటి ఆలోచనలు కరెక్ట్ అని నువ్వు నమ్ముతున్నావు.

**నేను నీకు ఇచ్చిన ఉదాహరణ ఏమిటి?**

సైంటిస్టులకి వాళ్ళు కనిపెట్టబోయేటటువంటి విషయము ముందు తెలీదు అన్న సంగతి తెలుసా నీకు?

- డాల్టన్‌కి నేను ఆటమిక్ స్ట్రక్చర్ కనిపెట్టబోతున్నాను అని ముందు తెలీదు.
- న్యూటన్‌కి నేను గురుత్వాకర్షణ నియమాన్ని కనిపెట్ట బోతున్నాను అని ముందు తెలీదు.
- సి.వి రామన్‌కి నేను ఆ స్పెక్ట్రమ్ కనిపెట్టబోతున్నాను అని ముందు తెలీదు.

**అంటే సైంటిస్ట్లందరూ ఏం చేశారు?**

తెలియని దాన్ని కనిపెట్టారు.

**ఎలా? ఎలా? ఎలా కనిపెట్టారు వాళ్ళు?**

- అదీ నువ్వు చేయాల్సింది.
- మనస్సు ఈజ్ ఏ గుడ్ లైబ్రేరియన్. నువ్వు దానికి ఏం చెప్తావో, అంతే తెలుస్తుంది. అంతకంటే ఎక్కువ దానికి తెలీదు.
- దానికంటే ఎక్కువ తెలియాలంటే మనస్సు యొక్క పరిధి దాటాలి.

-- ఆ మనస్సు యొక్క పరిధి దాటటాన్నే సైన్స్ అంటాం.

-- పూర్వకాలంలో "యోగా" అనేవాళ్ళు.

- అంచేత మీ మనస్సు ఏం చెప్పినా అది తప్పే.

అంచేత నీ మనస్సు పని చెయ్యటం మానెయ్యాలి.

ఎప్పుడు మనస్సు పని చెయ్యటం మానేస్తుంది? నిత్యజీవితంలో నీ మనస్సు పనిచెయ్యటం మానేసిన సంఘటనలు ఏమైనా గుర్తున్నాయా నీకు?

గంటలు గంటలు చదివినప్పుడు, బాగా అలసిపోయి నప్పుడు, ఇంక బుర్రకెక్కడం మానేస్తుంది. కదా!

**అంచేత మనం ఏం ప్రోగ్రామ్ పెట్టుకున్నాం?**

నైట్ అండ్ డే వర్క్ చేయటం.

అప్పుడు కాని అలసిపోము.

నువ్వు ఏం చేస్తావో అది చెయ్యి. కాని బాధ్యతగా ఇతరులకి బాధ కలగకుండా చెయ్యి.

**అప్పుడేమవుతావు?**

మెల్లిమెల్లిగా నువ్వు మనస్సు నుంచి బయటపడతావు.

కాని మనస్సు నుంచి ఎప్పుడు బయట పడగలవు నువ్వు? అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి,

ముఖ్యంగా, మీ శరీరాలు అలసిపోవాలి.

సైంటిస్ట్‌లు అంతేకదా, రాత్రీ, పగలు రీసెర్చ్ చేస్తారు. ఏదో పిచ్చిపనులు చేస్తూ ఉంటారు. దాని వల్ల ఆ ఫలితం వస్తుందని కూడా వాళ్ళకి తెలీదు. ఏ సైంటిస్టుకీ ఏ ఫీల్డులో ఏం కనిపెట్టబోతున్నాడో ముందు తెలీదు.

ఇప్పుడు జరుగుతున్నది సైంటిఫిక్ రీసెర్చ్ కాదు. ఇది టెక్నాలజి.

టెక్నాలజీ వేరు, సైన్స్ వేరు.

**టెక్నాలజీ అంటే ఏమిటి?**

తెలిసినదాన్ని అనుగుణ్యంగా మార్చుకోవటం.

కుంపటుంది, కుంపటిలో బొగ్గులేస్తే నిప్పొస్తుంది. అది కనిపెట్టడం గొప్ప. ఇంక కుంపటిలో బొగ్గులేస్తే నిప్పొస్తుందని తెలిసేక ఆ నిప్పుని ఉపయోగించుకోవటానికి బియాండ్ మైండ్ వెళ్ళక్కర్లేదు. మీ మనస్సునే కాస్త అటూ ఇటూ చేసుకుంటే సరిపోతుంది. అర్థమవుతోంది కదా! అంచేత ఇప్పుడు మనం టెక్నాలజీలో ఉన్నాం.

మనస్సుకి అతీతమైనటువంటి ఒక స్థితి ఉంది.

-- ఆ అతీతమైనటువంటి స్థితికి వెళ్ళటానికి మనం శారీరకంగా, మానసికంగా అలసిపోవాలి.

అలసిపోండి!

ఏ రోజుకా రోజు మీరది చూసుకోండి.

**అలసిపోయేటప్పుడు గేమ్ యొక్క రూల్స్ ఏమిటి?**

మీరు బాధ్యతను దాటకూడదు. మీరు ఎక్కడున్నారో అక్కడున్నటువంటి దాన్ని దాటకుండా అలసిపోవాలి. దటీజ్ ద రూల్స్ ఆఫ్ ద గేమ్స్.

మీరు అలసిపోతే ఏమవుతుంది?

-- భగవంతుడు ఏమనుకుంటున్నాడో మీకు అక్కడ తెలుస్తుంది.

-- అది తెలిసిన తరవాత మిమ్మల్ని ఎవ్వరూ ఆపలేరు. అది తెలియనంత వరకే ఈ గందరగోళాలు తప్ప, ఒక్కసారి ఆ డివైన్ ఆరా లోకి వెళ్ళిపోగలిగితే చాలు.

**ఎప్పుడు వెళ్ళగలవ్?**

అలసిపోయాక మాత్రమే.

భజన చేస్తావా? రాత్రీ, పగలు భజన చెయ్యి.

"నేను తిండి తిని, రెస్ట్ పుచ్చుకుని చేస్తాను!"

రెస్ట్ పుచ్చుకుని చేస్తే అలవవుగా! అలుస్తావా?

అలసిపోవటం మొదలెట్టగానే రెస్ట్ పుచ్చుకున్నావ్, నీకు కచ్చితంగా భగవంతుడు దొరకడు. నువ్వు అలసిపోవాలి.

కానీ, "అంచేత భజనలు చేస్తాను మాస్టారు!"

ఆ పని చెయ్యకండి.

**ఏం చెయ్యాలి మీరు?**

ఏ బాధ్యతలు మీకు ఉన్నాయో,

ఏ కుటుంబంలో మీరు పుట్టారో,

ఏ ఫిజికల్ కండిషన్స్ ఉన్నాయో, స్టూడెంట్ అయితే స్టూడెంట్, ఉద్యోగస్తుడు అయితే ఉద్యోగస్తుడు, ఎవరికి ఏ బాధ్యతలువున్నాయో ఆ బాధ్యతలు చేస్తూ అలసిపోవాలి.

కానీ, ఆ బాధ్యతలు చేస్తూ మీరు అలసిపోరు.

**ఎంచేతంటే,**

అంత పన్లు లేవు ఆ బాధ్యతలు నిర్వర్తించడానికి.

**అప్పుడేం చేస్తాం?**

ఇలాంటి పని ఏదో పెట్టుకుంటాం మనం. స్టడీ అనో, వ్రాయటం అనో, ఏదో ఒకటి.

అంచేత ఈ బాధలు ఎందుకొస్తున్నాయో ఇప్పుడు అర్థమైందా? ఇంటర్మీడియట్‌లో జాయినయ్యాడు, మార్చిలో పరీక్షలు. ఫిబ్రవరి వరకూ పుస్తకం ముట్టుకోలేదు.

**మార్చి నెలలో ఏమవుతుంది వాడికి?**

బాధలొస్తాయి. అంతే కదా!

**ఎందుకు బాధలొచ్చాయి వాడికి?**

ఏ బాధ్యత వాడు నిర్వర్తించాలో,
ఆ బాధ్యత వాడు నిర్వర్తించలేదు.

- అదే తప్పు మనం చేస్తున్నాం. ఒక ఇంట్లో మనం పుట్టినప్పుడు, ఆ ఇంట్లో మనం జీవిస్తోన్నప్పుడు, ఆ ఇంటికి చేయవలసిన బాధ్యత ఉందా, లేదా మనకి?

**ఎంతమంది ఆ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు?**

చదువుకుంటున్నాం అనో, లేదా ఏదో వంక చెప్పి బాధ్యతలు ఎగ్గొడుతున్నాంకదా!

అంచేత, బాధ్యతలు ఏమిటి? వాటిని ఎలా నెర వేర్చాలి? అది ఇక్కడ నువ్వు నేర్చుకుంటున్నావు.

- ప్రకృతిలో అన్నీ ఒక వ్యవస్థలో ఉన్నాయికదా!
- -- సూర్యుడు చుట్టూ గ్రహాలు తిరుగుతూ ఉంటాయి.
- -- కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్స్ తిరుగుతూ ఉంటాయి.
- -- ప్రతీదీ ఒక విశిష్టమైన పరిధిలో జరుగుతూవుంటుంది.

**కానీ, మనమేం చేస్తున్నాం?**

- అంచేత, మీరు ఈ వ్యవస్థ, బాధ్యతలు చెయ్యాల్సిందే. అవి చెయ్యకపోతే మాత్రం మీరు ఎదగలేరు.

**అందుకని ఏం చెప్తాను?**

ఈ సేవ, భగవంతుడు అనే మాటలు
మీరు ఆలోచించకండి.

**ఎంచేత?**

ఆ ఆలోచనలకి పెద్ద పెద్ద వాళ్ళ దగ్గిరే సొల్యూషన్ లేదు. పెద్ద పెద్ద వాళ్ళు నీ క్వశ్చన్‌కి ఆన్సర్ ఇవ్వలేరు.

**మహాత్ములు కూడా ఏం చెప్తారు అంటే,**

గహనా కర్మణోగతిః అన్నారు. చెప్పలేనయ్యా బాబు, ఇటీజ్ ఏ వెరీ డీప్ థింగ్ అన్నాడు.

**ఇన్‌డైరెక్ట్‌గా ఏం చెప్తాడు,**

నాకు తెలీదు అన్నాడు.

**ఎంచేతంటే,**

చెప్పలేం.

**ఎంచేత?**

- అది మనస్సుతో అర్థం చేసుకునేది కాదు.
- -- మనస్సును ఉపయోగించకుండా మనం జీవించలేం.
- మనస్సు యొక్క పరిధి దాటి జీవించే మానసిక స్థితి తెచ్చుకోవటానికి మీరు కష్టపడటం నేర్చుకోండి.

చాలా కష్టపడాలి మీరు.
మీరు ఏమీ కష్టపడటంలేదు.

- రోజుకి ఓ 20 గంటలు, 23 గంటలు కాదు, నేను అసలు రోజుకి 125 గంటలు కష్టపడటం నేర్చు కోండి అని చెప్తున్నాను.

కష్టపడవచ్చు, గురువుగారు అది చేసారు.
"రోజుకు ఉన్నది 24 గంటలేకదా!
మరి 125 గంటలు ఎలాగ?"
చెయ్యొచ్చు!

**కానీ, అది ఎప్పుడు చెయ్యగలవు?**

- ముందు ఈ 24 గంటలు నువ్వు యూజ్ చేసుకోవటం మొదలెట్టేసి, 24 గంటలు నీకు సరిపోకపోతే అప్పుడు నీకు ట్వంటీ ఫిఫ్త్ అవర్ కావాలి.
- -- మీరు ఈ టైమ్‌నే ఉపయోగించుకోవటం లేదు.
- అంచేత, యూత్‌గా మీరు చూసుకోవలసింది ఏమిటీ అంటే,
- -- మీరు నిద్రలేచిన దగ్గర్నుంచి అలసిపోయి మంచం మీద పడిపోయేంత వరకూ యూ షుడ్ వర్క్ హార్డ్.

**ఏ దిశలో?**

స్తోత్రాలు చేస్తూ కాదు,
పూజలు చేస్తూ కాదు.

**ఏం చేస్తూ?**

మీ బాధ్యతల్ని నిర్వర్తిస్తూ.

మీరు వీక్లీ ఏదైనా రిపోర్ట్ నాకు పంపించదల్చు కుంటే పంపించండి. అందులో ఏవైనా డౌట్స్ ఉంటే నేను తీరుస్తాను.

మీరు చాలా జాగ్రత్తగా వీటిని ప్రాక్టీస్‌లో పెట్టుకోవాలి. ఎంచేతంటే, మీరు వెళ్ళిపోగానే మళ్ళా డిఫాల్ట్‌కి వెళ్ళిపోతుంది సిస్టమ్. "అక్కడ బాగానేవుంది లెద్దు, ఇక్కడ ఎందుకు? ఇప్పుడు ఎవడు లేస్తాడు?"

చావగొట్టుకోవాలి మనస్సుని.

నీ డౌటు కొంచెం అర్థమైఉంటుంది.

మాకు అవధూత రామ్ ఇంకొక ఉదాహరణ ఇచ్చేవారు. అవధూత రామ్ అనే పేరు విన్నారా మీరు ఎప్పుడైనా? ఇందిరాగాంధీకి ఆయన గురువు. కాశీలో ఉండేవాడు. కుష్టి ఆశ్రమం నడుపుతూ ఉండేవాడు. భంగ్ అది బాగా త్రాగుతూ ఉండేవాడు. సరే, ఒకరోజు ఆయన దగ్గరికి వెళ్ళాను నేను. వెళ్తే ఆయన చిన్న ఉదాహరణ ఇచ్చాడు. ఈ ప్రశ్నకే.

***ఏం చెప్పాడు అంటే,***

ఇప్పుడు యద్దనపూడి సులోచనారాణి ఒక కథ వ్రాసింది. రాయంచలాంటి, పడవలాంటి కారులో ఎవడు వస్తాడు? హీరో వస్తాడు. అద్భుతమైన మేడ. సరే ఆ ప్రక్కనే నేచురల్‌గా ఎవరుంటారు? పేద గుడిసెలో హీరోయిన్ ఉంటుంది. ఆవిడకి ఆత్మ సమ్మానం చాలా ఎక్కువ.

***ఆత్మ సమ్మానం అంటే ఏమిటంటే,***

ఎదుటివాడు మర్యాదగా మాట్లాడితే మాట్లాడక పోవటమని ఆవిడ నవల్స్ చదివితే నాకు అర్థమవుతుంది.

అదేం ఆత్మ సమ్మానమో!

కాని సరే అది టెక్నికల్ పాయింట్, అంచేత దాన్ని వదిలేద్దాం. ఆత్మ సమ్మానం ఎక్కువ కనుక హీరో కాస్త నెమ్మదిగా మాట్లాడినా, ప్రేమగా మాట్లాడినా మాట్లాడదు.

కాని హీరో తమ్ముడుంటాడు, వాడు వట్టి దద్దమ్మ. వాడు ఎలాంటి పిచ్చి మాటలు మాట్లాడినా ఈవిడ ఆత్మ సమ్మానానికి ఏం అవదు. జనరల్ కథ ఆవిడది. ఆవిడ ఏ నవల వ్రాసినా దీనిపైనే అల్లుతుంది. కదా!

మెల్లిమెల్లిగా, మెల్లిమెల్లిగా ఏమవుతుంది? ఏదో విశేషమైన పరిస్థితులు వస్తాయి, హీరో హీరోయిన్ కలుసుకుంటారు. ఆత్మసమ్మానం కలిగినటువంటి హీరోయిను, ఆత్మసమ్మానం అంటే ఏంటో తెలీని త్రాగుబోతు అయిన హీరో కలుసుకుంటారు. సరే మళ్ళా విడిపోతారు.

మరి ఆత్మ సమ్మానం కదా. అంచేత హీరోయిన్ మాట్లాడదు. ఈ మధ్యనో విలన్ వస్తాడు. సరే ఏదో గందరగోళం అవుతుంది. ఆ గందరగోళంలో ఒక విలన్ ఉన్నాడు.

"నేను విలనే ఎందుకవ్వాలి?" అని యద్దనపూడి సులోచనారాణిని అతడు అడగ్గలడా?

నేను హీరోయిన్‌గా బీదగానే ఎందుకుండాలి? హీరో తమ్ముడితోనే ఎందుకు నేను అంత మర్యాదగా మాట్లాడాలి? హీరోతో నేనెందుకు మర్యాదగా మాట్లాడకూడదు అని హీరోయిన్ అడగ్గలదా?

***ఎవర్ని అడగాలి హీరోయిను?***

యద్దనపూడి సులోచనారాణిని అడగాలి.

***ఎంచేత?***

అవంతా ఎవడి క్రియేషను? ...... అంతేగదా!

***కాని ఆ పుస్తకాన్ని ఎగబడి ఎందుకు కొంటున్నావు నువ్వు?***

ఇలాంటి సంఘటనలు ఉన్నాయి కనుక.

అంతే కదా! ఇలాంటి సంఘటనలు లేకుండా ఒక మనిషి దార్లో వెళుతున్నాడు, ఓ అమ్మాయి చూసింది, ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు అని రెండు లైన్లు వ్రాశారను కోండి, కొంటావా ఆ పుస్తకం? కొనంకదా! ఎందుకు కొన్నావు ఆ పుస్తకం? .......

- మరి నీ జీవితంలో అలాంటి సంఘటనలు జరిగితే, అది బోర్ అని ఎందుకంటావ్?

లాజిక్ అర్థమైందా? అవధూత రామ్ ఇచ్చిన ఉదాహరణ ఇంకొకటి, ఓం ప్రకాష్ శర్మ అనే ఎగ్జాంపుల్ ఇచ్చాడు. అయినా ఎగ్జాంపులు ఏం ఇస్తేనే?

- అంటే, <u>నువ్వు హీరోయిన్‌వి అవ్వాలన్నా, హీరోవి అవ్వాలన్నా ఏం అవ్వాలి మొట్టమొదట?</u>

-- <u>నీ యొక్క హీరోయిజమ్‌ని కాని, నీ యొక్క హీరోయిజమ్‌ని కాని పైకెత్తి చూపించే సంఘటనలు జరగాలి.</u>

**సినిమాల్లో అయితే ఏమవుతాయి?**

హీరో చిన్న కుర్రాడుగా ఉంటాడు, ఓ చెల్లెలు, తమ్ముడు ఉంటారు. వాళ్ళని పెంచి పెద్ద చేస్తాడు. గిర్రున కాలచక్రం గిర్ గిర్ గిర్ గిర్ అని తిరిగిపోతూవుంటుంది. వీడు పెద్దవాడైపోతాడు.

కాని యాక్చువల్‌గా నిజజీవితంలో మరి అది జరగాలంటే ఏమవుతుంది?

చక్రం తిరగాల్సిందేకదా!

- మరి చక్రం తిరుగుతూ ఉంటే బాధ అని మీరు ఎందుకంటారు? అది బాధ ఎందుకవుతుంది,

నువ్వు హీరో అవటానికి ఛాన్సేమో అది. కాదా?

అందుకే ఆయనంత పెద్ద అవధూత అయ్యాడేమో! కష్టాల్ని ఆయన అలా చెప్పాడు. నేను, మెల్విను, ఆంబ్రోజ్ అని కొంతమంది ఫ్రెండ్స్ వెళ్ళాం ఆయన దగ్గరికి. సరే వాళ్ళకేదో కష్టాలు వచ్చాయి, చెప్పారు వాళ్ళు. దానికి ఈయన ఈ ఉదాహరణ చెప్పాడు.

- ఇంతకీ హీరోకి కష్టం రాకపోతే అసలు వాడు హీరో ఎలా అవుతాడని?

-- చివరి సీన్‌లో మీరు చూడాలి, హీరో విలన్‌ని చావగొడుతూ ఉంటే, చాలా మంది కుర్చీలలోంచి లేచిపోతారు.

**ఎందుకు?**

హీరోని ముందు విలన్ చాలా బాధ పెడతాడు. ఆ బాధపెట్టిన తరవాత కదా విలన్‌ని కొడతాడు.

వాడు బాధ పెట్టలేదనుకో, మానవత్వం ఉండి అయ్యో నాయనా, నువ్వు కష్టాల్లో ఉన్నావా అని ఒక రెండు వేల రూపాయలు ఇచ్చేశాడనుకో, ఇంక కథేం ఉంటుంది?

అర్థమైందా? అది కూడా ఈ పరిస్థితులకి కారణం ఏమో? క్వశ్చన్ మార్కే, ఆలోచించుకోండి.

- కానీ, ఈ ఆలోచనలో మీకు ప్లస్ పాయింట్ ఎక్కడ వస్తుంది అంటే,

-- నీకు కష్టాలు వచ్చాయి అనుకో, నువ్వు కచ్చితంగా హీరోవో, హీరోయిన్‌వో అనుకోవచ్చు.

నేను చెప్పింది తప్పు అనుకుంటే, కావాలంటే కథలు చదువుకోండి. కొన్ని లక్షల లక్షల పుస్తకాలున్నాయి.

- కష్టాలు అనుభవించకుండా, కష్టాలు లేకుండా ఎవరూ హీరో అవలేదు, హీరోయిన్ అవలేదు.

-- అందుకొచ్చాయేమో ఈ సృష్టిలో కష్టాలు!

కాని అది కరెక్ట్ ఆన్సర్ అవునా, కాదా అనేది నాకు తెలీదు. కాని ఒక మహానుభావుడు ఇదొక ఎగ్జాంపులిచ్చాడు. కాని ఈ ఎగ్జాంపులు మనకు ఉపయోగపడుతుంది కదా!

సరే, కష్టాలు వచ్చినప్పుడు హీరోయిన్ అయిపోతాం.

- ఎలా అవుతావ్? కష్టాల నుంచి పారిపోతేనా, కష్టాలను అధిగమిస్తేనా?

అధిగమించు.

నన్ను చాలామంది అడుగుతారు, గోల్డ్‌మెడలిస్టేనా హీరో అవుతాడు అస్తమాను అని. గోల్డ్‌మెడలిస్ట్ కనుకే వాడు హీరో అయ్యాడు. ఇప్పుడు కథలు మారాయనుకోండి, దానికే ముంది! ఇప్పుడు పిక్‌పాకెటరో, కేడీ నెంబర్ వన్‌లో హీరోలు, అది వేరే విషయం.

**కానీ, దాని వల్ల ఏం తెలుస్తోంది?**

మన మనుష్యుల మానసికస్థితి ఎలా ఉందో తెలుస్తోంది. మన మానసిక స్థితి అక్కడ రిఫ్లెక్ట్ అవుతోంది.

ఇది వరకు ఏమిటి, హీరోకి బాధ్యత ఉండి, తల్లి తండ్రి, పిల్లల్ని, వాళ్ళని నేను పైకి తీసుకురావాలి, అలాంటి కథలొచ్చేవి. ఇప్పుడేమిటి, నేనెక్కడ చదువుతానయ్యా. నాకెక్కడ ఆ గోల్డ్‌మెడలొస్తుంది, నాకక్కర్లేదు.

మన మానసిక స్థితి యొక్క రిఫ్లెక్షన్.

ఇంకా నీ డౌటు పూర్తిగా తీరి ఉండదు. కాని ఆలోచించటానికి మేటర్ దొరికిందికదా! ఆలోచించు.

(జీవితంలో వచ్చే కొన్ని అన్‌నేచురల్ పరిస్థితుల్ని ఎదుర్కోవటానికి సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా)

ముందు అసలు నాకు ప్రశ్న ఎంత అర్థమయిందో చూద్దాం. జీవితంలో కొన్ని అన్‌నేచురల్ సిటుయేషన్స్ వస్తున్నాయి. వచ్చినా, అవి వద్దనుకున్నా రిపీటవుతున్నాయ్. ఎందుకు రిపీటవుతున్నాయి? దాని వెనకాతల ఉన్న

కారణాలేంటి అని తెలుసుకుంటూ, ఆ సిటుయేషన్ని ఫేస్ చెయ్యాలా, లేదా? ఆ సిటుయేషన్ మనకు అనవసరం కనుక దాన్ని వదిలేసి పారిపోవాలా? అదేగా ప్రశ్న.

ప్రశ్న కరెక్ట్‌గానే అర్థమయింది. జవాబు చెప్పటం కొంచెం ఇబ్బంది.

ఒకటేమిటీ అంటే, ఒక సంఘటన నీకు ఎదురయింది అనుకుందాం. ప్రాక్టికల్స్ స్టూడెంట్సుకి ఇది బాగా అనుభవం ఉంటుంది. ఎగ్జామినర్ రకరకాల ఎక్స్‌పెరిమెంట్స్ ఇస్తాడు. కొన్ని ఈజీ ఎక్స్‌పెరిమెంట్స్ ఉంటాయి. కొన్ని టఫ్ ఎక్స్‌పెరిమెంట్స్ ఉంటాయి. ప్రశ్నలు కూడా కొంతమందికి వాళ్ళ పరిస్థితి బట్టో, ఎగ్జామినర్ మూడ్ బట్టో ఒకసారి చాలా సింపుల్ క్వశ్చన్స్ వేస్తారు, ఒకొక్కసారి ఎగ్జామినర్‌కే తెలియనటువంటి కొన్ని కాంప్లికేటెడ్ క్వశ్చన్స్ వేసేస్తూ ఉంటారు.

ఇది ఫ్యాక్టే కదా! పరీక్షకి వెళ్ళితీరాల్సిందే. పరీక్షకి వెళ్తే ఎగ్జామినర్ ప్రశ్నలు వెయ్యాల్సిందే. వేసినప్పుడు చాలా టఫ్‌గా, సిలబస్‌లో లేకుండా, ఎగ్జామినర్‌కి కూడా చాలా కష్టంగా ఉండే ప్రశ్న వెయ్యటం అనేది అన్‌నేచురల్. కదా! ఇలాంటి పరిస్థితి రోజూ ఎదురయింది అనుకుందాం. రోజూ ఎదురయితే ఆ పరిస్థితిని నేను ఫేస్ చెయ్యాలా, లేకపోతే వదిలేసి పారిపోవాలా? ఇదేగా క్వశ్చను.

- కాని ఫేస్ చెయ్యటానికి ముందు ప్రాక్టికల్స్‌లో ఉన్నటువంటి ప్రిపరేషన్ ఇక్కడ ఉందో, లేదో చూసుకుని ఫేస్ చెయ్.

## ప్రాక్టికల్స్‌లో ఏం చేస్తాన్?

ప్రాక్టికల్స్‌కి వెళ్ళే ముందు నీకు సిలబస్ తెలుసు. నువ్వు చేసినా చెయ్యకపోయినా నీకు తెలుసుకదా! ఆ సిలబస్ ఒకసారి నువ్వు చేసేసుంటావు. ఒకవేళ అందులో ఏవైనా కాస్త తప్పులు ఉంటే, ఇదుగో ఈ ఎక్స్‌పెరిమెంట్ ఈ విధంగా ఫెయిలయింది, నువ్వు ఇలా కరెక్ట్ చేసుకోవాలి అని టీచర్ మళ్ళా దాన్ని చేయించి ఉంటాడు. లేకపోతే చేయించి ఉండాలి. దటీజ్ ద రూల్ ఆఫ్ ఎ ప్రాక్టికల్ థింగ్.

మనం బాధ్యతారాహిత్యంగా ఇలా ఉంటాంకాని, ప్రకృతి కచ్చితంగా బాధ్యతా రాహిత్యంగా ఉండదు కనుక, మనం ఏది అన్‌నేచురల్ సిటుయేషన్ అని ఫేస్ చేస్తున్నామో దానికి కావలసినటువంటి బ్యాక్‌గ్రౌండ్ కచ్చితంగా నేచర్ నీకు అందించి ఉంటుంది.

- నో క్వశ్చన్ విల్ బీ గివెన్, వుచ్ ఈజ్ బియాండ్ యువర్ సిలబస్.

-- ప్రకృతిలో అదొకటుంది.

-- అవుట్ సైడ్ ద సిలబస్ క్వశ్చన్స్ ఫ్రేమ్ చేయదు.

- అంచేత, ఆ అన్‌నేచురల్ సిటుయేషన్ అని ఏదయితే మనకి అనిపిస్తోందో,
  ఏ బాధ అయితే ఉందో,
  అది నువ్వు ఫేస్ చేయగలిగేదే అయివుంటుంది.

"అందరికీ చాలా సుఖంగా అయిపోతోంది, మాకు ఎందుకు ఇన్ని సంవత్సరాలబట్టి కష్టాలున్నాయి?"

ఒకడికి ఈజీ ప్రాక్టికల్ ఎందుకొచ్చింది? నాకు కష్టమైన ప్రాక్టికలే ఎందుకొచ్చింది అనేటటువంటి ప్రశ్నలాగ ఉంటుంది అది. ప్రారబ్ధం అని కూడా కాదవి, ఇటీజ్ జస్ట్ ఏ ఛాన్స్. అది అలా జరిగింది అంతే.

కానీ, టెక్నికల్‌గా కష్టమైన ప్రాక్టికల్ అయినా, తేలిక అయిన ప్రాక్టికల్ అయినా నీ సిలబస్‌లో ఉంది కనుక మీ నుంచి ఎగ్జామినర్ ఏం ఎక్స్‌పెక్ట్ చేస్తాడు? ప్రిపేరయ్యే వుంటావు, ఆ కష్టమైన ప్రాక్టికల్ కూడా ఫేస్ చేస్తావు అని.

## కానీ, ప్రకృతిలో ఇంకొక తమాషా ఉంది.

మీరు చాలా జాగ్రత్తగా ఈ పాయింట్ అర్థం చేసుకోండి. మనం ఇలాగే చాలాసార్లు కలుసుకుందాం, కలుస్తాం అని ఆశిస్తున్నాను.

తరవాత ఎప్పుడైనా నేను దీనికి ప్రూఫ్స్ ఇస్తాను.

- ప్రకృతి ఈ భౌతిక జగత్తులో మీకు ఇచ్చేటటువంటి ఏ ప్రాబ్లమ్‌కీ, మీకు ఉన్నటువంటి ఎబిలిటీలో 1/3 కంటె ఎక్కువ కష్టపడక్కర్లేదు.

అది మీరు నోట్ చేసేసుకుని చాలా జాగ్రత్తగా వ్రాసుకోండి. ఎంత కష్టమైన ప్రాబ్లమొచ్చినా ఆ ప్రాబ్లమ్‌కి మీకు ఉన్న ఎబిలిటీలో ఎంత ఉపయోగించాలి? 1/3.

- 1/3 ఉపయోగిస్తే ఆ ప్రాబ్లమ్ సాల్వ్ అయిపోతుంది.

అంచేత మనం ఏది అన్‌నేచురల్ అనుకుంటున్నామో, అది కూడా ఎంత ప్రోబ్లమ్ అయ్యుంటుంది మాగ్జిమమ్? నువ్వు ఫేస్ చేయగలిగే ప్రోబ్లమ్‌లో ఒన్ థర్డ్.

అంటే మీ దగ్గర 100 రూపాయలు ఉంటే, 33 రూపాయలతో సాల్వ్ చేయగలిగే ప్రోబ్లమ్స్ మాత్రమే నీకు భౌతిక జగత్తులో వస్తాయి. అంతకంటే పెద్ద ప్రోబ్లమ్ రాదు.

**దానికి సింపుల్ కామన్‌సెన్స్ ఏమిటంటే,**

మన జీవితంలో 3 కాన్షియస్ స్టేట్స్ ఉన్నాయి.

① జాగృతావస్థ. మెలకువగా ఉన్న స్థితి.

② డ్రీమ్ స్టేట్.

③ నిద్రా స్థితి.

వీటిలో మనం అసలు అటు స్వప్నావస్థను ఉపయోగించుకోవటం లేదు, ఇటు నిద్రాస్థితిని ఉపయోగించుకోవటం లేదు. కానీ, నేచరు ఆ రెండూ ఇచ్చిందికదా నీకు.

**కానీ, నువ్వు ఫేస్ చేస్తున్న ప్రోబ్లమ్ నీకు ఎక్కడొచ్చింది?**

జాగ్రదావస్థలో వచ్చింది.

అంచేత నేచురల్‌గా నీకు ఉన్న టేలంట్స్‌లో నువ్వు ఎంత ఉపయోగించాలి? మూడవవంతు. సింపుల్ లాజిక్.

- కానీ, ఇంకా మీరు డీప్‌గా వెళితే, ఆ నిద్ర యొక్క, డ్రీమ్స్ యొక్క టాలెంట్ మీకు తెలిస్తే, దీని కంటే అవి ఇంకా ఎక్కువ పవర్ ఫుల్.

అంచేత భౌతిక జగత్తులో ఉన్నటువంటి ప్రోబ్లమ్స్‌కి నువ్వు ఎంత శక్తి వినియోగించాలి? చాలా తక్కువ.

అందుకే ఐన్‌స్టీన్ కూడా బ్రెయిన్ ఎంత ఉపయోగించాడని చెప్పుకుంటాం? సైంటిస్టులు చాలా ఓపెన్‌గానే చెప్తారుకదా, ఐన్‌స్టీన్ సెవెన్ పర్సెంటే ఉపయోగించుకున్నాడు. అంటే ఇంకా ఎంత మిగిలి పోయింది? .......

ఐన్‌స్టీన్‌కే సెవెన్ పర్సెంట్ అంటే మనం ఎంత ఉపయోగించుకుంటూ ఉండుంటాం?

- అంటే అది నీకు అన్‌నేచురల్‌గా అనిపించడానికి కారణం ఏమిటి? చూసుకో, ఈ లాజిక్‌తో చూసుకో.

దటీజ్ యూత్!

అభయం.

ఫేస్ ఇట్. (ఎదుర్కో!)

- కానీ, నా లైఫ్‌లో నేను పెర్సనల్‌గా చాలా సార్లు చూసింది ఏమిటంటే, ప్రోబ్లమ్‌ని నువ్వు ఛాలెంజ్ చేస్తే, 90% ప్రోబ్లమ్ ఉండదు. అది ఎగిరిపోతుంది.

"అమ్మో, మళ్ళా ఆ ప్రోబ్లమొస్తుందా" అనుకుంటే వస్తుంది.

మా ఫ్రెండ్ ఒకతను ఎప్పుడూ చెప్తూవుంటాడు, "రామకృష్ణా! నేను ఏ రోజు లేటవుతానో, ఆ రోజే ప్రిన్సిపాల్ అటెండెన్స్ రిజిష్టరు దగ్గర ఉంటాడు."

**ఇంకొక తమాషా ఏమిటంటే,**

నేను సాధారణంగా లేటవను. నేను లేటయిన రోజు ప్రిన్సిపాల్ నాకంటే ఓ అరగంట లేటుగా వస్తాడు. అదీ 20 ఏళ్ళలో వాళ్ళు అబ్జర్వ్ చేసింది.

**ఇలా ఎందుకు జరుగుతోంది?**

ఒక అన్‌నేచురల్ సిటుయేషన్‌కి చెప్తున్నాను ఈ ఉదాహరణ. దీనిని నువ్వు ఏ సిటుయేషన్‌కి అయినా ఉపయోగించుకోవచ్చు.

మా కాలేజీలో అలా జరగటానికి కారణం ఏమిటి? ఏదైనా నాకు స్పిరిచ్యువల్ పవర్స్ ఉన్నాయా?

ఏమీ లేవు.

**నువ్వు లేటవగానే నీ బుర్రలో ముందు ఎవడు మెదులుతాడు?**

ప్రిన్సిపాల్ మెదులుతాడు. అంచేత ఇన్‌డైరెక్ట్‌గా ఆయనకి ఆ టైమ్‌కి అక్కడికి రావాలనిపిస్తుంది.

ఎంచేతంటే, మామూలుగా నీకు ప్రిన్సిపాల్ గురించి ఏం పెద్ద ఆలోచనలు ఉండవుకదా! పట్టించుకోం, ఆయన గుర్తు రాడు.

- కానీ, ఎప్పుడయితే ప్రిన్సిపాల్ మీద భయంతో నువ్వు నిరంతరం ఆలోచిస్తూ ఇంటి నుంచి బయల్దేరతావో, సూక్ష్మజగత్తులో ఇట్ బికమ్స్ ఏ ట్రెమండస్ పవర్. ఆయన్ని ఆకర్షించి మరీ అక్కడ నించోబెడుతుంది.

**ఇంతకి ఆ అన్‌నేచురల్ సిటుయేషన్ ఎందువల్ల వచ్చింది?**

లేటవడం వల్ల. కదా!

**మరి నాకెందుకు ఇంకొక లాగా జరుగుతుంది?**

అసలు నేను లేటయ్యాను అనుకోను. అసలు లేటవను నేను. ఒకవేళ నేను ఎప్పుడైనా లేటయితే దేనివల్ల లేటవుతాను? ఎక్స్ట్రీమ్లీ అన్‌నేచురల్ సిటుయేషన్స్.

- నేచర్ ఈజ్ ఆల్‌వేజ్ రైట్ అని దులుపుకునేవాడినాయే! ఏం అవదు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

కానీ, ఈ ఎగ్జాంపుల్ ఎందుకిచ్చానంటే, నువు ఫేస్ చేస్తున్నటువంటి ప్రాబ్లమ్ అన్‌నేచురల్ ప్రాబ్లమయినా, ఆ అన్‌నేచురల్ ఎందుకు రిపీటవుతోంది అంటే,

నువ్వే రిపీట్ చేయిస్తున్నావు దాన్ని.

కానీ, దీన్ని మనం ఒప్పుకోం.

- ఒకటి గుర్తుంచుకో, నీకు ఇంటస్ట్ లేకపోతే అది రిపీట్ కాదు.
- ఏదైనా ఒక కష్టం కాని, ఒక ప్రాబ్లమ్‌కాని మీరు దాటేయ దల్చుకుంటే, తక్షణమే దాటేయొచ్చు.

**గురువులు ఎంచేత దాటించెయ్యగలుగుతున్నారు మిమ్మల్ని!**

వాడి థాట్ అంత పవర్‌ఫుల్.

దాటేయ్ అంటే దాటేస్తాం.

**అయినా ఎందుకు దాటలేకపోతున్నాం?**

మరి శిరిడీ సాయి అందరికీ తగ్గించగలిగాడా?

వేంకటేశ్వరస్వామి అందరి రోగాలు, అందరి బాధలు తీర్చగలుగుతున్నాడా?

- మీ మైండ్ దానికి ససెప్టబుల్‌గా ఉండాలి. ముందు మీరు యాక్సెప్ట్ చెయ్యాలి.

మేం నేర్చుకుంటాం అని వచ్చి ఇక్కడ కూర్చుంటే నేనివంతా చెప్పగలను కాని, మీరేం చెప్పినా నేను వినను అని కూర్చున్నావనుకో, ఏం చెప్పగలను నేను?

ఇందులో ఏ మానసికస్థితి ఆ ప్రాబ్లమ్ సాల్వ్ చేయటానికి నీకు హెల్ప్ చేస్తుందో చూసుకో.

- ప్రతీ పరిస్థితికి కచ్చితంగా నువ్వే కారణం.
- అది మాత్రం యాజ్ ఏ రూల్ పెట్టేసుకోండి. ఇంకొకడు కారణం కానేకాదు.

పరీక్ష టైమ్‌కి కరెక్ట్ ప్రిపరేషన్ లేకుండా పరీక్ష హాలులోకి వెళ్ళావు. ఎవరు కారణం దానికి?

అలాగే ప్రతీదీ.

**ప్రతి ప్రాబ్లమ్‌కి నువ్వే కారణం!**

- ఎప్పుడు నేర్చుకోవాలో, ఏది నేర్చుకోవాలో అప్పుడు మనం అది నేర్చుకోం.

ఈ రెండు సంవత్సరాలు మానవులు ఎంతలా టైమ్ వేస్ట్ చేసుకోవాలో, అన్ని రకాలా టైమ్ వేస్ట్ చేసుకున్నారు. టైమ్ వేస్ట్ చేసుకున్నాక ఇప్పుడేం చేయాలి?

ఫాస్టర్‌లైఫ్! ఫాస్ట్‌గా జీవించటం నేర్చుకోండి.

**రోజుకి 125 గంటలు మీరు ఎందుకు జీవించలేరు?**

జీవించవచ్చు. కానీ, అది జీవించాలి అంటే, మీరు హేజన్ చేయాలి. నేను తొందరపడి జీవించండో, జీవించండో అంటే ఏం లాభం?

మీరు ముందు ఇక్కడ ఎలాగయితే గ్రూప్‌గా నేర్చుకొంటున్నారో, మెల్లిమెల్లిగా అలవాటయింది కదా, ఈ గ్రూప్ పోకూడదు, గ్రూప్ ఎఫెక్ట్!

మీ ఫ్రెండ్స్‌ని, ఈ విధంగా ఆలోచించేవాళ్ళని గ్రూప్‌గా తయారు చేసుకోండి. ఎవరూ గ్రూప్ దొరకలేదు, మీరు నిరాశచెందకండి. గ్రూప్ తయారుచేసుకొని అయినా వదిలేయండి. గ్రూప్ కాంటాక్ట్ ఉంటుందికదా!

అప్పుడప్పుడూ మీరు చేస్తున్న కార్యక్రమాలు నాకు వ్రాస్తూ ఉండండి. లేకపోతే ఇదంతా విని లాభం ఏమిటి?

**ఇప్పుడిదంతా ఎందుకు చెప్తున్నాను నేను,**

- మీరు ఫాస్ట్‌గా జీవించగలిగితే, ఇది వరకు మిస్సయిన టైమ్‌ని మీరు ఇప్పుడు మేకప్ చేసుకోగలరు.

చాలా బాగా మేకప్ చేసుకోగలరు.

- మీ అంతట మీరు మేకప్ చేసుకోవటం ఎప్పుడూ కష్టమే. అదే ఒక టీచరు ఉండి, ఆ టీచరు యొక్క సంరక్షణలో మీరు నేర్చుకోవటానికి ట్రైచేశారనుకోండి, ఏమవుతుందప్పుడు?

ఇంకా ఫాస్ట్‌గా అయిపోతుంది కదా!

- ఇప్పుడు భూమి మీద అలాంటి పరిస్థితులు ఉన్నాయి.
-- అశరీరధారులైనటువంటి అనేకమంది మాస్టర్స్ మీకు కచ్చితంగా హెల్ప్ చేస్తారు.

వాళ్ళు గురించి మీకు తెలియాల్సిన పనిలేదు.

- ఇప్పుడు కేన్సర్‌కి మందు కనిపెట్టి చెప్పబోయేది వాళ్ళే.
-- ఎలక్ట్రిసిటీని ప్రపంచానికి అందించింది వాళ్ళే.
-- వీటిల్లో మన మనస్సు పనిచేయలేదని ఎప్పుడూ గుర్తుంచుకోండి. దే హేవ్ గివెన్ అజ్.

**దాన్నేమంటాం మనం?**

ఇన్‌ట్యూషన్ అంటాం.

- ఆ ఇన్‌ట్యూషన్ పనిచెయ్యాలి అంటే, మీకు ముందు వాళ్ళు ఉన్నారు అనేటటువంటి ఫీలింగ్ ఉండాలి.
-- మీ లైఫ్‌లో దానిని దురుపయోగం చేయరు,
-- వీడికి ఏదైనా ఇస్తే, వాడు దానిని బాగానే ఉపయోగించుకుంటాడు అనే నమ్మకం వాళ్ళకి కలగాలి.
- అది కలిగించటానికి ఇప్పుడు చాలా మంచి తరుణం.

**ఎంచేతంటే,**

-- ఇలాంటి పరిస్థితులలో కూడా సెల్ఫిష్‌నెస్ కాకుండా, ఇది వరకు ఉండేటటువంటి మానసికమైనటువంటి స్థితులు కాకుండా, అయామ్ ప్రిపేర్డ్ టూ వర్క్ హార్డ్ అనే వాళ్ళు అరుదు.

ప్రిపేర్డ్ టూ వర్క్ హార్డ్ అని వాళ్ళు మిమ్మల్ని హిమాలయాలకి వచ్చేయమనటం లేదుకదా!

**ఏమంటున్నారు?**

మీరు ఎక్కడ ఉన్నారో,
అక్కడ మీ హార్డ్ వర్క్‌ని ప్రూవ్ చేసుకోండి.

మరి ఇంతకంటే మంచి అవకాశం రాదమ్మా. అప్పుడు ఆ అన్‌నేచురల్‌వన్నీ నేచురల్ అయిపోతాయి. ఇంక సమస్యే లేదు.

**కానీ, ఒక్కటి మాత్రం గుర్తుంచుకో,**

ఏదీ కూడా మన పూర్తి యాక్సెప్టెన్సు లేకుండా రాదు. నువ్వు హండ్రెడ్ పెర్సెంట్ ఎక్కడో అక్కడ దానికి ఓపెనింగ్ ఇచ్చుంటావు, ఆ ఓపెనింగ్ క్లోజ్ చేసుకోవాలి. దానికి స్టడీ కావాలి, ఆలోచించాలి.

పాయింట్ అర్థమైందా?

ఒక శిల్పి బొమ్మ చెక్కుతున్నాడు. చెక్కుకుంటూ పోతాడా, మధ్యలో ఒకసారి వెనకాతలకి, ప్రక్కకి వెళ్ళి చూస్తాడా? చూడకుండా చేసే శిల్పి ఉంటాడంటావా?

మరి మీ జీవితాల రూపకల్పన అలా చూసుకోకుండా ఎలా జరుగుతుంది? మనం చేసే తప్పు అది. ప్రతీ స్టేజ్‌లోను నువ్వు ఆలోచించుకుంటూ ఉండాలి.

నేను చేస్తోన్నది కరెక్ట్‌గా ఉందా లేదా,
నేను అనుకున్న ఫిలాసఫీకి తగినట్టు ఉందా?

మన జీవితవిధానం ఒకటనుకున్నాం కదా, ఆ జీవితవిధానానికి తగినట్టు జీవిస్తున్నామా, లేదా?

ప్రతిసారీ నువ్వు చూసుకుంటూ ఉండాలి.

**దానికే ఏం చేస్తాం?**

రాత్రిళ్ళు తత్వబోధ. "ఈ రోజు నిజంగా నేను 'కున్నట్టు జీవించానా, లేదా?"

బయట వాళ్ళు ఏమనుకున్నా అది ఇంపార్టెంట్ కాదు. నువ్వు ఆనెస్ట్‌గా నోట్ చేసుకోవాలి. అందుకే డైరీ రైటింగ్ ఒకటి మొదలెట్టారా, లేదా ఇంకా?

మొదలెట్టకపోతే మొదలెట్టెయ్యండమ్మా.

**డైరీ రైటింగ్, ఇంకొకటి ఏం చేస్తాను?**

డ్రీమ్స్ రికార్డ్ చేయడం.
వాటిని మొదలెట్టెయ్యండి.
అవి చాలా ఉపయోగిస్తాయి.

- మీకు కావలసిన సొల్యూషన్ డ్రీమ్స్‌లోనే దొరుకుతుంది. దానినే దర్శనము అంటాం. ఆ స్థితి రావాలి.
- అంతేకాకుండా, జాగృతావస్థలో ఉంటూనే స్వప్నావస్థలోకి వెళ్ళిపోతే, అక్కడ ఉన్నటువంటి దాన్ని నువ్వు క్రిందకి దింపుకోగలవు,

డౌన్ లోడ్ చేసుకోగలవు.

**నువ్వు నిద్రపోతే ఏం డౌన్‌లోడ్ చేసుకుంటావు?**

ශ්‍රී హార్డ్‌వర్క్ చేసినప్పుడే ఆ పరిస్థితి వస్తుంది.

నువ్వు సైంటిస్ట్‌ల లైఫ్ హిస్టరీ చదువు. సైంటిస్ట్ లవే అక్కర్లేదు. సూయింగ్ మిషన్ కనిపెట్టిన వ్యక్తి దానిని కనిపెట్టడానికి ఎన్ని అవస్థలు పడతాడో! ఆస్థి అమ్మేసు కుంటాడు, అన్నీ అమ్మేసుకుంటాడు. చివరికి అతని ఆస్థిని జప్తు చెయటానికి డిక్రీ వస్తుంది. ఇంక లాస్ట్ డే. "తరవాత ఎలాగూ వాళ్ళు వస్తారు, ఇంక మనం చేయగలిగేదేముంది" అని చెప్పి ఇంట్లో నిరాశతో పడుకుంటాడు.

ఆ రాత్రి అతనికి రెడ్ ఇండియన్స్ అతణ్ణి బల్లాలు పెట్టి పొడుస్తున్నట్టు కల వస్తుంది.

**తమాషా ఏమిటంటే,**

ఆ బల్లాలు బల్లాలులాగా లేకుండా, బల్లెం చివర ఒక బొడిపె ఉంటుందికదా, పొడుచుకునేది. దాని మధ్య ఒక కన్నం ఉంది. కల చూసి లేస్తాడు.

లేచాక మిగతా వాళ్ళందరూ, "అంతేకదా, మరి అప్పుల వాళ్ళు మనని ఇంక జీవితమంతా ఇలా పొడుస్తూ ఉంటారు. అందుకని నీకు ఆ కల వచ్చింది" అంటారు.

ఇంతలో హడి పిల్లవాడు "నాన్నా! కలలో మరి ఆ బల్లెం వచ్చింది కదా, బల్లెంలో కన్నం ఎందుకొచ్చింది?" అని అడుగుతాడు. అప్పుడు వాడికి బుర్ర వెలుగుతుంది. ట్యూబ్ లైట్ అన్నమాట!

ఆ సూదికి మామూలుగా పైన కదా కన్నం ఉంటుంది. సూయింగ్ మిషన్‌లో ఆ సూదిగా ఉండే మొన దగ్గిర కన్నం ఉంటుంది.

**అంటే ఏం జరిగింది?**

- వాడు ఇన్ని సంవత్సరాలబట్టీ పడుతోన్న ఆవేదన, ఆ లాస్ట్ కండిషన్‌లో డ్రీమ్‌లో రీలైజ్ అయ్యింది.

డ్రీమ్‌లో రీలైజ్ అయినవే అన్నీ కూడా.

అటువంటి అనేకమంది సైంటిస్ట్‌ల పేర్లు చెప్తాను.

ශ්‍රී నేను అందుకే చాలాసార్లు పడుకోవటం నేర్చుకోండని చెప్తాను. అంటే కలలు కనటం నేర్చుకోండని.

**కానీ, మీరు కలలు ఎప్పుడు కనగలరు?**

అలసిపోతే.

నేమ్స్ భోర్ ఒకరోజు రీసెర్చ్ చేసి ఆ రీసెర్చ్ టేబుల్ మీదే పడుకుంటాడు. పడుకుంటే, "సూర్యుడు చుట్టూ గ్రహాలు తిరుగుతున్నాయని" అతనికి కల వస్తుంది. అంటే పరమాణువులో కూడా అలాగే ఉందా అని అనుకుని ప్రయోగం చేస్తాడు. అదీ కలే.

అలాగ కలలు కననటువంటి సైంటిస్ట్ లేడు.

ශ්‍රී అంచేత మీరు బాగా కష్టపడితే,
మీరు మెలకువగానే కలగనవచ్చు,

ఆ యోగసాధనా రహస్యం అది.

కష్టపడి అలసిపోయి పడుకోవక్కర్లేదు.

ශ්‍රී మీరు బాగా అలసిపోయి ఉంటే,
సహజంగానే మీ మనస్సు ఆ సూక్ష్మలోకాలలోకి వెళ్ళి పోతుంది.

ශ්‍රී కాని బాగా తినేసి పడుకుంటే,
సూక్ష్మలోకాలలోకి వెళ్ళవు, గుర్రు పెడతావు.

తేడా అది.

ఎప్పుడైనా అంతేకదా, బాగా తిన్నవాడు మామూలు గానే లేచి నడవలేడు.

ఇంక వాడు సూక్ష్మలోకాలలోకి ఏం వెళతాడు?

నేను తినొద్దు అనటంలేదు,

కష్టపడమంటున్నాను.

స్వస్తి.





# డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 2. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ - 2 భాగాలు | 135.00 |
| 3. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 150.00 |
| 4. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 400.00 |
| 5. | భగవద్గీత ఉపన్యాసాలు - 5 భాగాలు | 600.00 |
| 6. | ఆణిముత్యాలు - 1 (పై 5 భాగాల ముఖ్యాంశాలు) | 120.00 |
| 7. | సావిత్రి ఉపన్యాసాలు - 2 భాగాలు | 200.00 |
| 8. | గాయత్రీ - కుండలినీ - సావిత్రీ | 500.00 |
| 9. | శ్వాస ధ్యానము | 16.00 |
| 10. | వేదమయ జీవనం | 40.00 |
| 11. | భారతీయ జీవితవిధానం | 24.00 |
| 12. | ఈనాటి బానిస చదువులకి ప్రత్యామ్నాయం | 15.00 |
| 13. | ఋషుల వారసత్వాన్ని పొందండి | 20.00 |
| 14. | 2011 - మూడు విప్లవాలు | 20.00 |
| 15. | చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు | 16.00 |
| 16. | భారతీయ సంస్కృతి అందించే మూడు వరాలు | 12.00 |
| 17. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 16.00 |
| 18. | యోగవిద్యా రహస్యాలు - 1 | 15.00 |
| 19. | యోగవిద్యా రహస్యాలు - 2 | 15.00 |

(వి.పి.పి. ద్వారా రూ. 25.00 అదనం)

**ప్రతులకు :**

పి. సీతారాముడు, 19-3-13, యర్రగోపువారి వీధి,
సుంకర పద్దయ్యగారి రోడ్, భీమవరం - 534 201 ఫోన్ నెం. : 08816 - 234615